A-0035 4

Vol. No. X
Book No. 1

2nd September 1982
(Thursday)
11 Bhadra, 1904 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral Answers to Questions ...	1
2.	Short Notice Questions and Answers ...	16
3.	Business of the House ...	19
4	Oral Answer to Question ...	21
5.	Matters under Rule 329	
	re : Death of Sri Habibullah former M.L.A. at Rayachoti, Cuddapah District. ...	22
	re : Murder of Sri Gadde Venkata Subbaiah at Vijayawada ...	38
	re : Attack by C.P.I. Gondas on one Sri G. Venkateswara Rao at Vijayawada ...	42
	re : Need to change the jurisdiction of the Munisif Magistrate Court, Bhimunipatnam ...	46
	re : Death of a lady at Husnabad, Nalgonda District ...	48
	re : Non-transplantation in many parts of Krishna District ...	50
	re : Raiwada and Konam Projects in Visakhapatnam District ...	51
	re : Havoc caused by floods in Srikakulam District ...	55
	re : Misappropriation in Nalgonda Electricity Debenture scheme ...	59
	re : Eviction of poor cultivators at Sreeramula-palli in Karimnagar District ...	60
	re : Serving of poisonous food to the students of Social Welfare hostel at Jugguru, Nandigama Taluk ...	64

(To be Contd. on IIIrd Cover Page)

Printed at Keerthi Art Printers, Himayath Nagar, Hyderabad-500 029
by the Director of Printing, Government of Andhra Pradesh

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
PRINCIPAL OFFICERS

Speaker	:	
Deputy Speaker	:	Sri A. Eswara Reddy
Panel of Chairmen	:	1. Smt. D. Indira
		2. Sri D.K. Samarasimha Reddy
		3. Sri B. Niranjana Rao
		4. Sri V. Sobhanadreswara Rao
		5. Sri K. Govinda Rao
		6. Sri C.N. Reddy
Secretary	:	Sri E. Sadasiva Reddy
Joint Secretary	:	Sri D.L. Narasimham
Deputy Secretary	:	Sri M. Ramanadha Sastry
Assistant Secrataries	:	1. Sri S. Purnananda Sastry
		2. Sri M. Viswanatham
		3. Sri J.V. Ramana Murthy
		4. Sri P. Bashaiah
		5. Sri A.V.G. Krishna Murthy
		6. Sri M.V. Hanumantha Rao
		7. Sri N. Pattabhirama Rao
		8. Sri Habeeb Abdur Rahman
Chief Reporter	:	Smt. M.V.S. Jayalakshmi

(Contd. from Ist Cover page)

6. Calling Attention Matters
re : Need to install a T.V. Transmitter centre at Vijayawada 66

re : Murder at Bandi Kolla-lanka in Krishna District 67

re : Rape and murder of two women at Chainupaka in Warangal District 68

re : Prevalence of Cholera Epidemic in Sattenapalli Taluk 71

re : Non-posting of English and Telugu Lecturers in the Government Music College, Hyderabad 73

7. Papers Laid on the Table ... 74

8. Business of the House ... 76

9. Annual Financial Statement (Budget) for 1982-83
Industries, Village and Small Industries.
Mines and Minerals and
Governor and Council of Ministers
Elections.
General Administrative Services.
Other General Economic Services.
Information and Publicity.
State Legislature.
Tourism. ... 80

10. Announcement
re : Agenda for 3-9-1982 (Morning Session) ... 169

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

DEBATES OFFICIAL REPORT

Thirty Six Day of the Twelfth Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 2nd September, 1982.

The House met at Half-past Eight of the Clock

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS

LOCATION OF HEAD OFFICE OF NATIONAL AGRICULTURAL RURAL DEVELOPMENT BANK AT HYDERABAD

141—

*9404–Q.—Sarvasri Vadde Sobhanadreswara Rao (vuyyur) P Janardan Reddy, Kamalpur K. Satyanarayana (Vunguturu) and S, Chandramouli (Chirala) : Will the Minister for for Finance be pleased to state :

a) whether it is a fact that it was decided earlier to locate the Head Office of the National Agricultural Rural Development Bank at Hyderabad newly proposed to be set up ;

b) whether the State Government are aware of the talks being held recently at Central level to locate the head office either at Bombay or at New Delhi instead of Hyderabad ; and

c) if so, the action take thereon

---

* An asterisk before the name indicates confirmation by the Member.

సహకారశాఖ మాత్యుల తరపున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. ప్రభాకరరావు)

(ఎ) కాదండీ,

(బి) భారతీయ రిజర్వు బ్యాంకు ఏర్పాటు చేసిన సంఘం వ్యవసాయ, గామీణా భివృద్ధి కోసం జాతీయ బ్యాంకును స్థాపించాలని సూచించింది. దాని ప్రధాన కార్యస్థానం బొంబాయిలోగాని లేక ప్రభుత్వం నిర్దేశించిన మరే చోటైనా వుండాలని ఆ సంఘం పేర్కొన్నది.

(సి) ఈ బ్యాంకు ప్రధాన కార్యస్థానాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయించేందుకు మన ప్రభుత్వం తీసుకొన్న చర్యలు సఫలం కాలేదు. బొంబాయిలో దీని కార్యాలయాన్ని పెట్టినట్లయితే చాల అనుకూలంగా వుండగలదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.

శ్రీ వి. ఇది మరొక ఉదాహరణ. మన రాష్ట్రముపై కేంద్ర ప్రభుత్వము యొక్క నిర్లక్ష్యానికి ఇదొక నమ్మశక్యమైన. ఆన్నీ బొంబాయిలోనే ఏర్పడవలెనా? రిజర్వు బ్యాంక్ హెడ్ ఆఫీసు అక్కడే, ప్రతియొక్క హెడ్ ఆఫీసు అక్కడేనా? దక్షిణాది నాలుగు రాష్ట్రాలకు హైదరాబాదు సెంటరుగా వుంటుంది. మరియు రాష్ట్రపతి కొన్ని నెలలపాటు ఇక్కడ వుంటారు కూడా. కాబట్టి ఇక్కడ ఎందుకు పెట్టకూడదు? పైగా ప్రధానమంత్రిగారు ఇక్కడ నుండి ఎన్నికైనారు. ఆంధ్రులను ఎందుకు ఇంత దురదృష్ట వంతులుగా చెస్తున్నారో తెలియడం లేదు. దయచేసి మరొకసారి ప్రయత్నము చేయండి.

శ్రీ కె. ప్రభాకరరావు : సదవకాశము వచ్చినపుడు ఏదో ఒకటి చెప్పే ఆలవాటుంది నాకు సౌత్ ఇండియాకు సంబంధించి, నేషనల్ అగ్రికల్చరల్ సెక్టారుకే గాని, రూరల్ సెక్టారుకే కాని, ఆర్టిజాన్స్ కాని, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీనే కాని, వీటికి వయినాన్స్ చేయటానికి డీసెంట్రలైజేషన్ చెస్తే బాగుంటుందని, ఒక త్రీ కమిటీ సూచించింది. ఆ విధంగా సూచించినపుడు బొంబాయిలోగాని, ఇంకా ఎక్కడయినా పెట్టినా ఫరవాలేదని అనడం వాస్తవము. పార్లమెంటు మెంబర్సు, మన ముఖ్యమంత్రిగారు ఇక్కడనే పెట్టవలసిందని సూచించారు. కారణమేమంటే, దానికి సంబంధించిన రీసర్చ్ సెంటర్స్ ఇక్కడున్నాయి. కాని వారు ఆలోచించింది ఏమిటంటే, మెయిన్ అగ్రికల్చరల్ వయినాన్స్ కార్పొరేషన్ ఇది వరకే పనిచేస్తున్నది. దానికి సంబంధించిన వేరియస్ సెక్టార్స్, రిజర్వు బ్యాంక్ వీటికి సంబంధించిన వేరు వేరు సెక్షన్స్ వీటన్నిటిని కలిపి ఒక గ్రూపు క్రిందకు తీసుకొని రావడం జరిగింది, మొత్తము అక్కడ పెడితేనే బాగుంటుందనే అభిప్రాయానికి వచ్చి, ఇక్కడకు మార్చినట్లయితే అక్కడ నుండీ సెక్షన్స్ తరలించ

వలసిన పని ఎక్కువగా వుంటుందని అనుకొన్నారు. యింకో విషయం ఏమిటంటే రిజర్వు బ్యాంకును, నేబార్డును ఈ రెండూ ఒకేచోట క్లోజు లైజాన్‌లో కలిసి పని చేయాలి. ఈ రెండింటికి అనుకూలంగా వుంటుందని బొంబాయిలో పెట్టడం ఏర్పాటు యింది. అంతేగాని, ఆంధ్ర రాష్ట్రమని, దక్షిణాది రాష్ట్రమని నిర్దాక్షిణ్యం చేయడం గాని, కనికరం లేకపోవడం గాని జరగలేదని మనవిచేస్తున్నాను.

డా. ఎన్. చంద్రమౌళి : ఇండియా మొత్తము మీద, ఎక్కువ వరి ధాన్యము పండిస్తున్నది ఈ రాష్ట్రము. అటువంటి ఈ రాష్ట్రాన్ని ఆలక్ష్యముచేసి, బొంబాయిలో పెట్టడం ఏ మాత్రము బాగులేదు. ఇక్కడ టెలెక్స్ కమ్యూనికేషన్స్, వగైరా అనేక రకాలుగా అభివృద్ధి చెందింది ఈ రాష్ట్రము. రాజేంద్రనగరులో రీసర్చ్‌కు కావలసిన ఏర్పాట్లున్నాయి. ఆంధ్రప్రదేశ్‌ని అన్ని విధాలా అలక్ష్యము చేస్తున్నారు. అనే అపవాదు ఇదివరకే వుంది. పారిశ్రామికంగా డెవలెప్ కాలేదు. కాబట్టి, మరొక సారి కేంద్రాన్ని కన్విన్స్‌చేసి చెప్పగలరా?

శ్రీ కె. ప్రభాకరరావు : ఆంధ్ర రాష్ట్రము యొక్క లక్ష్యాలను సాధించడానికి సీనియర్ ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు ఇక్కడున్నారు. మన రాష్ట్రము యొక్క అవసరాలను తీర్చడానికి ఎటువంటి ఇబ్బందులు లేవు.

శ్రీ బి. నారాయణస్వామి (దెక్కలి) : భారతదేశము వ్యవసాయక దేశము. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయికంగా బాగా అభివృద్ధి చెందింది. అందులో గ్రామీణ వ్యవస్థ మన రాష్ట్రానికి చాలా అవసరము. ఎక్కడయినా వరవాలేదని మన అభివృద్ధి అవసరములేదని అనుకున్నట్లు కనబడుతున్నది. ప్రత్యేకంగా యింకో విషయం ఏమిటంటే, సుప్రీం కోర్టు బెంచి కూడా నిన్నటివరకు హైదరాబాదులో పెట్టాలని అన్నటువంటిది, ఈవాళ మీమాంసలో పడింది. అటువంటి అలక్ష్యము ఏవిధంగా జరుగుచున్నదో తెలుస్తున్నది. ఏ పరిస్థితిలోను ఆలసత్వం వహిస్తే, దెబ్బతినే పరిస్థితి వుంది. ఏ పరిస్థితిలోనూ గట్టి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు : మేము తీసుకొనే చర్యలన్నీ చాలా గట్టిగానే తీసుకొంటున్నాము. అన్‌రీజనబుల్‌గా మాట్లాడడం మాకు అలవాటు లేదు. కోరికలు కోరడంలో తప్పులేదు. మన కోరికలు తీర్చడం కంటే, మనకు అగ్రికల్చరల్ క్రెడిట్స్ కావలెను. ఇక్కడ సెంటర్ వుంటేనే అన్ని దొరుకుతాయి లేకపోతే లేదనేది కరెక్టు కాదు. ఇక్కడ వుండాలనేది నేను కూడా కోరుతాను. ఇక్కడ పెట్టడానికి మేము చెప్పవలసింది చెప్పాము.

శ్రీ ఎన్. విజయరామరాజు (నగరు) : గుంటూరు జిల్లాకు కాను బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు, మన రాష్ట్రానికి ప్రత్యేకంగా సౌత్ సెంట్రల్

రైల్వే జోన్ తెచ్చారు. మన ఆర్థిక మంత్రిగారు సమర్థవంతులు. వారు కూడా గుంటూరు జిల్లాకు చెందినవారే. వారు గట్టిగా ప్రయత్నము చేస్తే, తప్పకుండా అవుతుంది. ఆ కీర్తి ప్రతిష్టలు వారికే దక్కుతాయి. దయచేసి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : మా ప్రయత్నము ఏమిటంటే ముందు కేంద్ర ప్రభుత్వము సంగతి ఆటుంచండి. అగ్రికల్చరల్ రీఫయినాన్స్ కార్పొరేషన్ సెటప్ చేసే విషయంలో మనము ఆర్థిక శాఖామాత్యులను కన్విన్స్ చేయలేకపోయాము. డిస్పర్సల్ ఆఫ్ ఇండస్ట్రీస్, మరియు మరియు డిస్పర్సల్ ఆఫ్ అర్గనైజేషన్ సిటీలోదిగా వుంది. జనరల్‌గా అందరూ సిటీకి దగ్గరగా వుండాలని కోరుతారు. ఉద్యోగస్తుల పిల్లల చదువులకు వగైరా సౌకర్యాలకు కేంద్రీకృతమవుతున్నది. ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా, అగ్రికల్చర్‌ని ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా దీనిలో భాగంగా హైదరాబాదుకు తీసుకొని రమ్మనమనండి ఒకపున రాష్ట్రమే కాదు, ఇతర రాష్ట్రాలు అన్నీ కూడా ప్రయత్నిస్తాయి.

శ్రీ కె. ప్రభాకరరావు : ఇక్కడకు వస్తే నాకు నష్టమేమీ లేదు. వారు చెప్పిన సూచనలను చెప్పాను. ఎంతసేపు మనము అలక్ష్యము చేస్తున్నాము అనేది అర్గ్యుమెంట్ కాదు. దయచేసి, శోభనాద్రీశ్వరరావు గారిని నాతో ఒక గంట సేపు చర్చించమనండి. వారి వ్యాలిడ్ రీజన్స్‌ని యివ్వమనండి. మీ తరపున, ప్రభుత్వము తరపున, బ్రహ్మాండంగా ఫైట్ చేయగలనని మనవిచేస్తున్నాను.

Deaths occured Due to Adulterated Toddy at Isnapur, Adur, Etc, Villages in Medak District.

142—

*9779-Q.—Sri M. Yerraiah Reddy. (Bhadrachalam-ST) Smt, G. Dhana Suryavathi, (Nidumolu) ,Smt. M. Swarajyam (Thungathurthy) Sarvasri N. Raghava Reddy, (Nakrekal) Ch. Vittal Reddy (Narasapur) and Ch. Rajeswara Rao (Sircilla) : Will the Minister for Excise be pleased to state :

a) the no. of persons died due to adulterated toddy at Isnapur, Adur and other villages of Medak district during the 2nd week of May, 1982 ;

b) the persons responsible for this tragedy ; and

c) the action taken against the accused and the relief given to the victims and their families ?

(ఆబ్కారీ శాఖ మంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి) :

(ఎ) గ్రామాలన్నిటిలో ఏ గురు వ్యక్తులు చనిపోయారు. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

సంగారెడ్డి తాలూకా, ఇస్నాపూరులో	8 వ్యక్తులు
సంగారెడ్డి తాలూకా, పాషమైలారంలో	1 వ్యక్తి
సంగారెడ్డి తాలూకా, అందూరుతో	1 వ్యక్తి

(బి) ఇస్నాపూరు, పాషమైలారం, అందూరు గ్రామాలలోని గీత పనివారి సహకార సంఘాల సభ్యులు ఈ సంఘటనకు బాధ్యులు.

(సి) ఇస్నాపూరు, పాషమైలారంలలోని గీత పనివారి సహకార సంఘాల లైసెన్సులను రద్దు చేశారు. అందూరు గీత పనివారి సహకార సంఘం వారి లైసెన్సును ఎందుకు రద్దు చేయడానికి వారికి షోకాజు నోటీసు ఇవ్వడం జరిగింది. ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై ప్రథమ సమాచార నివేదిక అందిన మీదట పోలీసు కేసులను నమోదు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

ఈ సంఘటనలో మరణించినవారి కుటుంబాలకు ఈ దిగువ తెలిపిన సైకాలను చెల్లించారు.

ఇస్నాపూరు, పాషమైలారం	రూ. 5,9000.00
అందూరు	రూ. 1,750.00

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : ఈ గీత సహకార సంఘాల సభ్యులు యీ సంఘటనకు బాధ్యులైనవారి లైసెన్సులు కాన్సిల్ చేసినట్లు మంత్రిగారు అన్నారు. తిరిగి వారు వేరొక సొసైటీలలో సభ్యులుగా ఉన్నారు. అసలైన నీరా టావర్స్‌కు ప్రభుత్వం లైసెన్సులు యివ్వడంలేదు. నీరాలో యిటుఎంటి మందులు కలిపేవారికే లైసెన్సులు యిస్తున్నారు. అందువల్ల యీ గీత చేతకాని వారికి సొసైటీలు పెట్టుకోవడానికి లైసెన్సులు యిచ్చే విధానం ఆసలు లేకుండా చేస్తారా ?

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : కొన్ని సొసైటీలలో అట్లాగ జరిగింది. ఇపుడు స్ట్రిక్టు విజిలెన్సు పెట్టడం జరిగింది. యాక్చువల్‌గా టావర్స్ మెంబర్సుగా ఉన్న సొసైటీలకే లైసెన్సులు యివ్వడం జరుగుతున్నది. పై మూడు సొసైటీలు ఒకటి

As long as the Government does not give licence to the society, that society is almost not existent for any other person.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి : ఆడూరు నర్సాపూర్ తాలూకా. కాని మంత్రి గారి సమాధానంలో అది సంగారెడ్డి తాలూకా అని చెప్పబడింది. అది పొరపాటు. తరు

వాత యీ సంఘటనకు బాధ్యులైన వారిమీద క్రిమినల్ కేసెస్ పెట్టామన్నారు. క్రిమినల్ కేసులు ఏ సెక్షన్స్ క్రింద పెట్టబడ్డాయో వివరాలు కావాలి. ఇంత దుర్మార్గమైన, దారుణమైన విధంగా త్రాగే నీరాలో మందులు కలిపారు. దానికి పర్యవసానంగా ఎంతోమంది మరణించారు. అందుకుగాను కొన్ని సొసైటీలను రద్దు చేసారు. ఇంకో సొసైటీకి ఎందుకు రద్దు చేయకూడదని నోటీసు ఇచ్చారు. ఇపుడు నేరాలు చేసిన సొసైటీ సభ్యులే వెంటనే వాటిని టి. ఎఫ్. డి. గా మారుస్తున్నారు. ఇట్లా టి. ఎఫ్. డి. గా వారు మారకుండా ఆదేశాలు జారీ చేస్తారా ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఈ ఆన్సర్ యాక్చువల్‌గా జులై లో ప్రిపేర్ అయినది. కాని ఈ రోజు పరిస్థితి అది కాదు. 27-7-1982 నాడు అడూరు లోని సొసైటిని ఇన్సిల్ చేయడం జరిగింది. తరువాత దానిని క్రిమినల్ కేసు 804 ఏ ఐ.పి.సీ నెగ్లిజెన్స్ టు కాజింగ్ డెత్ అనే సెక్షను క్రింద బుక్ చేయడం జరిగింది. తరువాత యీ డి.ఎస్.డి. లో కూడా సభ్యత్వం యివ్వకూడదని సభ్యులు అన్నారు. యాక్చువల్‌గా డెత్‌కు కారకులైన వారిని ఎలిమినేట్‌చేసి టావర్స్‌గా ఉన్నవారిచేత, ఎలిజిబుల్ మెంబర్స్ చేత యీ సొసైటీలు ఫారమ్ చేస్తున్నాము.

శ్రీ పి. అమ్మిరెడ్డి (ఆనమర్తి) : రెండు మూడు గ్రామాలకు కలిపి ఒకేచోట యీ నీరా దుకాణాలు పెట్టడంవల్ల ఇటువంటి దుస్సంఘటనలు జరుగుతున్నాయి. అందువల్ల తాడిచెట్లవద్దనే ఆ వృత్తి చేసుకునేవారు యీ సారాను అమ్ముకోవడానికి అవకాశం కల్పిస్తారా ?

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఇట్లా చెట్లవద్దనే అమ్ముకునే వీలు కల్పిస్తే ఇంకా ఎక్కువ ఇబ్బందులు వస్తాయి.

శ్రీ డి. దినమల్లయ్య (ఇందుర్తి) : వాస్తవమైన కల్లు గీత కార్మికులకు లైసెన్సు ఇవ్వక పోవడంవల్ల ఇట్లాగ చేతకానివారు సారాలో మందులు కలుపుతున్నారు. ఇట్లాగ మందులు కలపడానికి గల కారణాలు ఏమిటి ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : గీత గీసుకునే చెట్లు తగ్గిపోవడంవల్ల, ఇటువంటి కృత్రిమ మార్గాలు అవలంబిస్తున్నారు. అందువల్ల ముమ్మరంగా తాటిచెట్లు నాటే కారంక్రమాన్ని తీసుకుంటున్నాము.

శ్రీ ఎన్. రామపరెడ్డి : మంత్రిగారు రియల్ టాపర్స్‌కు మాత్రమే సొసైటీలు ఏర్పాటు చేసుకునేందుకు పర్మిషన్ ఇస్తున్నామన్నారు. కానీ నల్లగొండలో ఏవరు అయితే వృత్తి రీత్యా టాపర్స్ కాదో ఎక్కడైతే గీసుకునేందుకు చెట్లులేవో అక్కడ లైసెన్సులు యివ్వడం జరిగింది. కాని రియల్ టాపర్స్ లైసెన్సులు కోసం అప్లికేషన్స్ పెట్టుకుండే వాటిని ప్రభుత్వం నిరాకరిస్తున్నది. అందువల్లనే యిట్లా

కృత్రిమ మందులు సారాలో కలపడం జరుగుతున్నది. కాబట్టి టూవర్స్ కొనివారికి లై సెన్సులు యిచ్చే విధానాన్ని రద్దు చేస్తారా ?

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : గౌరవ సభ్యులు చెబుతున్న సర్లగొండ సమాచారం నా దగ్గరలేదు. వారు యిచ్చిన సూచన దృష్టిలో పెట్టుకొని యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి : క్రిమినల్ కేసు క్రింద, మరణించిన తరువాత కూడా సెక్షన్ 304 పెట్టారు. హత్య చెయ్యడానికిప్రయత్నించినప్పుడు పెట్టే సెక్షన్ కూడా 304. ఇది సరికాదు. కనుక, వెంటనే 302, 307 సెక్షన్లు పెట్టడానికి ఆదేశాలు యిచ్చి, వెంటనే అరెస్టు చెయ్యడానికి ప్రయత్నిస్తారా ? రెండవది-ఇందులో అమూర్‌లో చనిపోయినవారు వున్నారు, ఆక్కడ 500 రూ.లు ఆంటున్నారు. వారికి ఆర్థిక సహాయం పెంచడానికి మంత్రిగారు పునరాలోచిస్తారా ?

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి : పీరికిచ్చిన కాంపెన్‌సెషన్ 500 రు.లు కాదు, గవర్నమెంటు ఎక్కౌంట్ నుంచి 400 రు.లు, షెడ్యూల్డు కాస్ట్స్ సర్వీస్ సొసైటీ నుంచి వెయ్యి రు.లు, మొత్తం 1500 రు.లు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి : ఇవ్వటికి యివ్వలేదు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : నేను ఆది చెకప్ చేసాను.

Misappropriation of Rice in Alur Panchayat Samithi

143—

*8304–(B) Q —Sri M. Eranna (Aluru) : Will the Minister for Panchayat Raj be pleased to state :

a) whether it is a fact that one ton of rice was misappropriated in the Aluru Panchayat Samithi and that Sri Mallesappa, B D.O was suspended ;

b) how the Government money has been recovered ; and

c) whether it is also a fact that the suspension of the B D.O. has been lifted and he was restored to duty ?

(పంచాయితీ రాజ్య శాఖమంత్రి శ్రీ సిహెచ్. దాంపూపాల్‌రెడ్డి) :

(ఎ) అవునండీ. పెద్దమొత్తంలో బియ్యం దుర్వినియోగం చేయబడినట్లు ఆరోపించబడింది.

(బి) కర్నూలు, జిల్లా పరిషత్తు జిల్లా అభివృద్ధి అధికారిని దర్యాప్తు అధికారిగా నియమించడం జరిగింది. ఆయన నుండి నివేదిక రావలసివుంది.

(సి) అవునండీ.

Non-Inclusion of Surpanches in Standing Committees in Sullurpet Panchayat Samithi

144—

*9003- Q.–Sarvasri C.V. Sesha Reddy, (Sarvepalli) N Venkataratnam Naidu (Rapur) and Pitla Venkata Subbaiah (Sullurpet) : Will the Minister for Panchayat Raj be pleased to state :

a) whether it is a fact that persons who are not Surpanches have been elected as the members of the Standing Committees in Sullurpet Panchayat Samithi and Kota Panchayat Samithi of Nellore District ;

b) whether it is also a fact that some of the Surpanches have not been elected to the Standing Committees : the number of the Surpanches who are not included in the Standing Committees of those two Panchayat Samithies and their names ; and

c) the names of the Presidents of those two Samithies ?

Answer : Sri Ch. Rambhupal Reddy :

a) Yes

b) No

c) Names of the Presidents, Kota and Sullurpet Panchayat Samithis.

1) Sri N. Chendrasekhara Reddy, President, Panchayat Samithi, Kota.

2) Sri V, Subba Reddy, President, Panchayat Samithi, Sullurpet.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) : వారిని చేర్చుకోలేదన్నారు. అందుకు కారణాలేమిటి? వారిని చేర్చుకునే ప్రయత్నం మంత్రిగారు చేస్తారా?

శ్రీ సి.హెచ్. రామభూపాల్ రెడ్డి : ఇప్పటివరకు, అందరినీ చేర్చుకున్నారు. అప్పుడు ఎపోజల్స్ లేవు ; సెకెండర్స్ లేరని చేర్చుకోలేదు, ఇప్పుడు అందరూ స్టాండింగ్ కమిటీలో వున్నారు.

(Qns, 145 and 146 Postponed)

Breach of Minor Irrigation Tanks in Cuddapah, Anantapur Etc. Districts

147—

*8903-Q-Sri D.L. Raveendra Reddy (Mydukur), Smt. K. Prabhavatamma, (Rajampet) Sri K. Venkataramaiah (Gooty) : Will the Minister for Minor Irrigation be pleased to state :

a) whether it is a fact that number of Minor Irrigation tanks were breached in between August and October months during the years 1978 and 81 in Cuddapah, Ongole Anantapur Chittoor Districts ; and

b) if so, the reasons therefor ?

చిన్న తరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు)

(ఎ) 1978 సంవత్సరం ఆగస్టు, అక్టోబరు నెలల మధ్య ఎట్టి గండ్లు పడ లేదు. అయితే 1981 సంవత్సరం లాగే నెలలో ప్రకాశం జిల్లాలో 5 గండ్లు పడ్డాయి.

(బి) ఇందుకు కారణం, ఆరగాణి ప్రాంతాల్లో పడ్డిన వివరీత వర్షాలు.

శ్రీ కె. వెంకట్రామయ్య : ఆ పిరియడ్‌లో బ్రీచెస్‌లేవు అంటున్నారు. తరువాత బ్రిచెస్ పడ్డాయి. ఆ బ్రీచెస్ రిపేరు చేశారు. ఇక ముందు యిట్లా జరగ కుండా జాగ్రత్తలు, సూపర్‌విజన్, తీసుకుంటారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇది కడప, ఒంగోలు, అనంతపురం, చిత్తూరు యీ నాలుగు జిల్లాలకు సంబంధించి నాలుగు సంవత్సరాలలో జరిగిన పరిస్థితి గురించిన ప్రశ్న. ఒంగోలు జిల్లాకు సంబంధించి మంత్రిగారు సింపుల్‌గా లేదు అన్నారు. ఈ మధ్య కాలంలో తుపాను వచ్చింది. ఎన్ని చెరువులు గండ్లు పడ్డాయో ఎంత డబ్బు ఖర్చు పెట్టారో మీ డిపార్టుమెంటును కనుక్కుని చెబుతారా మంత్రి వర్యా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : వారు 1978-81 సంవత్సరాలలో ఆగస్టు, అక్టోబర్ నెలల మధ్య వివరాలు అడిగారు. మిగిలిన నెలలో కొన్ని బ్రీచెస్ అయినని. కడపలో మూడు : ప్రకాశం జిల్లాలో రెండు, కడపలో ఇంకొకటి, అనంతపురంలో రెండు, వీటికి వెంటనే రింగ్‌బెడ్స్ వేసి, స్టాండింగ్ క్రాప్ నష్టపడకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. బ్రీచెస్ అన్నీ యీ సీజన్‌లో క్లోజ్ చేస్తారు.

Refund of the Amounts Recovered Under Compulsory Deposit Scheme

148-

*9823 Q-4Sri M. Omkar (Narasampet) : Will the Chief Minister be pleased to state :

a) whether it is a fact that amounts recovered under compulsory deposit scheme due to several employees in the G.A.D. (Secretariat) have not been refunded to the employees concerned till date ;

b) whether there are any instructions to arrange for the refund within the specified period :

c) if so, the reasons for the violation of such instructions ;

d) the officers responsible for the abnormal delay ; and

e) the action taken against them ?

శ్రీ బి. వెంకట్రామ్ (ముఖ్యమంత్రిగారు)

(ఎ) లేదండీ.

(బి) అవునండీ. పెచ్చు తరగతి ఉద్యోగులకు సంబంధించి నిర్బంధ డిపాజిటు ఖాతాలో నిలిచివున్న మొత్తాలను వారి జి.పి.ఎఫ్ ఖాతాలకు జమ కట్టవలసిందని, నాల్గవ తరగతి ఉద్యోగులకు నగదు చెల్లించవలసిందని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆ ప్రకారంగా చర్య తీసుకోబడింది.

(సి) ఆదేశాలు ఉల్లంఘించడం జరగలేదు.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం ఓంకార్ : ఎ కి సమాధానంగా లేదు అన్నారు ముఖ్యమంత్రిగారు, ఏ సమయంలో యివ్వవలసింది ఏ సమయంలో చెల్లించాలో చెబుతారా?

శ్రీ బి. వెంకట్రామ్ : వస్తు ఇన్‌స్టాల్‌మెంట్ 6.75లో ఇవ్వడం జరిగింది సెకెండ్ ఇన్‌స్టాల్‌మెంట్ 4-76లో ఇవ్వడం జరిగింది. థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్ జూన్ 77లో ఇవ్వడం జరిగింది. పోర్తు ఇన్‌స్టాల్‌మెంట్ జూన్ 78లో ఇవ్వడం జరిగింది. ఫిఫ్త్ యింకా పే చెయ్యలేదు.

శ్రీ ఎం. ఓంకార్ : ఫిఫ్త్ ఎప్పుడు పే చెయ్యవలసి వుంది ; దాని డ్యూడేట్ ఏమిటి?

శ్రీ బి. వెంకట్రామ్ : కేంద్ర ప్రభుత్వం వారు చెప్పిన ప్రకారం ఆగస్టు-82 లోపల. చెక్స్ రెడీగా వున్నాయి. ఈ నెలాఖరులోగా యివ్వడం జరుగుతుంది.

Opening of Working Women Hostels in All Municipal Towns

149—

*8756-Q.-Sri A. Mohan Reddy (Thamballapalle) : Will the Chief Minister be pleased to state :

a) the number of the Working Women's Hostels in the State : and

b) whether there is any proposal to open Working Women's Hostels in all the Municipal Towns in the State ?

శ్రీ బి. వెంకట్రామ్ :

(ఎ) శ్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టరు వారిచే మూడు హాస్టళ్లు, స్వచ్ఛంద సంస్థల వారిచే ఎనిమిది హాస్టళ్లు నడపబడుతున్నాయి,

(బి) లేదండీ. అయితే ఉద్యోగాలు చేసేవారికి ప్రతి జిల్లా ప్రధాన కార్యస్థానాలలో కనీసం ఒక హాస్టలును సమకూర్చాలని ప్రభుత్వం ఆశిస్తుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : బి కి లేదు అన్నారు, తరువాత, మళ్ళీ ఆదేశించింది అన్నారు. అంటే ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్సులోనూ వర్కింగ్ వుమెన్స్ హాస్టెల్ ఏర్పాటు చెయ్యాలనే విధాన నిర్ణయం తీసుకున్నారా; ఇప్పుడు ఎన్ని జిల్లా హెడ్‌క్వార్టర్సులో వున్నాయి; అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్సులోను ఎప్పట్లోగా కంప్లీట్ చేస్తారు;

శ్రీ బి. వెంకట్రామ్ : ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్సులోను ఒకటి వుండాలనే వుద్దేశం వున్న మాట వాస్తవమే. పోతే, హైదరాబాదులో ఒకటి వుంది ; విశాఖపట్నంలో ఒకటి వుంది. గుంటూరులో ఒకటి వుంది. వలంటరీ ఆర్గనైజేషన్స్ నడుపుతున్నది భారత్ మహిళా మండలి వారు విజయవాడలో ఒకటి నడుపుతున్నారు. బాక్‌వర్డు క్లాసెస్ ఫర్ బాయ్స్ అండ్ గరల్స్ వరంగల్లులో ఒకటి నడుపుతున్నారు. వై.ఎం.సి.ఎ వారు హైదరాబాదులో ఒకటి నడుపుతున్నారు. ఆలిండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ వారొకటి నడుపుతున్నారు. అలాగే, కాకినాడలో కూడా ఒకటి నడుపుతున్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఎక్కువగా హైదరాబాదులో వున్నట్లు వుంది. కాని, ఆంధ్రప్రదేశ్‌లో 28 జిల్లాలున్నాయి. అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్సులోను కనీసం ఒకటి చొప్పునయినా ఎప్పట్లోగా ఏర్పాటు చేస్తారు; మహిళలకు వున్న

ఇబ్బందులు ముఖ్యమంత్రిగారికి తెలియనివి కాదు. కవీసం ఎప్పట్లోగా ప్రతి జిల్లా కేంద్రంలోను ఒకటి చొప్పనయినా నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటారు?

శ్రీ బి. వెంకట్రామ్ : అది నిధులను బట్టి చేయడం జరుగుతుంది. ఇవి రెంటెడ్ బిల్డింగ్సులో నైనా ఏర్పాటు చెయ్యడం మంచిదని నా వుద్దేశం. ఆ విధంగా డైరెక్టర్ ఆఫ్ వుమెన్స్ వెల్ ఫేర్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తాము.

శ్రీ కె. వెంకట్రామయ్య : వర్కింగ్ వుమెన్స్ హాస్టెల్స్ ఎక్కడెక్కడ వున్నాయో వివరాలు చెప్పారు. అందులో, రాయలసీమలో ఒక్క హాస్టెల్ కూడా లేదు. నాలుగు జిల్లాలు, చాలా వెనుకబడిన ప్రాంతం, చాలా ముఖ్యమైన విషయం, అక్కడ ఏర్పాటు చెయ్యడానికి ఎందుకు యోచించలేదు? దీని నిర్మాణ వ్యయం రాష్ట్రప్రభుత్వం భరిస్తుందా ; కేంద్రప్రభుత్వం భరిస్తుందా? ఒకవేళ, సెంట్రల్ గవర్నమెంటు ఎయిడ్ వస్తూ వుంటే, ఎందుకని రాయలసీమలో యింతవరకు ఏర్పాటు చెయ్యలేదు? ఆ విధంగా పెట్టాలని ఎందుకని యోచించలేదు?

శ్రీ బి. వెంకట్రామ్ : ఇదివరకు ఎందుకు యోచించలేదో నేను చెప్పలేను, ఇప్పుడు ఎందుకు యోచనచేస్తున్నామో చెప్పాను.

10 A.M.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : ఈ హాస్టలు పెట్టడానికి ప్రభుత్వానికి ఎంత ఖర్చు అవుతుంది? వాలంటరీ ఆర్గనైజేషన్సు ముందుకు వస్తే ప్రభుత్వం ఏమైనా సహాయం చేస్తారా? అందుకు ఏమైనా కండిషన్సు ఉన్నాయా?

శ్రీ బి. వెంకట్రాం : ప్రభుత్వం నడిపితే ఎంత అవుంతుందనే దానిపై నా వద్ద డిటైల్సు లేవు,

శ్రీ పి. జనార్ధనరెడ్డి . మా జిల్లాలో పెట్టదలచుకుంటే ఏమి కండిషన్సు ఉంటాయని

శ్రీ బి. వెంకట్రాం : ప్రైవర్‌గా ఆర్గనైజ్ చేసి కొంత ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తే మాచింగ్‌గా కొంత సహాయం చేస్తాం.

L A Q Postponed from 4-8-1982

64—

Running of Arrack Shops Without Licenses.

*9434 Sri M Jayaramulu (Wanaparthy) : Will the Minister for Excise be pleased to state :

a) The number of arrack shops running without licences in the State ; and

b) whether there is any proposal with the Government to prevent the same ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :

ఎ) బి) లై సెన్సులు లేకుండ నడిపే సారాయి దుకాణాలు రాష్ట్రంలో లేవు. ఆ విధంగా నడుపుతున్న సందర్భం ఏదైనా ఆబ్కారీ శాఖ దృష్టికి వచ్చినప్పుడు సంచార బృందాలు. అమలు సిబ్బంది వెంటనే చర్య తీసుకుంటున్నారు.

శ్రీ జయరాములు : మంత్రిగారు చల్లగా లై సెన్సు లేకుండా సారాయి దుకాణాలు లేనే లేవు అన్నారు. నా నియోజక వర్గంలో లై సెన్సు లేకుండా సారాయి దుకాణాలు 64 ఉన్నాయి. వారు వస్తే చూపిస్తాను. వాటికి లై సెన్సు ఇచ్చి వేలం వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కదా. అట్లా ఎందుకు చేయరు ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఎక్కడైనా లై సెన్సు లేకుండా దుకాణం నడుపుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వస్తే ....

శ్రీ జయరాములు : నేనే ప్రభుత్వానికి ఇచ్చాను.

డాక్టర్ వై. ఎస్ రాజశేఖరరెడ్డి : ఎక్కడైనా ఉంటే మా దృష్టికి వచ్చినప్పుడు.... as and when they are brought to our notice or when we come across them we immediately regularise them.

శ్రీ ఎం. శ్రీనివాసరావు (నాగర్ కర్నూలు) : పెద్ద ఎత్తున ఇల్లీగల్‌గా అన్ని గ్రామాలలోను లై సెన్సులు లేకుండా షాప్స్ ఉంటున్నాయి. తాలూకాలో ఎన్ని గ్రామాలుంటే అన్ని చోట్ల నడుస్తున్నాయి. వాటిని రిగ్యులరైజ్ చేస్తే రాబడి పెరుగుతుంది కదా. దీనిని ఒక క్రాష్ ప్రోగ్రాంగా తీసుకుని లై సెన్సు లేకుండా నడిచే చోట్ల రెగ్యులరైజ్ చేసి ఆదాయం పెంచే చర్య తీసుకుంటారా ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : ఇప్పుడే జరుగుతోంది. శ్రీనివాసరావు గారు చెప్పినట్లు ఇంకా చర్యలు తీసుకుని ఆదాయం పెరగడానికి చూస్తాం.

శ్రీ కె. వీరారెడ్డి (అమరచింత) : హరిజన వాడలలోను స్కూల్సువద్ద దేవాలయాల వద్ద సారాయి దుకాణాలు పెట్టకూడదని ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. వాటిని పాటించకుండా మెయింటేన్ చేస్తున్నారు. వాటిని ఆపడానికి ప్రయత్నం చేస్తారా ?

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి : దేవాలయాల వద్ద కాని స్కూల్సు వద్ద కాని ఆరక్ షాప్స్ ఉండకూడదు. కొంత దూరం లోపల ఉంటే తీసివేయడానికి చర్య తీసుకుంటాము.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట) : ఎన్ని ఒరిజినల్ పాప్స్ ఉన్నాయో అన్ని బ్లాక్ షాప్స్ ఉన్నాయి. 1980-81 లో బ్లాక్ షాప్స్ రెగ్యులరైజ్ చేసి క్రొత్తగా లైసెన్సు ఇచ్చారు. క్రొత్తగా లైసెన్సులు ఇవ్వకూడదనే నిబంధన సడలించి 1982-83 లో లైసెన్సు లేని వాటిని రెగ్యులరైజ్ చేయడానికి ఆలోచిస్తారా ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : తప్పకుండా.

శ్రీ డి. చిన మల్లయ్య : తాలూకా లెవలులో హ్రాజులయిన తరువాత లైసెన్సులు లేకుండా గ్రామాలలో అమ్ముతున్నారు. దీనిని నిరోధించడానికి చర్య తీసుకుంటారా ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : 1980-81 లో ఉన్న ప్రకారంగా చిన్న కంట్రాక్టర్లకు, మేలు జరిగేట్లు చేయాలి అనుకుంటున్నాము. తాలూకాలలో జిల్లాలలో జరగడం లేదు. ఎక్కడైనా ప్రభుత్వానికి రెవెన్యూ రాకపోతే తాలూకా లెవెలులో చేస్తున్నాం. జిల్లాలో పూర్తిగా చేయడం ఎక్కడా జరుగలేదు, జరుగదు.

శ్రీమతి ధన సూర్యావతి : జిల్లాలలో జరగడం లేదంటున్నారు. చాలా చోట్ల జరుగుతోంది. ఒకసారి ట్రిప్ వేసుకుని చూస్తే తెలుస్తుంది. గుడివాడ తాలూకాలో చిన్న వడ్డిగూడెం వంతెన వద్ద లైసెన్సు లేకుండా షాప్ నడుస్తున్నది. అక్కడ యువకులు త్రాగి అటూ ఇటూ వెళ్లే స్త్రీలను ఇష్టం వచ్చినట్లు ఆల్లరి చేస్తున్నారు. దీనిపైన చర్య తీసుకుంటారా ?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన చోట వెరిఫైచేసి ఏ మైనాసమస్య ఉంటే సరిదిద్దుతాము.

Concessions of Stamp Duties And Registration Fees To Small Farmers

150—

*9640-Q-Sri Ch Vittal Reddy (Narasapur) : Will the Minister for Revenue be pleased to state :

a) whether it is a fact that it has been announced in the Legislattive Assembly and Legislative Council on 31-3-1982 that concession of Stamp duties and Registration fees would be given to the small farmers and weaker section people ; if so, when orders will be issued for providing the concessions ;

b) whether it is a fact that it was announced that remission would be given for the Registration fees and stamp duty fees to be paid in respect of the loans drawn by the ryots having 5 acres of wet and 10 acres of dry land, from Co operative Societies,

Agricultural Development Banks, Scheduled Banks and Rural Banks and the fees to be paid for encumbrance certificates :

c) whether specified orders will be given immediately in view of the fact that the ryots have to incur heavy loss in case of delay ; and

d) if so, the time by which the orders will be issued ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి (రెవెన్యూ మంత్రి) :

ఎ) బి) సి) డి) అట్టి సందర్భాలలో స్టాంపు డ్యూటి, రిజిస్ట్రేషను రుసుములు మినహాయించినట్లు ప్రకటించాను. 1979, ఫిబ్రవరిలో ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

(జి. ఓ. ఎం. ఎస్. నెం. 221 రెవెన్యూ, తేదీ 2-2-79, జి. ఓ. ఎం ఎస్. నెం. 125, రెవెన్యూ శాఖ తేదీ. 29-1-82)

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి : ఐదెకరాల మాగాణి పదెకరాల మెట్ట ఉన్న రైతులకు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేటు విషయంలో మినహాయించడం లేదు. సమితి స్థాయిలో అన్ని బ్యాంకులలో డబ్బులు తీసుకుంటున్నారు. మంత్రిగారు తీసుకోవడం లేదన్నారు. ఆ జీవో ఏమిటో దేబిలుపై పెట్టిస్తారా ?

శ్రీ ఎన్ జనార్దనరెడ్డి : తప్పకుండా రేపు ఉదయమే పెడతాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ కన్సెషన్ కమర్షియల్ బ్యాంక్స్‌కి కూడ యివ్వబడినదా ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : రెవెన్యూ డిమాండ్‌పైన వారు ఈ విషయాన్ని చెప్పారు నా జవాబులో సమాధానం చెప్పినపుడు వారు యిక్కడ లేరు. కమర్షియల్ బ్యాంక్స్‌కి కూడ ఈ కన్సెషన్ యివ్వబడింది. ఆ మేరకు జి. ఓ. వుంది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : లోగడ ఈ కన్సెషన్ 10 ఎకరాల మాగాణి, 20 ఎకరాల మెట్టగల రైతులకు వుంది. ఆ లోపల వున్నవారికి స్టాంప్ డ్యూటీ లేదు. ఏ ఎకరాలకు తగ్గించారు. అప్పు తీసుకొనేదానికి స్టాంప్ డ్యూటీ ఏమిటి ? షేమ్‌ఫుల్ విషయం. ఈ సదుపాయాన్ని 10 ఎకరాలు మాగాణి, 20 ఎకరాల మెట్టగల వారికి పర్తింపచేస్తారా ?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : కన్సెషన్ యివ్వడం షేమ్‌ఫుల్ అంటున్నారేమో తెలియదు. నేను యిచ్చిన ఆర్డర్సు ఎవైతే వున్నాయో వాటిని టేబుల్‌పైన పెడతాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి : ఈ జి.ఓ. ఎప్పుడు యిస్యూ అయినది. 1979 నుంచి రాయితీలను రైతులకు యివ్వడంలేదు. ఆ జి.ఓ. యిస్యూ అయిన డేట్ నుంచి మినహాయించటానికి ఆదేశాలిస్తారా ?

శ్రీ ఏన్. జనార్దనరెడ్డి : 1679 ఫిబ్రవరిలో ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని చెప్పాను.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

150-A—

Large Scale Adulteration and Sale of Toddy in Nagar Kurnool Town Today Depot

S.N.Q. No. 9962-A : Sarvasri M. Srinivasa Rao (Nagarkurnool) and K, Veera Reddy : Will the Minister for Excise be pleased to state :

a) Whether complaints were made to the Hon. Minister for Excise by M. Srinivasa Rao MLA and others about large scale adulteration and sale of today in Nagarkarnool town toddy depot ;

b) the action taken on the representation ;

c) Whether the adulteration at Nagarkarnool town toddy depot will be stopped ?

(డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి)

ఎ) అవునండి.

బి) 21.1.1982 న అబ్కారీ ఇన్‌స్పెక్టరు నాగర్‌కర్నూలు గ్రూపు కల్లు డిపోను తనిఖీ చేశారు. కల్లులో క్లోరల్ హైడ్రేటు కలవబడినట్లు రసాయన పరీక్షకుడు కనుగొన్నారు. 21.1-1982 న ఆ కల్లు డిపోపై కేసు నెం. క్రయిములో ఒక కేసు రిజిస్టరు చేసి, కాఖావరమైన చర్య తీసుకోవడం జరిగింది. నాగర్‌కర్నూలు, గీత వృత్తివారి సహకార సంఘం అధ్యక్షుడిని తొలగించి ఆయనపై అభియోగం మోపారు.

20-4-1982, 22-7-1982 తేదీలలో నాగర్‌కర్నూలులో I, II కల్లు దుకాణాలపైన పాలెం గ్రూపు కల్లు డిపో పైన ఆకస్మికంగా తనిఖీ జరిగింది. కల్లులో క్లోరల్ హైడ్రేట్ కల్తి చేయబడలేదని కనుగొనడం జరిగింది.

సి) ప్రస్తుతం నాగర్‌కర్నూలు పట్టణంలో కల్లు డిపో లేదు. కల్లు దుకాణాలను అకస్మికంగా తనిఖీలు చేసి, అక్కడక్కడే మచ్చులను పరీక్షచేసి, కల్తీకి సంబంధించిన నేరాలను అరికట్టడానికి అన్ని విధాల కృషి చేయ మని సబార్డినేటు అధికార్లందరికి ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

శ్రీ ఎం. శ్రీనివాసరావు : నేను కాకుండా ఇతరులెవరైన కంప్లైయింట్ చేశారా? ఇంకా ఎవరు చేశారు? నాగర్ కర్నూలులో టాడీ డిపో లేదని అన్నారు. నేను అక్కడి శాసనసభ్యుణ్ణి. రోజూ చూస్తున్నాను. అక్కడ డిపో వుంది. వారి అధికారుల రిపోర్టును ఆధారం చేసుకొని డిపో లేదని మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. మరల పరిశీలన చేయించండి. రెండవసారి వచ్చినట్లు చెబుతున్నారు. విజిలెన్స్ వారు వచ్చేటపుడు టెలిఫోన్‌చేసి రావడంవల్ల డిపోవారు జాగ్రత్తపడుతున్నారు. కల్లు షాపు రోడ్ మీద వుంది. లారీలలో నీరు తీసుకువచ్చి కలుపుతున్నారు. 81లో 10 మంది చనిపోయారు. 3 రోజుల క్రితం ముగ్గురు చనిపోయారు. లాస్ట్ స్కేల్‌లో అడల్టెరేషన్ జరుగుటవల్ల చచ్చిపోతున్నారు. వెంటనే చర్య తీసుకోవాలి. విజిలెన్స్ వారిని పంపితే నేను పట్టిస్తాను. వీరు అక్కడి వారితో చేతులు కలిపితే ఎట్లా?

డాక్టర్ వై. ఎస్ రాజశేఖరరెడ్డి : కంప్లైయింట్ యిచ్చిన యితరులు 1. శ్రీ రాజేశ్వరరావుగారు, శోభనాద్రీశ్వరరావుగారు, శ్రీ సుంకర సత్యనారాయణ గారు. నాగర్ కర్నూలులో కల్లు డిపో లేదని నా దగ్గర వున్న రిపోర్టులో వుంది. వారు చెప్పినట్లు రీవెరిపై చేయిస్తాను. విజిలెన్స్ అధికారులు ముందుగా టెలిఫోన్ చేసి వెడుతున్నారు. వారు జాగ్రత్తపడుతున్నారని అంటున్నారు. గౌరవసభ్యులు ఒప్పుకొంటే ఆయన నేను కలిసి ఎవరికి తెలియకుండా వెళ్లేటపుడు అధికారులను తీసుకొని వెడతాము.

శ్రీ పి. జనార్దనరెడ్డి మెడికల్ రిపోర్టులో దేనివల్ల చనిపోయారని నిర్ధారణ అయినది? మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఒకసారి 30 మంది చనిపోయారు. పెద్ద కంట్రాక్టర్స్ ప్రభుత్వంతో కుమ్మక్కు ఆవడం వల్ల ఇది జరుగుతున్నది. ఇటువంటివి జరగకుండా ఏమైనా ఆలోచన చేస్తే బాగుంటుంది. ప్రజల ప్రాణాలు అంటే మంత్రులకు లెక్క లేదు. నలుగురు చనిపోయారని మంత్రిగారు నవ్వుతున్నారు. ఏ మందువల్ల చనిపోతున్నారు?

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి : కల్లులో క్లోరల్ హైడ్రేట్ కలవడం చాల సంవత్సరాలుగా జరుగుతోంది. ఈ కమ్యూనిటి నుంచి వచ్చిన చాలమంది సభ్యులకు తెలుసు. చాలమంది నా దగ్గరకు వచ్చి తగు మోతాదులో కలుపుకొంటే సెష్టం లేదు. కొన్ని చోట్ల ఆది కలపనిదే కల్లు త్రాగరు అని చెప్పారు. అది కరెక్టు

తగు మోతాదులో కలుపుకొంటే ఎక్కువ నిషా వస్తుంది. నిద్రమాత్రలు తగు మోతాదులో తీసుకొంటే నిద్రవస్తుంది. ఆదే 30 మాత్రలు తీసుకొంటే చనిపోతారు. 4 నెలల క్రితంవరకు ఆధికారులు చూసీ చూడనట్లు వుండేవారు. మే నెలలో మెదక్‌లో 5 మంది చనిపోవడంవల్ల రెమిడీ మెజర్స్ తీసుకొనడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : నాగర్ కర్నూలు తాలూకాలో 500 చెట్లను 25 పైసలకు రెంట్‌కు పెడితే ఆటువంటి కల్లు గాక ఏమి అమ్ముతారు. రెంట్ తగ్గించక పోతే కల్తి కల్లు అమ్మకుండా ఏమి చేస్తాము. రెంట్ తగ్గిస్తారా?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : దాని గురించి పరిశీలిస్తాము.

150—B

Misappropriation of Funds in Nandigama Panchayati Samithi, Krishna District.

S.N Q. No. 9961–Y : Sri B. Rama Rao (Jaggayapet) : Will the Minister for Panchayat Raj be pleased to state :

a) Whether there are any complaints regarding misappropriation of funds nnd misuse ot powers against Nandigama Panchayati Samithi, Krishna District ;

b) whether it is also a fact that the president of the Panchayati Samithi distributed the amount for the construction of houses to weaker section people without any orders ;

c) if so, the action taken in this regard, and

d) if not, the reasons therefor ?

The Minister for Panchayati Raj (Sri Ch. Ram Bhupal Reddy:

a) Yes Sri B. Rama Rao, M.L.A , has put in a representation against the President, Panchayat Samithi, Nandigama alleging misappropriation of funds and misuse ot powers.

b) An amount of Rs. 45,800/ allotted to the Panchayat Samithi, Nandigama for the construction of 229 low cost houses in three villages was diverted subsequently to eleven villages as reported by sub Collector, Vijayawada ;

c) The matter is being equired into by sub Collector, Vijayawada;

d) Does not arise.

(No supplementaries)

Short Notice Question Postponed From 4-8-1982

50--A

Asiad's offer to Complete the new Andhra Pradesh Guest House Complex, new Delhi

S.N.Q, No. 9957-F : Sri P. Janardhan Reddy (Kamalpur) : will the Chief Minister be pleased to state :

a) Whether it is a fact that the Asiad has offered to take up and complete the New Andhra Pradesh Guest House Complex New Delhi (now under construction) ;

b) whether it is also a fact that the State Government have not taken advantage of the offer ; and

c) the reasons therefor ?

(శ్రీ బి. వెంకట్రాం :)

(ఎ) లేదండీ.

బి,సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ పి. జనార్దనరెడ్డి : వారు ఆడిగినట్లు చేత్రికలలో వార్త వచ్చింది. ముఖ్య మంత్రిగారు లేదని సమాధానం చెబుతున్నారు.... ...

శ్రీ బి. వెంకట్రాం : దానికి నన్నేంచెయ్యమంటారు? మమ్మలను ఆడిగినట్లు వచ్చిన వార్త నిజం కాదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి : కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టి చాలాకాలమైంది. ఎప్పటికి పూర్తి అవుతుంది?

శ్రీ బి. వెంకట్రాం : ఫిబ్రవరి 1983కి పూర్తి అవుతుంది.

BUSINESS OF THE HOUSE

Sri M. Venkaiah Naidu : Sir, what happened to the Health Minister ? He has not bome so far. What is it ? Are we helpless ? Let the Chief Minister explain for the absence of his colleague who is supposed to be the Leader of the House.

Sri B. Venkatram : Sir, it must be due to some unavoidable reason. I believe there was a telephonic call from him stating that he is coming. He has started and I do not know what has happened on the way. I shall check it up.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, ఈ రోజు చాలా సుదినం, ముఖ్య మంత్రిగారు సభలో వున్నారు. వారిచ్చిన అనేక హామీలు వున్నాయి. అనేక విష యాలు వారు ఇదివరలో సభలో లేకపోవడం వల్ల వాయిదా వేసినవి వున్నాయి. ఈ సమావేశంలోనే స్పీకరు ఎన్నిక జరుపుతామన్నారు. ఆ విషయం ఏమైందిఁ శ్రవణ్ కుమార్ గారి నివేదిక ఎప్పుడు టేబుల్ పై పెడతారుఁ లేలుగు మహాసభలకు సంబం ధించిన నివేదిక విషయం ఏమైందిఁ ఇటువంటివి చాలా విషయాలు వున్నాయి. వీటినన్నింటిని గుర్తు పెట్టుకొని ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది కాని మేము మాటిమాటికి అడిగితే బాగుండదు.

శ్రీ బి. వెంకట్రాం : వాగ్దానాలన్నీ పాటిస్తాము. స్పీకర్ ఎన్నిక కూడా ఈ సమావేశంలోనే జరుగుతుంది.

Sri V. Sobhanadreeswara Rao : When I asked about the election of the Speaker he has told categorically that he would hold the election during this Session.

Sri B. Venkatram : I am going to discuss with the Hon. Deputy Speaker and fix up a date.

శ్రీ జి. మల్లిఖార్జునరావు (గురజాల) : అధ్యక్షా, నేను నాగార్జునసాగర్ రైట్ కెనాల్ గురించి అడిగాను. వర్షాభావం వల్ల అక్కడ నీరు ఫుల్‌గా వదలటం లేదు. బ్రీచ్ అవుతుందని తక్కువగా వదులుతున్నామని చెప్పారు. ట్రాన్స్‌ప్లాన్ టేషన్ పది వర్మంటు కూడా కాలేదు. కొన్ని కాల్వలు మూసివేస్తున్నారు. నీరు ఎక్కువగా ఇవ్వాలి. ట్రాన్స్‌ప్లాన్‌టేషన్ అయ్యేవరకు ఇస్తారాఁ

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఎడమ కాలువకు సంబంధించి కూడా మేము ఇచ్చాము. చాలా భాగం నాట్లు పడలేదు. ఫిబ్రవరి వరకూ నీరు వదులుతామని చెప్పారు. ఇప్పుడు వేరుసెనగ వేసుకోటానికి అవకాశం వుంది కనుక ఫిబ్రవరి వరకూ నీరు వదలాలని ఆదేశాలు పంపిస్తారాఁ వాసుదేవరావుగారు కూడా దీనికి సంబంధించి 329 ఇచ్చారు. మేము కూడా ఇచ్చాము.

శ్రీ బి. వెంకట్రాం : వాసుదేవరావుగారు ఇచ్చిన దానికి నేను సమాధానం చెప్పాను. మరల ఇచ్చారేమో నాకు తెలియదు. దీని గురించి రేపు హౌస్‌లో చెబుతాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : మాకు సంబంధించింది ఒక 329 వాయిదా వేశారు. నెల్లూరు ఇరిగేషన్....

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : అరవ తేదీ వస్తుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : ముందు వచ్చినవి ముందుగా తీసుకోండి, చాలా ముఖ్యమైన సమస్యలు వున్నాయి. ట్రిబ్యునల్ ఆర్డరు మీద మేము 329 ఉదయం ఇచ్చాము. అది తొందరగా వచ్చేట్లు చూడండి. నాగేశ్వరరావుగారిని రిఇన్‌స్టేట్ చేస్తూ, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ ట్రిబ్యునల్ ఆర్డర్ పాస్ చేసింది. అతి త్వరగా వచ్చేట్లు చూడండి.

ఈ సమయంలో మంత్రి శ్రీమదన్ మోహన్ సభలోకి ప్రవేశించారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : 62 ప్రశ్నను తీసుకున్నారు.

ORAL ANSWER TO QUESTION

L.A.Q. Postponed from 4-8-1982

62--

Financial Help to Sri P. Gopala Krishna of Nellore For Donation of his Blood Voluntarily.

8966 ; Sri S. Chandramouli (Chirala) : Will the Minister for Health and Medical be pleased to state ;

a) Whether it is a fact that Sri Pellakuri Gopala Krishna of Nellore has donated his blood voluntarily and free of cost more than thirty five times ;

b) whether it is also a fact appeals and representations were made to the Chief Minister to help that noble soul as he is now in economically distressed condition ; and

c) the steps taken in this regard ?

The Minister for Medical and Health (Sri A. Madan Mohan) :

a) There is no recorded evidence. However, Sri Pellukuri Gopalakrishna of Nellore has been requested to furnish the particulars, but so far there is no reply from him.

b) No, Sir.

c) Does not arise.

డా. ఎన్. చంద్రమౌళి : పెల్లకూరి గోపాలకృష్ణగారిని అన్ని పత్రికలు 9-30 A
పొగిడాయి. వారు 35 సార్లకు పైగా రక్తదానం చేశారు. జైలుకు వెళ్లారు. వారు లాయరు, వారిప్పుడు ప్రాక్టిసు చేయలేని స్థితిలో వున్నారు. నివేశన స్థలం లేదు. వారు స్థలం కొరకు ఆర్జి పెట్టుకున్నా కలెక్టరు ఖాతరు చేయలేదు. వారు స్వాతంత్ర్య యోధులు. వారికి సహాయ పడతారా?

Sri A, Madan Mohan : There is no recorded evidence of his having donated blood number of times. However, it is his own statement that he donated blood at the General Hospital, Madras. We have actually written to them asking them to furnish information. The moment we get these particulars and if it is corraborated by facts, Government will consider sympathetically.

డా ఎన్. చంద్రమౌళి : తమ ద్వారా పంపిస్తాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) : రక్త సేకరణకే కాదు కూడా ఎప్పుడైనా వారు రక్తదానం చేశారు. వారిని మద్రాసులో గౌరవించారు కూడా. వారు స్వాతంత్ర్య యోధులు. వారి నుండి అప్లికేషను రాకపోయినా అటువంటి త్యాగధనునికి అనేక మంది ప్రాణాలు కాపాడిన వారికి సహాయపడటం ధర్మం, ఇంట్లో స్థలం ఇచ్చి గాని, భూమి ఇచ్చి కాని సహాయపడతారా?

Sri A. Madan Mohan : In addition to what he said, we have asked for details from D M. & H.D. Nellore. Our Preventive Medicine Office also has written a letter on 10th February, 1962 To Mr. Gopalakrishna himself asking him to furnish particulars. As far as giving him some ass stance is concerned, we have not received any representation either addressed to us or addressed to the Chief Minister from the office of the Chief Minister to our office

డా. ఎన్. చంద్రమౌళి : వారు ముఖ్యమంత్రిగారికి పంపించారు. వారి ఫైల్‌లో పుండి వుంటుంది.

MATTERS UNDER RULE 329

re : Death of Sri Habibullah, former M.L.A., at Rayachoti, Cuddapah District.

శ్రీ నిజాంవలి (కదిరి) : అధ్యక్ష్యా, నెల్లూరు జిల్లా రాయచోటి నగరపంచాయతీ సభలోనే మాజీ శాసనసభ్యులు శ్రీ హబీబుల్లాగారి మరణానికి సంతాపతీర్మానం పాస్ చేయడం జరిగింది. ఈరోజు నేనుసభ దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాదలిచాను. హబీబుల్లాగారు చాలా మంచి వ్యక్తి, కడప జిల్లాలో మైనారిటి వర్గాలను ఆకర్షించిన వ్యక్తి, మొత్తం ప్రజలనే ఆకర్షించిన వ్యక్తి, రాయచోటిలో జూన్ 10వ తేదీన ఒక బస్సు కండక్టరుకు, ప్యాసెంజరుకు, మధ్య చిన్న పగాదా వచ్చి క్రమేపీ రెండు వర్గాల మధ్య ఘర్షణగా మారింది, ఆ సందర్భంలో పోలీసులు కాల్పులు కూడా జరపడం జరిగింది. ఆ సందర్భంలోనే ఒక వర్గంపై 120 మందిపై కేసులు

మరొక వర్గానికి చెందిన 140 మందిపై కేసులు పెట్టటం జరిగింది. ఆ కేసుల వివరాలలోనికి ఇప్పుడు నేను వెళ్లదలచుకోలేదు ఈ సంఘటన జరిగినప్పుడు హబిబుల్లాగారు పంచాయతీ సమితిలో సమితి ప్రెసిడెంటుతో ఏవో సఘ్నస్యాల గురించి చర్చిస్తూవున్నారు. ఈ ఘర్షణకూ, హబిబుల్లాగారికి ఎలాటి సంబంధమూ లేదు. ఆ ఘర్షణలో ఒక వ్యక్తి మరణించిన సందర్భంలో హబిబుల్లాగారిపై మూడో కేసు పెటి ఆయనను అరెస్టు చేయడం జరిగింది. ఆన్ 11వ తేదీ యంత్రాంగం నాలుగు గంటల సమయంలో పోలీసులు హబిబుల్లాగారి ఇంటి తలుపు తట్టారు. తలుపు తీయకపోతే తలుపు పగలగొట్టారు. మూడు తలుపులు పగలకొట్టారు, లోపలకు వచ్చారు. అక్కడి సబ్ఇన్స్పెక్టరు కాకుండా చక్రాయిపేట పోలీసు స్టేషన్కు చెందిన సబ్ఇన్స్పెక్టరు వచ్చారు. హబిబుల్లాగారు ఎందుకయ్యా నన్ను అరెస్టు చేస్తున్నావు, వారంటు వుందా అని అడిగితే సబ్ఇన్స్పెక్టరు నీ తలకాయ వుంది, నా కాలికి బూటు వుంది అని ఆ మాజీ శాసన సభ్యుణ్ణి అవమానపరచి హబిబుల్లాగారి షర్టు పట్టుకొని, దానిని చింపి బయటకు లాక్కొచ్చాడు. చేతులకు బేడీలు వేశాడు. చేతులకు బేడీలు వేయకూడదని సుప్రింకోర్టు ఆదేశం వున్నా ఆయన చేతులకు బేడీలు వేసి ఇంటి నుండి కొంత దూరం నడిపించుకువెళ్లారు. హబిబుల్లాగారిని ఆ విధంగా చూస్తే ప్రజలు భయపడతారు, ఆయనకు అనుకూలంగా వుండరు అనుకొని ఆయన వ్యతిరేకవర్గానికి సహాయపడేందుకే సబ్ఇన్స్పెక్టరు అలా చేశాడు. పోలీసు స్టేషనులోకి రాత్రి పన్నెండు గంటల వరకూ ఆయనను తీసుకువెళ్లలేదు. ఎక్కడికి తీసుకువెళ్తాలో తెలియదు. రాత్రి పన్నెండుగంటలకు స్టేషనుకు తీసుకు వచ్చి దాదాపు 50 మంది వున్న ఒక సెల్లో వుంచారు. అక్కడ ఆయన నీరు అడిగితే ఉచ్చ ఇచ్చారు. ఏమైందని జైలులోని వారు ఆయనను అడిగితే ఆయన కళ్ల నీళ్లు పెట్టుకొని చొక్కా తీసి చూపిస్తే వాతలు కన్పించాయి, మూడు రోజులు పోలీసు కస్టడీలో వుంచారు. ఆయన బంధువులు, మిత్రులు ఎవరు వచ్చినా చూడ నివ్వలేదు. వారి ఎవరికీ ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదు. ఎవరైనా వస్తే కాల్చి చంపవలసిందని ఆదేశాలిచ్చారు. హనన్మదాని అనే పార్లమెంటు సభ్యులు గుంటూరులో ఈ సంగతి తెలుసుకొని రాయచోటికి వస్తే వారికి కూడా ఇంటర్వ్యూ ఇవ్వటానికి నిరాకరించారు. ఆ తరువాత కడప తీసుకుని వెళ్లి జ్యుడిషియల్ కస్టడీలో వుంచారు. అక్కడ సబ్ జైలులో పెట్టారు. అక్కడ కూడా ఎవరికీ వారిని చూడ టానికి పర్మిషన్ ఇవ్వలేదు.

ఏదో ఉత్తరప్రదేశ్ ఎక్కడో ఒక డెకాయిటిని తీసుకొని వచ్చి భద్రంగా ఉంచినట్లు ఉంచారు. ఒక కండెమ్డ్ ప్రిజనర్గా ఆయనను ట్రీట్ చేసారు. జైలులో తనకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి తెలియ జేయడానికి జాబు వ్రాస్తే

జైలుకు తీసుకొని పోవడానికి అవకాశం కల్పించలేదు. సెన్సార్ చేసిన తరువాత ఒక అర్జీ పంపించడం జరిగింది. నాకు ఒక సమాచారం అందింది. ఆయనకు కడుపు నొప్పి వచ్చింది, వాంతులు చేసుకున్నాడు, తరువాత హాస్పిటలుకు తీసుకొని పోయారు. హాస్పిటల్‌లో హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయాడని చెప్పారు. కడుపు నొప్పికి హార్ట్ ఎటాక్‌కు సంబంధం ఏమిటి? అనలు ఆయనకు జైలులోనే విషం ఇవ్వబడింది. అప్పుడు ఆయనకు కడుపునొప్పి వస్తే హాస్పిటల్‌లో చేర్పించడం జరిగింది, తరువాత హాస్పిటల్‌లో హార్టు ఎటాక్ ద్వారా చనిపోయాడని చిత్రీకరించి ఆయన శవాన్ని పోస్టు మార్టం కూడా చయకుండా పంపించి వేసారు. పోలీసు కస్టడీలో చనిపోయిన వ్యక్తిని ఎవరైనా కోరినా పోస్టు మార్టం చేయకుండా అందించరు. కాని ఈ శవాన్ని పోస్టు మార్టం చేయకుండా ఎందుకు అందించారు? ఇది న్యాయసమ్మతమైనదా? ఇది చట్టసమ్మతమైనదా అని నేను అడుగుతున్నాను. పోస్టు మార్టం చేయకుండా ఉండడానికి అక్కడ పోలీసులే ఒక వర్గాన్ని లేపి కలెక్టరు దగ్గరకు ఎస్.పి దగ్గరకు పోస్టు మార్టం చెయవద్దని పంపించారు. కొంత మంది వచ్చి రిప్రజంటు చేస్తే పోస్టు మార్టం చేయలేదని అంటున్నారు. ఇది న్యాయమా? దీనిని ఏ చట్టం అంగీకరిస్తుందని అడుగుతున్నాను? హబీబుల్లా చనిపోవడానికి కారణం హత్య కాకపోతే ఏమిటని అడుగుతున్నాను? నేను చెప్పిన విధంగా విషం ఇవ్వడం కాకపోతే ఏమిటని అడుగుతున్నాను? ఒకవేళ ఆయన హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోతే దానికి కారణం ఎవరు? ఆయన గుండెను పగులగొట్టి రక్తం క్రారగింది ఎవరు? ఆయన ఒక మామూలు వ్యక్తి కాదు, ఒక సాధారణమైన వ్యక్తి కాదు, మంచివాడు. ఒకమాజీ శాసనసభ్యుడ్ని ఒక మాజీ శాసన సభ్యుడిపట్ల ఇంత నీచంగా ప్రవర్తించడం న్యాయమా? ఆయనను ఒక పచ్చి క్రిమినల్‌గా ట్రీట్ చేసి గుండె జబ్బు వచ్చి చనిపోయాడని పోలీసులు కట్టుకథ అల్లుతున్నారు. బాకులతో, తుపాకులతో చంపితేనే మర్డరు అవుతుందా? శారీరకంగా చిత్రహింసలు చేసి చంపితే మర్డరు కాదాఅని అడుగుతున్నాను. అది మర్డరు, డెలిబరేటు మర్డరు. దీనికి కారణం ఏమిటని మీరు అడుగవచ్చును.

ఆ చక్రాయపేట సబ్ ఇనస్పెక్టరు 1952లో రాయచోటిలో పనిచేసేవాడట. అక్కడి నుంచి హబీబుల్లా అయనను ట్రాన్స్‌ఫర్ చేయించాడట. అది కక్ష. అక్కడ పోలీసు సబ్ ఇనస్పెక్టరుకు వ్యతిరేకంగా నీవు పని చేస్తావా అని అవిధంగా చేసారు. మనమంతా శాసనసభ్యులం. అక్కడ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. మన మందరం ఏనాడో ఒకనాడు మాజీ శాసనసభ్యులం, మాజీ మంత్రులం, మాజీ ముఖ్యమంత్రులం కావలసిందే. ఈనాడు దీనిని మనం ఆలక్ష్యం చేస్తే రేపు మీకు

నాకు, అందరికి ఇది జరిగి తీరుతుంది. దీనిపైన ఖచ్చితమైన న్యాయ విచారణ జరగాలని నా అభిప్రాయం. ఈ విషయంలో ఒక ఆర్డిఓ ఎంక్వయిరీ వేసారు. ఇది చాలా విచిత్రమైనది. మూడు సార్లు ఎంక్వయిరీకి ఆర్డిఓ గారు వెళితే పోలీసు లపైన చర్య తీసుకునే వరకు మేము సాక్ష్యం ఇవ్వము అని జనం చెప్పారు. ఏ పోలీసులు ఆయన చనిపోవడానికి కారకులు అయ్యారో వారు ఇంకా రాయచోటిలో ఉంటే మేము సాక్ష్యం చెప్పము అని అన్నారు. ఖచ్చితమైన న్యాయ విచారణకు అంగీకరిస్తే తప్ప మేము సాక్ష్యం చెప్పము అని రాయచోటి ప్రజలు చెప్పారు. ముఖ్యమంత్రిగారు మంచివారు. వారికి మంచి హృదయం ఉంది. మానవతా దృక్పథం ఉంది. వారు న్యాయం వైపు ఉండి ఈ రాష్ట్రంలో ఇంకొకసారి నంధు టన జరుగకుండా అరికట్టడానికి, ఇంకొకసారి మరొక మాజీ శాసనసభ్యుడు పోలీ సుల చేతులలో చిత్రహింసలకు గురై చావకుండా జుడీషియల్ ఎంక్వయిరీకి అంగీ కరిస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి ఇష్టం లేకపోయినా ఆ హంతకులు తయారుచేసిన రిపోర్టును చదువుతారని నాకు తెలుసు. హత్యకు కారకులైనవారే ఆ రిపోర్టును తయారు చేసారు. మానిప్యులేట్ చేస్తున్నారు. ఆయన జైలులో ఉండగా ఆయనకు చెందిన కొంతమంది వ్యక్తులు యాక్సిడెంటులో చనిపోయారని తెలిస్తే వెంటనే ఆయనకు గుండె పోటు వచ్చి చనిపోయాడని పోలీసులు కథ అల్లుతున్నా రని రాయచోటి ప్రజలు వచ్చి నాకు చెప్పారు. పోలీసులు ప్రజలకు ఆ విధంగా చెప్పమని చెప్పారట. ఆ రకమైన రిపోర్టు కలెక్టరుగారికి కూడా అందిందని నాకు తెలిసింది. ఈ సమస్య కేవలం ఒక వ్యక్తి సమస్య కాదు. ఈ సమస్య పౌర హక్కులకు సంబంధించిన సమస్య. పోలీసుల అత్యాచారానికి సంబంధించిన సమస్య. ఇటువంటివి జరుగకుండా మనం అరికట్టకపోతే ఏమి జరుగుతుందనేది ప్రపంచ చరిత్ర తెలుసుకోవాలని కోరుతున్నాను. ఇరాన్‌లో ఏమి జరిగింది? షా మంచి వాడే. కాని ఆయన తన వ్యతిరేకులను అరెస్టు చేయమంటే పోలీసులు, మిలిటరీవారు వారి యొక్క కాళ్లు చేతులు విరగగొట్టి బజారులో పడవేసారు. ఆ శవాలను చూసి ప్రజలు షాకు వ్యతిరేకమైనారు. ప్రజలు తిరుగుబాటు చేసారు. తరువాత ఖుమేనీ వచ్చాడు. ఈ దేశంలో కూడా అటువంటి సంఘటన జరుగకూడ దని నా అభిప్రాయం. ఈ దేశంలో డెమోక్రసీని నాశనం చేసేవారిని హతం చేయాలని నా అభిప్రాయం. ముఖ్యమంత్రిగారు జుడీషియల్ ఎంక్వయిరీకి అంగీ కరించాలని నా విజ్ఞప్తి, నా కోరిక. ఇది మానవతా దృక్పథం కలిగిన ప్రతి వ్యక్తి కోరిక కనుక ముఖ్యమంత్రిగారు దీనిని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి : అధ్యక్షా, నిజాంవలి గారు వయస్సులో పెద్దవారు. వారికి అంత ఉద్రేకం వచ్చింది అంటే అక్కడ ఎంతో దారుణమైన వాతావరణం ఉంటే గాని అంత ఉద్రేకం రాదు. అలాంటి వ్యక్తి ఉద్రేకంతో ఉద్వేగంతో ఆవేదనతో అక్కడ జరిగినటువంటిది కళ్లారా చూసినది వారు మన ముందు ఉంచినారు పోస్టు మార్టమ్ చేయకుండా పోలీసులు శవాన్ని తీసుకుపోవడం ఒక నేరం. రెండవది, అయన రాత్రి 12 గంటలకు తలుపులు పగలగొట్టి పోలీసులు అతనిని వారంటు లేకుండా తీసుకురావడం రెండవ నేరం. తరువాత మాజీ శాసనసభ్యులు, గౌరవ సభ్యులు, గౌరవమైన వ్యక్తిని ఈ విధంగా చిత్రహింసల పాలు చేసి హత్యచేసినారు అనేది డైరెక్టుగా కాకపోయినా ఇండైరెక్టుగా హత్య చేసినట్లు స్పష్టంగా కనబడుతూ ఉంది. విషము త్రాగించారు విషము త్రాగిన వ్యక్తిని, దెబ్బలు చూస్తే బయట వదుతుందని ఒక అనుమానమైన పరిస్థితిలో మరణించినట్లు పోలీసులు సృష్టించారని చెబుతూ ఇంతా దేశంలో జరుగుతున్నవివి కూడా వారు చెప్పినారు. ఈ సందర్భంగా న్యాయవిచారణ తప్ప వేరే మార్గము లేదని మీరు మెజస్టీరియల్ ఎంక్వయిరీ అని అంటే ఆది ఒక ఆర్.డి.ఓచేతనో సబ్ ఇన్స్పెక్టరు చేతనో చేయిస్తారు కాబట్టి ఆది మీ అధికారులు చేసేదే అవుతుంది కాబట్టి దీనిలో న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ వారి మనో భావాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తూ శలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی ۔ جناب اسپیکر صاحب۔ حبیب اللہ صاحب کے قتل کا جو واقعہ ہے وہ انتہائی افسوسناک ہے۔ ان کا قتل پولیس کے ناکے میں ہوا۔ اور بعد میں انہیں ہاسپٹل لیجایا گیا اور یہ کہا گیا کہ ہارٹ اٹیک کی وجہ سے ان کا انتقال ہوا۔ یہ بالکل غلط ہے۔ انہیں پولیس اسٹیشن لیجایا گیا اور وہاں ان کا انتقال ہوا۔ ان کا کسی سے کوئی جھگڑا نہیں تھا۔ جس وقت دوسرے مقام پر گڑبڑ ہو رہی تھی وہ پنچایت سمیتی کے آفس میں بیٹھے ہوئے تھے اسوقت پنچایت سمیتی کے صدر بھی بیٹھے ہوئے تھے۔ دوسرے دن محض سیاسی رنجش کی وجہ سے ان کا قتل کیا گیا۔ وہ الکشن میں بہت کم ووٹوں سے ہارے تھے ان کے مخالفین کو یہ اندیشہ ہو گیا تھا اب کی بار الکشن میں جیت جائیں گے۔ اس لئے دوسرے دن ان کے گھر میں گھس کر ان کی قمیص پکڑ کر مارتے پیٹتے ہوئے پولیس اسٹیشن لایا گیا۔ وہاں وہ مر گئے اور بعد میں انہیں ہاسپٹل لیجایا گیا اور یہ کہا گیا کہ ہارٹ اٹیک کی وجہ سے ان کا انتقال ہو گیا۔ یہ بڑی عجیب بات ہے کہ وہاں ایک ہی ذات کے پولیس آفیسر جمع ہو گئے تھے جن کی آپس میں رشتہ داری تھی۔ آخر ایک ذات کے لوگوں کو وہاں کیوں جمع کیا گیا۔ کیا یہ جمہوریت ہے یا جاگیرداری ہے۔ ہونا تو یہ چاہیئے تھا کہ جس مقام پر قتل ہوا وہاں کہ پولیس آفیسروں کو سسپنڈ کیا جاتا اور جوڈیشل انکوائری کی جاتی روایتی طور پر پولیس کو لکھا گیا اور وہاں سے جواب دیا گیا کہ ہارٹ اٹیک کی وجہ سے وہ مر گئے۔ اب آپ بھی روایتی طور پر یہی کہیں گے کہ ان کی موت سے ہم کو ناقابل تلافی نقصان ہوا۔ ان سے ہمکو بڑی ہمدردی ہے۔ میں یہ کہتا ہوں کہ آپ کی ہمدردی کی ضرورت نہیں ہے۔ بلکہ جو پولیس آفیسر اس کے ذمہ دار ہیں ان کو معطل کیا جائے۔ اور معطل کرنے کے بعد جوڈیشل انکوائری کی جائے۔ وہ ایک باعزت شہری تھے۔ اس لئے یہ صرف حبیب اللہ صاحب کا معاملہ نہیں بلکہ پورے حیدرآباد کا معاملہ ہے

پولیس کی وجہ سے ریاست میں لا اینڈ آرڈر کا مسئلہ پیدا ہوتا ہے۔ یہ عجیب و غریب ناجائز اولاد پیدا ہوئی ہے ہمیشہ اس کی وجہ سے لا اینڈ آرڈر کا مسئلہ پیدا ہوتا ہے یہ لوگ پولیس کا ڈریس پہن کر فاحشہ عورتوں سے (جس کو لغت میں رنڈی) کہا جاتا ہے پیسہ کماتے ہیں یہ لوگ بروکرس سے پیسے کماتے ہیں۔ ان لوگوں کیلئے ایک علیحدہ اصطلاح ڈکشنری میں داخل کرنا چاہیئے۔ ایسے غلیظ حرکتیں کرنے والے پولیس والوں کیخلاف کاروائی کرنی چاہیئے۔ انہیں کی وجہ سے لا اینڈ آرڈر متاثر ہو رہا ہے۔ ان واقعات کے باوجود بھی اگر چیف منسٹر صاحب خاموش رہیں گے تو عوام میں تشدد پھوٹ پڑے گا۔ اگر قانونی کاروائی کی جائے گی تو عوام خاموش رہیں گے ورنہ اس کا نتیجہ سامنے آئے گا۔ سٹی کے لا اینڈ آرڈر کی صورت انتہائی خراب ہو چکی ہے۔ جتنے کرپٹ آفیسرس ہیں وہ سب سٹی میں موجود ہیں۔ لیکن ان کے تعلق سے کچھ نہیں کہا جاتا۔ آپ مجھ سے کہتے ہیں کہ نئے پائنٹس کہوں۔ میں کوئی شاعر یا افسانہ نویس نہیں ہوں کہ ہر روز ایک نئی غزل یا نیا افسانہ سناؤں۔ اب جبکہ خود ایک سابق منسٹر نظام ولی صاحب نے تمام واقعات سنائے ہیں تو میں نہیں سمجھتا کہ کونسی چیز باقی رہ جاتی ہے میں چاہوں گا کہ ان پولیس آفیسرس کو سسپنڈ کیا جائے اور جوڈیشل انکوائری کی جائے۔ اور جتنے بھی کرپٹ آفیسرس ہیں ان کو نکال کر اچھے لوگوں کو آپ کی پسند کے ہی اچھے لوگوں کو یہاں لایا جائے۔

శ్రీ కె. పి. పతి (పుంగనూరు) : అధ్యక్షా, కీర్తిశేషులు హబీబుల్లాగారు కాలేజీలో నాతో చదువుకున్నారు. చాల సౌమ్యులు. అతను అనుమానాస్పదమైన పరిస్థితులలో చనిపోవడం జరిగింది. పార్లమెంటు సభ్యులు ప్రయిమ్ మిన్టరు ఇందిరా గాంధిగారికి రిప్రజెంటు చేసి చెప్పుకోవడం జరిగింది. ప్రభుత్వానికి రిపరెన్సు కూడా వచ్చింది. దానికి ఏమి సమాధానము ఇక్కడినుంచి పోయిందో ముఖ్యమంత్రిగారు తెలియ జేయాలి. ఇది మాజీ శాసన సభ్యులందరికి వర్తించే విషయము. మెంబర్లందరికి సంబంధించిన విషయం. నిజాంవలిగారు చెప్పినట్లు న్యాయవిచారణ జరిపించాలని మంత్రిగారు దీనిమీద వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కోల్లూర్) : అధ్యక్షా, మాజీ ఎం.ఎల్.ఎ. గత 10-00 A
సారి ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా రాయచోటి నియోజక వర్గంనుంచి కంటెస్టు చేసి కొద్ది ఓట్లలో ఓడిపోయిన వ్యక్తి. ముస్లిం మైనారిటీస్‌లో చాల పేరు ప్రతిష్టలు గడించిన ఒక ఉన్నత శ్రేణికి చెందిన ప్రజా నాయకుడు. వారు జుడిషియల్ కష్టడీలో చనిపోవడం జరిగింది. వారిని ఆరెస్టు చేయడానికంటే ముందుగా ఒక దుస్సంఘటన రాయచోటిలో జరగడం మనకందరికి తెలుసు. ఈ దుస్సంఘటనకు ఒక ప్రత్యేకమైన కథ ఉంది. నెమతుల్లా అనే వ్యక్తి బస్సులో ప్రయాణంచేసి రాయచోటికి వెళ్లుతూ ఉంటే దారిలో ఒక స్టేజిలో టికెట్ తీసుకుని ఒక లేడీ ప్రవేశించడం ఆ బస్సులో ప్రయాణం చేయడం జరిగింది. యాదృచ్ఛికంగా ఆమె ఒక ముస్లిమ్ లేడి. ఆమెతో ఆ బస్సు కండక్టరు కొంచెం పరిహాసోక్తులు మాట్లాడాడు. అది ఈ నెమతుల్లాగారికి రుచించలేదు. ఆ నెమతుల్లాగారు కలుగజేసుకోవడంవల్ల బస్సు కండక్టరుకు కోపము వచ్చింది. ఉభయుల మధ్య వాగ్వివాదం జరిగింది. చివరకు కండక్టరు కక్షపూని, బస్సు రాయచోటి చేరినతరువాత, ఈ కండక్టరుగారు తన సహచరులను సిమీకరించి, నెమతుల్లాపైన దాడిచేయడం, అతన్ని హింసించడం జరిగింది. అనంతరం, నెమతుల్లాగారి సోదరులకు ఈ విషయం తెలిసి, వారు కూడా ప్రతీకార చర్య ఈ కండక్టరు గారిమీద తీసుకోవడం జరిగింది, అనంతరం, దీనికి కమ్యూనల్ కలర్ యిచ్చి, స్వార్థపర వర్గాలు రాయచోటి పట్టణములో కొందరు సంఘ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించి, ముస్లిం కమ్యూనిటీ వుండేటటువంటి వాడలలోకి వెళ్లడం, దండయాత్ర చేయడం నానా ఘాతుకాలు జరగడం సంభవించింది. ఈ సందర్భములో ఒక పెద్ద సంచలనం జరిగింది. పెద్దగా గలభా జరిగిన అనంతరం, పోలీసులు కలుగజేసుకోవడం, ఫయరింగ్ కూడా జరగడం సంభవించింది. దాన్ని పురస్కరించుకొని, కొందరు పోలీసు ఆఫీసర్లు కొన్ని రోజులుగా ఈ ఆబిబుల్లాపై వ్యతిరేకంగా వుంటూ, ఆయనమీద కక్షపూని, ప్రతీకారం

ఉద్దేశముతో, చక్రాయపేట పోలీసు స్టేషన్‌కు వెంటనే ఎ.ఎస్.ఐ., ఇంకొక సంఘటనలో ఎలాటి సంబంధములేదు. ముందు సిద్ధం చేసిన ప్రోగ్రాము ప్రకారము, ఆనాడు మస్లింవాడలో జరిగిన ఆరాచకపు చర్యలలో పాల్గొన్నాయి, ఆనక తరిమి, ఈ హబిబుల్లాగారిపైన ఎఫ్.ఐ.ఆర్. ఇన్యూ చేయించి, వారి ఇంట్లోకి వెళ్ళి, తలుపులు వేసుకొని లోపల పుంటే, తలుపులు బద్దలుచేసి, ఎయిటుపి లాగి, ఆ తర్వాత వారంటు లేకుండా, వారిపైన దాడిచేసి, చాలా పరాభవంచేసి, బూట్ మోతలు తిట్టి, చివరకు పోలీసు వ్యాన్‌లో వారిని లీనుకొని వెళ్లారు. రయిడింగ్ జరిగినప్పుడు కూడా వాస్తవంగా ఈయనకు ఎలాటి సంబంధములేదు. రుజువు చేయడానికి సమితి ఆఫీసులో, వంచాయితీ సమితి ప్రెసిడెంట్ గారితో మాట్లాడుతున్నారు సమితి ప్రెసిడెంటుగారు హబిబుల్లాతో, మీరు బయటకు వెళ్లవద్దు, ఈ సందర్భములో పరిస్థితి బాగా లేదు. ఇక్కడే వుండిపోండి అని అంటే, వారు అక్కడే వుండిపోయారు. రయిడును అరెస్టు చేసిన తరువాత, పోలీసు స్టేషన్‌లో వున్న డి.ఐ.జి; హబిబుల్లాపు ఒక లేఖ వ్రాశారు. దాని సారాంశమిది :

If you permit, I will read the letter, Sir.

Mr. Deputy Speaker : You can send the letter to me.

Sri K. Venkateswara Rao : Yes Sir.

The letter written by Mr. M. Habibullah reads like this ;

"Respected, Sir, I would like to bring to your kind notice the following facts for favour of your immediate enquiry and consideration.

I am unjustly implicated in a crime No.80/82 of Rayachoty police Station putting against me some Sections including 302 I.P.C. for the offence said to have been occured on 10-6-1982 at Trunk Road, Rayachoty. It is nothing but politically motivated to discard me in public life and to ruin me. I am not aware of the facts of any of the incidence that have occurred and though I was not present at the scene of offence, I am falsely implicated in the case.

In this connection, I would like to state that on 10-6-1982 I was in Rayachoty Panchayat Samithi office from 3.30 p m. to 7p.m. on the call from Sri M. Siva Reddy, Samithi President. Rayachothy, I went to his office to discuss the drinking water problem facing in many of the villages. At the same time, Sri Jaya Raj, B.D.O., Rayachoty, and Sri Ramaiah Extension Officer (Panchayats) Rayachoty were

also in the office. I have even talked to them also. Both of this officers were sitting in the B.D O.'s room, and I was in Samithi president's room, just adjoining to B.D.O.'s room along with Sri M. Siva Reddy, Samithi President, Sri Y. Ravindra Reddy, Sarpanch, T. Sundupalli and with some ryots. Even at about 5.15 p.m., I have talked to Dr. Sesha Reddy, Veternary Asst. Surgeon, Rayachoty, who was then going from his office.

At about 5.30 p.m., some persons running through Samithi Office informed us that there is a big "Ghalata" and rioting going on Trunk Road and near at Bus-stand, We too heard big noices and all of us were afraid and we were watching at the gate of the Samithi President's room.

At about 6.00 P.M. there was a Trunk call to the B.D.O. from Cuddapah. As the phone was at Samithi President's room, I received it and personally informed the B.D.O. about his call from Cuddapah, who came over to Samithi President's room and talked to his call.

I stayed in the Samithi Office upto about 7.00 p.m. and from there, I went to house building colony along with Sri Subbarayudu, Addl. Asst. Engineer, Panchayat Samithi. Rayachoty in his Motor Cycle. Along with us, Sri Narasimha Reddy, V.M. Dudyala village also come to the colony in the same Motor Cycle. There, I had my tiffin in the house of Sri Siva Reddy, Supervisor; Primary Agricultural Development Bank, along with S. Nagabasi Reddy, B.Sc. (Ag.) Agriculture Officer, Rayachoty and some others. And from thereafter 8. p.m , I went to my house along with Sri Narasimha Reddy, V.M. Dudyala.

On 11-6-82, at about 5.pm., I was brought to the Rayachoty Police Station, from my house, by one sub-inspector of police and few Reserve Constables in the Police van and was detained in their custody. On 14-6-82, I was remanded to the Judicial custody in crime No. 80/82 implicating me falsely and most unjustly, Hence, I request you, Sir, to kindly enquire into the matter, immediately with the officials and non-officials mentioned abve to know the facts, so that justice may be done to me. With kind regards.

Yours faithfully,
Sd. M. Habibullah.

అనంతరము, పోలీసు వారు కేసు ఛార్జి షీట్ ఎయిల్ చేయలేదు. చేయక పోయినా, కేసుతో సంబంధములేని చాలా మంది అమాయకులను దాంట్లో చేర్చి, కోర్టు చుట్టూ త్రిప్పుతున్నారు. ఈ పరిస్థితిలో ఈనాడు ముస్లిం మైనారిటీలు మన మీద చూపుతున్న విశ్వాసాన్ని కాపాడడం ప్రభుత్వము మీద గురుతరమైన బాధ్యత వుంది. పోలీసు ప్రైహాండెడ్‌నెస్‌వల్ల ఈ అకృత్యానికి పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవలెనని మీద్వారా కోరుతూ, ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో జుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డరు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ సి హెచ్. విరల్ రెడ్డి : అధ్యక్షా, ఈ దుర్ఘటన జరిగడం చాలా విచారకరం. అకారణంగా ఈ దారుణ కృత్యానికి పాల్పడిన కానిస్టేబుల్ (బ) వారే గాని, లేక బయటివారేగాని, అధికారులేగాని, వారిని గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. 10వ తేది అక్కడ సంఘటన జరిగింది. 11వ తేది హబిబుల్లా గారిని అరెస్టు చేశారు. మూడు రోజులు వారిని పోలీసు స్టేషన్‌లోవుంచి, తీవ్రంగా, దారుణంగా వారిని హింసించినట్లు మనకర్థమవుతున్నది. హార్ట్ ట్రబుల్‌తో వారు మరణించినట్లు సృష్టించారు. ఒక మాజీ ఎం.ఎల్.ఎ ను ఈవిధంగా క్రూరహింసలు చేసిన తరువాత, జాయింట్ కలెక్టరు విచారణ జరిపినపుడు, హింసించిన అధికారులను కూడా బదిలి చేయకుండా, విచారణ ప్రారంభించడం జరిగింది. దీని ముఖ్యమంత్రిగారు మానవతా దృక్పథముతో ఆలోచన చేయాలి. వారిని అక్కడే ఎందుకు పెట్టారు? ఇదొక నాటకమాడారు. దీనిపై న్యాయ విచారణ అవసరము. ప్రభుత్వము కూడా అప్రతిష్టపాలు కాకూడదు. దోషులను కఠినంగా శిక్షించాలి. ఇది మైనారిటీలకు సంబంధించిన విషయమే కాదు, ప్రజాస్వామ్య, మానవతా శక్తులు, లౌకిక శక్తులకు సంబంధించిన విషయం.

ఇది మైనారిటీ ప్రజలకు సంబంధించిన విషయమే కాదు. ఇది అన్ని ప్రజాస్వామిక శక్తులకు మానవతావాదులకు, లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు సంబంధించిన విషయం కాబట్టి దీనిని అందరూ కలిసి పరిష్కరించాలి. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ ఎం.ఎల్.ఏ. హత్య విషయంలో సుదీర్ఘంగా ఆలోచన చేసి వారు మానవతా దృక్పథంతో ఆలోచనచేసి దీనిమీద న్యాయ విచారణ కోసము ఆదేశాలు యివ్వాలనీ వారు ఆ ప్రకారంగా ఆదేశాలు యిస్తారని నాకు సంపూర్ణంగా విశ్వాసం ఉంది. దాన్ని వారు వెంటనే ప్రకటించాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి : ఎక్కడయినా అత్యాచారాలు, అన్యాయాలు జరిగినపుడు ఆ సంఘటనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే ప్రతిపక్షమువారు దానిని

రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని ప్రభుత్వంలోని వారు చెప్పడం జరుగుతోంది. కాని యిపుడు ప్రభుత్వ పక్షానికి సంబంధించిన ఎం.ఎల్.ఏ విషయంలో వారి పక్షానికి చెందిన ఎం.ఎల్.ఏలే ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన పరిస్థితి రావడం విచారకరమైన విషయం. దీనిని కేవలం మానవతా దృష్టితో చూడడమే కాకుండా పౌర హక్కులకు సంరక్షణ విషయంలో ఆలోచన చేస్తే పోలీసులు ఎన్ కౌంటర్ అనే పేరుతో అమాయకులను అరెస్టు చేసి కాల్చి చంపడం జరుగుతోంది. దానికి విచారణ కూడా లేకుండా ఉన్న పరిస్థితులు ఉన్నాయి. ఇపుడు యీ ఎం. ఎల్.ఏ హబీబుల్లా బేగ్ హత్య ప్రజాస్వామ్య రక్షణకు సంబంధించిన దృష్టితో ఆలోచన చేయాలి. మన కాన్స్టిట్యుయన్సీలో కొన్ని పనులు చేయడం కోసం కొందరి వనులు హైలెట్ చేసినపుడు ఎం.ఎల్.ఏగా బాధ్యతలు నిర్వహిస్తున్నపుడు కొంతమందికి ఆ పనులు రుదించకపోవచ్చును. అటువంటి పరిస్థితులలో మనమీద కక్షతో తప్పుడు కేసులు కూడా బనాయించి యీ ఎం.ఎల్.ఏలను పనిచేయకుండా చేసే పరిస్థితులు కల్పిస్తున్నారు. ఇపుడు యీ ఎం.ఎల్.ఏ హత్య తప్పకుండా యిది పొయిజన్ చేసిన తరువాత జరిగిందని స్పష్టంగా కనపడుతోంది. అంతేకాకుండా కావాలని పోస్టుమార్టమ్ ఎవాయిడ్ చేయడం జరిగింది. ఎక్స్ ఎం.ఎల్.ఏగా కండో లెన్సు పాస్ చేసారో లేదో కాని చేయకపోతే మనము పాస్ చేయవలసి కూడా ఉంది తప్పనిసరిగా యీ ఏం ఎల్.ఏ హత్య విషయంలో జుడీషియరీ ఎంక్వయిరీకి తక్కువ కాకుండా యీ ఎంక్వయిరీ జరగాలి.

శ్రీ కె. వెంకట్రామయ్య : అధ్యక్షా, ఈ ఎం.ఎల్.ఏ కేసు విన్న తరువాత ముఖ్యమంత్రిగారికి నేను రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ముఖ్యమంత్రి గారు సీనియర్ ఆండ్, కేపబుల్ లాయరు. ఆయనకు క్రిమినల్ కేసు విషయం తెలుసు. క్రిమినల్ కేసు ఏ విధంగా జరుగుతుందో తెలుసు. అందువల్ల యీ కేసులో జరిగిన విషయాలు చూస్తే ఒళ్ల గగుర్పాటు చెందుతుంది. ఈ హబీబుల్లా నాకు స్నేహితుడు ఇపుడు ఏ కారణం చేత అతను చనిపోయాడు అన్నదే కాకుండా పోలీసు లాకప్‌లో అతనిని పెట్టడానికి కారణం ఏమిటి? లాకప్‌లో పెట్టడానికి పోలీసులకు అధికారము ఉంది కాని లాకప్‌లో ఉండడానికి వారు నిందుతుల్ని కొట్టడానికి వీలులేదు. కాని ప్రతి కేసు లోనూ కూడా పోలీసులు నిందులను లాకప్‌లో పెట్టి బాధలు పెట్టడం, బాతలు పెట్టడం, కొట్టడం జరుగుతోంది. ఇపుడు ఆఫీషియల్స్ యిచ్చిన సమాచారాన్ని బట్టి యీ కేసును వాస్తవాలను దాచిపెట్టి లాభంలేదు. ఇపుడు పోస్టుమార్టమ్ జరపకుండా ఎందుకు చేసారన్నది. కూడా యిక్కడ ఉన్న ప్రశ్న. కారణం బయటివడుతుం

దని అట్లాగ చేసి ఉండవచ్చును. అనంతపూర్‌లో యిట్లాగే అనంతరాజులు అనే ఆయనను హత్యచేసి దానిని నాచురల్ డెత్‌గా చూపించి పోస్టుమార్టమ్ చేయకుండా శవాన్ని బంధువులకు అప్పజెప్పినందుకు అనంతపూర్ డి.ఐ.జి. అక్కడ సబ్ ఇన్‌స్పెక్టరును డిస్‌మిస్ చేయడం జరిగింది. కాని యిపుడు అనుమానం ఉన్నపుడు కూడా సబ్ ఇన్‌స్పెక్టరు పోస్టుమార్టమ్‌కు ప్రస్తుత ఎం.ఎల్.ఏ మరణం సందర్భంలో ఎందుకు చేయలేదు. అసలు యితడు పాత ఎం.ఎల్.ఏ అనే కాకుండా ఒక మామూలు సిటిజన్ అనుమాన పరిస్థితులలో మరణించినపుడు పోస్ట్‌మార్టమ్ జరప వలసి ఉంది. కాన్‌స్టిట్యూషనల్‌గా ఒక సిటిజన్ విషయంలో అతనిని సేఫ్ గార్డు చేయవలసి ఉన్నపుడు యిక్కడ పోస్టుమార్టమ్ ఎందుకు జరగలేదో అర్థంకావడం లేదు. ఇటువంటి పరిస్థితులలో నేను మనవిచేసేది ఏమిటంటే యీ కేసుమీద జుడీషియరీ ఎంక్వయిరీకి ఆర్డరు వేయాలి. అప్పుడే కొంతవరకైనా ప్రజలు యీ ప్రభుత్వం మీద నమ్మకంతో ఉంటారు. అంతేకాకుండా పోలీసువారు కూడా యిక ముందు యిటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ఉంటారు. అందువల్ల నేను ఆశించేది ఏమిటంటే ముఖ్యమంత్రిగారు పరిస్థితులను అవగాహన చేసుకొని న్యాయం కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

شری احمد شریف ۔ جناب ڈپٹی اسپیکر صاحب اس معاملہ میں اب تک جو بھی کہا گیا میں اس کا اعادہ نہیں کروں گا۔ لیکن میں سب سے پہلے اس واقعہ کی جوڈیشل انکوائری کا مطالبہ کروں گا کیونکہ حبیب اللہ صاحب کے قتل کی وجہ سے نہ صرف مقامی طور پر بلکہ پوری ریاست میں بے چینی پھیلی ہوئی ہے لوگ یہ محسوس کر رہے ہیں کہ یہ ایک کولڈ بلڈڈ پولیٹیکل مرڈر ہے اس کو ہم آسانی سے نظر انداز نہیں کر سکتے ۔ وہ کیا حالات تھے جس کی بنا پر پولیس رات کے وقت ان کے مکان کا دروازہ توڑ کر گھس گئی۔ اور ان کو گرفتار کیا۔ انہوں نے کونسا ایسا سیریس آفنس کیا تھا جس کی بنا پر ان کے ہاتھوں میں ہتھکڑی ڈالکر پولیس اسٹیشن لے جایا گیا اور پولیس لاک اپ میں رکھا گیا۔ اور پھر بغیر کسی پوسٹ مارٹم کے ان کی لاش کو دفن کر دیا گیا۔ یہ وہ مختلف سوالات ہیں جن کو معلوم کرنے کے لئے جوڈیشیل انکوائری کروانا ضروری ہے اس کے علاوہ کیا حالات تھے جنکے تحت تین چار مقامات کے پولیس آفیسرس ایک ہی وقت میں وہاں جمع ہوئے۔ حالانکہ وہ ان کے جورسڈکشن میں نہیں تھا۔ اس سے پتہ چلتا ہے کہ پولیس والے پہلے سے سوچی ہوئی ایک سازش کے تحت وہاں جمع ہوئے تھے ان کو کون نے بغیر کسی آرڈر کے اس معاملہ میں مداخلت انکو خوب مار پیٹ کر پولیس حوالات میں رکھا گیا۔ یہ پورے ہاوز کا معاملہ ہے کیونکہ وہ ایکس ایم ایل اے تھے۔ کمیونل آرگنائزیشن کے لوگ وہاں گئے اور دریافت کیا کلکٹر صاحب سے جب دریافت کیا گیا تو انہوں نے کہا کہ ہم کو اس کا بڑا افسوس ہے۔ جو کچھ بھی ہوا وہ نہیں ہونا چاہئے تھا۔ انہوں نے یہ کہہ کر معاملہ کو ٹھنڈا کرنا چاہا کہ پولیس آفیسر کا ٹرانسفر کیا جائیگا میں گذارش کروں گا کہ ٹرانسفر کوئی پنشمنٹ تو نہیں ہے جوڈیشیل انکوائری میں ہی اس بات کا تعین کیا جائیگا کہ اس واقعہ کے پیچھے کیا سازش تھی۔ کون اس کا ذمہ دار تھا۔ وہ کیا سیاسی وجوہات تھے جس کی بنا پر یہ قتل منظم طور پر کیا گیا۔ جب تک چیف منسٹر صاحب کی جانب سے جوڈیشیل انکواری کا اعلان نہ ہو پوری ریاست میں بے چینی پھیلی ہی رہیگی میں چیف منسٹر صاحب سے پرزور گذارش کرتا ہوں کہ وہ اس واقعہ کی جوڈیشیل انکوائری کرائیں۔

శ్రీ వి. శివరామకృష్ణారావు (బద్వేల్) : అధ్యక్షా, నేను కడప జిల్లాకు చెందిన శాసనసభ్యుణ్ణి. అక్కడ జరిగిన సంఘటన గురించి హౌస్‌లో వెలిబుచ్చిన ఫీలింగ్స్‌తో నేను కూడా పాలుపంచుకుంటూ, వాస్తవిక విషయాలను కొన్ని తెలుప వలసిన బాధ్యత నాపై వున్నదనే వుద్దేశంతో నేను మాట్లాడుతున్నాను. హబీబుల్లా గారు నాకు కూడా పరిచయస్తులు, చాలా కాలంగా తెలుసు, ఆ గలాటా జరిగిన తరువాత కూడా మళ్లానేను హబీబుల్లా గారిని చూడడం జరిగింది. ఇప్పుడు మూడు పాయింట్స్ క్లారిపై చెయ్యవలసిన బాధ్యత వుంది. సోదర శాసనసభ్యులలో ఒక రకమైన అభిప్రాయం వుంది. హబీబుల్లాగారు చనిపోయినాడు, ఆ పరిస్థితులలో, పోలీసు కస్టడీలో వున్నారని వారిఅభిప్రాయం. కాని, అక్కడ నుంచి హాస్పిటల్‌కు తరలించబడ్డారని నేను చెబుతున్నాను. నేను హాస్పిటల్‌లో వుండగా పోయి చూసి వచ్చాను, కనీసం పది గంటలసేపైనా బాధతో వున్నారు, ఆ రోజున నేను కడపలో వున్నాను, సీరియస్‌గా వుండంచే నేను పోయి చూసి వచ్చాను. చనిపోయిన తరువాత, నెక్స్ట్‌డే, నేను కూడా కడపలో వున్నాను. సూపరింటెండెంట్‌గారు పోస్టు మార్టమ్ చేసిన తరువాతగాని బాడీ ఇవ్వడానికి వీల్లేదు అని అంచే - హబీబుల్లాగారి తమ్ముడు....

శ్రీ నిజాంవలి : అన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. 329 నోటీసుపై ఆయన సంతకం చెయ్యలేదు. ఆయన సిగ్నెటరికాదు. ఆయన మాట్లాడడానికి వీల్లేదు. నేను అభ్యంతరం తెలియజేస్తున్నాను....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నేను ఎలవ్ చేశాను....

శ్రీ నిజాంవలి : ఆయన సిగ్నెటరి కాదు....

He has not signed the 329 Motion. I do not allow him to speak. He has supported the police I do not allow him to speak.

(Interruptions)

Dr. V. Sivaramakrishnayya : No. I am supporting you. I want the Judicial Enquiry.

Sri Ahmed Sherif ; As per the earlier practice, whose name is not there in the Notice, he should not be allowed to speak.

Mr. Deputy Speaker : Earlier, Mr. Latchanna wanted to speak in the last moment on the issue of Mr. Baga Reddy. I have allowed him: So, let him speak....

re : Death of Sri Habibullah
former M.L.A at Rayachoti,
Cuddapah District.

Sri Nizam Vali : I do not allow him to speak.

(Interruptions)

Mr. Dy. Speaker : Mr. Janardhan Reddy to speak

శ్రీ పి. జనార్ధనరెడ్డి : అధ్యక్షా, తమకు తెలుసు, ఇది చాలా సెన్సిటివ్ ఇస్యూ, నిజాంవలిగారు గద్గదకంఠంతో, కంటతడి పెట్టుకుంటూ మాట్లాడుతూ వుంటే మా అందరి హృదయాలు ఆర్ద్రమయ్యాయి, అదే భావం దయామయులు ముఖ్య మంత్రిగారికి కూడా కలిగి ఉంటుంది. హబిబుల్లాగారి విషయం సోదర సభ్యులు చాలామంది చెప్పారు. సౌమ్యుడు, మంచివాడు, ఐతే, ఇందులో రెండు మూడు విషయాలు మనం గమనించవలసి వుంది. రాత్రి పోయి, హరి ఇంటిపై పడి, తలుపులు పగలగొట్టడం ఒక నేరం, బెదీలు వేసి తిప్పటం కూడా వీరికి చాలా సహజమైపోయింది. మొన్న జైపాల్ రెడ్డిగారి కాన్‌స్టిట్యూయెన్సీలో ఒక టీచర్‌ను ఇట్లాగే తిప్పారు. నిన్న నా కాన్‌స్టిట్యూయెన్సీలో ఒక సర్పంచును కొట్టడం జరిగింది. ఏ మంచి వారికి యీ సంఘంలో బ్రతికే అవకాశం లేకుండా చేస్తున్నారు. దినిని గమనించాలి. పోలీసు వారు డీమొరలైజ్ కాకూడదనే మా వుద్దేశం కూడా. పోలీసు వారు ఎంత బాగా పని చేస్తే దేశానికి అంత క్షేమం. ఐతే, అందరిలోనూ వున్నట్లు, పోలీసు వారిలో కూడా నేరస్తులు వేరే, పోలీసు డిపార్టుమెంటుకు పాడు పేరు తెస్తున్నారు. బీహారులో కళ్లు తియ్యడం, యు.పిలో మాయాత్యాగి సంఘటన, యిక్కడ హబిబుల్లాగారి మర్డరు యివన్నీ తార్కాణాలుగా చెప్పవచ్చు. అందుకని, ముఖ్యమంత్రిగారు దీనిపై చెక్నికల్‌గా ఆలోచించవద్దని నేను వారిని కోరుతున్నాను. చెక్నికల్‌గా ఆలోచించి, ఆర్.టి.ఒ తో ఎంక్వయిరీ చేయించాము అని సంతృప్తి చెందడం మంచిది కాదు, ఇది చాలా సెన్సిటివ్ ఇస్యూ, మైనారిటి ఇస్యూగా యిది తయారవుతుంది. పూర్వం జరిగిన గాధలన్నీ రిపీట్ అవుతాయి. అందుకే, నేను ముఖ్యమంత్రిగారిని పదేపదే కోరుతున్నాను-వీరు వారి పార్టీ సభ్యులే. ఇందిరాగాంధీ గారు కూడా దీనిలో చొరవ తీసుకున్నట్లు, పార్లమెంటు మెంబరు కూడా చొరవ తీసుకున్నట్లు తెలుస్తున్నది. అందువల్ల, చెక్నికాలిటీస్‌లోకి పోకుండా దయా హృదయంతో ఆలోచించి, దీనిపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ ఆర్డర్ చెయ్యండి అక్కడ వున్న ఆఫీసర్సును వెంటనే సస్పెండ్ చెయ్యండి ఇంకొక విషయం ఏ నేరంలో నైనా సరే దాంలో ఇన్‌వాల్వ్ అయిన ఆఫీసర్సును సస్పెండ్ చేసినా, ట్రాన్స్‌ఫర్ చేసిన, వారిని ఆ జిల్లాలోనే వుంచితే, ఇటువంటి విభేదాలు వస్తాయి, పగలు తీర్చుకోవడానికి పోలీసు వారికి అవకాశం వుంటుంది. అందుకే, వారిని వేరే జిల్లాకు వేసి, సస్పెండ్ చేసి, జ్యూడిషియల్ ఎంక్వయిరీ ఆర్డర్ వేసి, మంచి పేరు సంపాదించుకోమని నేను కోరుతున్నాను.

Sri B. Venkatram : Sir, I have head all the members. I have decided to institute of judicial enquiry.

re : Murder of Sri Gadde Venkata Subbaiah at Vijayawada on 17-8-1982

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (వెంకటగిరి) : అధ్యక్ష, విజయవాడలో పుర ప్రముఖుడు గద్దె వెంకటసుబ్బయ్యను హత్య చెయడం జరిగింది. ఈ సంఘటన విజయవాడ ప్రజానీకాన్ని భయభ్రాంతులను చేసింది. ఇంతవరకు నిందితులు పట్టు బడలేదని తెలుస్తున్నది. దీనిపై ప్రకటన చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అధ్యక్ష, హైదరాబాదు, విజయవాడవంటి పెద్ద నగరాలలో సామాన్య మానవులేగాక, ప్రముఖ వ్యక్తులకు కూడా ధన, మాన, ప్రాణ రక్షణ లేకుండా పొయిన దగ్గిస్థితి మనం చూస్తున్నాం. అనేకసార్లు యీ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, ఎప్పటికప్పుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని, యివి పునరావృతం కాకుండా చూస్తామని చెప్పి, నిద్ర పొవడం అనవాయితీ అయిపొయింది. విజయవాడలో ప్రముఖ వ్యక్తి, అనేక సంవత్సరాలుగా విద్యా సంస్థలతో, సాంఘిక రంగంతో సంబంధం వున్న వెంకట సుబ్బయ్యగారిని పట్టపగలు గూండాలు వచ్చి తీసుకుపొయి, చాలా హేళనికంగా, అటవికంగా వారిని నరికివేసి మొండెం కాల్వలో పడేసిన దగ్గిస్థితి పట్టపగలు విజయవాడలాంటి నగరంలో, ఆంధ్రదేశానికి నడిబొడ్డు అయిన విజయవాడలో యిలాంటి సంఘటన జరిగింది. అసలు దేశంలో లా అండ్ ఆర్డర్ అంటూ వుందా? ప్రభుత్వం వుందా? పొలీసు డిపార్టుమెంటు అంటే ఎవరైనా భయపడుతున్నారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. దీనినొక ఐసొలేటెడ్ ఇన్సిడెంట్‌గా చూడబూదదు. ఈ సంఘటన వెనక వున్న వ్యక్తుల ఉద్దేశాలు ఏమైనప్పటికి ఇట్టి ధాలెం టుడి లా అండ్ ఆర్డర్, అంతే కాదు, ప్రభుత్వ అధారిటీనే కొశ్చన్ బేసేటట్లుగా వుంది. ప్రభుత్వం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకుని, ప్రజలకు నమ్మకం కలిగించవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ సంఘటనపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకుంది? వారిని అరెస్టు చేశారా? ఎవరిని దీనికి బాధ్యులని ప్రభుత్వం గుర్తించింది? ఈ విషయాలను వివరించవలసిందిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

,30 A.M. శ్రీ వి. రంగారావు : అధ్యక్ష, చాలా సార్లుగా సభలో చెబుతూ వస్తున్నాం. విజయవాడలో ఈవిధంగా జరగడం ప్రథమంకాదు. ఎన్నో హత్యలు జరుగుతున్నాయి. పట్టపగలు వ్యవహారాలు చేయిస్తున్న వారిని వాన్‌లో తీసుకువెళ్లి ఖండించి ముక్కలు ముక్కలు చేసి చంపడం. ఇది మొదటిదికాదు, ఆఖరుదికాదు. ఒక కుర్రవాడు మచిలీపట్నం నుంచి విజయవాడ వచ్చి పని చూసుకుని తిరిగి బందరు వెడుతుంటే బస్సు స్టాండు వద్ద చంపి వదవేసారు. విజయవాడలో రోజూ ఒక మర్డరు యావరేజిన జరుగుతోంది. ఎన్నో దోపిడీలు, మానభంగాలు జరుగుతున్నాయి. పోలీసులు

ఏమీ చర్య తీసుకోకుండా ఉన్నారు. వారికి ఇష్టం లేని చోట్ల మంచి వారిని హింసించడం, ఎక్కడ నెలవారీ ముడుపులు ముడుతున్నాయో అక్కడ ఏచర్య తీసుకోక పోవడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన విజయవాడలో పోలీసులు ఏమి చేస్తున్నారు, ఈ విషయమై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎస్. చంద్రమౌళి : అధ్యక్షా, గాదె వెంకటప్పయ్యగారు 74 సంవత్సరాల వ్యక్తి, విద్యా సంస్థలతో సంబంధం ఉన్న వారు. సిద్ధార్థ మెడికల్ కాలేజి బిల్డింగ్ నిర్మాణం వ్యవహారంలో ఉండగా 17వ తారీఖున గుర్తు తెలియని మనుష్యులు వారిని తీసుకువెళ్లడం, ఆ వాన్ గుంటూర్ జిల్లాకు చెందిన అరబిక్ పాఠశాలకు చెందినట్లు తెలుస్తున్నది. ఆయనను ముక్కముక్కలుగా ఖండించి కాలువలో పడవేసిన రెండు రోజులు తరువాత లయోలాకాలేజి మెయిన్ గేటు సమీపంలో తేలడంజరిగింది. ఇంకా రెండు రోజులైన తరువాత ఆయన శిరస్సు నిడమానూరు బీపీస్ కాలువలో కనుగొన్నారు. కేసు మాఫీ చేయడానికి వీలుగా ప్రయత్నం చేసినట్లు అర్థం అవుతున్నది. ఓంకార్‌గారు చెప్పినట్లు, వరంగల్లు, నల్గొండ జిల్లాలో మాదిరి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కూడా రాజకీయ హత్యలు ప్రారంభమైనట్లు ఉంది. దీని వెనుక ఎవరున్నారనేది ముఖ్యమైన విషయం. లేకపోతే గొలుసుకట్టుగా జరిగే ప్రమాదం ఉంది. ఆ స్కూలుకు సంబంధించిన వాన్‌లో ఎందుకు తీసుకువెళ్లారు, డ్రైవరు స్టేటుమెంటు ఏమిటి, వెనుగులాటలో సీట్లు కోసినట్లు ఉన్నదా, ప్లేగు వేసుకుని చేసిన మర్డరు మాదిరి ఉన్నదా, ఈ విషయాలన్నింటిపై ముఖ్యమంత్రి గారు స్టేటుమెంటు చేయాలి. ప్రజలు భయభ్రాంతులు కాకుండా కట్టుదిట్టమైన చర్య తీసుకోవాలి.

శ్రీ నిహెచ్. విఠల్‌రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఘోరమైన హత్య. పట్టపగలు వాన్‌లో విజయవాడ వీధులలో తీసుకుపోయి ఒక వ్యక్తి ప్రాకారం చేసిన హత్య. ఇందులో డ్రైవరు వచ్చి వెంటనే చెప్పాడు. ఎవరు ముద్దాయిలో వారిలో ఇద్దరు అరెస్టు అయినట్లు తెలుస్తున్నది. మిగతా వారిని ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదు, పబ్లిక్ ఇన్‌స్టిట్యూషన్ నిర్మాణాన్ని పర్యవేక్షణ చేసే సందర్భంలో ఈ హత్య జరిగింది. చెయ్యి ఒక చోట, మొండెం ఒక చోట, శిరస్సు ఒక చోట ఈ రీతిగా జరిగిన హత్య మన రాష్ట్రంలో ఇదే ప్రథమం అనుకుంటాను. ఈ విషయమై ఏమి చర్యలు తీసుకున్నది, తీసుకోనున్నది సభ వారికి ముఖ్యమంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రాం : శ్రీ గద్దె వెంకటసుబ్బయ్య కుమారుడు శ్రీ గద్దె మదనమోహనరావు విజయవాడలోని శాంతి భద్రతల 7-పట్టణ పోలీసు స్టేషన్‌లో

18-8-82వ తేదీన ప్రాతమూలకమైన ఫిర్యాదు ఇచ్చారు. దాదాపు 74 సంవత్సరాల వయస్సు కలిగిన ఆయన తండ్రి గుణదలలోని సిద్ధార్థ వైద్య కళాశాల, ఆసుపత్రి నిర్మాణం పనుల పర్యవేక్షణ చేసేందుకు 17-8-82న ఇల్లు విడిచి వెళ్లారని మధ్యాహ్నం భోజనానికి కాని రాత్రి భోజనానికి కాని తిరిగి ఇంటికి చేరలేదని ఆ అర్జీలో పేర్కొన్నారు. నిర్మాణం పనులు కొనసాగే స్థలంలో కానీ విచారణ జరపగా 17-8-82 వగలు విజయవాడలోని మహమ్మద్ ఇబ్రహీం, మీర్ హుస్సేన్ వురఫ్ బాషా, సయ్యద్ జహంగీరు, అబ్దుల్ రహీం అను వారు నీలం వర్ణం కల మెటడారు వానులో వచ్చి కద్దె వెంకటసుబ్బయ్యను తీసుకువెళ్లారని పేర్కొన్నారు. మహమ్మదు ఇబ్రహీం ఇంట్లో లేనట్లు తెలుసుకుని తండ్రికి హాని జరిగినట్లు నిర్ధయించారు. ఈ ఫిర్యాదుపై 7-వట్టణ పోలీసు స్టేషను వారు ఐపిసి 363 క్రింద కేసు రిజిష్టరు చేయబడింది. నిందితులు ఉపయోగించిన మెటడారు వాన్ నెం. ఎడియు 5138గా కనుగొనబడింది. లబ్బీపేటలో స్థానిక ఇస్లామిక్ జనరల్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందినది. దానికి రక్తపు మరకలున్నాయి. దానిని స్వాధీనం చేసుకోడం జరిగింది. 19-8-82న గుణదల లయెలా కాలేజి వద్ద మురుగు కాలువలో ఒక మెడ కనుగొనబడింది. అది గద్దె వెంకటసుబ్బయ్య పోలిక కలిగి ఉంది. స్పష్టంగా గుర్తించేందుకు వీలుగా ఫోటోలకు బంగారం ఉంగరం ఉంది. దానిపై జివిఎస్ పొడి అక్షరాలున్నాయి. ఒక తాళపు చెవి కొన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు ఉన్నాయి. 20-8-82వ తేదీన మృతుని తలకాయ విజయవాడకు దాదాపు 8 కి.మీ. దూరములోని నిడమానూరు గ్రామ సరిహద్దులలో రవీస్ కాలువలో కొట్టుకుపోతూ వుండగా కనుగొనబడింది. దానికి గద్దె వెంకటసుబ్బయ్య ముఖరవళికలు వున్నాయి. అయినప్పటికి వేరు చేయబడిన కాళ్లు కనుగొనబడిలేదు 4 గురు నిందితులలో ఆర్.టి.సి. డ్రైవర్ సయ్యద్ జహంగీర్, ఎ.డి యు 5881 మెటడార్ డ్రైవర్ అబ్దుల్ రహీమ్‌ను 28-8-82న అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీలో వుంచారు. మిగతా యిద్దరిని వెతకడానికి బొంబాయితో సహా వివిధ స్థలాలకు పోలీసు పార్టీలు పంపబడ్డాయి. మహమ్మద్ ఇద్రీస్ సోదరుడైన మీర్ హుస్సేన్ ఉరఫ్ పాషా బోకర్‌గా చెప్పుకుంటూ విజయవాడ నూతేకుంట ప్రాంతములో మృతుని ఆధీనములోని యిళ్ల స్థలాలను కమీషన్ మీద బొంబాయిలోని మార్వాడీలకు అమ్మే ఏర్పాటు చేయడానికి మృతుని కలవడానికి వస్తూ వుండేవారని విచారణ సమయములో వెల్లుగులోకి వచ్చింది. మీర్ హుస్సేన్ మార్వాడీలను 15-8-82 రాత్రి మృతుని యింటికి తీసుకువచ్చి దాదాపు 10 లక్షల రూపాయల విలువగల విక్రయ మంతనాలు జరపడలచినట్లు చెప్పారు కాని మీర్ హుస్సేన్ 15-8-82న అలా చేయలేదు. 17-8-82 మధ్యాహ్నము సిద్ధార్థ వైద్య కళాశాల నిర్మాణ స్థలములో శ్రీ గాడె వెంకటసుబ్బయ్య వద్దకు పోయి బొంబాయి నుంచి కొనుగోలు దారులు వచ్చారని అదే వ్యాన్‌లో తీసుకువచ్చారు.

విజయవాడ సరిహద్దులోని గుణదల సమీపములో మెటడార్ పోతూ వుండగా ఇద్రీస్, హుస్సేన్ ఆయనను పొడిచి చంపారు. ఆయన విజయవాడ ఎ పి.ఒ.ఎస్.పి. రైల్వే కార్యాలయములో హిందీ అనువాదకుడుగా పని చేస్తున్నారు. మీర్ హుస్సేన్ విజయవాడ నివాసి. బ్రతుకు తెరువుకోసం అతను ఏమి చెస్తూ వుంటాడో తెలియదు. మృతుని విలువైన యిళ్లస్థలాలు అవి విక్రయిస్తున్నారని, దీర్ఘకాల సివిల్ వ్యాజ్యాల మీద పెత్తనము చలాయిస్తున్నారని వారిద్దరికి అసూయ వుండేది. దర్యాప్తు జరుగుతున్నది. మిగతా యిద్దరు నిందితులను పట్టుకొనడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో కఠినమైన చర్య తీసుకొంటాము. ఇద్దరు సి.ఐ.లు : ఒక ఎస్.ఐతో ఒక స్పెషల్ పార్టిని వేసి సెర్చ్ ఆపరేషన్స్ చేయాలని పేమెంటు చెయడం జరిగింది.

శ్రీ వి. సోభనాద్రీశ్వరరావు : రోజూ చాలా హత్యలు జరుగుతున్నాయి. ఈ హత్య జరిగిన పద్ధతి ప్రజలలో ఒక గగుర్పాటు పుట్టించినది. ఈ సమాచారమును ప్రజలు వెళ్లి చెబితే ఫలానా పోలీసు స్టేషనుకు వెళ్లి చెప్పమన్నారని మాకు తెలిసిన ఇన్ఫర్మేషన్, సబ్జెక్ట్ టు కరెక్షన్. పై లెవెల్‌లో విజయవాడలో ఎ.ఎస్.పి సమర్థుడు వచ్చారు. అనుమానములేదు. ఇది ప్రీప్లాన్డు, వెల్ ప్లాన్డు మర్డరుగా కన్పిస్తున్నది. ఇది ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానములోనే వుంది. కాళ్లు ట్రేస్ ఔట్ కాలేదు. ఫలానావారు చంపారని వారి స్టేటుమెంటులోనే వుంది. వారు ఎంతవరకు చొరకలేదు.

I request the Hon'ble Chief Minister to institute a C.B,C.I.D. enquiry also to bring out all the facts and also the culprits immediately.

అరెస్టు చేసి శిక్షించటానికి తగిన చర్యలు తీసుకోవాలి. స్పెషల్ పార్టీని వేస్తామన్నారు. ఈ విషయంలో సిబిసిఐని ఎంక్వయిరీ చేయించడం అవసరం. ముఖ్యమంత్రిగారు దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రాం : గౌరవ సభ్యులు ఒక విషయం మనస్సులో వుంచుకోవాలి. ఫలానావారు చంపారని ముఖ్యమంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటులో చెప్పారని అనుకోవద్దు.

That is not a correct understanding of matters. It is not proper for me to state like that.

ఫలానావారు చంపారనే ఉద్దేశ్యము వుందనేదే అందులో కావము.

If I communicated to you differently it may be contempt.

సిబిసిఐడి ఎంక్వయిరీ ఈ విషయంలో ఆపగరమంగా ఏమీ చెయ్యటంలేదు. కారణ మేమంటే ఎవరు, ఏమి చేశారు అనే విషయాలకి సంబంధించి స్పష్టం దొరకకపోతే కంటిన్యువస్ ఎవర్సుద్వారా కూడా నిందితులు దొరకని ఏ స్థితులలో ఇంట్రిగ్యూయింగ్ సర్కమ్‌స్టాన్‌సెస్ ఇంట్రికేట్‌గా వున్నట్లయితే అప్పుడు సిబిసిఐడి కి టిపిక్ చేయాలి. ఎవరు చేశారని ఆర్డరు చేసుకొనేదానికి మూలాధారాలు చాలా వున్నాయి కాబట్టి అవసరం లేదు. జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా చెప్పినట్లుగా ఆఫీసర్స్ కూడా ఇంప్లిమెంటేషన్‌గా ఏ ఏర్పాటు చేశారు. చాలావరకి స్టేప్స్ తీసుకోబడుతాయి.

re : Attack by C.P I. goondas on one Sri G. Venkateswara Rao on 15-8-82 at Vijayawada.

శ్రీ పి. చిన్న (విజయవాడ పడమర) : అధ్యక్షా, విజయవాడ పట్టణములో ఆగస్టు 15 తేదీన కృష్ణలంక రాణిగారి తోటలో శ్రీ గౌర వెంకటేశ్వరరావు ఆధ్వర్యమున సయ్యద్ మొహమ్మద్ అలీగారిచే జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింపబడినది. మరుసటి రోజున పతాకము స్తంభముతో సహా సి.పి.ఐ. కార్యకర్తలు కొందరు ఎత్తుకవెళ్లుట జరిగినది. సదరు విషయము శ్రీ గౌర వెంకటేశ్వరరావు పోలీసు రిపోర్టు యిచ్చివున్నారు. పోలీసు రిపోర్టు యిచ్చినందుకు శ్రీ వెంకటేశ్వరరావును కొడతాము, చంపుతాము అని బెదిరించుతూ వున్నారు. దాని పర్యవసానముగా 28-8-82 తేదీన, ఉదయము 8 గంటలకు కాలకృత్యములు తీర్చుకొని కాంగ్రెసు ఆఫీసులో జరుపబడు ప్రకాశంగారి జయంతికి వారు కావలసిన తొందరగా బయట ప్రదేశమునకు వెళ్లగా అచ్చటనే సి.పి ఐ. కార్యకర్తలు వెంకటచ్చి, కాంప్సన్, నర్సింలు, సి పి.ఐ. నాయకులు కాటగర్ల వెంకటనారాయణ కార్యకర్త తిరుపాలు వగైరాలు దగ్గర వుండి శ్రీ వెంకటేశ్వరరావును దారుణముగా కొట్టించినట్లుగా తెలియవచ్చింది. జరిగినదంతా విజయవాడ టౌన్ పోలీసు స్టేషను ఎస్.ఐ. గార్కి రిపోర్టు చేయడమైనది.

జాతీయపతాకమును తీసివేసి అవమానపరచినందులకు, కాంగ్రెసు కార్యకర్తని దారుణముగా కాళ్లుచేతులు విరగకొట్టి హింసించినందులకు తగు చర్య తీసుకోవలసినదిగా కోరినప్పటికి యింతవరకు పోలీసువారు గట్టి చర్య తీసుకొని యుండలేదు. ప్రముఖ నాయకులు, అధికారులకు తెలియచేయబడినది. ప్రైమ్ మినిష్టర్, ఢిల్లీ, హోమ్ మినిష్టర్, ఢిల్లీ, చీఫ్ మినిష్టర్, ఎ.పి; హైదరాబాదు, హోమ్ మినిష్టర్, ఎ.పి హైద్రాబాద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు, హైద్రాబాదు, డి ఐ.జి ఆఫ్ పోలీసు, ఏలూరు, ఎస్.పి. ఆఫ్ పోలీసు కృష్ణా, మచిలీపట్నం జిల్లా

కలెక్టరు, కృష్ణా, ఎస్.పి. సెంట్రల్ యింటిలిజన్స్, విజయవాడ, ఎ.ఎస్.పి. విజయవాడ, సబ్ కలెక్టరు, విజయవాడ సర్కిల్ ఇనస్పెక్టరు, వెస్ట్‌సర్కిల్, విజయవాడ. స్వాతంత్ర్య దినము రోజున పతాకాన్ని ఎగురవేయడానికి దిమ్మకట్టి పోల్ వేశారు. జాతియ పతాకమును ఎత్తుకుపోతే పోలీసులు దర్యాప్తు చేసిన పాపాన పోలేదు.

ఏ రాజకియ పార్టీ అయినా జాతీయ జండాను తీసివేయడం అపమానకరం. నేను ఫోటో కూడా అందజేస్తున్నాను, ఒక కాలును మూడు ముక్కలు చేశారు. చేతిని రెండు ముక్కలు చేశారు. రెండవ కాలును, చేతిని విరిచారు. గవర్నమెంటుకు 23వ తేదీ జరిగిన ఈ సంఘటన గురించి చెప్పుకున్నా, టెలిగ్రాముు పంపుకున్నా శ్రద్ధ తీసుకోలేదు. ఆరవ నెంబరు పోలీసు స్టేషన్‌లో చెప్పినప్పటికీ, ఇంతవరకూ సబ్‌ఇన్స్‌పెక్టరు ఆ ప్రదేశానికి రాలేదు. జండా ఎవరు తీసేవేశారనేది పేర్లతో సహా ఇచ్చినా చర్యలు తీసుకోలేదు. సి.పి.ఐ. కార్యకర్తలు తమ జండా పీకి వేస్తే ఎంత బాధ పడతారో ఆ నాయకులే ఆలోచించాలి. కాళ్లు విరిగిన వ్యక్తి హాస్పిటల్‌లోచేరితే అతనికి కట్టు కట్టి పంపించి తిరిగి ఆరు నెలల వరకూ రావద్దు అని చెప్పడం విచారకరం. కాళ్లు పోయిన వానిని కనీసం వారానికి రెండు రోజులైనా ఎక్సరే తీసి కాని, స్క్రీన్ ద్వారా చూసి కాని ప్రాణాలకు మోసం రాకుండా. సెప్టిక్ కాకుండా చర్యలు తీసుకోవలసి వుంది. జాతీయ పతాకాన్ని తీసివేసిన వారిపై వారిని పురికొల్పిన కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలి. అది సి.పి.ఐ. పార్టీకే అవమానమని కూడా మనవిచేస్తున్నాను. గాయాలు తిన్న వాని విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, కొట్టిన వారిపై తీవ్ర చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) : అధ్యక్షా, దీనిని ఒక పార్టీ సమస్య కాకుండా నేషనల్ ఫ్లాగ్‌ను తీసివేసి తగులబెట్టటం, అక్కడ వుండే వ్యక్తిని, కాంగ్రెసు కార్యకర్త వెంకటేశ్వరరావును బెదిరించడం, జండాను ఆవిష్కరిస్తే నిన్నేమి చేస్తామో చూడు అని హెచ్చరించడం జరిగినట్లు పోలీసు స్టేషనులో ఇచ్చిన రిపోర్టులో వుంది. జండా తగులబెట్టిన వారిపై ఏమి చర్య తీసుకోబోతున్నారు? నేషనల్ ఫ్లాగ్ ఏ పార్టీకి చెందినది కాదు. ఫలానా వారు కొట్టారని ప్రభుత్వానికి తెలియచేసినా దానిపై దర్యాప్తు జరగలేదంటే ప్రజలలో ఎంతటి భయం కలుగుతున్నదో మాకు తెలుసు. అతని కాళ్లు చేతులూ విరగగొట్టిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అరకావ్యల్లి) : అధ్యక్ష, [illegible] మూడు సంవత్సరాలు పరిచినంతవరకూ జాతీయ జెండాను అగౌరవ పరచలేదు. అటువంటి భావన కాని కమ్యూనిస్టు పార్టీకి లేదు. వారు మొట్టాగిను దాడిలో పార్టీ పులివే వద్దతి కన్పించింది. ఆది నిజం కాదు. విజయవాడలో ఏమి జరిగింది. అక్కడ ఓడిపోవడం, కొట్టుకోవడం మాకు తెలియదు. దట్ ఈజ్ ది ఫ్యాక్ట్.

శ్రీ బి. రామారావు : వారి పార్టీకి సంబంధం లేదని గోవిందరావుగారు చెప్పారు. ఓడిపోవడం, కొట్టుకోవడం అనే సమస్యను లేవదీశారు. రాజకీయ కార్యకర్తలు కొడితే ఫలానా వారు కొట్టారు అని వీరిలో వారు ప్రస్తావిస్తారు. అటువంటి అవకాశం మాకు పుండకూడదా అని అడుగుతున్నాను.

-00 A.M. శ్రీ బి. వెంకటరావు : అధ్యక్షా, విజయవాడ నగరములోని కృష్ణలంక రాణిగారి తోట నివాసి ఇందిరా కాంగ్రెస్ అభిమాని 50 సంవత్సరాల వయస్సు గల శ్రీ జి. వెంకటేశ్వరరావు అనే ఆయన 18-8-82 తేదీనాడు విజయవాడ శాంతి భద్రతల 6వ నెంబరు పోలీసు స్టేషనులో తాను 15-8-82 తేదీనాడు 22 అడుగుల పొడవు వున్న జి.వై. పైపుతో తన యింటి ముందు ఎగురవేసిన జాతీయ పతాకము 18-8-82 ఉదయం కనబడలేదని ఆ పని భారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు జాతీయ పతాకమును అగౌరపపరచాలనే పుద్దేశముతో తనకు కించపరచాలనే పుద్దేశముతో ఆ పనిని చేసినట్లు తాను సందేహిస్తున్నట్లు ఆరోపిస్తూ ఒక ఫిర్యాదును యిచ్చాడు. విచారణలో ఇద్దరు గుర్తు తెలియనివారు కొందరు పతాకమును ఎగరవేసిన జి.వై. పైపును అమ్ముకునే పుద్దేశముతో 18-8-82 రాత్రి సమయంలో ఎత్తుకుపోయినట్లు తేలింది. విచారణలో జాతీయ పతాకమును అగౌరవ పరచాలనే విషయానికి సంబంధించి తగిన ఆధారాలు బయట పడలేదు. జి. వెంకటేశ్వరరావుగారు 6వ నెంబరు పోలీసు స్టేషనులో 23-8-82 నాడు ఉల్లవారుఝామున 7 గంటలప్పుడు కృష్ణా నది ఒడ్డున పాయఖానాకు కూర్చుని వుండగా యినుప పూచలతో తన కాళ్ల మీద చేతుల మీద 30 సంవత్సరాల వయస్సు గల కర్రె వెంకటేశ్వరరావు, 30 సంవత్సరాల జి. సామ్సన్, 25 సంవత్సరాల వయస్సు గల జి. నరసింహారావు అనే ముగ్గురు వ్యక్తులు తాను జాతీయ పతాకానికి కట్టబడిన స్తంభం దొంగిలించబడిందని ఫిర్యాదు చేసినందుకు తనను కొట్టినట్లు యింకొక ఫిర్యాదును ఇచ్చాడు. 23-8-82 తేదీనాడు ఎడమ చేయి తొలగినందున, కుడి చేయి, ఎడమ కాలు విరిగినందుకు చికిత్స నిమిత్తం ఆయనను విజయవాడ ఆసుపత్రిలో చేర్చారు. ఆయన యింకా ఆసుపత్రిలోనే వున్నాడు. కోలుకుంటున్నాడు. ఈ సందర్భంగా భారత శిక్షాస్మృతి 307 విభాగం క్రింద హత్యా ప్రయ

త్నం నేరం క్రింద విజయవాడ శాంతిభద్రతల రీవ పోలీసు స్టేషనులో 216/82 నేరముగా కేసు రిజిస్టరు చేయబడి దర్యాప్తు జరుపబడుతున్నది. భారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన పై ముగ్గురు ముద్దాయిలను 25-8-82 నాడు అరెస్టు చేసి జ్యూడిషియల్ కస్టడీ రిమైండ్‌కు పంపించడం జరిగింది. రాణివారి తోటకు చెందిన 16 మంది భారత కమ్యూనిస్టు పార్టీ అభిమానులపై సిఆర్ పిసి 107వ విభాగం క్రింద విజయవాడ సబ్ డివిజినల్ మెజిస్ట్రేటు కోర్టులో 28-8-82 తేదీన జాబితను కేసును ఆ ప్రాంతములో శాంతిభద్రతలను కాపాడే నిమిత్తం దాఖలు చేయబడింది. ఆ ప్రాంతములో మూడు పోలీసు దళాలను కూడ వుంచడం జరిగింది. పరిస్థితి ప్రస్తుతం అదుపులో వుంది.

మినిస్టరు డిప్యూటి స్పీకరు : శ్రీ జె. వెంకటేశ్వరరావుగారు యిచ్చినదానికి సంబంధించి, ముఖ్యమంత్రిగారు సమాచారం అందలేదని పోస్టుపోన్ చేయమని అడిగారు.

శ్రీ జె. వెంకటేశ్వరరావు : ఎప్పటికి పోస్టుపోన్ చేస్తారో చెప్పండి. ఇది చాలా ముఖ్యమైనటువంటి సమస్య.

Sri B Venkatram : Before the end of the Session, I will get you the reply.

శ్రీ జె. వెంకటేశ్వరరావు : ఈ సెషను 7వ తేదీతో ఆఖరు అవుతుంది.

శ్రీ బి. వెంకట్రాం : అవునండి. 7వ తేదీలోపలనే సమాచారం తెప్పిస్తాను.

శ్రీ జె. వెంకటేశ్వరరావు : చాలా మంది పెద్ద మనుష్యులు ఘరానాగా చట్టవ్యతిరేకంగా చేస్తున్నటువంటి చర్యకు సంబంధించిన విషయం. అందుచేత ముఖ్యమంత్రిగారు ఒక తేదీ నిర్ణయం చేస్తే బాగుంటుంది.

మినిస్టరు డిప్యూటి స్పీకరు : 7 లోపల అని చెప్పారు గదా.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : సమాచారం అందకపోవడం అనేది ఏమిటీ? మీరు ఆడ్మిట్ చేశారు, నోటీసు యిచ్చారు, డిపార్టుమెంటులో యింత అలసత్వం వుంటే ముఖ్యమంత్రిగారు ఎలా పని చెస్తారు? ముఖ్యమంత్రిగారికే యింత అన్యాయం డిపార్టుమెంటు చేస్తే యింకెవరికి న్యాయం చేస్తారు?

Mr. Deputy Speaker : The information is sought for, and it is coming.

శ్రీ జె. వెంకటేశ్వరరావు : దీనినిబట్టి అధికారులు ఏ రకంగా చేస్తున్నారో అర్థం అవుతుంది. అనేక పిటిషన్లు పెట్టడం జరిగింది డి ఓ, రెటర్లు వ్రాయడం జరిగింది. ఇన్ని జరిగినా ఇన్వర్మేషన్ లేదని కలక్టరు చెప్పే దానిలో అర్థం ఏమి వుంది?

మిస్టరు డిప్యూటి స్పీకరు ; 7వ తేదీ లోపల అన్నారు కదా అని హామీ యిచ్చిన తరువాత you wait for two days.

re : Need to change the jurisdiction of the Munsif Magistrate Court, Bhimunipatnam.

Sri A. Madan Mohan . The present jurisdiction of the Munisf Magistrate Court, Visakhapatnam is over the entire revenue taluk and the jurisdiction of the Munisf Magistrate Court.

శ్రీ సి. జంగారెడ్డి : ఆధ్యక్ష, హెల్త్‌కు కోర్టుకు ఏమి సంబంధం?

Sri A. Madan Mohan : To make the Courts more healthy.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : లా పోర్టుపోలియోను మదన్‌మోహన్‌గారి నుండి ముఖ్యమంత్రిగారు తీసుకున్నట్లు పేపర్లో నోటిఫికేషన్ వచ్చింది, అసెంబ్లీలో యిన్‌ఫార్మ్ చేయడం జరిగింది. మళ్లీ మదన్‌మోహన్‌గారి వద్దకు ఎవ్వుడు పోయింది? నిమెంటు వ్యవహారం అయిపోయిన తరువాత పోయిందా ?

మిస్టరు డిప్యూటి స్పీకరు : ముగ్గురు మినిస్టర్లు వారి కార్యక్రమాన్ని వదచుకున్నారు. It was circulated to you all.

Sri M. Venkaiah Naidu · That is what I am saying, Sir.

స్పెసిఫిక్‌గా ఆ పోర్టుపోలియో అంతకుముందు మదన్‌మోహన్‌గారి నుండి ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు, యికముందు వీరే చూస్తారు అని మాకు వచ్చింది. పంచుకోవడం ఏమిటి ? Let there be....

శ్రీ బి. వెంకట్రాం : లేదండి.

I have allocated the work and I have submitted. that all this information was circulated to the Hon. Members.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : ఎందుకని ?

If he is not in the House or having some other work.

Mr. Deputy Speaker : It is in the rules of procedure.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : ఏమని?

మిస్టరు డిప్యూటి స్పీకర్ : ఆ విధంగా చేసే వద్దతి యింతకు ముందు, వుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : అప్పుడు పుండే ముఖ్యమంత్రిగారు ఏ కారణంవల్లనో పెట్టుకున్నారు

మిస్టరు డిప్యూటి స్పీకర్ : కాల్ ఎటెన్షన్స్‌గాని 329 గాని రెండు కంటే ఎక్కువ చేయడానికి వీలు లేదని మన రూల్సులో వుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : చేయండి, ఫస్టు నుండి లెక్క చేయండి, వారు వాయిదా వేసినవి లెక్క చేయండి, దానికి కాంపౌండు తీయండి, ఎంత అవుతుందో తెలుస్తుంది.

శ్రీ బి. వెంకట్రాం : ఎన్ని చేసినా కూడా ఆయన లెక్క ప్రకారం రాదు. అయనమాత్రం సమాధానాలు, అబ్జర్వేషన్సు కాంపౌండు చేసుకుంటూ వుంటారు.

శ్రీ జి. లచ్చన్న : కాగితాలు చూడడానికి ముఖ్యమంత్రి, సమాధానం చెప్పడానికి హెల్త్ మినిస్టరు గారా?

Sri B. Venkataram ; It is a joint and several responsibility and we share our responsibilities.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : చేయవచ్చు, చేయకూడదని కాదు.

శ్రీ జి. లచ్చన్న : తీరుబడి లేనప్పుడు ఆ పోర్టుపోలియోను వారికి యిస్తే మునిగి పోయింది ఏమివుంది?

Sri M. Venkaiah Naidu : I have no objection for Mr. Madan Mohan or some other Minister answering it if the subject is being dealt with by them.

రిప్లయి ఒకరు, డిపార్టుమెంటు చూడడం ఒకరు ఆయితే న్యాయం జరుగదనేది పాయింటు.

I am trying to highlightit. I do not know how the Chief Minister is not able to catch my point.

సభలో సమాధానం చెప్పేది డిపార్టుమెంటు మాత్రమే ఒకరే వుండాలి, లేక పోతే అమరనాథరెడ్డిగారి కాగితములాగా అవుతుంది. చేసుకున్న పాపానికి మాత్ర కోక తప్పదు, కానీయండి.

శ్రీ బి. వెంకట్రాం : ఆయన చేసుకున్న పాపం ఏమీ లేదు, అయన మాత్ర కునేది కూడ ఏమీ లేదు.

Sri A. Madan Mohan : The present jurisdication of the Munsif Magistrate Court, Visakhapatnam is over the entire revenue taluk of Visakhapatnam and the jurisdiction of the Munisf Magi strate Court, Bhimunipatnam is over the revenue taluk of Bhimunipatnam except the area comprised in the new taluk of Bhogapuram. Under sub-section (1) of Section 15 and 21 of the Andhra Pradesh Civil Courts Act, 1972 (Act XIX of 1972), the High court by notification from time to time may fix and likewise alter the local limits of the jurisdiction of any Court of District Munsif. The difficulties pointed out in the motion has been referred to the High court of Andhra Pradesh and the High court has stated that the matter is under its active consideration. The Hon. Members of this House who gave notice of the motion will be informed of the final decision taken by the High court after intimation to that effect is received by the Government.

శ్రీ యం. వెంకయ్యనాయుడు : పెందుర్తి, గోపాలపట్నం, పురవాడ, విశాఖపట్నానికి 5 కిలో మీటర్ల దూరములో వున్న వూర్లు. భీమునిపట్నం చాలా దూరముగా వుంది. ఆక్కడ వున్న పబ్లిక్ కష్టపడుతున్నారనేది మా పాయింటు. ఎక్కడ జ్యూరిస్‌డిక్షను పెట్టినా పర్వాలేదు. ఆ పాయింటును హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రెఫర్ చేశారా అని అడుగుతున్నాను.

Sri A. Madan Mohan : The same thing has been referred to the High Court.

Sri M. Venkaiah Naidu : And the reply of the High Court will be communicated to the Members.

Sri A. Madan Mohan : Surely, that is what I have said.

re : Death of a lady at Hasnabad, Nalgonda District.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) : అధ్యక్ష, ఈ వరకట్న వీశాచానికి బలైపోతున్న మహిళల గురించి ప్రతిరోజు మన అసెంబ్లీలో వస్తున్నది. నల్గొండ

జిల్లాలోని హస్నాబాద్‌లో ఇద్దరి పిల్లల తల్లి అత్త మామలు కట్నం తీసుకొని రమ్మని ఒత్తిడి చేయడంవల్ల తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొనడం జరిగింది. ఆ అమ్మాయి యొక్క శవాన్ని భువనగిరిలో పోస్టుమార్టం చేయకుండా హైదరాబాద్ తీసుకొని వచ్చి చేయడం జరిగింది. వరకట్నాలకు సంబంధించి చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలు కావడం లేదు. కాబట్టి ఇకముందైనా ఇటువంటి సంఘటనలు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రాం : అధ్యక్షా, హస్నాబాద్ నివాసి శ్రీ కె. అంజిరెడ్డి భార్య శ్రీమతి జానకమ్మ. ఆమె వయసు 30 సంవత్సరాలు. ఈమె కలరా ఉండల విషం తీసుకొని 26-7-1982వ తేదీ సాయంత్రం 9 1/2 గంటలకు సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో మరణించినట్లు ఆరోపించబడింది. ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే సికింద్రాబాద్ మార్కెట్ పోలీసు స్టేషనులో క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 174వ విభాగం క్రింద 221/81వ నేరంగా ఒక కేసు నమోదు చేసారు. మృత దేహం పై విచారణ జరిగింది. మృతదేహం వారి తండ్రికి అప్పగించారు. సికింద్రాబాద్ మార్కెట్ పోలీసు సబ్ ఇనస్పెక్టరు తన పరిధిలోనిది కాకపోవడంవల్ల దానిని భువనగిరి గ్రామీణ పోలీసు సబ్ ఇనస్పెక్టరుకు అప్పగించారు. పైలు అందగానే 16-8-82 భువనగిరి గ్రామీణ పోలీసు సబ్ ఇనస్పెక్టరు క్రిమినల్ ప్రొసీజరు కోడ్ 18/82 క్రింద కేసు నమోదు చేసారు. 12 సంవత్సరాల క్రితం అంజిరెడ్డితో ఆమెకు వివాహం జరిగిందని శ్రీమతి లక్ష్మమ్మతో ఇంటి తగాదాలవల్ల ఆమె కలరా ఉండలు తిని ఆత్మహత్య చేసుకొనడం జరిగిందని దర్యాప్తులో వెల్లడి అయింది.

డా ఎస్ చంద్రమౌళి : ఈ కట్నం విషయాల గురించి చాలా ఆత్మహత్యలు జరుగుతున్నాయి. నేను ఒక కెమికల్ ఇంజనీరు భార్య ఆత్మహత్య గురించి రూలు 329 క్రింద నోటీసు ఇస్తే అది ఎడ్మిట్ కాలేదు. అసలు దీనికి మూల కారణం ఏమిటని ఆలోచించాలి. ఇది ఆర్థిక సంబంధమైనది. తండ్రి ఆస్తిలో మగవారితో సమానంగా ఆడవారికి కూడా ఆస్తి హక్కు కలుగచేస్తే ఇది నిర్మూలించవచ్చునేమో ఆలోచిస్తే బాగుటుంటుంది. దానికి సంబంధించిన బిల్లు పాస్ చేయడం అవసరమని మనవిచేస్తున్నాను.

Sri B. Venkatram : It is a major one. It cannot be solved under 329 or 311. We should all endeavour to see that the dowry system is rooted out.

(Sri C. N. Reddy in the Chair)

re Non-transplantation in many parts of Krishna District.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరము) : ఆంధ్ర ప్రదేశ్ కృష్ణా జిల్లాలో నాగార్జున డివిజను, వెస్ట్ సెంట్రల్ డివిజనులోని కాలువల చివరి భూములు సాగు కాలేదు. బంటుమిల్లి కాలువల క్రింద, పోలరాజు కాలువల క్రింది చివరి భూములు, దివి తాలూకా భూములు సాగు కాలేదని నిన్న పేపర్లలో వచ్చింది. మేము కూడా చూసి వచ్చాము. వర్షాలు లేక కొన్ని ప్రాంతాలలో నాగు చెడి. కృష్ణా జిల్లాలో చిన్నచిన్న కాలువలు మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం రు. 9లు ఇస్తున్నది. అందులో రు. 5, 6లు సిబ్బందికే పోతున్నట. ఎకరం 9లు మిగులు తున్నది. కర్ణాటక, మహారాష్ట్రలలో ఎకరానికి రు. 15, 20లు ఇస్తున్నారు. ఆ విధంగా ఇక్కడ కూడా ఎందుకు మరమ్మత్తులు చేయడం లేదు. ఆ విధంగా చేస్తే చివర భూములు సాగు చేయడానికి వీలౌతుంది. కాలువకు పైన ఉన్న భూములకు, చివర ఉన్న భూములకు శిస్తులు ఒకే విధంగా వసూలు చేస్తున్నారు. అందులో డిస్పారిటీ లేనప్పుడు కాలువకు పైన ఉన్నవారు నీరు లీకుచేస్తున్న 20 రోజులకు అయినా చివర ఉన్న రైతులకు నీరు ఇవ్వాలి కదా. నేను కొన్ని ఫొటోలు తీసుకొని వచ్చాను. అవి చూస్తే కృష్ణా జిల్లాలో పంట కాలువల దుస్థితి ఎలాగుందో తెలుస్తుంది. (ఆ ఫోటోలను సభకు చూపించారు)

శ్రీ బి. వెంకట్రాం : అవ్వంకి, బందరు, బంటుమిల్లి తాలూకాలకు బంటుమిల్లి కాలువద్వారా నీరు సప్లయి చేయబడింది. మండవల్లికి పోలరాజు కాలువ ద్వారా నీరు సరఫరా అవుతుంది. 28-8-1982వ తేదీనాటికి నాట్లు వేసిన ప్రాంతాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. కైకలూరు 19,893 హెక్టార్లు ఆయకట్టు. నాట్లు వేసిన ప్రాంతం 19,000 హెక్టార్లు. తరగుదల 893 హెక్టార్లు. మండవల్లి 22,801 హెక్టార్లు. నాట్లు వేసిన ప్రాంతం 22,860 హెక్టార్లు. 59 హెక్టార్లు ఎక్కువ వేయడం జరిగింది. బందరు పంచాయతీ సమితిలో 17,976 హెక్టార్లు ఉండగా నాట్లు వేసిన ప్రాంతం 17,976 హెక్టార్లు. అంటే మొత్తం వేయబడింది. బంటుమిల్లి ప్రాంతం 22 000 హెక్టార్లు అయితే మొత్తమంతా నాట్లు వేయడం జరిగింది. మొత్తం కైకలూరు, మండవల్లి, బందరు బంటుమిల్లి పంచాయతీ సమితులలో 82,170 హెక్టార్లు ఉంటే 81 836 హెక్టార్లులో నాట్లు వేసారు. 893 హెక్టార్లులో నాట్లు వేయలేదు. బందరు, బంటుమిల్లి ప్రాంతంలో ఏమీ తగ్గిపోలేదని తెలుస్తున్నది. మండవల్లి పంచాయతీ సమితి ప్రాంతంలో మామూలుగా నాట్లు వేసే ప్రాంతం కన్నా 59 హెక్టార్లు ఎక్కువ వేయడం జరిగింది. కైకలూరు పంచాయతీ సమితి ప్రాంతంలో ఈ క్రింది కారణాలవల్ల 893 హెక్టార్లు ప్రాంతం అనగా 982 ఎకరాలు తగ్గిపోయింది. 1. నాట్లు పడిన ప్రాంతంలో చాలా ఎత్తు ప్రాంతాలు

ఉన్నాయి. 2. కాలువల ప్రవాహానికి రోడు వర్షం నీరు కూడా వినియోగించు కోవలసి ఉంటుంది. జూన్, జూ లై నెలలలో కైకలూరు ప్రాంతాలలో మామూలుగా కురిసే వర్షం 109.5 మిల్లీ మిటర్లు 182.6 మిల్లీ మీటర్లు కాగా 1982 జూన్, జూ లై మాసాలలో కురిసన వర్షం 87.6 మిల్లీ మీటర్లు, 92.5 మిల్లీ మీటర్లు మాత్రమే. ఆ నెలలలో వర్షాభావం వల్ల చివర ప్రాంతాలకు నీటిపారుదల విషయంలో ఇబ్బంది కలిగింది.

శ్రీ ని. నిరంజనరావు : ముఖ్యమంత్రిగారు చెప్పారు. అసలు ఈ పోటోలు చూస్తే మరమత్తులకు ఇచ్చే 9 రూపాయలు కాకుండా 15 రూపాయలు ఇస్తే బాగుంటుందని ఉంది. ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారా?

శ్రీ వి. వెంకట్రావు : అవసరమైన రిపేర్లు తప్పకుండా చెయిస్తాము.

re : Raiwada and Konam Projects in Srikakulam District

శ్రీ కె. గోవిందరావు : ఈ కోసం, రైవాడ ప్రోజెక్టుల క్రింద సాగు పరుస్తున్నటువంటి వేలాది ఎకరాల భూమి ఈ వేళ ఒక ఎకరము కూడా ఊడ్పు కాకుండా మిగిలిపోయింది దానికి కారణం. ఈ రిజర్వాయర్లు కట్టిన తరువాత అది మొత్తము డిజైనింగులో లోపమో ఏ కారణమో కానివ్వండి, మొత్తం పైన వారు ఒక వేళ నీరు రిజర్వాయరులోనికి ఇచ్చినప్పటికి కూడా నీరు విడిచిపెట్టినప్పటికి కూడా నీరు విడిచిపెట్టినప్పటికిని లోయర్ రైపేరియస్ రైట్సుకి అన్నిటికి కూడా ఎఫెక్టు అయిన పరిస్థితిలో చాల తీవ్రమైనటువంటి దారుణమైనటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ మధ్యనే కలెక్టరుగారి ఎదుట ఒక మీటింగు పెట్టుకుని ఇంజనీర్లతో కూర్చుని డిస్కస్ చేసినప్పుడు నీరు వదులుతాము అని చెప్పారు. వదిలారు. కాని ఆ నీరు మీద ఉన్నటువంటి అప్పర్ రీచెస్‌లోనే అక్కడ ఉన్నటువంటి ఆయకట్టుకే వినియోగపడుతోంది తప్ప లోయర్ రైపేరియన్ రైట్సు ప్రొటెక్టు చేసే విధంగా ఇది జరగడం లేదు. దాని వలన చాల తీవ్రమైనటువంటి సోషియో ఎకనమిక్ ఫ్యాక్టర్సు దెవలప్ అవుతున్నాయి. ఎలమంచిలి అనకాపల్లి తాలూకాలకు అక్కడ ఉన్నటువంటి ఆయకట్టుదార్లకు ఇక్కడ ఉన్నటువంటి ఆయకట్టుదార్లకు ఒక రకమైనటువంటి సంఘర్షణ ఏర్పరచే పద్ధతిలో నీరు డిజైనింగు అనేటటువంటిది జరగడం చాల విచారకరం. మొట్టమొదటనే ఈ ప్రోజెక్టు కట్టినప్పుడే మేమందరము అబ్జెక్టు చేశాము. అయ్యా దీనివలన మాకు లోయర్ రైపేరియల్ రైట్సుకి నష్టము వస్తుంది అని చెప్పి మీకు చెప్పాము.

చెబితే లేదండి, మీద నీరు ఉందనిప్పండి, రిజర్వాయరు ఉందనిపిండి, రిజర్వాయర్ ఉన్న తరువాత మీకు ఎప్పుడు కావలసి ఉంటే మీరు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది కదా అని చెప్పి అప్పుడు ఆనుకోవడం జరిగింది. కాని ఇప్పటికి వచ్చే నరికి రణ వేళటివరకు కూడా ఒక్క ఎకరము అనకాపల్లి ఆవలో గాని ఎలమంచిలి తాలూకాలోగాని ఆయకావర్తిలో ఎగువ నాగములోగాని ఒక్క ఎకరములో కూడా నీరు వదిలిన తరువాత. ఉడ్డు కాలేదని మీకు మనవి చేస్తున్నాను ; కాని ఆక్కడ ఏదో చాల సీరియస్ అయినటువంటి పొరపాటు ఉంటుంది. ఆ పొరపాటు ఏమిటంటే మొట్టమొదట డిజైనులు వేసిన ప్రకారం అసలు ప్రొటెక్షనికి రిజర్వాయరు దగ్గరకి డైరెక్టు చానల్ మాకు లేదు. అది అసలు పచ్చిసటుపంటి చిక్కు అందువేత ఇప్పటికైనా ఆ డైరెక్టు చానల్ ఏదైతే మొట్టమొదట డిజైనులో ఉన్నదో అది త్రవ్వకుండా విడిచిపెట్టారు. అది ఇప్పటికైనా త్రవ్వమని మీరు కావలసినటువంటి నీరు అంతా కూడా విడిచిపెట్టమని లేకపోతే కొన్ని వేల ఎకరాలలో ఉన్నటువంటి రైతాంగం అందరికి వారియొక్క మక్కువలన్నిటికి కూడా భంగము వీర్పడుతుంది. చాల తీవ్రమైన కల్లోలము వస్తుంది. దయచేసి ఇప్పటికైనా దీనిని గురించి సీరియస్‌గా ఆలోచించమని ఇంజనీరింగు డిపార్టుమెంటు అంతా కూడా ఎవరో కృష్ణ మూర్తి నాయుడుగారో వారి ఎవరికో కావలసినటువంటి చుట్టాలు ఉన్నారని వారికి ఒక ప్రాజెక్టు కట్టుకుని ఒక్కొక్క చోట ఒక ప్రాజక్టు రణ మూడింటిగా కట్టుకుంటే చాల ప్రమాదకరం. కాబట్టి ఈ క్రింద ఉన్నటువంటి లోయర్ రైపేరియస్ రైట్సు ఎవెక్టు కాకుండా ఇప్పటికైనా రెగ్యులేటు చేసి మాకు రెండు వంతులు నీరు ఇవ్వాలి. పైన ఉన్నవారికి ఒక వంతు నీరు ఇవ్వాలి. కాబట్టి ఆ రకంగా ఏర్పాటు చేయడం కోసం ఇప్పటికైనా ఇంజనీరింగు డిపార్టుమెంటు ప్రభుత్వము కూడా చాల సీరియస్‌గా ఆలోచన చేసి మాకు డైరెక్టు చానలర్సు క్రిందకు తెచ్చేటటువంటి ఆలోచన ఇప్పటికైనా చేయాలని నేను కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సన్యాసినాయుడు (ఎలమంచిలి) : అధ్యక్షా, ఈ విషయంలో కోనం, రైవాడ రిజర్వాయర్లు కట్టిన తరువాతను అనకాపల్లి తాలూకా ఎలమంచిలి తాలూకా తీవ్రమైన దుర్భిక్షానికి లోను అయినాయి. ఈ సంవత్సరము రెండు మూడు మీటింగులు మన అధికారులతో కలసి చేసినప్పుడు వంద క్యూసెక్కులు వదిలితే ఈ వేళ చోడవరం దగ్గరికే రాలేకటువంటి నీరుని నాకు అనకాపల్లి ఎలమంచిలి తాలూకాలకు సాగు అయ్యే పరిస్థితి పోయింది అని చెప్పి రైతాంగం అంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ వేళ అనకావల్లి దగ్గర ఐదు ఎకరాలు భూమి సాగు కానటువంటి ప్రాంతం, ఎలమంచిలి తాలూకా తీర ప్రాంతం. ఆ శారదా నదికి దిగువన ఉన్నటువంటిది ఈ వేళ 20 వేల ఎకరాలు పూర్తిగా మెట్టభూమి క్రింద ప్రభుత్వం చేసే పరిస్థితి ఏర్పడింది. ఈ దుస్థితి నుంచి ప్రభుత్వం ఏమైనా శ్రద్ధ తీసుకుని మరి

గోవిందరావుగారు చెప్పినట్లు డైరెక్టు చానల్సు పెట్టి క్రింపసు తీసుకుపోయే ఏర్పాటు చేయకపోతే, వరద విషయంలో నీటిని నింపి ఈ ఏర్లీ సీజనులో మాత్రము క్రింద ఆయకట్టుకు నీరు ఇచ్చే ఏర్పాటు చేయకపోతే మా రైతాంగం తీవ్రమైనటువంటి దుస్థితి పాలవుతారు కాబట్టి ముఖ్యమంత్రిగారు దీనిమీద తీవ్రమైన చర్య తీసుకోవాలి కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామ్ : సావధాన తీర్మానం నోటీసులో పేర్కొన్న డ్యాములు దాదాపు 87 వేల ఎకరాలు ఉన్నాయి. ఇవి అనకాపల్లి, ఎలమంచిలి తాలూకాలలో ఉన్నాయి. ఇవి జమీందారుల ధాలం నుండి కూడా ఉన్న శారదా నది వ్యవసలో భాగముగా ఉన్నాయి. ఇవి 92 వేల ఎకర్లాలు ఉన్నాయి. వీటికి శారదా నది ప్రవాహం ద్వారా పారుదల సాగుతూ ఉన్నది దీని ఉపనదులు 98 వివిధ కాలువల ద్వారా మళ్లి ఆ నది నుండి ఒక దాని తరువాత ఒకటి పోతాయి. ఇటీవల రెండు రిజర్వాయర్లు నిర్మించబడ్డాయి. వాడేరు పై శారదా నదికి ఉపనది కోసం రిజర్వాయరు 1979లో పూర్తి అయింది. రైవాడ రిజర్వాయరు శారదా నది పైన పూర్తి కావస్తోంది. ఆంధ్రలో 1981 వర్షా కాలం నుండి నీటిని నిలువ చేయడం ఆరంభం అయింది. రెండు రిజర్వాయర్లు నది వ్యవస్థకు ఎగువ భాగాలలో ఉన్నాయి. రెండు రిజర్వాయర్లు శారదా బేసిన్ మొత్తం 1018 చదరపు మైళ్లు ఆరగాణిలో నాలుగవ వంతు మాత్రమే తీసుకుంటాయి. కోనం వద్ద 808 శత కోటి ఘనపు అడుగులు రాయవాడ వద్ద 8270 శత కోటి ఘనపుటడుగులు రిజర్వాయరు స్థాపించి క్రమబద్ధము చేయబడిన సరఫరాల ప్రయోజనాలని వర్తింప చేయడం కోసం దిగువున ప్రస్తుతం ఉన్న మొత్తం మూడు కాలువలు రైవాడ రిజర్వాయరుకి దిగువన ఉన్న మొత్తం 9 కాలువల నీటిని రిజర్వాయరు వ్యవస్థ క్రిందికి తీసుకురావచ్చు. నీరుని ఉంచే స్థలాలు లేకపోవడం వల్ల మిగతా 86 కాలువలకు అట్టి సదుపాయము లేదు. అందు చేత వీటి క్రింద ఆయకట్టు రిజర్వాయర్లకు చెందిన ఆరగాణి దిగువ ప్రవాహము నుంచి పెంచి క్రమబద్ధము చేసిన ప్రవాహాలపై ఆధారపడడం కొనసాగుతున్నది. ఏమైనప్పటికి అట్టి ప్రవాహాలు పెంచుట చేయడానికి జూలై, డిసెంబరులో రైవాడ రిజర్వాయరు నుంచి నీటిని విడుదల చేయడానికి కేటాయింపు ఉన్నది. దీని ప్రకారం జూలై ఆగస్టులో 180 క్యూసెక్కులు విడుదల అవుతాయి. సెప్టెంబరు, నవంబరు నుంచి ముగతా పంటల కాలంలో దాదాపు 80 క్యూసెక్కులను తగ్గించి విడుదల చేయడం జరుగుతుంది.

ఇలా రెండు రిజర్వాయర్లనుంచి దిగువ ఆయకట్టుకి ఆగస్టులో మామూలుగా 150 క్యూసెక్కులు భర్తీ చేయడానికి ఉద్దేశించబడింది. చాల తక్కువ వర్షపాతమువల్ల దిగువ ఆరగాణి నుంచి నీరు రాకపోవడంచేత ఖరీఫ్ కాలంలో రిజర్వాయ

ర్లపై గిరాకి బాగా పెరిగింది. ఏమైనప్పటికి వర్షాభావము తక్కువగా ఉండి రిజర్వాయర్లకు తగినంత నీరు అందకపోవడంవల్ల పెరిగిన సిమ్మాడు రిజర్వాయిర్లు వీర్చ లేక పోయాయి. రిజర్వాయరులో లభ్యమైన నీరు ఆయకట్టు అవసరానికి సరిపోతుందా లేదా అనేటటువంటి విషయాన్ని ఎగిజిక్యూటివ్ ఇంజనీరు సంఘంతో రిజర్వాయరు క్రింద దిగువ ఆయకట్టు క్రింద ఆయకట్టుకి సంబంధించిన అధికారులు అనధికారులు ఉన్నారు. జిల్లా పరిషత్తు తీర్మానించిన ప్రకారం నీటి ప్రయోజనీకరణకి రమ అభిప్రాయాలు తెలియజేయడానికి ఈ సంఘం ఏర్పాటు అయినది. వారు సమీక్షించారు. 24-6-1982 నాటికి నిలువలో ఉన్న 725 శత కోటి ఘనపు అడుగులు ఉండగా 27-6-82 మొదలుకొని 600 క్యూసెక్కులు కావలసి ఉండగా 250 క్యూసెక్కులు తీసుకోవడం జరిగింది. దీనికి మరో 28-7-1982 నుంచి 120 క్యూసెక్కులు తగ్గించవలసి ఉంటుంది. అది ఏమి అంటే రిజర్వాయర్లు త్వరగా ఖాళీ అయిపోతూ ఉన్నాయి. ఏమైనప్పటికి 4-8-82వ తేదీ నుంచి నీరు విడుదల 210 క్యూసెక్కులు పెంచడం జరిగింది. అయినప్పటికి మరో విడుదల చేయబడిన నీరు రిజర్వాయర్లకు దిగువ కాలువలను దాటి పోవడంలేదు. అందుచేత పరిస్థితిని జిల్లాకలెక్టరు వై సంఘంతో కలిసి 21-8-1982వ తేదీన సమీక్షించారు. రాబోయే కొద్ది రోజులలో కొంతవరకు వర్షాలు పడవచ్చు కనుక రిజర్వాయిరులోనికి నీరు ఎక్కువగా నింపడానికి అవకాశం ఉన్నందువల్ల నీటి విడుదల 200 క్యూసెక్కులకు పెంచడానికి నిర్ణయించబడింది. ఆ విధంగానే 22-8-82 నుంచి నీరుదలను 310 క్యూసెక్కులకు పెంచడం జరిగింది. అంతేగాక 24-8-82 నుంచి ఇంకో 410 క్యూసెక్కులకు పెంచబడింది. ఈ విధంగా ఎక్కువ నీరు కాలువలకు ప్రవహించడం ప్రారంభించింది సావధాన తీర్మాన నోటీసులో పేర్కొన్న ఆయకట్టుకి ఈ నీరు అందుతున్నది. ఏది ఏమైనప్పటికి అనుకున్నట్టు వర్షం రాకపోవడం చేత 29-8-82 నాటికి కోనం రిజర్వాయరులో సుమారు 50 శత కోటి ఘనపు అడుగులు నీరు తప్ప దాదాపు ఖాళీ అయిపోతుంది. రైవాడ రిజర్వాయరు కూడా ఖాళీ అయిపోయింది. కాని కోనం రిజర్వాయరు కంటే దీనిలో నిలుప కొద్దిగా మెరుగుగా ఉన్నది. అందులో 150 శతకోటి ఘనపుటడుగుల నీలు నిలువ ఉన్నది. ఈ పరిస్థితి దృష్ట్యా కోనం రిజర్వాయరునుంచి తగ్గించి ప్రవాహాన్ని కొంతవరకు భర్తీ చేయడానికి 29-8-1982 నుంచి రైవాడ రిజర్వాయరునుంచి నీటిని విడుదల చేసి 80 క్యూసెక్కులు ఎక్కువ చేయడం జరిగింది. ఈ విధంగా లభ్యమయిన నీరు ఆయకట్టు అవసరానికి సరిపోతుందా లేదా అనే విషయాన్ని క్రింద ఎప్పటికప్పుడు ఖరీఫ్ కాలం నుంచి కూడా సమీక్ష చేయడం జరిగింది. వర్షాలు లేకపోవడంవల్ల ఏర్పడిన గడ్డు పరిస్థితి అధిగమించడానికి అవకాశం ఉన్న అన్ని చర్యలు తీసుకోబడ్డాయి. కోనం రిజర్వాయరు క్రింద ఆయకట్టులో ఇంతవరకు 80 శాతము

మొక్కలు నాటడం పూర్తి అయింది. రైవాడ రిజర్వాయరు క్రింద ఆయకట్టులో 40 శాతము అనకాపల్లి తాలూకాలో ఆయకట్టుల పనులు పూర్తి అయినాయి. ఎలమంచిలి తాలూకాలో ఏమీ లేదు. ఆ ప్రాంతంలో నేలకొన్ని వర్షాభావమువల్ల ఈ గతి పరిస్థితి ఏర్పడింది.

శ్రీ కె. గోవిందరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నిన్న వదిలాము, 11-30 A
అనకాపల్లి తాలూకాలో 40 పర్సెంటు నాట్లు అయిపోయాయని అన్నారు. అదితప్పు. సత్యదూరము. సూటిగా నిజం కాదు. వర్మనెంట్ ఆర్డర్ మెంట్ చేసి, ఒక కాలువ డైరెక్టుగా రిజర్వాయర్ దగ్గర నుండి టైలెండ్ వరకు కాలువలు త్రవ్వడానికి ఇప్పటికైనా ఆలోచించకపోతే, ఈ సమస్య సీరియస్ అయిపోతుందని అంటే, దానికి సమాధానములేదు. ఇప్పటికైనా చెబితే సంతోషిస్తాము.

Sri B. Venkataram : We will examine this aspect.

re : Havoc caused by floods in Srikakulam District.

శ్రీ జి లచ్చన్న : అధ్యక్షా, మా జిల్లా అదృష్టరేఖ ఏట్లాంటిదో ముఖ్య మంత్రి గారికే తెలుసు. ముఖ్యమంత్రి గారికి తెలియకపోతే రెవిన్యూ మంత్రి గారికైనా తప్పకుండా తెలుస్తుందని నా నమ్మకము. అక్కడ వర్షాలు లేవు కాని వరదలు వచ్చాయి. వర్షాలులేక, వరదలు వచ్చిన అదృష్టము మీకు ఎపుడయినా వచ్చిందా ఆది మాకు వచ్చిన మహా అదృష్టము. అదృష్టవశాత్తు వర్షాలు పడ్డాయని కాస్తో, కూస్తో నాట్లు వేయగా, వర్షాలులేక అన్నీ ఎండిపోతున్నాయి ఎక్కడో మధ్య ప్రదేశ్‌లో, ఒరిస్సాలో వర్షాలు పడితే వంశధారమీద వరదలు వచ్చాయి. అందువల్ల లింక్ కెనాల్ వేయాలని, క్రిందటి నెల మార్చిలో ఓట్ ఆన్ ఎకౌంట్ మీద చర్చ సందర్భములో సమావేశమైనపుడు, శ్రీకాకుళము జిల్లా శాసన సభ్యులందరూ పార్టీ ప్రమేయం లేకుండా, ముఖ్యమంత్రిగారి చాంబరులో మొరపెట్టుకున్నాము, వారు వెంటనే కోటి రూపాయలు విడుదల చేస్తామని అన్నారు. ఆరు నెలలు అవుతున్నది, ఇంతవరకు ఏమీ లేదు. వెంటనే ఆనే ఎడానికి టైం లిమిట్ ఎంతో మాకు తెలియకుండా వుంది. ఆ లింక్ చానెల్ తయారుచేసి వుంటే ఈ వరద ప్రమాదం వచ్చి వుండేది కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : పాయింటాఫ్ ఆర్డరు. వారు చెబుతూ వుంటే ముఖ్య మంత్రి గారిని సభ్యులు వినవలసిన అవసరం లేదు.

చైర్మన్ : ఈ సమస్య రెవిన్యూ మంత్రి గారిది. వారిని డిస్టర్బ్ చేయ కూడదు.

శ్రీ జి. లచ్చన్న : సమాధానము చెప్పడం, రెవిన్యూ మంత్రిగారిది అయితే డబ్బు యిచ్చేది ముఖ్యమంత్రిగారిది, ఇద్దరిది జాయింట్ రెస్పాన్సిబిలిటీ అయింది కాని ఆ జాయింట్స్ విరిగిపోతున్నాయి. లింక్ కెనాల్ పని కాలేదు. అది స్టార్ట్ అయివుంటే వరదలు వచ్చేవి కావు. వంశధార ప్రక్క కాస్తో కూస్తో నాట్లు పడ్డాయి. అవన్ని కొట్టుకొని పోయాయి. ఈవాళ మన ఎజెండాలో మన రాష్ట్రములో వున్న డ్రవుట్ కండిషన్ మీద సాయంత్రము డిస్కషన్ వుంది. అది పుణ్యమని అంటే, నిన్న జరగవలసిన ఇండస్ట్రియల్ డిమాండు గాలికి పోయింది. ఈవాళ స్టేట్ హెడ్స్ మీద సుందరయ్యగారు మాట్లాడవలసి వుంది. మిరి, మాట్లాడుతారో లేదో తెలియదు. మొత్తము మీద డ్రవుట్ మీద చర్చ, డ్రవుట్‌లాగా పరకుండా, చర్చ జరిగేటట్లు చూడాలి. దీని మీద పత్రికలలో మాచి నోటీసు యిచ్చాము. ఈ జిల్లా యొక్క దుర్గతి ఏమిటనే బాధతో నోటీసు యిచ్చాము. దానిమీద రిలీఫు చర్య ఏమిటో, లింక్ కెనాల్ వ్యవహారమేమిటో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, వంశధార వరదలను గురించి లచ్చన్న గారు చెప్పారు. ప్రతి సంవత్సరము ఈ వరదలు మాకు అసవాయితీగా వస్తున్నాయి. పర్మనెంట్ రెమిడీ కొరకు, ముఖ్యమంత్రిగారు ఒరిస్సా ఇరిగేషన్ మంత్రితో, సెంట్రల్ మినిస్టరయిన కేదారవాండే గారితో డిస్కస్ చేయడం కూడా జరిగింది. దానికి ఎలాట్‌మెంట్ 40-50 లక్షలు ప్రొవిజన్ కేటాయించామని అన్నారు. ఇంత వరకు అది ఖర్చు కాలేదు. మొన్న హిందూ పేపర్లో చూస్తే 70 వేల క్యూసెక్కుల వాటర్ ఫ్లడ్‌పల్ల వచ్చింది ; దాన్ని తట్టుకునే శక్తి ఆర్కుడ ఒరిస్సాలో డైవర్షన్ ఆఫ్ చానెల్స్ లేవు. వరదలవల్ల శ్రీకాకుళములో గాని, ఆ పైన గాని, ప్రస్తుతము ఆ జిల్లాలో 6-7 తాలూకాలు సర్వనాశనము అయిపోయాయి. పంటలు పోయాయి. గ్రామాలలో చిన్న చిన్న పూర్లలో ఇండ్లు దెబ్బతిన్నాయి. దాని కొరకై ప్రతి సంవత్సరము రిలీఫ్ మెజర్స్ క్రింద డబ్బు ఎలాట్ చేయడమే కాకుండా, పర్మనెంట్ మెజర్స్ కొరకు ప్రభుత్వము ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. నారాయణస్వామి (పెక్కలి) : అధ్యక్షా, గత 1980వ సంవత్సరములో లాగా ప్రమాదము వస్తుందని భయపడ్డాము. అదృష్టవశాత్తు చాలా విపరీతంగా కాకుండా, ప్రమాద హెచ్చరికలు లేకుండా, సామాన్యమైన స్థితిలో రావడం మన అదృష్టమని చెప్పుకోవాలి. 80లో వరదలు వచ్చినపుడు శ్రీకాకుళము జిల్లాలో వర్షాలు లేవు. ఇపుడు కూడా వర్షాలు లేవు, వరదలు విపరీతంగా వచ్చాయి. ఇపుడు వంశధారలో మెయిన్ కాలువ క్రింద తీసుకొని వచ్చే ఆయకట్టుని రెండు వంటలకు సాగవుటకు నీరు యివ్వడానికి రెండవ దశ కార్యక్రమమును ఇటీవల ఆందోళన మీద నైతేనేమి, ముఖ్యమంత్రిగారు సత్వర చర్యలు తీసుకోవలసిన అవ

సరముంది. నేను మొన్ననే కేటకమల్ల తాలూకా, పర్లాం దగ్గర వరదలకు బ్రీచ్ అయినవాటిని గురించి మొన్న పేపరులో కూడా వచ్చింది. మధ్యతరగతి సాగు ఇరిగేషన్ మంత్రిగారు సగం అయిపోయిందని చెప్పిన విషయం సత్య దూరం. అది తప్పుడు స్టేట్‌మెంట్. అక్కడ ఫూములు చాలా స్మాష్ అయిపోయాయి. వంశధారవల్ల ప్రమాదాలు ఎపుడయినా రావచ్చునే ఉద్దేశముతో, ప్రజలు తెల్లవారు ఝామున నుండే ఎదురు చూస్తున్నపుడు, ప్రభుత్వానికిది సామాన్య విషయం కాదు. సెంట్రల్ గవర్నమెంటు అడుగొని, కొన్ని కోట్లు విడుదల చేస్తేగాని, ఈ విపత్కర పరిస్థితి నుండి ప్రజలు బయట పడరు. 80 వేల ఇండ్లు ప్రకానికం నిరాశ్రయులైయ్యారు. 10 వేల ఇండ్లు ఇంకా పూర్తి కాకుండా వున్నాయి. ప్రిమెంటివ్ స్టెప్స్ త్వరగా తీసుకోవలెనని కోరుతూ, ఇంతవరకు ముఖ్యమంత్రిగారు తీసుకొన్న చర్యలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇటీవల జరిగిన హావక్‌లో ఎంత నష్టము జరిగిందో మాకు పూర్తిగా తెలియదు. ఆ వ్యవహారము గురించి రెవిన్యూ మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. సీతారాములు (నర్సన్నపేట) : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో గత 1980 సంవత్సరములోని నీభత్సము ఇంకనూ చక్కులకు గుర్తుంటుందని అనుకొంటున్నాను సెప్టెంబరు 16న జరిగిన నష్టము ఇంకా భర్తీ కాలేదు. నరసన్నపేట, కోటగొమ్మాలి, కొత్తూరు లాంటికాలలో ఆగస్టు-సెప్టెంబరు వంటలు, వంశధార పొంగగంపల్ల గ్రామాలు జలమయమయ్యాయి. తీరని నష్టము జరిగింది, పర్లాం నా కాన్‌స్టిట్యుయన్సీకి సంబంధించింది. ఇప్పటికీ అక్కడ గండ్లు పూర్తి చేయలేదు. నేను మే నెలలో ముఖ్యమంత్రిగారికి డోల గ్రామం వరద కట్టలు, వ్లడ్ ప్రొటెక్షన్ వర్క్స్ చూపించడం జరిగింది. వారి ఎదుట ఎస్.ఇ; సి; ఇ; గారు. దనితవరం, పర్లాం, గర్డవాం గ్రామాలకు సంబంధించిన కార్యక్రమాలకు డబ్బు మంజూరు చేశామని అన్నారు. కాని ఆ కార్యక్రమం ఇంకా పూర్తి కాలేదు. కారణం బిడులు మంజూరు చేయలేదు. ముఖ్యమంత్రిగారి ఎదుట ఇచ్చిన వాగ్దానాన్ని ఆఫీసర్లు నిల బెట్టక అసత్యమైన ప్రకటనలు చేశారు. చెండర్సు నిరాకరించడం జరిగింది. మా ప్రాంతము ఇప్పటికే చాలా నష్టానికి గురైంది. ఆ ప్రాంతమునకు నష్టపరిహారం యివ్వాలి. పర్మనెంటు బేసిస్‌మీద వరద ప్రమాదాన్ని అరికట్టుటకు సత్వర చర్యలు తీసుకోవలెనని ప్రభుత్వాన్ని ఆర్థిస్తున్నాను.

శ్రీ కె.ఎ ఎస్. ఋక్త (హరిశ్చంద్రాపురం) : ఆధ్యక్షా, వంశధార భరధల గురించి లచ్చన్న గారు చెప్పిన విషయంలో, రైట్ కెనాల్ ఒకటి కాకో, రేజర్వాయర్ కంప్లీట్ కానిది వరద నివారణ జరగదని నేను బావిస్తున్నాను. [illegible] 2 ఆనకట్ట అని కె ప్పేదానికన్నా, రెండు స్టేజీలు కలిసి, ఒకటే [illegible]

ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఆ ప్రకారం చూస్తే స్టేజి (1) (2) కాకుండా, ముఖ్యంగా రిజర్వాయరు తొందరగా కంప్లీటు చేస్తే చాలా వరకు వరద నివారణ కంప్లీటు చేయటానికి వీలుంటుంది. రైట్ కెనాల్ ప్రారంభించడం ఒకటి. మూడవది వరద కట్ట నిర్మాణము చాలా ఆవశ్యము జరుగుచున్నది. కొన్నిచోట్ల ఇసుకతోనే వరద కట్టల నిర్మాణము చేస్తున్నారు. దిమ్మ పర్వము పెద్దదాలు, ఇసుక ఎరిగి, నదిలోకి వెళ్లే అవకాశముంది. అది మేము పాయింటవుట్ చేశాము. కన్‌స్ట్రక్టర్లు చెప్పేది ఏమిటంటే, ఇసుకతో కట్టమని ఇంజనీర్లు చెప్పారని అంటున్నారు. అది ఎంతవరకు యదార్థమో తెలియదు. ఇదొకటి చేయాలి. మా కాన్‌స్టిట్యూయెన్సీలోని గంగులేశ్వరపురమనే గ్రామం ఆది చెయిలెండి, కెనాల్స్ అన్నీ ఆక్కడకు చేరుతాయి. ఆ ఒక గ్రామములో ప్రతి సంవత్సరము రెండేల ఎకరాలు ముంపుకు గురువుతున్నాయి. దాని విషయంలో డ్రెయిన్స్ రిపేర్స్ చేయాలని ముఖ్యమంత్రి గారికి ఒక రెప్రజెంటేషన్ ఇచ్చారు. ఏ మాత్రము వంశధారలోకి వర్షము వచ్చినా, ధనలక్ష్మీపురం ముంపుకు గురువుతున్నది అది మెరక భూమి కాదు. అంతయూ వల్లపు భూములే ఆక్కడి రైతులకు నష్టపరిహారము చెల్లించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. డ్రెయిన్స్ రిపేర్స్ చేయుట కొరకు, 6 లక్షలు ఎస్టిమేట్ అయి, ప్రభుత్వములో పెండింగుగా వుంది. ముఖ్యమంత్రి గారు దానిమీద చర్య తీసుకొంటామని అన్నారు. దానిని త్వరలో చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రాం : వంశధారకు సంబంధించి, లింక్ కెనాల్ డిసెంబరు 82 లోపల పని ప్రారంభించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను వంశధార సెకండ్ స్టేజికి సంబంధించి, మొన్న కేదారపాండే గారు రావడం, తీసుకొన్న చర్యలు కూడా ప్రకటించడం సభ్యులకు తెలుసు. ఆమధ్య 28-9-1982న న్యూ ఢిల్లీలో ఒరిస్సా సి.ఎం. గారిని పిలిచి డిస్కషన్‌కు ఏర్పాటు చేశారు. ఆ రోజు నేను కూడా డిస్కస్ చేస్తాను. ఆ తరువాత తుదిరూపము ఇవ్వడం జరుగుతుంది. వంశధారవిషయంలో ఏ రకమైన అశ్రద్ధ జరగదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

చైర్మన్ : ముక్త గారు అడిగిన పాయింట్ కవర్ కాలేదు

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : అధ్యక్షా, గత నెల 30వ తేదీన వంశధార కాచ్‌మెంట్ ఏరియాలో ఎక్కువ వర్షము వచ్చినందువల్ల, గొట్టా బ్యారేజి క్రింద ఉదయం 7 గంటలకు 4,570 క్యూసెక్కుల వాటర్ డిశ్చార్జి అయి పులిందింది. ప్రమాదానికి చేరి తీస్తుందేమోనని కలెక్టరు ఆఫీసును కంట్రోల్ రూముగా పెట్టడమే కాకుండా, సీజ్మయేషన్‌ని వాచ్ చేస్తూ, ప్రజలకు దిగువన వున్న సురక్షిత ప్రాంతా

లకు తరలించవలసి వుంటుందని అధికారులను పంపడం జరిగింది. సాయంకాలం కల్లా, 4-30 గంటలకు వాటర్ డిశ్చార్జి తగ్గిపోయింది. ఓరిగి ఆది 56490 కి పెరిగింది. కాని ఎలాంటి నష్టాలు జరిగినట్లు రిపోర్టు లేవు. లచ్చన్న గారు చెప్పినట్లుగా, అక్కడ వర్షాలు లేవు, ఎల్లువలు వచ్చాయి అని అన్నారు. కాని రాష్ట్రములో ఎల్లువలు లేవు, వర్షాలు లేవు, కాబట్టి అదృష్టవంతులు వారేనని చెబుతున్నాను

re : Misappropriation in Nalgonda Electricity Debbenture Scheme.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : అధ్యక్షా, పూర్వము విద్యుశ్చక్తి శాఖా మాత్యులు, 20-3-1981వ తేదీన 68865 ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఇచ్చిన హామీ ప్రకారం, నల్గొండ జిల్లాలో విద్యుశ్చక్తికి చెంది మండలి గ్రామీణ డిబెంచర్లకు వసూలు చేసిన మొత్తాలు దుర్వినియోగమయినట్లు చేసిన ఆరోపణలకు సంబంధించిన కేసును ప్రభుత్వము 19-4-81న దర్యాప్తుకోసము, అవినీతి నిరోధక శాఖకు పంపింది కేసుకు సంబంధించిన అసలు రికార్డునన్నిటిని అవినీతి నిరోధక శాఖకు మండలి అందజేసింది. ఈ కేసులో దర్యాప్తు చురుకుగా సాగుచున్నది త్వరలో విచారణ పూర్తి అవుతుందని ఆ శాఖ సంచాలకుడు నివేదించారు. దర్యాప్తును సత్వరం చేయమని ప్రభుత్వము అవినీతి నిరోధక శాఖను అడుగుతున్నది. నివేదిక అందిన వెంటనే, ప్రభుత్వము తప్పకుండా వారిమీద చర్య తీసుకొంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అవినీతి నిరోధక శాఖకు ఈ విషయాన్ని పంపి. దాదాపు సంవత్సరమయినా పూర్తి కాలేదు. ఇప్పటివరకు విచారణ పూర్తి కాలేదు, ఎపుడో విచారణ అయినే తరువాత తెలియజేస్తామని అంటున్నారు. అసలు ఆ విచారణ పూర్తి అయినట్లు గాని, జరుగుచున్నట్లుగాని కనిపించడంలేదు వారు చెప్తున్న దాన్నిబట్టి, దానిలో వున్న కొన్ని పేర్లను వాళ్లు ఉమ చేసుకొన్నవరకే, పరిమితం చేసి, వాటికి సంబంధించినంతవరకే విచారణచేసి, ఏదోవిధంగా ముగించేలాగా, లైన్ కనబడుతున్నది ఎందుకు అలా జరుగుచున్నదో అర్థము కావడంలేదు. ఎందుకు ఇంత ఆలస్యమైందీ ఎవరయితే దీనికి బాధ్యులో ఆయనమీద ఒక ఇంక్రిమెంటు మాత్రం కట్ చేశారు. మిగిలినది యధాతధంగా వుంది. రికార్డును అప్పజెప్పడంలో ఆలస్యమైందని అంటున్నారు. జిల్లాలో వున్న రికార్డును పరిశీలన చేయలేదు. మేము నోటీసు యిచ్చి, దాదాపు 15 రోజులు అయింది. సమాధానములో విచారణ పూర్తి కాలేదని అన్నారు. అసెంబ్లీ ముగిసేలోగా కూడా విచారణ పూర్తి అయ్యేట్లు లేదు. అసెంబ్లీ దృష్టికి తెచ్చినా ప్రభుత్వ దృష్టికి తెచ్చినా లాభము కనిపించడంలేదు. ఇక అసెంబ్లీ 2-3 రోజుల్లోనవుతుంది, అసెంబ్లీ ముగిస్తే, ఇక

దాన్ని పట్టించుకోరు. కాబట్టి, అసెంబ్లీ ముగిసేలోగా దాన్ని తీవ్రతరంచసి, ఏవిధంగా దాన్ని బయటకు తీసుకొని వస్తారో వివరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. జనార్థనరెడ్డి అధ్యక్షా, రామవరెడ్డిగారు రెండు విషయాల గురించి చెప్పారు. అందులో ఒకటి జాప్యం గురించి. వైలు చూసినప్పుడు, సంవత్సరం ఉయినప్పటికి యింకా ఎందుకు చర్య తీసుకోలేదని అనుమానం వారికి కూడా కలిగింది. నేను స్వయంగా డైరెక్టర్. ఎ.సి.బి గారితో మాట్లాడడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డు రికార్డు అందజేయడంలో జాప్యమైందని వారన్నారు. నేను ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి క్రానాలాజికల్‌గా వారు ఎప్పుడెప్పుడు లెటర్లు ఆడిగింది, వీరు ఎప్పుడెప్పుడు రికార్డు పంపించింది అన్నీ తెప్పించి చూస్తే ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా రికార్డు అంబజేయడంలో గత 81 డిశంబర నాటికే రికార్డు అంతా అందింది, దాదాపుగా పన్నెండు దఫాలుగా వేరియస్ రికార్డ్సు యీ రికార్డు అందిన తరువాత యింకో రికార్డు, ఆది అందిన తరువాత మరొక రికార్డు యిలా వేరియస్ రికార్డ్సు అడగడం, ఒకేసారి వలానా రికార్డ్సు కావాలని ఎస్టాబ్లిష్ చేసి అడగలేకపోయినందు వలన జాప్యం జరిగిందిగాని డిశంబరులో అందినప్పటికి, ఏడెనిమిది నెలలు కాన క్కరలేదు దీనిని ఎంక్వయిరీ చెయ్యడానికి, అందుకే నేను డైరెక్టరుగారితో మాట్లాడినప్పుడు సెప్టెంబరు నెల ఆ ఖరికల్లా నేను హాజరి చేసి రిపోర్టు పంపిస్తానన్నారు. రామవరెడ్డిగారు అన్నట్లుగా ఆది యీ సెషన్‌లోపల జరగదు గాని, ఆది సెప్టెంబరులో వచ్చినప్పుడు దానిపై చర్య తీసుకోవశం జరుగుతుంది. ఐతే, ఎ సి.బి. రిపోర్టు వచ్చే లోపల వారిపై చర్య తీసుకోడానికి లేదని తమకు కూడా తెలుసు. కాని, ఒక విషయం వుంది. ఈ డిపెంచర్సు వారు కుటుంబం పేరుతో క్రియేట్ చేసి, కొంత డబ్బు తీసుకుని, యీ విధంగా చేశారని తెలిసిన తరువాత, ఎలక్ట్రిసిటీ బోర్డు యాక్టు ప్రకారం, సర్వీసు రూల్సు ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి అయిదు వేల రూపాయల కంటె ఎక్కువ ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు బోర్డు దృష్టికి తీసుకురావాలి కాబట్టి, అది వయొలేట్ చేశారని వారిని పనిష్‌మెంటు యివ్వడం జరిగింది. పనిష్‌మెంటు ఇవ్వడమే కాదు, వారిని ట్రాన్స్‌ఫర్ చెయ్యడం జరిగింది. ప్రత్యేకించి ఇప్పుడు వున్న డివిజినల్ ఇంజినీరు వెంకటేశ్వరరావు అనే ఆయనపై యీ నిందలు వున్నాయి. కాబట్టి డిజైన్స్, ఆపరేషన్ సెక్షన్ లేక ఎక్కడయితే ఆర్థిక సంబంధాలు వున్నాయో అవిగాక, ఆర్థిక సంబంధాలు లేని చోటికి వారిని మార్చడం జరిగిందని మనవిజేస్తున్నాను.

re : Eviction of poor cultivators at Sreeramulapalli in Karimnagar District

శ్రీ కె నరసింహారెడ్డి (భువనగిరి) : అధ్యక్షా, శ్రీరాములవల్లి గ్రామంలో సర్వే నెం. లు 7,27,174,175,87,177 178,88,89,108 యీ నెంబర్సులో మొత్తం భూమి 39 ఎకరాల 8 కుంటలు వుంది, ఇందులో 20 ఎకరాలు తరి, 19 ఎకరాలు కుషిక్. ఈ భూమిని దాదాపు 70 మంది కుటుంబీకులు - బీద వారు, రైతులు, దాదాపు 70 సంవత్సరాల నుంచి కాస్తుచేసుకుంటూ వస్తున్నారు. ఒరిజినల్‌గా యిది ఖైరాతీ భూమి ; సర్వీసింగు యినాము కాదు ; గిఫ్ట్ యిచ్చిన భూమి, ఇది 1890 వసలీలో అప్పుడు రెవెన్యూ భూమి నుంచి, ఆది ఖైరాతీ ఇనాము క్రింద యిచ్చి నట్లుగా మా వద్ద కాపీస్ కూడా వున్నాయి. అప్పుడు శీతారామయ్య అనే వ్యక్తికి యిది ఖైరాతి యినాము క్రింద యివ్వడం జరిగింది. దానికి సంబంధించిన నకళ్లు, కాగితాలు మావద్ద వున్నాయి. ఆ శీతారామయ్య గారి వద్ద నుంచి మూడు తరాలుగా వీరు కౌలుదారులుగా దాదాపు 52 మంది కుటుంబాల వారు కాస్త్ చేసుకుంటూ వున్నారు. ఈ రోజున, శ్రీరాములువల్లి గ్రామానికి పదిహేను కిలో మీటర్ల దూరంలో వున్న కొత్తపల్లిలో వుండే దేవస్థానానికి యీ భూములన్నీ చెందినవని, ఆ భూము లలో వున్న వారిని ఎవిక్షు చెయ్యడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నేను మనవిజేసేదేమంటే-యీ కొత్తపల్లి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం ఏర్పాటయి 20 సం.లు మాత్రమే అయినది. అప్పుడు అక్కడ ఒక వ్యక్తి, ఒక పుణ్యాత్ముడు వచ్చాడని గుడి నిర్మించారు. 20 సం.ల క్రిందట నిర్మించిన గుడికి 1890 వసలీకి చెందిన భూమి. అంటే 72 సంవత్సరాల క్రిందటి ఖైరాతి యినాము ఎట్లా ఆ దేవ స్థానానికి చెందుతుంది? ఈ విధంగా, ఏదోవిధంగా ఆక్రమంగా మానిపులేట్ చేసి, యీ రైతులను తొలగించడానికి చేస్తున్న ప్రయత్నమిది. ఈ రికార్డ్సు మీకు అంద జేస్తాను మేము కోరేదేమంటే-యీ ఎండోమెంట్సు వారి ద్వారా జరుగుతున్న ఆరాచకాన్ని ఆపి, ఇవి దేవస్థానం భూములు కావు, జిల్లా కలెక్టరు ద్వారా దీనిపై విచారణ జరిపించి, ఆ రైతులకు న్యాయం చేకూర్చమని. అలాగే, 88-ఇ క్రింద వారికి పట్టా ఇప్పించమని కోరుతున్నాను. ఈ గుడిలో ప్రతి నిత్యం దీపం పెట్టాలనే ఉద్దేశం మంత్రిగారికి వుండవచ్చు. గుళ్లో దీపం పెట్టడం కొరకు 52 ఇళ్లలోని దీపాలు ఆర్పవద్దని నేను వారికి మనవిజేస్తున్నాను. అసలు యీ భూములు దేవ స్థానానివి కావు. మా వద్ద స్పష్టంగా రికార్డు వుంది. ముంతఖబ్ కూడా వుంది. అంటే ప్రైవేట్ డీడ్. దీనిపై కలెక్టరుగారి ద్వారా విచారణ జరిపించి, రైతులకు న్యాయం చేకూర్చ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వి. చౌదరి : అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, గంగాధర తాలూకా కొత్త వల్లి గ్రామంలో వున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి శ్రీరాంవల్లి గ్రామంలో 88 ఎకరాల 8 కుంటల భూమి కలదు ఈ భూమి 75 మంది వ్యక్తుల

ఆక్రమ ఆక్రమణలో వుంది. వారు గత 20 సం.ల నుంచి ఎక్తాలు చెల్లించుట లేదు. దేవస్థానంలో నిత్య నివేదన, అర్చకుల జీతాలు చెల్లించుటకు నిధులు లేవు. 1978వ సంవత్సరంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు ఆక్రమ ఆక్రమదారులను తొలగించవలసిందిగా అర్జీ పెట్టుకున్నాడు. దేవాలయ చట్టం 78వ సెక్షన్ క్రింద హైదరాబాద్ డెప్యూటి కమిషనర్ ఆక్రమణదారులను ప్రకటించారు. ఆక్రమణ దారులు దేవస్థానం అధికారులకు భూమి స్వాధీనం పెట్టకపోవడం వలన 78వ సెక్షన్ క్రింద డెప్యూటి కమిషనర్ గారి ఉత్తర్వులను అమలు పరచవలసిందిగా కరీంనగర్ ఆర్.డి.ఒ గారిని కోరడమైనది. 4-4-80వ తేదీన దేవస్థానం అధికారులు ఒక ఎకరం, 29 కుంటలు స్వాధీనపరచుకున్నారు 29-9-80న భూమి బహిరంగంగా వేలంలో అమ్మబడినది. 2-1-82వ తేదీన ఆర్.డి.ఒ గారి ద్వారా దేవస్థానం అధికారులు 80 ఎకరాలు 27 కుంటల భూమిని కూడా స్వాధీనపరచుకున్నారు. ఇంకను 5 ఎకరాల 30 కుంటల భూమి స్వాధీనపరచుకొనవలసి వున్నది. కొన్ని సాంకేతికమయిన ఇబ్బందుల వలన యిది నిలిచిపోయినది. ఆక్రమదారులకు స్వంత భూములు కూడా వున్నాయి. వారు దేవస్థానం భూముల పైననే ఆధారపడిన వారు కాదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయం ప్రస్తావించ లేదు. అదేమంటే ఇవ్వాళ నరసింహారెడ్డిగారు రెసెండ్స్ పేరిట ముంతఖబ్ అయినదని చెప్పారు. ముంతఖబ్ అన్న తరువాత, రెవిన్యూ ప్రొసీజర్ ప్రకారం ఒకసారి రెవిన్యూ రికార్డులో ముంతఖబ్ అయిన తరువాత - ఎందో మెంటు డిపార్టు మెంటు వారికి వీవిధంగా జూరిస్‌డిక్షన్ సంక్రమించిందిఁ

Whether the decision arrived by the Revenue authorities will not opearte as res judicata against the Deputy Commissioner Endowments and why this matter was not looked into by the Government. Apart from this there is another point also. This Trust Board which has been constituted-is it really functioning or just nominal. The complaints are that the money or whatever is collected from these tenants is being misappropriated and unnecessarily these poor tenants who are from Harijan community as well as from Backward classes are subjected to great harassment by the Endowments officials That is the grievance of the villagers In these circumstances why can't the Hon'ble Minister initiate action against the Trust Board people Who have not been functioning and not giving proper accounts ?

10 Noon

శ్రీ ఎన్. శ్రీపతిరావు : అధ్యక్షా, ఇవే భూములు కాసరవహరిలో వారి పేర పట్టాలెవట్లు ఉంది. అక్రమ ఆక్రమణదారులెట్టాఅనారుఁ ఒక వ్యక్తికి రెండు వేల

రూపాయిల చొప్పున ఇవ్వడానికి జీవో కూడా చేస్తారు. దానిని తిరిగి కౌన్సిల్ చేసి హర్రాజు చేసారు. ఈ విధంగా హర్రాజు చేయడంవల్ల ఎనంటుకు ఎంత నష్టమైనదో ఆలోచించండి ఆ జీవోను పంపుతున్నాను, మంత్రిగారికి పంపించండి. మంత్రి గారు కలెక్టరుగారి చెత ఇంక్వైరీ చేయించి తగిన చర్యలు తిసుకుంటారని కోరుతున్నాను.

శ్రీ పి.వి.చౌదరి : ఈ భూములు రివెన్యూ రికార్డులలో కూడా దేవాలయం పేరిట ఉన్నాయి. అందువల్లనే దేవాలయం భూములు అని చెప్పి దేవాలయానికి సంబంధించినవి అవునా కాదా అనేది చట్టరీత్యా అధికారులు నిర్ధారించుకుని డిప్యూటీ కమిషనరుగారు దేవాలయానివే అని చెప్పడం, అందులో ఉన్న వారిని అన్‌అథరైజ్డ్ ఆక్యుపెంట్స్ అని చెప్పడం జరిగింది దాన్నపై అర్‌డివో ను కోరితే వారు ఈ భూములను దేవాలయా ్‌కి అప్పగించడం జరిగింది. వారు చెప్పినట్లుగా, ట్రస్టు బోర్డు వారు ఏవైనా నిధులను దుర్వినియోగం చేసినట్లు ఉంటే దానిపై ప్రత్యేకంగా విచారణ చేయవచ్చు. ఈ భూములు దేవాలయం పేరిట నిర్ణయమైన భూములు. వెన్వెంటనే ఎదో రేటు ఏర్పాటు చేసి ఇవ్వవలసిందిగా ఎన్నో వినతి ప్రతాలు కూడా వచ్చాయి. అర్‌డివో ద్వారా స్వాధీనం చేసుకున్న య. 1-28 సెంటు ఎల్లారెడ్డి అనే ఆయన ఆక్షను వేసినప్పుడు బహిరంగ వేలంలో దాదాపు 14 వేల రూపాయలకు తీసుకున్నాడు. తరువాత దేవాలయానికి భూమికి సంబంధం లేదని కోర్టుకి వెళ్లారు. మునిసిప్ కోర్టులో స్టే ఇవ్వలేదు. సెషన్స్ కోర్టుకు వెడితే వారు కూడా తిరస్కరించారు. ప్రభుత్వం వద్దకు వచ్చి మరల స్టే అడిగారు. సంగతులు తెలుసుకునే పరకు గవర్నమెంటు స్టే ఇవ్వడం జరిగింది. తెలుసుకున్న తరువాత స్టే వెకేట్ చేసారు. మా వద్ద ఉన్న రికార్డులు బట్టి దేవాలయా ్‌కి చెందినట్లు ఉంది. కొన్ని రికార్డులు ఇప్పుడు తెస్తున్నారు. దేవాలయానికి ఈ భూములు ఎట్లా వచ్చాయని వాటిని బట్టి ప్రశ్నిస్తున్నారు. వాటి ్‌ కలెక్టరు పెద్దకు పంపి విచారణ చేయించడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె. నరసింహారెడ్డి : 1889కి సంబంధించిన డాక్యుమెంటు నావద్ద ఉంది. అంటే 50 సంవత్సరాల క్రిందటిది అన్న మాట. అందులో కైరాద్ ఈనాం అని ఉంది. దేవాలయానికి ఎట్లా వచ్చిందో ఇంక్వైరీ చేయిస్తామని మంత్రి గారిచేత చెప్పించండి. ఈ లోపల వారిని తొలగించమని మాత్రం ఇప్పించండి.

శ్రీ పి.వి. చౌదరి : రెండు నెంబర్లు తప్ప మిగతావి దేవాలయా ్‌కి స్వాధీనం అయినాయి. వారిచ్చిన రికార్డు బట్టి కలెక్టరు గారిచేత పరిశీలన చేయించడానికి అనుమతించాను. వారిని తొలగించమని మాత్రం ఇవ్వడానికి కాదు. భూములు దేవాలయం స్వాధీనంలో ఉన్నాయి.

re: Serving of poisonous food to the students of Social Welfare Hostel at Jugguru in Nandigama taluk on 20.8-82,

Sri A. Veerappa : Mr. Speaker, sir, the Collector Krishna has reported on 28-8-82 that the Tahsildar, Kanchikacherla informed telegraphically that a case of food poisoning had occurred in the Backward Classes hostel at Jugguru village, Kanchikacherla taluk, Krishna District. Soon after receipt of the above information, the District Collector asked the District Social Welfare Officer who was attending a samithi level meeting at Chillakallu Samithi on 28-8-82 to rush to the hostel and enquire into the incident. The District Social Welfare Officer rushed to the hospital at Kanchikacherla where 19 borders were already admitted by the warden and Sarpanch for treatment. It was reported that only 6 borders were admitted as inpatients and the remaining 13 borders were sent back after rendering first aid. The District Social Welfare Officer along with the Assistant Social Welfare Officer, Kanchikacherla visited the the hostel at Jugguru and found the other borders were safe. The enquiry of the District Officer revealed that out of 69 borders who have taken their morning food with rice, gongura and rasam and butter-milk, 2 children got vomittings in tha first instance. After finishing the meals some borders got vomitting sensation. The headmaster of the school asked them to go back to the hostel. After hearing this some of the boys got psychological fear of vomitting sensation. The Sarpanch of the village and the warden of the hostel have admitted 19 borders in a private nursing home at Kanchikacherla. 13 of them were asked to be tnken back after rendering first aid.

It is stated that one border Sri Venkateswarlu of 7th class had taken out some unidentifiable insect in Gongura curry and showed it to the warden who in turn asked the burders to avoid that item and take the meal with other items like rasam and batter-milk. This happened due to non-cleaning of gongura leaves properly. 6 borders were admitted as inpatients but none of the victims either suffered motions or became unconscious due to the incident. The District Social Welfare Officer visited the hostel along with the Assistant Social Welfare Officer and found the remaining borders safe and secure.

The above incident had occurred due to non-cleaning of gongura leaves by the daily cook and the regular servant. The former was ousted and the latter kept under suspension as a

punishment. The post of the cook of the hostel which was vacant consequent on the transfer of the Backward Classes hostels, Machilipatnam was reported to have been filled in immediately after the above incident. Now the situation is calm and peaceful there are no complications due this happening. The warden who was present at the time of the incident failed in the proper discharge of his duty. The Collector is being asked to take severe action against the warden for this lapse.

శ్రీ నలపరెడి శ్రీనివాసుల్‌రెడి : క్లీన్ చేయవలసినవారు క్లీన్ చేయలేదు కాబట్టి ఈ పాయిజనస్ ఫుడ్ వచ్చింది అన్నారు. కేవలం నీటితో కడగగలంతమాత్రాన ఫుడ్ పాయిజన్‌గా తయారయ్యే అవకాశంలేదు. వెంటనే క్లీనర్‌ను సస్పెండ్‌చేశారు. బాధ్యత అంతా వార్డెన్‌ది. కుక్ లేదని చెబుతున్నారు. ఎవరు వండారు? వార్డెన్ ఏమి చేస్తున్నారు? వార్డెన్ నిర్లక్ష్యము వుంది. ఏమి చర్య తీసుకొంటున్నారు?

శ్రీ ఏం. వెంకటేశ్వరరావు (నందిగామ) : కంచికచర్లకు 9 కి. మీటర్ల దూరములోవున్న జుజ్జూరులో జరిగింది. అక్కడకు నేను, సమితి అధ్యక్షులు, ని డి.ఓ. వెళ్లాము. 38 మంది అన్‌కాన్షష్ అయినారు. కుక్ లేడు. వార్డెన్, కుక్ ఇద్దరూ బావ, బావమరుదులు. 3 రోజులనుంచి లేడు. లీవ్ పెట్టలేదు. బల్లి బియ్యములో చచ్చివుందని చిన్నపిల్లలు వార్డెన్‌కు చూపించారు. వార్డెన్ 6 మంది పిల్లలను కొట్టడం జరిగింది. కంచికచర్లలో ప్రభుత్వ ఆసుపత్రి వుంటే ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌లో చేర్చారు. 24 గంటలు ఆ 38 మంది పిల్లలు చావుబ్రతుకుల మధ్య వున్నారు. మేము హాస్పిటల్‌కి వెళ్ళి చూసివచ్చాము. వార్డెన్‌ని సస్పెండ్ చేశాము యాక్షన్ తీసుకొన్నామనడం శోచనీయము. కుక్ ఎక్కడ వున్నారు? సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్, నట్ కలెక్టరు, విజయవాడ 24 గంటల తరువాత వచ్చారు. ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో ఎందుకు చేర్చారు అంటే వారి యిష్టము అని సమాధానము చెప్పారు. మంత్రిగారికి సమాచారము అందినతరువాత ఈనాటికి విజిట్ చేసినట్లు లేదు. ఒక డెప్యూటీ సెక్రటరీ స్థాయిలో వున్న పెద్ద అధికారిని పంపి ఇన్‌స్పెక్ట్ చేయించాలి. సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ పంపిన రిపోర్టు ఆధారంగా మంత్రిగారు చెప్పారు. ఉన్నతాధికారిని పంపి ఇన్‌స్పెక్టు చేయించాలి.

శ్రీ జి. సుందరరామయ్య (అల్లూరు) : అధ్యక్ష, సైకలాజికల్ ఫీలింగ్‌వల్ల కొందరికి వచ్చింది అన్నారు. అందరికీ దానివలనజే వచ్చిందన్నా ఏమీ అనుమాన పడము. మంత్రిగారు అసత్యము చెప్పరు. సత్యమే చెప్పారు. గోంగూర తరుగక పోతే ఇంత పెద్ద ఎత్తున పాంతులు వస్తాయా? కుక్ లేడని చెబుతున్నారు. కుక్

లేకుండా చేసిన దానికి బాధ్యులు ఎవరు? కుక్‌ని ఇంకొక చోటకు ట్రాన్సఫర్ ఎందుకు చేశారు? క్లినర్‌ని 4 రోజులు తీసివేసి తరువాత చెర్చుకొంటాము అంటారు. వీడో క్లినర్‌పైన చర్య తీసుకొన్నాము అయిపోయింది అంటే న్యాయం కాదు. సైకలాజికల్ ఫీలింగ్‌వల్ల వచ్చిందని సత్యదూరమైన రిపోర్టును చదివి ఆనాటి విషయాన్ని హుష్ ఆప్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నట్లు అనుమానంగా వుంది. అక్కడున్న అధికారులచేత కాకుండా ఉన్నతాధికారిని ఎవరినైనా పంపి విచారణ చేయిస్తారా?

శ్రీ ఎ. వీరవ్వ : కుక్‌ని ట్రాన్సఫర్ చేయడమువల్ల ఆ సమయానికి అక్కడ లేకపోవడం జరిగింది. అక్కడున్న రెగ్యులర్ సర్వెంట్ డెయిలీ వేజెస్ వర్కర్ యిద్దరూ కలిసి ఆనాడు వంట చేయటం జరిగింది. వార్డెన్‌కి బాధ్యత లేదని చెప్పడం లేదు. వారిపైన కఠిన చర్య తీసుకోవాలని కలెక్టరుకు తెలియచేశాము. ఈ విషయంలో ఏమాత్రం ఆలస్యము జరగదు. బాధ్యులైనవారు శిక్ష అనుభవించక తప్పదు.

చైర్మన్ : 329 క్రింద వున్న నోటీసులు అయిపోయాయి. కాల్ అటెన్షన్ నోటీసులు తీసుకొందామా లేక డిమాండ్ పైన చర్చ తీసుకొందామా?

శ్రీ సి. జంగారెడ్డి : 329 నోటీసులు నావి వున్నాయి అధ్యక్షా.

చైర్మన్ : మంత్రిగారికి ఆరోగ్యము బాగా లేనందున వాటిని వాయిదా వేశాము.

CALLING ATTENTION MATTERS

re : Need to Install a T.V. Transmitter Centre at Vijayawada.

శ్రీ కోన ప్రభాకరరావు : అధ్యక్షా,

ఆసియా క్రీడోత్సవాల ప్రారంభానికి ముందుగానే కాకినాడ చుట్టుపట్ల 15 నుండి 20 కిలోమీటర్ల పరిధిలోపలి ప్రాంతాలకు ఉపయోగపడే నిమిత్తం అక్కడ ఒక లో పవర్ ట్రాన్సమీటరును నెలకొల్పుతారని భారత ప్రభుత్వ రేడియో, సమాచార యంత్రాంగ శాఖ పేర్కొన్నది. విజయవాడ వద్ద ఒక పూర్తి సదుపాయాలు గల రంగుల టి.వి. రిలే కేంద్రాన్ని రేప ప్రణాళిక కాలంలో ప్రారంభించేందుకు ఉద్దేశించడం జరిగింది. కనుక ఆర్థిక, తదితర నిర్బంధాలు మూలంగా ఈ దశలో ఆసియా క్రీడోత్సవాల ముందుగా విజయవాడలో ఒక లో పవర్ ట్రాన్స్

మీటరును నెలకొల్పడానికి సాధ్యంకాదని కేంద్ర ప్రభుత్వం విచారం వ్యక్తపరిచింది. ఆయితే ఈ విషయాన్ని మరోసారి పరిశీలించవలసిందని మన ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతుంది.

re : Murder at Bandikollalanka in Krishna District

శ్రీ బి. వెంకట్రాం : అధ్యక్షా, 55 సంవత్సరాల వయస్సుగల ఆబ్రహం అనే శ్రీ మీసాల బెంజిమేన్ సుబ్బయ్య (క్రైస్తవుడు) కృష్ణా జిల్లా దివి తాలూకా చల్లపల్లి పోలీసు స్టేషను పరిధిలోని బండి కొల్లలంక గ్రామానికి చెందిన వాడు. అతను వ్యవసాయ కార్మికుడు. అతను బొబ్బరలంక గ్రామానికి చెందిన బాల శంకరరావు మద్దతుతో సంవత్సరం క్రితం గ్రామ సహకార బ్యాంకు డైరెక్టరుగా వున్నాడు. తదుపరి 24-7-1982 తేదీన శ్రీ మసాల బెంజిమేన్ మద్దతుతో శ్రీ బాల శంకరరావు బ్యాంకు ప్రెసిడెంటుగా ఎన్నిక అయ్యాడు. మృతుని కుమారుడు శ్రీ మీసాల సోల్మను రాజు తన తండ్రి కన్పించటం లేదని చల్లపల్లి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందిన మీదట మనిషి కనపడుటలేదు అనే దాని క్రింద నేరం నెం. 74/82గా కేసునమోదు చేసి దర్యాప్తు చేశారు. 26-7-82న బెంజిమన్ శవాన్ని పులిగడ్డ కాంపుబెల్ ఆక్విడెక్టు దగ్గర కాలువలో తేలుతూ వుండగా కనుగొన్నారు. చల్లపల్లి పోలీసు స్టేషను ఎస్.ఐ., సి ఐ.లు ఆ స్థలానికి వెళ్లి శవాన్ని బయటకు తీసి, శవ వంచాయతి జరిపారు. ఆవని గద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో జరిపిన శవ పరీక్షలో పది కత్తిపోటు గాయాలను కనుగొన్నారు. 26-7-1982 తేదీన మధ్యాహ్నం 2-30 గంటలకు శవ పరీక్ష జరిగింది. శవ పరీక్ష జరపటానికి 48 నుండి 72 గంటల ముందు మరణం సంభవించినట్లు వైద్య అధికారి అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ వైద్య పరీక్ష ఆధారంగా కేసు ఐ.పి.సి. 302 విభాగానికి మార్చారు. గాయాల వల్ల అయిన రక్తస్రావం, భయాల వల్ల మరణం సంభవించినట్లు వైద్య అధికారి అభిప్రాయం వెలిబుచ్చారు.

కొత్తపాలెం గ్రామ మునిసిఫ్ శ్రీ ఎం. వెంకటరమణారావు అతని అనుచరులు తొమ్మిది మంది ఈ హత్యకు కారణమనే అనుమానాన్ని మృతుని సన్నిహితుడు శ్రీ బాల శంకరరావు విచారణ సమయంలో వెలిబుచ్చారు. ఈ నేరం చేయటానికి తగినంత కారణం, ఉద్దేశానికి సంబంధించిన సాక్ష్యాధారం ఏదీ ఇప్పటి వరకు లభించలేదు. బందరు, డి.ఎస్.పి. దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. 26-7-1982 తేదీన కృష్ణా ఎస్ పి. ఆ గ్రామాన్ని దాని పరిసర గ్రామాలను సందర్శించి దర్యాప్తును పర్యవేక్షించారు. స్థానిక సహకార బ్యాంకు డైరెక్టరుగా మృతుని పాత్ర,

కొందరు స్త్రీలతో అతనికి గల అక్రమ సంబంధం గురించి కూడా దర్యాప్తు జరిపారు. చల్లవల్లి పోలీసు సబ్ ఇన్స్పెక్టరు, 1. హెచ్ సి., 2 ఏ.సి.లతో ఒక ప్రత్యేక పార్టీ ఈ కేసును అన్ని కోణాల నుండి క్షుణ్ణంగా పరిశీలించి విచారణ జరిపి, సాక్ష్యం సేకరిస్తున్నారు అందుచేత పోలీసులు నేరస్తులకు మద్దత్తు ఇస్తున్నారని, ఆ ప్రాంతంలో భయాత్మక పరిస్థితి ఏర్పడిందని చెప్పడం నిజ కాదు.

శ్రీమతి వసుసూర్యావతి : ఈ కేసును సి బి. సి ఐ డి. ద్వారా విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇంతవరకూ విచారణ జరపకపోవడానికి కారణం ఏమిటో కూడా ముఖ్యమంత్రిగారు తెలపాలి.

శ్రీ బి. వెంకట్రాం : విచారణ నిర్దిష్టంగా జరుగుతున్నది. విచారణలో లోపం లేదు. వున్న పరిస్థితుల బట్టి సి.బి.సి.ఐ డి. విచారణ అవసరం లేదని భావిస్తున్నాను.

re Rape and Murder of Two Women at Chainupaka in Warangal District.

శ్రీ బి. వెంకట్రాం : అధ్యక్షా, ఆందుకు తండకు చెందిన శ్రీ ఆన్నెబోయిన రాజయ్య భార్య శ్రీమతి ఎ. లక్ష్మి, ఆతని సోదరి ఎ. సరళ 26-4-1982 తేదీ రాత్రి రెండు మూతులలో పడిపోయి మరణించారని అందుకు తాండ పోలీసు పటేలు 27-4-1982 తేదీన ముగులపల్లి పోలీసు స్టేషనులో వ్రాతపూర్వకమైన ఫిర్యాదు ఇచ్చారు. పోలీసు సబ్ ఇన్స్పెక్టరు, హెడ్ కానిస్టేబులు డ్యూటీ పై బయటకు వెళ్లటంతో ఫిర్యాదు అందిన మీదట స్టేషను హౌసు అధికారి సి ఆర్ పి సి 174 విభాగం క్రింద నేరం నెం. 18/82గా కేసు నమోదు చేశారు. స్టేషను హౌసు అధికారి నేరం జరిగిన ప్రదేశానికి వెళ్ళి 28-4-1982 తేదీన అదే గ్రామానికి చెందిన పంచాయత్‌దార్ల సమక్షంలో శవ పంచాయతి జరిపి శవాలను పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. 29-4-1982 తేదీన శవ పరీక్ష జరిపారు. శవాలు కుళ్ళి పోవటం వలన శవ పంచాయతిలోగాని, శవ పరీక్షలోగాని శవాలపై ఎట్టి గాయాలు కనుగొనలేదు. శవాలను బావులనుండి బయటకు తీయకుండా శవ పంచాయతి జరిపారని చెప్పడం నిజం కాదు.

శవ పంచాయతి జరిపేటపుడు రాజయ్య ఇచ్చిన స్టేట్‌మెంటులో మరణాల గురించి ఎట్టి అనుమానం వ్యక్తం భేయలేదు. తన సోదరికి చిన్నప్పటి నుండి మానసికమితం లేదని అందుచేత ఆమె నూతిలో పడిపోయివుండ వచ్చని తెలియ జేశాడు. మానభంగం లేక హత్యజరిగిన గుర్తులు లేవు. అక్కడ వున్న సాక్షులు

కొందరు స్త్రీలతో అతనికి గల అక్రమ సంబంధం గురించి కూడా దర్యాప్తు జరిపారు. చల్లపల్లి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, 1. హెచ్ సి., 2 ఏ.సి.లతో ఒక ప్రత్యేక పార్టీ ఈ కేసును అన్ని కోణాల నుండి క్షుణ్ణంగా పరిశీలించి విచారణ జరిపి, సాక్ష్యం సేకరిస్తున్నారు. అందుచేత పోలీసులు నేరస్తులకు మద్దతు ఇస్తున్నారని, ఆ ప్రాంతంలో భయాత్మక పరిస్థితి ఏర్పడిందని చెప్పడం నిజ కాదు.

శ్రీమతి ధనలక్ష్మి : ఈ కేసును సి బి. సి ఐ డి. ద్వారా విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇంతవరకూ విచారణ జరపకపోవడానికి కారణం ఏమిటో కూడా ముఖ్యమంత్రిగారు తెలపాలి.

శ్రీ బి. వెంకట్రాం : విచారణ నిర్దిష్టంగా జరుగుతున్నది. విచారణలో లోపం లేదు. వున్న పరిస్థితుల బట్టి సీ బి.సి.ఐ.డి. విచారణ అవసరం లేదని భావిస్తున్నాను.

re : Rape and Murder of Two Women at Chainupaka in Warangal District.

శ్రీ బి. వెంకట్రాం : అధ్యక్షా, అందుకు తండకు చెందిన శ్రీ ఆన్నెబోయిన రాజయ్య భార్య శ్రీమతి ఎ. లక్ష్మి, ఆతని సోదరి ఎ పరక 26-4-1982 తెది రాత్రి రెండు మూతులలో వడిపోయి మరణించారని అందుకు తాండ పోలీసు పటేలు 27-4-1982 తేదీన ముగులపల్లి పోలీసు స్టేషనులో వ్రాతపూర్వకమైన ఫిర్యాదు ఇచ్చారు. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, హెడ్ కానిస్టేబులు డ్యూటీ పై బయటకు వెళ్లటంతో ఫిర్యాదు అందిన మీదట స్టేషను హౌసు ఆఫీసరు సి ఆర్ పి సి 174 విభాగం క్రింద నేరం నెం. 18/82గా కేసు నమోదు చేశారు. స్టేషను హౌసు అధికారి నేరం జరిగిన ప్రదేశానికి వెళ్ళి 28-4-1982 తేదీన అదే గ్రామానికి చెందిన పంచాయత్‌దార్ల సమక్షంలో శవ పంచాయతి జరిపి శవాలను పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. 29-4-1982 తేదీన శవ పరీక్ష జరిపారు. శవాలు కుళ్ళి పోవటం వలన శవ పంచాయతిలోగాని, శవ పరీక్షలోగాని శవాలపై ఎట్టి గాయాలు కనుగొనలేదు. శవాలను బావులనుండి బయటకు తీయకుండా శవ పంచాయతి జరిపారని చెప్పడం నిజం కాదు.

శవ పంచాయతి జరిపేటపుడు రాజయ్య ఇచ్చిన స్టేట్‌మెంటులో మరణాల గురించి ఎట్టి అనుమానం వ్యక్తం భేయలేదు. తన సోదరికి చిన్నప్పటి నుండి మనఃస్థిమితం లేదని అందుచేత ఆమె నూతిలో వడిపోయివుండ వచ్చని తెలియ జేశాడు. మానభంగం లేక హత్యజరిగిన గుర్తులు లేవు. ఆక్కడ వున్న సాక్షులు

కూడా దీని గురించి మాట్లాడలేదు. శ్రీ రామయ్య, శ్రీ జంగారెడ్డి, ఎం.ఎల్.ఏ గారు చేసిన విజ్ఞాపనపై వరంగల్లు పోలీసు సూపరింటెండెంటు 20-7-82 తేదీన పోలీసు సర్కిలు ఇన్స్పెక్టరును ఈ కేసు దర్యాప్తు చెయవలసిందిగా ఆదేశించారు. 22-7-1982 తేదీన పోలీసు సర్కిలు ఇన్స్పెక్టరు ఆదేశాలు అందాయి. 28-7-1982 తేదీన పాతిన శవాలను తిరిగి తీసే ప్రయత్నం వర్షం నీటివల్ల ఆ ప్రదేశం మునిగి పోవటంవల్ల విఫలమైంది. 2-8-1982 తేదీన పరకాల తాసీల్దారు, వరంగల్లు కె.ఎం.సి లోని హోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసరు, పంచాయత్దార్ల సమక్షంలో శవాలను వెలికి తీసారు. శవపరీక్ష నివేదిక అందవలసి వుంది.

ఇన్స్పెక్టరు ఎదుట శ్రీ రాజయ్య తన వదిన శ్రీపతి సరమ్మపై అనుమానం వెలుబుచ్చాడు. ఈ అనుమానాన్ని విచారించవలసి వుంది. పైదాని దృష్ట్యా పోలీసులు ఈ కేసుకు తగినంత ప్రాముఖ్యం ఇవ్వటం లేదని ఆరోపించడం నిజం కాదు.

శ్రీ సి. హెచ్. జంగారెడ్డి (శ్యాంపేట) : 25-4-82 నాడు రాత్రి మరణించారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మతి స్థిమితం లేని ఆమె కొరకు లక్ష్మి అనే ఆమె వెడితే చెనులో రేప్ చేశారు. 24 మరణిస్తే 27వ తేది వరకూ పోలీసులు ఎందుకు వెళ్లలేదు? పంచనామా జరిగిన సందర్భంలో రాజయ్య ఆబ్జెక్షన్ చెబితే ఆయనను కొట్టారు. ఆయన నా దగ్గరకు వస్తే మేము మంత్రి సమ్మయ్యగారి వద్దకు వెళ్లాము. ఎస్.పి. గారికి చెప్పాము. ఆయన పట్టించుకోలేదు. 19వ తేది ప్రెస్ కాన్ఫరెన్స్లో స్టేటుమెంటు ఇచ్చిన తరువాత వెంటనే చర్య తీసుకోవలసిందని చెప్పారు, ఎస్.ఐ. గారు లేరు కాబట్టి వారు అక్కడికి వెళ్లలేదు అని ఎస్.పి. గారు చెప్పారు. రైటర్ గారు వెళ్లారు. వారే శవాల పంచనామా చేశారు. దెబ్బలు లేవని శాక్ష్యం ఇచ్చారు. 28 నాడు శవ పరీక్ష జరిగిందన్నారు. శవ పంచాయితీని రైటరే జరిపారు. ఎస్.ఐ. సమక్షంలో శవ పరీక్ష జరగలేదు. మూడు మాసాల నుండి సస్పెషన్ ఆఫ్ మర్డర్ వుందని ఎస్.ఐ.కి చెబుతున్నారు. మేము ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టిన తరువాత ఎస్.పి. 28వ తేది పంపారు. మరి యిదా దీని వెనకాల పోలీసు హస్తం వుంది.

They have taken money. I will prove that the Sub inspector is responsible for this murder. He took Rs. 10,000 from her. 12-30 P.M.

దీని వెనకాల వున్నటువంటి వారిని మేము లొల్లి పెట్టిన తరువాత వారం రోజులు పోలీసు స్టేషనులో వుంచుకొని వదిలి పెట్టారు. మేము ఎస్.ఐ. గారిని, సిఐ గారిని, ఎస్.పి గారిని, కేటగరీకల్గా వెళ్లి మీరు రండి, ఎంక్వయిరీ చేయండి

అని చెప్పినప్పటికి కూడ ఎంక్వయిరీ ఎందుకు చేయలేదు. ప్రెస్ స్టేటుమెంటు యిచ్చి అసెంబ్లీలో లేపుతామ ఒకవేళ ఎస్.పి గారు యాక్షను తీసుకోకపోతే అని ఆన్న తరువాత పేపరుదానినిబట్టి వారు ఎంక్వయిరీ చేశారు. అది అసెంబ్లీలో వస్తుందని తప్ప - అంతకుముందు ఎస్పి గారు ఎ ఎస్ పి గారు ఎందుకు యాక్టు చేయలేదు? మేము ఏప్రిల్ యిన్సిడెంటు గురించి

Several times in the months of May June I have represented to the Superintendent of Police and the local police. There is suspicion.

ఆమె వద్ద తీసుకున్నారు. చంపినవారు తెలుసు. సాక్ష్యం యిప్పిస్తానని నిన్న గాక మొన్న చెప్పాను. If you want, I am ready to give eye-witness. ఐవిట్నెస్ అని యిచ్చారు. అంతకంటే ఏమి చేయమంటారు? కాబట్టి మీరు ధీనిమీద సిబి, సిఐడి ఎంక్వయిరీ పెట్టించండి. I am ready to prove. పోలీసులకు సంబంధంవుంది. including your Circle Inspector with A.S.P. They have taken money. Categorically, I am saying .

Sri V. Sobhanadreswara Rao : Point of order, Sir. When I was about to seek a clarification to my Calling Attention to the Finance Minister, you were kind enough to say that the understanding was not to press for further clarifications. once the Minister gave his reply Then I kept quiet.

చైర్మన్ : వారు సమాధానం చెప్పారుగదా.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : వారు చెప్పిన సమాధానం వరకే విని వూరుకుంటే యీ నభ ఎందుకు? మేము ఒక లెటరు వ్రాస్తే శుభ్రంగా వారు సమాధానం వంపిస్తే సరిపోయేది.

చైర్మన్ : చాలా కాల్ ఎటెన్షన్స్ వున్నవి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : నా పాయింటు అర్థం చేసుకోండి. మా విజయవాడలో 100 వాట్స్ టి.వి ట్రాన్సిమిటరును పెట్టడం గురించి. గవర్నమెంటు ఆఫ్ యిండియా కొన్ని సెంటర్సులో పెట్టబోతుంది గాబట్టి హైదరాబాదు తరువాత విజయవాడ యింపార్టెంటు గాబట్టి ఏసియాడ్ గేమ్స్ సందర్భములో ఎక్కువ మంది చూడడానికి వీలుంటుందని మేము చేసిన కాల్ ఎటెన్షన్ వుద్దేశము. ఆయనేమో కాకినాడలో పెడతామన్నారు, విజయవాడలో అరవ ప్లానులో పెడుతామన్నారన్నారు.

re : Rape and murder of two women at Chainupaka in Warangal District.

It is a fact. విజయవాడలో ఆరవ ప్లానులో పెట్టడానికి వథకం వుంది. ఇది బాలా తక్కువ ఖర్చుతో కూడినది 7 మైళ్ల రేడియస్ లోపల చక్కగా వ్ చేస్తుంది. ఆవ్ టు దట్ ైమ్, రెండు మూడు సంవత్సరాలు ఆవుతుందేమో తెలియదు, మసం చూస్తున్నాము, ప్రధాన మంత్రి ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేసినవి ఎంత కాలం తీసుకుంటున్నవో కాబట్టి యిది అయినా వుపయోగపడుతుందని తమరు యీ రకంగా ఆపడముతో I have kept quiet and sat down.

చైర్మన్ : సభ్యులందరు అన్నారు తొందరగా ముగించుదామని.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : తమరు డిస్‌క్రిమినేషను చేయకూడదు.

Chairman : Absolutely not. There was no discrimination. There was a categorical reply that the Government of India expressed their inability and then you sat down. And since it is a murder case and it is another important thing, I said you might seek clarification

శ్రీ యం. వెంకయ్యనాయుడు : మొదటదానికి అని చెప్పాము తొందరగా జరుగుతుంది అంటే ...

Chairman : Since it is a murder case, I allowed him to seek for clarification.

Sri M. Venkaiah Naidu ; My clarification is, in view of the information given by the Hon. Member and doubts expressed by him, I request you to accept for C.B., C.I.D. enquiry.

When two women involved were raped and murdered, it is a serious crime.

వారిద్దరు ఒక శావిలో పడలేదు. వేర్వేరు బావుల్లో పడినట్లు ఆయన చెబుతున్నారు. kindly refer it to C.B., C.I.D and wait for the report. What is wrong in that.

Sri B. Venkatram ; I will refer it, Sir.

re : Prevalence of Cholera Epidemic in Sattenapalli Taluk.

Sri A. Madan Mohan :

Sir, The Director of Health and Family Welfare has reported that at Sattenapally, major Gram Panchayat in Guntur District

sporadic infection of Gastro-enterities occured from 7-8-1982 till 24-8-1982

2. On 19-8-1982, the Executive Officer of the major Gram Panchayat, reported the matter to the Medical Officer, Government, Hospital; Sattenapally.

3. On 21-8-1982, the District Medical and Health Officer received telegraphic information from the Excutive Officer and Tahasildar. The Medical Officer and the local Health staff immediately attended to the incidence of Gastro-enteritis.

4. On 21-1-1982, on receipt of the telegram, the District Medical and Health Officer, Guntur deputed reserve health staff. The District Medical and Health Officer also personally visited on 23-8-1982. Tee work Was satisfactorily done and the infection was brought under control. They contacted the local M.L.A., Dr. R. Venkata Rao, who was also satisfied with the work carried out.

5. The District Medical and Health Officer, Guntur gave a detailed report to the District Collector, Guntur.

Details of cases of attack/deaths is as follows :—

Date	Cases	Deaths
7-8-1982	1	—
8-8-1982	—	—
9-8-1982	1	—
10-8-1982	—	—
11-8-1982	—	—
12-8-1982	1	—
13-8-1982	1	—
14-8-1982	2	—
15-8-1985	3	—
16-8-1982	4	1
17-8-1982	1	—
18-8-1982	3	—
19-8-1982	8	—
20-8-1982	12	1
21-8-1982	5	—
22-8-1982	8	1
23-8-1982	3	—
Total	53	3

re : Prevalance of Cholera Empidemic in Sattenapalli Taluk.

6. From the above statement it is evident that after 24-8-1982, no cases occured. A total of 53 cases and 3 deaths occured during the entire period. Maximum number of cases occured on 20-8-1982. As the source of infection was found to be canal water, Tank and well water, intensive Chlorination of water sources was done. 600 wells were regularly chlorinated, combined with pot chlorination. 15,000 Anti-Cholera Inoculations were performed.

7. Besides sattenapally town, several other villages reported sporadic cases of Gastro-enterities in Guntur District. A total of 58 cases and 3 deaths were reported from 25 villages spread over in 4 Primary Health Centres.

8. Nine specimens for culture were taken from Sattenapally and sent to the Regional Laboratory. One case showed positive for Cholera and the rest were negative.

9. The Directorate is in contact with the District Medical and Health Officers office daily from 23-8-1982 onwards. The situation is under complete control.

శ్రీ కొరటాల సత్యనారాయణ : వారు అంతా ఆదుపులో ఉందని చెబుతున్నారు. నిన్నటివరకు 50 మంది సత్తెనవల్లి హాస్పిటల్‌లో జాయిన్ అయినట్లు, మొత్తం 500 మందికి ఎటాక్ అయినట్లు, 10 మంది చనిపోయినట్లు నాకు సమాచారం అందింది. లేచెస్టుగా కొమరవూడి గ్రామంలో ఎక్కువగా ఉందని వార్తలు వస్తున్నాయి. ఏమైనా ఆదుపులో ఉందనే సంతృప్తి కాకుండా ఇంకా తీవ్రంగా వ్యాపిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలి. మొదటే కాలువలలో బ్లీచింగు పౌడరు ఉపయోగిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని డాక్టర్సు, వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక అవసరమైన చర్యలు వెంటనే తీసుకోండి.

Sri A. Madan Mohan : Necessary action will be taken.

C.A. No. 6 :

Chairman : Postponed due to the sickness reported by the Minister.

re : Non-posting of English and Telugu Lectures in the Government Music College, Hyderabad.

పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి (ఐ. రామకృష్ణంరాజు) అధ్యక్షా. హైదరాబాదులోని ప్రభుత్వ సంగీత, నాట్య కళాశాలలో సంగీత, నాట్య

లలో ప్రీ డిగ్రీ, డిగ్రీ కోర్సులను ప్రారంభించటానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చింది. 1981, ఆగష్టులో డిగ్రీ కోర్సులు ప్రారంభించారు మూడేళ్ల డిగ్రీ కోర్సు మొదటి సంవత్సరంలోకి 29 మంది విద్యార్థులను తీసుకున్నారు వీరిలో 16 మంది అభ్యర్థులు ఇది వరకే పట్టభద్రులు. వారి విషయంలో భాషా పరీక్షలకు మినహాయింపు ఇచ్చే విషయం ఉస్మానియా విశ్వవిద్యాలయం వద్ద పెండింగులో వుంది 13 మంది విద్యార్థులకు సంబంధించి వారికి ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలలో క్లాసులు నిర్వహించటానికి ప్రిన్సిపాలు తాత్కాలిక ఏర్పాట్లు చేసి సిలబస్ పూర్తి చేయించారు. మొదటి సంవత్సరం పరీక్ష నిర్వహించవలసిందిగా విశ్వవిద్యాలయం అధికార్లను కోరడం జరిగింది.

విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా నివారించే ఉద్దేశంతో తాత్కాలిక పద్ధతిపై లాంగ్వేజి లెక్చరర్లను నియమించవలసిందిగాను, సాంస్కృతిక వ్యవహారాల శాఖ క్రింద గల పదవులను భర్తీ చేయటానికి ప్రత్యేక రిజర్వేషన్ జారీ చేయవలసిందిగాను సాంస్కృతిక వ్యవహారాల శాఖ (థియేటరు) డైరెక్టరును ఆదేశించారు 1982-83 సంవత్సరానికి ప్రవేశాలు కొనసాగుతున్నాయి.

డా ఎస్ చంద్రమౌళి : కళా వైభవాన్ని పెంపొందించడానికి మనకు ఇది ఒక్కటే కాలేజి ఉంది. పోయిన సంవత్సరం 16 మందికి మాత్రమే సీట్లు లభించాయి. లాంగ్వేజి టీచర్సు లేరనే కారణంచేత వారికి తగినటువంటి డిగ్రీ దొరకక పోవడం జరిగింది 1982-83లో కాలేజీ ఓపెన్ చేయడం జరిగింది. కొంతమంది టీచర్సు లేరనే కారణంచేత ఇంతవరకు వారికి క్లోర్సులు ప్రారంభించలేదు. దీనిని బట్టి మనకు కళలమీద ఎంత అభిమానం ఉందో తెలుస్తుంది. కాబట్టి వెంటనే లాంగ్వేజి టీచర్సును ఏర్పాటు చేసి క్లాసులు ప్రారంభించేట్లు చేస్తారా?

శ్రీ ఐ. రామకృష్ణంరాజు : ఈ నెలాఖరులోగా లెక్చరర్సును నియమించడం జరుగుతుంది క్లాసులు యధావిధిగా జరుగుతాయి

PAPERS LAID ON THE TABLE

Amendment to rules issued under A P Char table and Hindu Religious Institutions and the Endowments Act, 1966

The Minister for Endowments (Sri P V Choudary) : Sir I beg to lay on the Table a copy of G.O Ms. No, 75, Revenue, dated 22-1-1982 in which amendment was made to certain rules issued under the Andhra Pradesh Charitable and Hindu Religious Insti-

tutions and the Endowments Act, 1966, as required by subsection (2) of section 107 of the said Act.

Amendments to rules issued under A.P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959

Leader of the House (Sri A. Madan Mohan) : Sir. with your permission, on behalf of the Minister for Panchayati Raj, I beg to lay on the Table copies of the following notifications in which certain amendments to rules have been made, as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959,

S. No.	G.O. Ms. No. and Date	Date of Publication in the A P. Gazette
1.	G O. Ms No. 92 P.R. (Sam.I) Dept., dated 24-2-1982	27-5-1982
2.	G.O. Ms No. 258, P.R. (Sam.I) Dept., dated 17-5-1982	15-7-1982
3.	G O. Ms No. 320. P.R. (Sam.I) Dept., dated 1-7-1982	15-7-1982

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ జి. జగన్నాథరెడ్డి : అధ్యక్షా, 258వ నెంబరు గల జి.ఓ ఇష్యూ చేసారు. అసెంబ్లీ సమావేశాలు కాని పార్లమెంటు సమావేశాలు కాని జరుగుతున్నప్పుడు మీటింగులు పిలవవద్దని గెజిట్‌లో 15 జూలైన పబ్లిష్ చేసారు. 17 మే 1982న జి.ఓ ఇష్యూ చేసారు. కాని మా వరంగల్ జిల్లాలో హనుమకొండ పంచాయతీ సమితి, వరకాల పంచాయతీ సమితి వాళ్లు 31-7-82న 16-7-82న మీటింగులను పిలిచారు. మా జిల్లా కలెక్టరుగారు 31-7-82న స్టాండింగు కమిటీ పిలిచారు, రేపు 4వ తేదీన స్టాండింగు కమిటీ పిలిచారు. అటువంటప్పుడు ఈ జి.ఓలు ఎందుకు? అందుచేత వాటిని కట్టుదిట్టం చేయడానికి వెంటనే టెలిగ్రామ్ ఇస్తారా? రేపు 4వ తేదీన 5వ తేదీన మీటింగులు పిలిచారు. అటువంటప్పుడు దీనివల్ల లాభం ఏమిటి?

When you are issuing specific orders and rules, they are not following.

Mr. Deputy Speaker : I will see that the Minister gives a a direction,

BUSINESS OF THE HOUSE

శ్రీ సి. జంగారెడ్డి : 31-7-82న అసెంబ్లీ ఉంది కదా. స్టాండింగు కమిటీని మా కలెక్టరుగారు పిలిచారు.

When we were in Sessions. I am giving specific examples.

Sri M. Venkaiah Naidu Have you sent for the Minister ?

Sri C. Janga Reddy : To-day. I request the Chair to direct the Minister to send telegrams.

Sri M. Venkaiah Naidu : The Chair can direct to pass on this information. To-day you shonld issue telegrams, otherwise.

Mr. Deputy Speaker : I will see that the Minister issues a Telegram to-day itself.

Sri K. Govinda Rao : Not only to Warangal Collector, to all the Collectors.

Mr. Deputy Speaker : Yes.

Mr. Deputy Speaker : Now, the Chief Minister will move the Demands.

The Chief Minister (Sri B. Venkatram) :

Sir, I beg to move :

Mr. Deputy Speaker · Now, I have to put the Industries Demand to vote.

Sri M. Venkaiah Naidu : I suggeest a solution.

Mr. Deputy Speaker : If there is no time, they will be guillotined.

శ్రీ కె. గోవిందరావు : ఆ రెండు డిమాండ్సు కలిపి డిస్కస్ చేయమనండి. ఆది అయిన తరువాత ఆట్లాగ చేయవచ్చు.

That is better to continue the Industries Demand also.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : ఇప్పుడు ఈ కల్చరల్ ఎఫెయిర్సు ఆన్నీ మూవ్ చేయమనండి. జి.ఎ.డి, ఇవి రెండూ కలిపి సాయంత్రం ఓటింగుకు పెట్టండి.

Mr. Deputy Speaker ; The Appropriation Bill has to be published. That is why.....

Sri M. Venkaiah Naidu : When it is coming up tomorrow we are not going to object. All the Demands which are passed in the House, they can be..

Mr. Deputy Speaker : We can sit upto 2 or 2-30 and then have the meeting in the evening.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : అది రేపు.

Mr. Deputy Speaker : Yes, we shall continue this and sit upto 2 or 2-30 p.m. In the evening we will have to discuss the drought conditions.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : మాట్లాడదామని మేమంతా పేర్లు ఇచ్చాము. జి.ఎ.డి చాలా ముఖ్యమైనది. ముందు శ్రీ సుందరయ్యగారు మాట్లాడతారు.

డెప్యూటీ స్పీకరు : అటువంటప్పుడు డ్రాఫ్ట్ ఇంకొక దినం తీసుకోవాలి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు : రేపు తీసుకోండి.

శ్రీ బి. వెంకట్రామ్ : ఆరగంట ఎక్స్‌ట్రా కూర్చుని ఈ వూబి చేసుకుందాము.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : నిన్న జరగవలసిన ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు పద్దులమీద చర్చలు ఇప్పటికి జరగలేదు. ఇంకో నాలుగు రోజులు కూర్చుంటే ఆకాశం విరిగి పడదు.

శ్రీ జి. లచ్చన్న : మేము ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు మీద జి.ఎ.డి. మీద మాట్లాడకపోతే ఇక ఏమి మాట్లాడతాము?

శ్రీ బి. వెంకట్రామ్ : ఆరగంట ఎక్స్‌ట్రా కూర్చుందాము అని అన్నాను. సెషను 7వ తేదీ వరకు ఎక్స్‌టెండు చేయడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఇండస్ట్రీస్, జి.ఎ.డి. అన్ని కలిపి డిస్కషన్ పెడతాము.

శ్రీ జి. లచ్చన్న : డ్రాఫ్ట్ డిస్కషన్ కూడా పెట్టండి.

శ్రీ పి. సుందరయ్య : పార్లమెంటరీ సాంప్రదాయాన్ని మనం వదిలిపెట్టి చాల కాలం అయింది. పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం ఈ వేళ మధ్యాహ్నం 1 1/2కు అన్ని డిమాండ్సు గెలిటన్ పెట్టాలి. ఇప్పుడు మనం ఇవి అన్నీ చర్చించుకుంటే లాభంలేదు. అసలు ఈ 30 రోజులు జరిగినది కాక కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్సు లెజిస్లేచరు పీటిమీద మా ఒపినియన్ చెప్పవలసి ఉంది. మనం ఎంతవరకు

కూర్చున్నా ఇది అయ్యేది కాదు. ఆరగంట కాకుంచే రాత్రి 10 గంటల దాకా ఓపిక ఉంచే కూర్చోండి పార్లమెంటరీ సాంప్రదాయంప్రకారం గిలిటన్ పేసి ఎడ్జర్ను అయినా
ఏమిటి చెప్పాడుఃనేను అది ఈ సందర్భంగా మీ దృష్టిలోనికి తీసుకువస్తున్నాను. ఆయన అన్నాడు.

(Sri C N. Reddy in the Chair)

To him Charka was a symbol of all labour intensive enterprises. The disease of the masses is not want of money so much as it is want of Work. Labour is money. He who provides dignified labour for the millions in their cottages, provides food and clothing or which is the same thing, money. The Charka provides such labour. Till a better substitute is found it must therefore hold the field. India has to live. There is no other country in the world where so many millions of people have only partial employment and where in spite of civilisation being predominently rural, the holdings are barely two acres per head. To manufacture the whole of her cloth requirements through steam or electricity or any means other than the human power behind the wheel is still further to deepen the unemployment of the population.

India must therefore mean utter extinction of many millions

ఆయన చెప్పింది చాలా క్లియర్‌గా చెప్పారు. చరకా కాటేజి ఇండస్ట్రీస్, స్మాల్ స్కేలు ఇండస్ట్రీస్ ద్వారా కోట్లాది నిరుద్యోగులకు పని చూపించగలమని చెప్పారు. ఒక విషయం నేను చాలా బాధతో చెబుతున్నాను. బ్రిటీష్ వాళ్లు 1757 నుండి 1857 వరకు నూరు ఏండ్లు పరిపాలిస్తే, వాళ్లు ఎంత మందిని స్వయం వృత్తిగాగల కమ్మర, కుమ్మర, వడ్రంగి, చర్మకారులను వారి వృత్తులనుండి తీసివేసి, అనాదులుగా నిరుద్యోగులుగా చేశారో, ఈ కాంగ్రెసు ప్రభుత్వము ఒక 14 ఏండ్లలో 1956 నుండి 1970 వరకు అంటే వీళ్ల పరిపాలనలో అంతకంటే ఇంకా ఎక్కువ మందిని నిరుద్యోగులుగా చేశారని బాధతో చెబుతున్నాను. గ్రెట్ కంట్రీ అయిన కమ్యూనిస్టు చైనా వాళ్లు కొన్ని అనుభవాలతో వాళ్ల పాలసీలను మార్చుకొన్నారు. వాళ్లు కూడా మావుసేటూన్ అధికారములోకి వచ్చిన తరువాత మొట్టమొదట్లో సోవియట్ రష్యామల్లే, కాపిటల్ ఇంటెన్సివ్, ఇండస్ట్రియల్ లైనులో వాళ్లు ప్రొసీడ్ అవుతూవుంటే, 1959-60-61 మూడు సంవత్సరాలలో వరుసగా వాళ్లకు డ్రౌట్ వస్తే, పెద్దపెద్ద లీడర్స్ సీక్రెట్ సమావేశమును ఏర్పరచి, ఎట్లా ప్రజలను ఆదుకోవాలో బ్రెడ్‌బేర్ డిస్కస్‌చేసి, కొన్ని మార్పులుచేస్తూ, అగ్రికల్చరు, కాటేజి ఇండస్ట్రీస్‌కు ప్రయారిటీస్ ఇస్తూ, అనావయిడబుల్ వరిస్థితులలోనే, హెవీ ఇండస్ట్రీస్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. ఆ విధంగా కమ్యూనిస్టు కలట్రీలోనే మార్చుకొన్నపుడు, మనము మార్చుకోకపోతే ఎట్లాఃవీలైనంత వరకు కాటేజి ఇండస్ట్రీస్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ని డెవలెప్ చేయాలని. కోరుతున్నాను. ఎందుకంటే, పార్ధి

సేమ్ యూనిట్ ఆఫ్ కాపిటల్ హెవీ ఎండ్ లార్జ్ ఇండస్ట్రీస్‌లో ఒక మనిషి ఉద్యోగము చేస్తే, కాటేజి ఇండస్ట్రీలో 25 మందికి ఉద్యోగము దొరుకుతుంది భారత దేశము 20 వేల కోట్ల రూపాయలు ఇతర దేశాలకు ఆప్పుంది. కేంద్ర ప్రభుత్వము, భవతి భిక్షాందేహీ అని భిక్షాటన చేస్తున్నారు. మనము. ఎక్కువ మందికి ఏవిధంగా ఉపాది కల్పించాలనేది దృష్టిలో పెట్టుకొని ఎసిచేయాలి.

మన రాష్ట్రములో సుగర్ ఫ్యాక్టరీలు ప్రధానమైన పరిశ్రమగా వుంది. ఈ హౌస్‌లో ఇదివరకు డిస్కషన్ జరిగింది. కిర్లంపూడి సుగర్ ఫ్యాక్టరీలో ఈ సంవత్సరము 87 లక్షల రూపాయలు రైతులకు బకాయిలు యివ్వవలసి వుంది, 55 లక్షలు లోగడ సంవత్సరమునకు చెందిన బకాయిలున్నాయి. మేము రాపు వీరేంద్ర సింగ్ గారి దగ్గరకు వెళ్లి అడిగితే, "మీ స్టేట్ గవర్నమెంట్ తీసుకుంటానంటే మేము ఆడ్డము రామకదా" అని అన్నారు. మీరు ప్రపోజల్ పంపితే మేము శాంక్షన్ చేస్తాము కదా అని కూడా అన్నారు. చల్లపల్లి సుగర్ ఫ్యాక్టరీ కోటి 8 లక్షలు బకాయిలు వడింది. ఎవరి తాత సొమ్ము? బ్యాంకుల్లో డబ్బులు కట్టకపోతే మెడ పట్టుకుంటారు. ఫ్యాక్టరీలు డబ్బులు యివ్వకపోతే రైతులు ఏమి కావాలి? ఈ రెండు ఫ్యాక్టరీలను ప్రభుత్వము టేకోవర్ చేయాలని, ఇందు నిమిత్తము సెంట్రల్ గవర్నమెంటుకు ప్రతిపాదన పంపవలెనని మనవి చేస్తున్నాను. బాగారెడ్డి గారికి స్వయంగా తెలుసు ఈ విషయం. సుగర్ ఇండస్ట్రీస్‌లో చాలా సమస్యలున్నాయి. దానికి రామయ్య గారు ఆయన లోగడ కాన్పూరులో సుగర్ టెక్నాలజీలో డైరెక్టరుగా వని చేశారు. ఆయన తదుపరి రిటైరయినారు. వారిని తీసుకొని, వారితో, కొంత మంది అఫిషియల్స్, కొంత మంది నాన్ ఆఫిషల్స్‌తో ఒక బోర్డునువేసి, లేకపోతే కమిటిని వేసినట్లయితే, సమస్యలన్ని సాల్వ్ అవుతాయి. ఈవాళ పరిస్థితి చూస్తూ వుంటే, ప్రభుత్వము వీటిని తీసుకునేటట్లు కనబడడం లేదు. అవసరమైతే మేడం గారితో మాట్లాడి, ఈ ఫ్యాక్టరీస్‌ను టేకోవర్ చేసేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

డిస్టిల్లరీస్ విషయంలో, రు. 14 లక్షలు తీసుకొని కావలసిన వారికి పర్మిషన్ ఇస్తున్నారు. మామూలు వాళ్ళను పట్టించుకునే నాదుడేలేడు. డబ్బున్నవానిదే పైచేయిగా వుంది. కేంద్రములో వున్న ఒక బలమైన మంత్రిని పోషించడం జరుగుచున్నది పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ వాళ్ళ అబ్బాయిలకు, ఢిల్లీలోని ఎం.పి.లకు చక్కగా వంపిణి చేస్తున్నారు. ఫైకం ముట్టచెప్పిన వాళ్ళకే డిస్టిల్లరీస్ పెట్టుకొనుటకు పర్మిషన్ దొరుకుతున్నది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను ఆంధ్రప్రదేశ్‌లోని ఇండస్ట్రియల్ డెవలెప్‌మెంట్ హెల్తీ లైన్సులో, మంచి వాతావరణములో పెట్టాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం.కె.వి. రెడ్డి (కోయిలకుంట్ల) : అధ్యక్షా, మంత్రివర్యులు ప్రవేశపెట్టిన భారీ పరిశ్రమల, చిన్న పరిశ్రమల, తదితర పద్దులకు మద్దతు ఇస్తూ, కొన్ని సూచ

నలు చేస్తున్నాను. గత సంవత్సరాలలో మన ప్రభుత్వము భారీ పరిశ్రమలను, చిన్నతరహా పరిశ్రమలను, ఉపాది కల్పన పథకములు, టెక్స్‌టైల్స్ ఇండస్ట్రియల్ యూనిట్స్‌ను చాలా వాటిని ప్రవేశ పెట్టింది. అందువల్ల ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ పరిశ్రమలన్నీ రాజధాని పరిసర ప్రాంతాలలో కేంద్రీకరించడం ఎంత సమంజసమో ఆలోచన చేయాలి. వెనుకబడిన, రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో ఈ పరిశ్రమలను నెలకొల్పడం ఎంతో అవసరము. వేలకొలది నిరుద్యోగులు ఉద్యోగము నిమిత్తము పట్టణాలకు వలస రావడం పట్టణాలలో సరియైన వసతిలేక అవస్తలుపడడం మనము చూస్తున్నాము.

అందుకొరకై యీ పరిశ్రమను జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు ఏర్పాటు 5-00 P.M
చేయడం అనేది అవసరం ఉంది. రాయలసీమలో ముఖ్యంగా నీటి వనరులు లేవు. వర్షపాతము చాలా తక్కువ అవడంవల్ల కరువు కాటకాలకు నిలయమై ఉంది. అక్కడ డ్రాట్ కండిషన్ ప్రివైల్ అయి ఉన్న వార్తలు వస్తున్నాయి. ఈ నీటి వనరులకు అక్కడ అస్కారం లేక వ్యవసాయం చేసుకోవడానికి అక్కడ వెసిలిటీస్ లేకుండా ఉండబట్టి ఇండస్ట్రీస్‌ను రాయలసీమలో నెలకొల్పవలసిన అవసరం ఉంది అంతే కాకుండా రాయలసీమలోని ఖనిజ సంపదను ఉపయోగించుకునేందుకు మినరల్ బేస్ట్ ఇండస్ట్రీస్ చాలా తక్కువగా ఉన్నాయి. రాయలసీమలో వేరుసెనగ, ప్రత్తి విరివిగా పండుతున్నప్పటికి ఒక వనస్పతి ఫ్యాక్టరీ మాత్రమే అక్కడ ఉంది. అందువల్ల అక్కడ ఇంకొక వనస్పతి ఇండస్ట్రీని ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేయాలి. ఇదివరకు ఈ విషయంలో వర్టిసెంటుగా ఉండవచ్చును. రాయసీమ ఆంధ్ర ప్రాంతంలో చేరడానికి నుముఖంగా లేని సమయంలో ఆంధ్ర నాయకులను, రాయలసీమ నాయకులను ఒప్పించి ఒక శ్రీభాగ్ ఒడంబడిక ఏర్పరచి అందులో ప్రత్యేకంగా రాయలసీమకు నిధులు కేటాయిస్తామని యీ రీజనల్ ఇంబాలెన్సస్ తీసివేస్తామని వాగ్దానం చేసినందువల్లనే యిదివరకు ఉన్న రాయలసీమ నాయకులు ఆంధ్ర రాష్ట్రంతో రాయలసీమను కలవడానికి ఒప్పుకోవడం జరిగింది. మరల అనేక సారులు యీ వాగ్దానాలు నిలుపుకోడానికి కృషి చేస్తామని అనేకసార్లు చెప్పారు. కాని రాయలసీమ అభివృద్ధికొరకు తగిన చర్యలు ఇంతవరకూ తీసుకోలేదు. అందువల్ల యిపుడు అయినా యీ ఇండస్ట్రీస్‌ను అక్కడ ఎక్కువగా పెట్టాలని కోరుతున్నాను. రాయలసీమ ప్రజలు సంవత్సరంలో 6, 7 మాసాలు ఏ పని లేకుండా ఉంటున్నారు కాబట్టి ఐడిల్ మ్యాన్స్ బ్రెయిన్ యీజ్ డెవిల్స్ వర్క్‌షాపు కాబట్టి గవర్నమెంటు ఈ రాయలసీమ విషయంలో తగిన శ్రద్ధ తీసుకొని అక్కడ నిరుద్యోగ సమస్యను తొలగించడానికి పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలని మరల మంత్రి గారిని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి సుందరయ్య ; అధ్యక్షా, నేను ప్రధానంగా మంత్రి వర్గము యొక్క పద్దుమీద మాట్లాడదలచుకున్నాను. వరిశ్రమల గురించి గాని యితర విషయాల గురించి గాని మాట్లాడదలచుకోలేదు. ఈ సందర్భంలో రాయలసీమలో నీటి ఎద్దడి విషయంలోను, కరువు కాటకాల విషయంలోనూ మాట్లాడవలసిన ప్రస్తావన వచ్చినపుడు యీ కరువు అన్ని ప్రాంతాలలోనూ కూడా ఉంది. ప్రజలు చాలా బాధపడుతున్నారు. దాని గురించి యిక్కడ చర్చించవలసిన అవసరం ఉన్నపుడు దూరదృష్టవశాత్తు సీఫ్ విఫ్ మా రాయలసీమకు సంబంధించిన వారు ప్రతిపక్షాలలో ఎవరూ లేరు కాబట్టి మా బాధల గురించి చెప్పేవారికి ప్రతిపక్షంలోని వారు పట్టుపట్టి దండోదని విమర్శ చేసారు. అది ఒక అనవసరమైన విమర్శ. శాసన సభలో ఎవరు ఏ నియోజక వర్గమునుంచి వచ్చినా, ఆ శాసన సభ్యుడు కేవలం వారి నియోజక వర్గము గురించి వారి బంధు వర్గము పనులు కోసము పనిచేస్తున్నారనే ఆరోపణ చేయడం అనేది న్యాయం కాదు. ప్రతిపక్షము వారు రాయలసీమనుంచి ఎన్నుకోబడక పోయినా ఏక్కడ నుంచి ఏన్నుకోబడినా సరే యీ మంచి నీటి సమస్య గాని, నిరుద్యోగ సమస్య కాని, కరువు సమస్య కాని చర్చకు తీసుకోకపోతే, దానిని అంగీకరించకపోతే అర్థం ఉంది కాని రాయలసీమలో ఎన్నుకోబడలేదు కాబట్టి రాయలసీమ విషయం పట్టించుకోవడంలేదు అనడం అసందర్భమైన భాషణ చేయడం చీఫ్ విఫ్ గారికి అంత మర్యాదకరమైన మాట మాత్రం కాదని చెప్పాలి. ఈ సంర్భంలో దూరదృష్టవశాత్తు రాత్రి 8 గంటల తరువాత దానిమీద చర్చ తీసుకుంటున్నారు. అటువంటి సందర్భంలో రాయలసీమ ప్రజలకు ఏ విధంగా యీ నీటి ఎద్దడి సమస్య మీద న్యాయం చేస్తారో నాకు అర్థం కావడంలేదు. కావాలంటే ఈ సమస్య మీద ఈ రాత్రి చర్చ మానివేసి రేపు ఉదయం క్వశ్చన్ అవర్ తీసివేసి అందరూ సభలో ఉన్నపుడు చర్చించుకోవడం ఉపయోగం గాని రాత్రి 8 గంటలనుండి 10 గంటల వరకూ రాయలసీమ కరువు విషయం చర్చించడం అంటే ఎవరి కళ్లు తుడవడానికి చర్చ చేస్తున్నారో అర్థంకాదు ఏమైనా స్పీకర్ గారు దాని ఆలోచించి రేపు ఉదయం తీసుకుంటే ప్రతివక్షం వారు క్వశ్చన్ అవర్ తీసివేసి చర్చించడానికి కూడా ఏమీ అభ్యంతరం పెట్టరు. ఈ రోజు మంత్రి వర్గము గురించి చర్చించినపుడు బహుశా శాసన సభ ఆఖరి సమావేశము ఐది కావచ్చును. లేక ఎన్నికలముందు లాంచనంగా 4, 5 రోజులు శాసన సభ సమావేశము జరవవచ్చును. కాని ఈ 4, 5 ఏళ్ల చరిత్ర తీసుకొని చూస్తే నేను ఒక విషయం ఈ శాసన సభా వేదికమీద చెప్పదలచుకున్నాను. ఈనాడు దేశంలో గత 35 ఏళ్ల స్వాతంత్రం అనంతరం యీ దేశంలో అభివృద్ధి ఏమీ సాధించలేదని చెప్పేవాళ్లంకాదు మా పార్టీ.

ఆర్థికంగా అనండి, వ్యవసాయకంగా అనండి, పారిశ్రామికంగా అనండి విద్యా, వైద్య సౌకర్యాలు కలుగజెయడంలో అనండి గణనీయమైన అభివృద్ధి

సాధించాము. బ్రిటిష్‌వారి రాజ్యంతో పోల్చుకున్నపుడు అంతకంటే ఆధ్వాన్నంగా ఉందని చెప్పడం మాత్రం పెద్ద అపనింద, పెద్ద అభాండం అవుతుంది. అందువల్ల దాన్ని మనం ఖండించాలి. కాని సమస్య అది కాదు. ఇపుడు మన ప్రజల స్థితి గతులు, వారు సాధించిన అభివృద్ధి మనం సాధించవలసిన దానిలో ఎంత భాగం మనం సాధించగలిగాము అనేది చూడాలి. అదే గిటురాయిగా తీసుకోవాలి కాని బ్రిటిష్ వారి రోజులలో కొంత మనం బాగున్నాము అప్పటి రోజులకంటే యిపుడు రోజులు బాగున్నాయి అనడం మూర్ఖత్వం అనిపించుకుంటుంది. అట్లా యీ రోజులు బాగున్నాయని పోల్చుకొని సంతృప్తి పడితే అది పొరపాటు. మన దేశం ౩౫ సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత యీ రోజు ప్రజా తంత్రానికి ముప్పు ఏర్పడే పరిస్థితి ఉంది. ప్రజాతంత్ర విలువలపైన, ప్రజాతంత్ర సంస్థలపైన యిపుడు ప్రమాదం ఏర్పడి ఉంది. ఇది కేవలం ప్రతిపక్షాలలో ఉండి ప్రభుత్వం మీద నిందారోపణ చేయాలనే ఉద్దేశ్యంతో మా పార్టీ చెప్పడంలేదు. ఈ రోజు కాంగ్రెసులో ఉండి అధికారములో ఉన్నప్పటికీ యీ రోజు మన దేశాన్ని మన ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలను జాగ్రత్తగా పరిశీలించినపుడు మనము ఎక్కడికి పోతున్నాము, యీ దేశం ఎక్కడికి పోతున్నది, మన దేశంలో ప్రజాతంత్రం బ్రతుకుతుందా, ప్రజాస్వామ్య విలువలు, సంస్థలు బ్రతుకుతాయా అనేది ఆలోచించి యిపుడైనా చేయాలి. ఇపుడైనా ఆలస్యం జరిగింది ఏమీ లేదు. ఇపుడైనా దీనినుంచి బయటపడడానికి మార్గం అందరూ కలిసి ఆలోచన చేసినపుడు మాత్రమే యీ ప్రజాస్వామ్యం మనుగడ విషయంలో కర్తవ్యం నెరవేర్చినవారము అవుతాము. కాని యీ రోజు చూస్తున్న విషయం ఏమిటి? ఆ విషయాలు అనేక సందర్భాలలో యిక్కడ చెప్పాము. నిరుద్యోగ సమస్య పెరిగింది మన ఆంధ్రదేశంలో 4, 5 ఏళ్లనాటికి, యిప్పటికీ నిరుద్యోగ సమస్యలో ఉన్నవారు 8 లక్షలమంది ఉన్నారు. కాని మార్చి నెలాఖరుకు చూస్తే ఆ సంఖ్య 17 లక్షలకు పెరిగింది. 5 ఏళ్లలో నిర్యుద్యోగుల సంఖ్య 2 లక్షలు పెరిగింది. అదే రకంగా పావర్టీ లైనులో ఉండి అష్టదరిద్రములో ఉన్నవారు ఎంతమంది అంటే గవర్నమెంటు యిచ్చిన లెక్కల ప్రకారమే 100కి 50 మంది ఉంటున్నారు. దానికి కారణం జనాభా పెరుగుతోంది కాబట్టి నిర్యుద్యోగ సంఖ్య కూడా పెరిగింది అంటున్నారు. ఆ విధంగా ప్రధానమంత్రి ఇందిరాగాంధిగారు కూడా అంటే అది న్యాయమైన మాట అనుకోవడంలేదు.

ఆ విధంగా జనాభా అభివృద్ధి చెందకుండా ఉంటే మనం సాధించిన విజయం కనపడేదని మనం ఎంతో ముందుకు పోయేవారమని ఆమె అన్నారు. అది అర్థము లేని మాట. జనాభా ౩౫ ఏళ్లక్రితము ఎట్లా ఉందో అట్లాగ మనం ఉండాలనడం పొరపాటు. ఇపుడు దారిద్ర్య రేఖ పెరుగుతోంది. నిరుద్యోగులు పెరుగుతున్నారు. విద్యా విధానంలో మార్పులు జరగలేదని ఎక్కువ పాఠశాలలు కళాశాలలు

లేవని నేను అనడంలేదు. కాని నిరక్షరాస్యత సంగతి చూసుకుంటే మన దేశంలో 100కు 30 మంది దాకా వ్రాయడం చేతకాదు. అది 7 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లల సంగతి. పోతే ఎంతైనా ఆ శాతం 40 శాతం కన్నా పెరగదు. నూటికి 60 మందికి యింతవరకు చదువను, వ్రాయను చాతగాని పరిస్థితి దేశంలో వుండగా మేము బ్రహ్మాండంగా కళాశాలలు ఏర్పాటు చెస్తున్నాము అంటే లాభం లేదు. వీటి ఫలితాలు ఏమిటో చూడవలసి వుంది. దీనికి మార్గం లేదా? 35 ఏళ్ళు అయింది. ఇంకా పదిహేనేళ్లకయినా బాగు పడతారా? అసలు బాగుపడే మార్గంలోనే పోతున్నామా? అనేది చూస్తే రోజు రోజుకూ దేశం ఆధ్వాన్నస్థితిలోకి వెడుతున్నది. చాలా బాధతో మనమందరం ఆలోచించవలసిన విషయమిది. ఏమిటి మనగతి, మన ప్రజల గతేమిటి? స్వాతంత్ర్యం ఇందుకేనా మనం సాధించింది? 35 ఏళ్ల అధికారంలో వున్న కాంగ్రెసు పార్టీని నేను అడుగుతున్నాను మీ ప్రతిపక్షం వారు ఏమి చేశారు అని అంటే, అది వేరే విషయం ; వరుసగా అధికారంలో 35 ఏళ్ల వున్న పార్టీ, కాంగ్రెసు పార్టీ వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి ; దేశం ముందు సమాధానం చెప్పుకోవాలి. ఈ రోజున మంత్రివర్గ స్థాయి నుంచి, రాజకీయ స్థాయి నుంచి క్రింది ఉద్యోగులస్థాయి వరకు లంచం లేనిదే ఏ పనీ జరగదు, కమిషన్స్ రాజ్యం. స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది రోజుల తరువాత రాజాజీగారు ఇది లైసెన్సులు, పర్మిట్ల రాజ్యం అన్నారు, ఈ రోజున 35 ఏళ్ల తరువాత చూస్తే అత్యున్నతమైన మంత్రివర్గ స్థాయి నుంచి క్రింది స్థాయి వరకూ లంచాలతో, కమిషన్లతో, అవినీతితో పరిపాలన సాగుతున్నదా. లేదా? అనేది ఒక పర్యాయం ఆత్మ విమర్శ చేసుకోండి. అందులో నిజాయితీపరులు లేరని నేను అనను. కాని నిజాయితీ పరులు ఎక్కువమంది వుండి, అక్కడక్కడ అవినీతి పరులు వుంటే వానికి వ్యతిరేకంగా మీరు అందరూ కలిసి పని చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారా ; లేక, క్రింది నుండి పై వరకూ ముఖ్యంగా రాజకీయ స్థాయిలో యీ లంచగొండితనం, అవినీతి ఎక్కువై యీ దేశాన్ని అధ్వాన్నం చేస్తున్నారు అనే విధంగా ప్రజలు అనుకుంటున్నారా? ప్రజలు ఏవిధంగా అనుకుంటున్నారు? ప్రజాభిప్రాయం ఎమిటో కనుక్కోండి, మేము ప్రజలకు అడ్డం పెట్టుకుని చెప్పవలసిన అవసరం లేదు. మమ్మల్ని అడుగుతారు రుజువు చెయ్యగలవా? అని. రుజువు చెయ్యమంటే దొంగతనం చేసే వాడు వట్టుబడేట్లు చేస్తాడా? లంచాలు తీసుకునేవారు, యంత్రాంగాన్నంతా కుళ్లుకంపు కొట్టేట్లు చేసే వారు దొరికేటట్లు, బాహాటంగా చేస్తారా? బహుశా, ఆ రోజు కూడా రావొచ్చు. ఐతే, ఇంతవరకూ ఇంకా రాలేదు. కాబట్టి. ప్రతి విషయాన్ని రుజువు చెయ్యాలి, అని అంటే అందులో అర్థం లేదు.

అందుకే, మా పార్టీ తరపున, యీ అయిదేళ్లలో, మా తరపున ఏ ఒక్క మంత్రిపై లంచం తీసుకున్నాడు అని ప్రత్యక్ష ఆరోపణ చెయ్యలేదు. దాని అర్థం

మంత్రులందరూ సీతి వంతులు, నిజాయితీపరులు అని కాదు, కాని, మా వద్ద ఆధారం లేదు. ఎవరైతే లంచం ఇస్తున్నారో, ఎవరైతే పనులు చేయించుకుంటున్నారో, వారు మా వద్దకు వచ్చి గుసగుసలు చెబుతారు. ఒక్క రుజువు యివ్వరు, ఒక్క కాగితం యివ్వరు. అందుచేత, శాసన సభలో నువ్వు వలాగా వారి దగ్గర లంచం తీసుకున్నావు అని చెప్పడానికి, రుజువు చెయ్యలేనిదే మనం చెప్పడం మాంచిది కాదనే వుద్దేశంతో, మేము కాస్త మర్యాదగా చెప్పవలసి వస్తున్నది. ఇందాక మంత్రి మదన్ మోహన్‌గారికి కోపం వచ్చింది. ముఖ్య మంత్రిగారికి కూడా కోపం వచ్చింది. 'మాలో ఏవో తగాదాలు వున్నాయంటున్నారు, మా మంత్రి వర్గంలో తగాదాలు లేవు, పైగా మీ ప్రతి పక్షంలో లేవా, నాలుగు గంటలు చర్చ వుండాలా, రెండు గంటలు వుండాలా అని మీరు తగాదా పడడం లేదా?' అన్నారు. నేను అడిగేది అసలు ఈ మంత్రి వర్గం గురించి, లంచం తీసుకుంటున్నాపు అని యీ శాసనసభాపేదిక మీద ఎవరు ముందు చేసింది? చెన్నా రెడ్డిగారిపైన లక్షలు సంపాదించుకుంటున్నాడు, కోట్లు సంపాదించుకుంటున్నాడు, లంచాలు తీసుకుంటున్నాడు, అని పిటిషన్ పెట్టింది ఎవరు? అధికార పార్టీలో వున్నవారె, ప్రతి పక్షం వారు కాదు. ఎందుకు తీసివేశారు ఆయనను? ఇందిరాగాంధీ చెప్పినందువలన. ప్రజలచేత ఎన్నుకోబడిన, మెజారిటి వున్న మంత్రిని ఎందుకు తీసివేశారు? లంచాలు తీసుకున్నాడా? తీసుకుంటే చెప్పండి. లంచాలు తీసుకున్నాడు కాబట్టి తీసివేశాం అని చెప్పండి. చాతగాని వాడా? చాతగానివాడు కాబట్టి తీసివేశాం అని చెప్పండి. అవినీతి పరుడా? అవినీతి పరుడు కాబట్టి తీసివేశామని చెప్పండి. ఏమీ చెప్పకుండా, అమ్మగారి దయవల్ల, దేవత దయవల్ల వున్నంత కాలం పుండడం, లేకపోతే పోవడం, ఇది ఏ దేశానికైనా, ఏ ప్రజలకైనా గౌరవ ప్రదమా? మనం ప్రజలచేత ఎన్నుకోబడినవారం. దేనికి? అమ్మకు నమస్కారాలు చెయ్యడానికా? ఇందిరాగాంధిగారిపై భక్తి వుంచవద్దని నేను అనను. ఇందిరాగాంధీపై మీకు నమ్మకం వుంచే వుండనివ్వండి, కాని, ఆత్మగౌరవాన్ని చంపుకుని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నాశనం చేస్తుంటే, ప్రజలు మనల్ని ఎన్నుకున్నారు. మాకు ఇది కావాలి, మాకు ఇది చెయ్యాలి' మేమందరం కలిసి ఎన్నుకున్నాం చెన్నా రెడ్డిని, ఎందుకు తొలగిస్తున్నారు? ఆ అడగవలసిన అవసరం లేదా? చెన్నా రెడ్డిగారి గురించి నాకు కొన్ని బేదాభిప్రాయాలు వుండవచ్చు.

కాని, ఆయనను తొలగిస్తున్నప్పుడు, ఎందుకు తొలగిస్తున్నాపు? అవినీతి పరుడని తొలగిస్తున్నావా? చాతగానివాడని తొలగిస్తున్నావా? అని అడగడానికి అధికార పార్టీ సాహసించకపోతే, ఇంక మన రాష్ట్రం ఎక్కడికి పోతున్నట్లు? నేను చెన్నా రెడ్డిగారిని సమర్థించడం లేదు, ఆయన పోయాడు, అంజయ్యగారిని తీసుకు వచ్చారు, సరే, ఆయన క్రింద నుండి పైకి వచ్చిన వారు, ఏదో చేస్తారు అనుకోనే

లోపల మళ్లా ఆయనను అవమానం చేసి ఎయిర్ పోర్టులో అవమానం చేసి తీసి వేస్తారా? ఇది సరియైన పద్ధతేనా? మనం తెలుగు ప్రజలచేత ఎన్నుకోబడి వచ్చిన శాసనసభ్యులమా, లేక పూరా పేరా, మర్యాదా లేని,బిచ్చ మెత్తుకుంటూ పడిగాపులు గాస్తున్న పనికిరాని పశువులమా? ఒక కుక్కను కాలితో తంతే అది మొరుగుతుంది. మనం అంతకంటే కూడా పనికిమాలిన వాళ్లమా? అంజయ్యగారిని ఎందుకు తీసి వేశారు? చాతగాని వాడనా? చెప్పండి. అవినీతి పరుడనా? చెప్పండి. ఎందుకు తీసివేశారో చెప్పండి. సరే, మళ్లా భవనంగాకిని పెట్టారు. మీ పార్టీలో ఎవరిని పెట్టుకుంటారో పెట్టుకోవచ్చు, కాని, రోజూ పత్రికలలో ఏమి వస్తున్నాయి? దెబ్బలాటలు లేవు అంటారు. ఐతే, రోజూ ఇక్కడ నుండి విమానాల్లో, రైళ్లలో పోవడం ఎందుకు? ప్రతి రోజూ పత్రికలలో భవనం గారు ఇవాళ పోతారు, రేపు పోతారు; జనార్థనరెడ్డిగారు రేపు వస్తారు, ఎల్లుండి వస్తారు., లేకపోతే, విజయభాస్కరరెడ్డి గారు రేపు వస్తారు, ఎల్లుండి వస్తారు.... ఇదంతా ఎందుకు? యీ కాకమ్మ కథలన్నీ ఎందుకు? తెలుగు దేశంలో అయిదేళ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులకు ఇటువంటి గతి పడితే ముఖ్యమంత్రిని నిర్ణయించేది ఇక్కడున్న, 260 మంది వున్న కాంగ్రెసు పార్టీ కాదు; మీరు కాదు నిర్ణయించేది. ప్రతిపక్షాన్ని వదిలెయ్యండి, ప్రజలను వదిలెయ్యండి, ఆఖరికి ఇక్కడ మీ పార్టీ కూడా కాకుండా, ఢిల్లీలో పోతే దారో, ధరో, లేక ఇంకెవరో.... అరు కోట్ల తెలుగు ప్రజల భవిష్యత్తు నిర్ణయించేది ఎవరు? ఇది ఆత్మగౌరవం వున్న ఎవరైనా సహించదగినదేనా? కాంగ్రెసు వాదులైనప్పటికి, ఎవరైనప్పటికి, ఇది సహించదగినదేనా? కారణమేమిటి? మనలో నీతి నిజాయితీ వుంటే, ఇటువంటిది జరుగుతూ వుంటే, యీ పదవి కొరకు నేను ఆశపడను, యీ అధికారం కొరకు నేను ఆశపడను, యీ డబ్బు కొరకు నేను ఆశపడను అని నిలబడి, దెబ్బలాడి, నా రాయలసీమ ప్రజలకు, నా తెలంగాణా ప్రజలకు నీళ్లు కావాలి, చదువు కావాలి అని దెబ్బలాడకుండా ఇట్లా జరుగుతూ వుంటే, మాలో దెబ్బలాటలు లేవు, అవినీతి లేదు అని అనడం వలన ఏమిటి ప్రయోజనం? ఈ మధ్య నేను మా పార్టీ మీటింగు తరపున పది రోజులు ఢిల్లీలో వుండడం జరిగింది.

ఎవరినైనా విమర్శించే అవకాశం ప్రతివారికి ఉంటుంది. భాగారెడ్డి లంచ గొండి, సిమెంటులో కుంభకోణం చేశాడు, అతన్ని తొడదియ్యాలని ప్రతిపక్షం నుంచి, ఆటువైపు నుంచి కొంతమంది అడగడం జరిగింది. భాగారెడ్డి తరపున వకాలత్ పుచ్చుకోవాలని నాకు లేదు. భాగారెడ్డిగారే కాదు, ఇందిరాగాంధీ తరపున కూడా వకాలత్ పుచ్చుకోవలసిన అవసరం లేదు. అలాగే, నా తరపున ఎవరూ వకాలత్ పుచ్చుకోవలసిన అవసరం లేదు. నేను అనేది ఒకటే ఒక మంత్రి పై ఆరోపణ వస్తే ప్రతిపక్షాలకు మొదటిసారి ఆ పైల్సు చూపించిన సత్సాంప్రదాయం భవనంగారికి ఏ రాజకీయ ఉద్దేశం, ఏ ఆలోచన వున్నప్పటికి ఇది పార్ల

మెంటులో ఎప్పుడూ జరగలేదు;జరిగింది. ప్రజాతంత్రంలో అలా చేయ్యడం న్యాయం, జరిగింది. వెళ్లాం, వెళ్లి ఫైల్సు చూశాం. ఫైల్సుపై మా అభిప్రాయాలేవో మేం చెప్పాం. ఆ ఫైల్సు చూస్తున్నప్పుడు మా కమిషన్ యొక్క పని బాగారెడ్డి యొక్క పుట్టుపూర్వోత్తరాలు తీసుకుని, ఆయన అంతకుముందు ఏమేమి చేశాడు, లేక ఆయన మనుషులు ఏమేమి చేశారు, ఆయన ఉద్యోగులు ఏమేమి దొంగ పనులు చేశారు అని చెప్పడం మా పని కాదు. మా పని ఏమిటంటే ఆ ప్రత్యేకమైన ఫైలు, సిమెంటుకు సంబంధించిన ఫైలు, డిశంబరులో వచ్చిన దానికి సంబంధించి ఆయనకు అందులో ఎంతవరకు బాధ్యత వుంది? అన్నది ఆ ఫైలునుబట్టి చూస్తాముగాని, మనసులో ఏవో కొన్ని అభిప్రాయాలు పెట్టుకుని పని చెయ్యం.

మేము ఫైల్సు చూచిన తరువాత శాసనసభలో చెప్పలేదు ఇందులో బాగస్వాములు ఎవరనే దాని గురించి. బాగారెడ్డికి ఇందులో భాగం ఉంది అనుకుంటున్నారు. ఆర్థిక మంత్రి ప్రభాకరరెడ్డికి ఏమి సంబంధం దీంతో? అక్కడకు ఎందుకు వెళ్లింది ఫైలు? ముఖ్యమంత్రి వద్దకు ఎందుకు పోయింది ఫైలు? బిల్డర్సు ఆమోయకులుకారు, చదువురాని బడుద్దాయిలు కారు. సిమెంటు కావాలంటే ఎవరికి అప్లికేషను పెట్టుకోవాలి? పరిశ్రమలమంత్రికి పెట్టుకుంటారా? ముఖ్యమంత్రికి పెట్టుకుంటారా? అయన పరిశ్రమల మంత్రికి పంపారట. ఆర్థికమంత్రికి ఎందుకు పంపారు? ఇందుకు సంబంధించి స్వయంగా కలెక్టరుకు ఎందుకు ఇచ్చారు? ఇది సరైన పద్ధతేనా? కలెక్టరు దీంపై ఇవ్వాలనివ్రాసి ఇండస్ట్రియల్ కమిషనరుకు ఇస్తే-టౌన్ వారికేకాదు, ఇంకా ఇవ్వాలని వ్రాసిన పెద్ద మనిషి - రెండు నిముషాలు లిస్టు చూసాము. ఒకే మనిషి 8 పేర్లతో ఒకే ఎడ్రసు ఇచ్చారు. ఇదేనా కలెక్టరు 'చేయవలసిన పని'? మాకు క్లియర్‌గా కనబడింది ఏమిటంటే - డిసెంబరు 11 నుంచి సిమెంటు కంట్రోలరు, మద్రాసు నుంచి తీసుకునే వరకు - అంతా నాలుగు రోజులలో కుంభకోణం జరిగితే, దాంకి చూచాను అని బాగారెడ్డి సంతకం పడింది. సంతకం పెట్టించేందుకు ఫైలు తెచ్చిన పెద్ద మనిషి వనికిమాలిన స్టేటుమెంటు చేసి చదివాడు. ప్రతి మంత్రికి నేను పొచ్చరిక చేసేది ఏమిటంటే - భాగస్వామ్యం ఉండి అటువంటి ఉద్యోగులను దగ్గర పెట్టుకుంటే నేను చేయగలిగింది లేదు - ఏ ఉద్యోగి అయినా మీ క్రింద ఉన్నప్పుడు నిజాయతీగా పని చేస్తున్నాడో లేదో చూడవలసిన వని మీకు ఉంది. వనికిమాలిన లంచగొండి ఉద్యోగిని పెట్టుకుని నాకు తెలియదు, గోతిలో ముంచాడంటే భాధం లేదు. మా రిపోర్టు బాగారెడ్డి స్వయంగా లేకపోయినా, దానిని చూచాను అని వ్రాయడం తప్పు. అర్థంలేని వివరణ శాసన సభ ముందు ఇవ్వడం తప్పు. దానినిబట్టి ప్రజలు ఆయనకు భాగం ఉంది అనుకోడానికి అస్కారం ఉంది. ఎంతవరకు ఉందనేది ముఖ్యమంత్రిగారు చేయాలి - ఇది మేము అన్నది. ఎసీబి అర్థరు వరి

శీలించాలా లేదా అని చెప్పినప్పుడు రుజువు చేయడం కష్టం, ఇది మానివేయాలని వ్రాస్తే ఫీఫ్ సెక్రటరీ దీన్ పై ప్రొసీడు కావాలా, మానివేయాలా అనేది రికమెండ్ చేయకుండా ఆంజయ్యగారు ఇక రెండు గంటలకు వెళ్లిపోతాడు అనగా ఆయన ముందు పెడతాడా? ఇది న్యాయమేనా? బాగారెడ్డిగారి భాగం ఎంత అనేది కాంగ్రెసు వారు తేల్చుకుంటారు. ఈ విషయం బైటకు ఎట్లా వచ్చింది? ఆంజయ్యగారు పత్రిక లకు ఇస్తే వచ్చింది - పత్రికలకు ఎట్లా వచ్చింది? ఆ రోజున ఈ లెటరు పైలులో లేదు. ఆ పెద్ద మనిషి వేరే పైలు ఉన్నదని ఆ రోజున ఎందుకు చెప్పలేదు? బాగారెడ్డి దీని వెనుక ఉన్నాడు, మరొక పైలు ఉంది, ఆ పైలులో ఆగస్టు నెలలో రికమెండ్ అయినది, దానిని దృష్టిలో పెట్టుకుని డిసెంబరులో ఇచ్చామని నాగేశ్వరరావు చెప్పవచ్చును కదా. అప్పుడు నోరు మూసుకుని కూర్చుని ఈరోజు బైట పెడితే, ట్రిబ్యునల్ ముందు ఏమి సంబంధం, బాగారెడ్డికి సంబంధం అంటే ఏమన్న మాట? ఉద్యోగుల వారు చెప్పినట్లు రాజ్యం ఏలాలా, లేక ప్రజలు చెప్పినట్లు ఉండాలా? మంత్రులు ఉద్యోగులను అదుపులో పెట్టలేకపోవడానికి కారణం ఏమిటంటే - మంత్రులు ఒకరి మీద ఒకరు అవినీతి ఆరోపణలు బహిరంగంగా శాసన సభలో చేసుకుని ఎవరి గ్రూపును వారు చూసుకుంటుంటే అధికారులు లక్ష్యం చేయరు. కాంగ్రెసులో ఎంత కుళ్లు ఉందనేది ఒక యాస్పెక్టు. దానిని ఆధారంగా చేసుకుని నిజాయతీ అయిన ఆఫీసరు బ్రతకడం కష్టం అవుతున్నది. ఎవరో పనికి మాలిన వాడు ముందుకు వస్తాడు. మనం ఎక్కడకు పోతున్నామో ఆలోచించండి. ప్రతిపక్షంలో 30 మందిమే ఉండవచ్చు. మమ్మల్ని లక్ష్యం చేయకపోవచ్చు 30 మంది కూడా నిలవకపోవచ్చు. అధికారంలో ఉన్న పార్టీ దేశాన్ని ఎక్కడకు తీసుకుపోతున్నదని నేను అడిగేది. దీని ఫలితం ఏమిటి? ఇంతకు ముందు శాసన సభలో ఆనేక పర్యాయాలు చెప్పారు. ఇంజనీర్సుకు సంబంధించి బిల్డింగ్సుకు సంబంధించి హౌసింగ్ కోఆపరేటివ్స్‌కు సంబంధించి విద్యా విధానానికి సంబంధించి అనేక కమిషన్లు వేసారు ఏ కమిషను అయినా నిర్దోషి అని చెప్పారా? విచారిస్తా మని పోతున్నారు. పరిపాలన ఈ రకంగా జరిగితే ప్రజలు ఏమి అనుకుంటారు? మీకు మెజార్టీ ఉండవచ్చు. ఇంకా 30 సంవత్సరాలు పరిపాలించవచ్చు. దేశాన్ని ఎక్కడకు తీసుకుపోతున్నారు? పర్యవసానం ఏమిటి? మన గ్రామాలలో పట్టణా లలో శాంతి భద్రతలు అనేవి ఉన్నాయా? లేనేలేవు. యాంటి - సోషల్ ఎలి మెంట్సు, అరాచక శక్తులు ప్రజలలో అసంతృప్తిని ఉపయోగించుకుని అడ్డం వస్తే ఖూనీలు చేయడం, దారి దోపిడీలు చేయడం జరుగుతోంది. మార్కాపురం ప్రాంతంలో ఆరు రోజులు వరుసగా బస్సులను ఆపి దోచుకున్నారంటే ఏమిటి పరిస్థితి? మంత్రి వర్గానికి బాధ్యత లేదా? ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. ఈ శాసన సభ విషయానికి వస్తాను. మంత్రులు ఏమి చేసారనే కాదు. ప్రజలు ఏమి అను కుంటున్నారు? మీకు తెలుసునా? లెజిస్లేటివ్ కౌన్సిలు ఎన్నికలు వచ్చి నప్పుడు-ఈ

ఆఖరి రోజున మా ఆవేదన చెప్పాలి - మీలో భేదాలుఁడవచ్చు - 154 మంది కాంగ్రెసు శాసన సభ్యులకు లెజిస్లేటివ్ కౌన్సిలు ఎన్నికలో వారు చెప్పిన కాండిడేటుకు ఓటు ఇస్తారో ఇవ్వరో అని గారంటీ చేసుకోడానికి డబ్బులు ఇచ్చారు. ప్రతిపక్షాల ఓట్లు కొనడానికి ఒక కోటీశ్వరుడు 56 మందికి ఇచ్చాడు. 26 వచ్చాయి అనుకోండి. శాసన సభ్యులను ఈ విధంగా అందరూ కొనుక్కునే స్థితికి వచ్చిన తరువాత ప్రజలలో మనకు ఏమైనా గౌరవం ఉంటుందా, ఇందుకు బాధ్యత ప్రభుత్వానిది లేదా, ఇన్ని రూపాయిలు ఆని తీసుకుంటేనేనా లంచం, అధికారాన్ని కావలసినవి అన్నీ మరొక మార్గం ద్వారా పెంచుకుంటే లంచం కాదా, శాసన సభకు గౌరవం ఎక్కడ ఉంది?

మాకేమీ డబ్బు లేదు, ఒప్పుకుంటాను. ప్రజలచేత ఎన్నుకోబడిన వారం. కనీస సౌకర్యాలు తీసుకుంటూ ప్రజలకు సేవ చేయవలసిన వారం. 12 గంటలు చేస్తామా, 16 గంటలు చేస్తామా అనేది వేరు విషయం. నా కైతే మూడు వేలు వరకు గిట్టుబాటు అవుతుంది. మీరు ఇచ్చిన ఇల్లు, ట్రావెలింగ్ ఎలవన్స్ మందులు మొత్తం అన్నీ కలుపుకుంటే మూడు వేలు అవుతుంది. ముసలి వాణ్ణి కనుక పోనీ, నాలుగు వేలు కావచ్చు. ఆఫీసర్లలో ఎందరికి మనం నాలుగు వేలు ఇస్తున్నాము, ఐపీఎస్, ఐపిఎస్ ఉద్యోగులున్నారంటే రెస్పాన్సిబిలిటి తీసుకుని రాత్రింబవళ్లు వని చేయాలి. శాసన సభ్యులకు ఇచ్చే విధంగా వేతనాలు, సౌకర్యాలు వారికి ఇస్తున్నామా లేదు. శాసన సభ్యులకు ఇవ్వవద్దని కాదు. ఇచ్చిన తరువాత నేను ప్రజలచేత ఎన్నుకోబడిన వాణ్ణి అనే ధ్యానతో ఉంటే, 24 గంటలు ఆ భావం ఉంటే, ఎంత ఇస్తారనేది కాదు. నేను, నా కుటుంబం, నా బంధువులు మేడలు కట్టుకోడానికి, ఆస్తులు సంపాదించుకోడానికి పదవిని ఉపయోగించుకుంటున్నానా అనేది చూడాలి. ఈ శాసన సభ మొదట్లో నన్ను డ్రైనేజి బోర్డు చైర్మన్‌గా ప్రతిపక్షం నుంచి వేసినప్పుడు ఆ సాంప్రదాయమే తరువాత వస్తుందని అనుకున్నాను.

ఒక్క దమ్మిడీ కూడ టి.ఎ. క్రింద తీసుకొనలేదు. ఎం.ఎల్.ఎగా తీసుకొనే 5-30 P.M.
టి.ఎ.చాలు అనుకొన్నాను. ఆఫీస్ ఆఫ్ ది ప్రాఫిట్ కాదని అప్పుడు 47 కార్పొరేషన్స్‌ని ఎగ్జమ్ప్ట్ చేశాము. అది ఈనాడు 105కి పెరిగింది. ఇది ఏమి న్యాయమని అడుగుతున్నాను ఎం.ఎల్.ఎలను గౌరవించే వద్దతా లేక ఎం.ఎల్.ఎలను కరప్ట్ చేసే వద్దతా, ఎం.ఎల్.ఎ అయిన వారిని కమిటీలలో పెట్టండి 24 గంటలు వనిచేసే ప్రజలకు సేవ చేయవలసి వుంటుంది. కాని అదనముగా రునుము యివ్వవలసిన అవసరం లేదు. కాంగ్రెసులో వున్న దెబ్బలాటలు అనండి, మరొకటి అనండి 62 మందికి మంత్రి పదవులు, 105 కార్పొరేషన్స్‌కి చైర్మన్ పదవి యిస్తే ఎం.ఎల్.ఏ అంటే ప్రజలు ఏమి అనుకొంటారు, వారి లాభాలకోసము ప్రాకులాడుతారు అని ప్రజలు ఎం.ఎల్.ఏలను ఎంత నీచముగా చూస్తారో ఆలోచించండి.

ప్రజలు ఏమి అనుకొంటె ఏమిఁ మా దగ్గర డబ్బు వుంది, పలుకుబడి వుంది, మంది మార్బలము వుంది, ఓట్లు కొంటాము అంటే ఎంతకాలము కొంటారుఁ ఆనలు దేశాన్ని ఎక్క-డకు తీసుకుపోతున్నారుఁ బలము వుంటే గెలవవచ్చు. స్వాతంత్ర్య పోరాటములో కాంగ్రెస్ పార్టీ ప్రధానపాత్ర వహించినది కాబట్టి చాల కాలము అధికారములోకి రావచ్చు గ్రామాలలోను, పట్టణాలలోను డబ్బు వున్నవారు వారి వెనుక వున్నారు కాబట్టి వారు రావచ్చు. దేశాన్ని ఎక్క-డకు తీసుకుపోతున్నారనేది ఆలోచించాలి. జైళ్లకు వెళ్లినవారు ఈనాడు మంత్రి పదవులలో వుండవచ్చు. కాని స్వాతంత్ర్య పోరాటములో కులతత్వం వుందాఁ మతతత్వం వుందాఁ 35 ఏళ్ల స్వాతంత్ర్యము తరువాత మన దేశములో కులతత్వాలు పెరిగినవా లేదా ఆలోచించండి. మనము వెనక్కు- పోతున్నామా లేక ముందుకు పోతున్నామూ ప్రజాతంత్రాన్ని రక్షిస్తున్నామా లేదా అనేది చూడాలి. పంచాయతీ రాజ్ అంటారు. ప్రజల చేత ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులు వుండాలి అంటారు. కాని జిల్లా పరిషత్తులలో కాని, సమితులలో కాని, మునిసిపాలిటీలలో కాని అధికారము ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల చేతులలో వుందాఁ లేక అధికారుల చేతులలో వుందాఁ ఎవరిది పెత్తనము.

(మిష్టర్ డెప్యూటీని స్పీకర్ ఇన్ ది ఛైర్)

ఎన్నిసార్లు చెప్పినప్పటికి ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు నిర్ణయము చేయాలనే ఆదేశాలు యింతవరకు రాలేదు. ప్రజాప్రతినిధికి, అధికారికి పేచీ వస్తే పైన వున్న ప్రజాప్రతినిధులు మంత్రివర్గానికి తెలియచేయాలి. 15 రోజులలో నిర్ణయం రాకపోతే ప్రజాప్రతినిధులు చెప్పినది జరగాలి. ఆ రకముగా చేస్తున్నారా వారికి అనుకూలమైన ఆఫీసర్లను ఎక్స్ ఆఫీషియో మెంబర్స్‌గా వేసే పద్ధతి పెడితే ప్రజాస్వరంత్రాన్ని గౌరవిస్తున్నారని అనుకోవాలా ఈ రోజు దినపేటు చూడండి. మన దేశము ఎక్క-డకు పోతున్నదో చూడండి. ప్రజల దగ్గరకు అందరము పెడతాము. వారు తేలుస్తారు అనుకోండి. 365 రోజులలో 60 రోజులా అసెంబ్లీ సమావేశము. 60 రోజులలో ఏ ప్రశ్న వేసినా సమాధానము చెప్పరు.

ఏ సూచన చేసినా అమలు జరవరు. 60 రోజులలో 8 కోట్ల ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెస్తే వారిచ్చే సమాధానాలు ఏమిటిఁ ఏదైనా డిమాండ్‌మీద ఒక గంటలో మాట్లాడాలి అంటే ఎట్లా సాధ్యమవుతుందిఁ 2 నెలలకొకసారైనా సమావేశము పెట్టి 15 రోజులకు తగ్గకుండా నెలరోజులవరకు మీటింగ్ పెట్టండి. క్వశ్చన్ అవర్, కాల్ అటెన్షన్ పెట్టండి. 329 క్రింద అర్జంటు విషయాలు పార్టీలకు అవ్వగించండి. లేకపోతే ప్రతివారు వారి విషయం ముఖ్యము అనుకొని వస్తారు. అసెంబ్లీ సెక్రటేరియట్ ఇన్ని 324 నోటీసులు పెట్టకూడదు. స్పీకరుగారు ఇన్‌స్ట్రూడ్

చేయకపోతే స్పీకర్‌గారిని అంటారు. ఏ బిల్లును తీసుకువచ్చినా కన్సల్టేటివ్ కమిటీలో చర్చించాలి. ఈ 5 సంవత్సరాల కాలములో ఇరిగేషన్ కన్సల్టేటివ్ కమిటీ ఒక్కసారి కూడ మీట్ కాలేదు. ప్రజాసమస్యలను చర్చించటానికి శాసనసభ తప్ప ఇంకొక వేదిక ఏమి వుంటుంది? మా కోపమంతా-ఆణచుకొని ఇక్కడ కక్కుతాము తప్ప ఇంక ఏమీ లేదు. ప్రభుత్వ దృష్టికి తీసుకురావద్దా అని ప్రజలు మమ్మల్ను అడుగుతారు. ప్రజల కష్టసుఖాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చి చేస్తారా లేదా అని అడుగుతాము. మేము యిచ్చే సలహాలను వారు పాటించనప్పుడు చేస్తారా లేదా అని పట్టువడతాము. శాసనసభలో చెబుతాము. మేము చెప్పిన తప్పులను దిద్దుకొనేదానికి ప్రభుత్వం సిద్ధముగా లేనపుడు ఇక లాభము లేదని ఎన్నికలలో ప్రజలద్వారా ప్రయత్నం చేస్తాము. ప్రజలు లేకుండా మేమెంత గట్టిగా కేకలు వేసినా ప్రయోజనము వుండదు. కేకలు వేస్తే గొంతు పోయేవరకు వేస్తారు, వేసుకోండి అనే ధోరణిలో వున్నారు. ప్రజలు వెనక వుండాలి. ప్రజల కష్టసుఖాలు చెప్పుకొనేదానికి వీలు వుండాలి. మేము చెప్పే సమస్యలను పరిష్కరించడానికి సిద్ధముగా వుండాలి. మనము అవలంబించే పద్ధతులను చూస్తే శాసన సభ అంటే అసహ్యం పుట్టిస్తున్నాము. రచ్చబండ క్రింద తయారైనది. ఎక్కువ కాలము లేకపోతే బాగుంటుంది అనేదానికి దాఖలా తీస్తుంది.

అంబటి యీ బిహారుండులో ఏమేమి చేశారనెదిరాను. మౌలికంగా నేను కాంగ్రెస్‌వాదీ వారిని కోరేది, అయ్యా, మీలో మీకు ఎన్నో తగాదాలు వున్నవి. అర్థం అయింది. ఆవినీతిని హుర్తిగా తొలగిస్తారనే నమ్మకం లేకపోయినా కొంత ఆశపులో పెట్టండి. శాసన సభ్యులుగా ఎన్నుకోబడిన ప్రతినిధుల, ఆస్థాయిలో పంచాయతీ నుండి యిక్కడి వరకు గౌరవం ఏమి అయిందీ కరవ్ట్ వుద్యోగస్తులను దగ్గరకు రానీయకుండా. ఈరోజు నేను నిర్మొగమాటంగా చెప్పాలి, చాలా మంది మాట్లాడితే జ్యూడిషియల్ ఎంక్వయిరీ అంటారు, మీరు చెప్పిన మాట మాకు నమ్మకం లేదు, మేము చెప్పేమాట జ్యూడిషియల్ ఎంక్వయిరీ. నేను, బ్రహ్మాండంగా న్యాయాధీశులు ఆకాశం నుండి వూడిపడిన మనుష్యులు అని అనుకోవడం లేదు, మా పార్టీ అనుకోవడంలేదు. వారు తప్పు చేస్తారు. వారు వనికిమాలిన నిర్ణయాలు కూడ యిస్తారు. వారిని కూడ మనం విమర్శించడానికి హక్కు వుండాలి, త్రోసిపారవేయడానికి హక్కు వుండాలి. జడ్జి ఏమి దేవుడు కాదు. ఉదాహరణకు తీసుకోండి, ట్రిబ్యునల్ అయితే కావచ్చు, ప్రతిపక్షంలో వున్నవారందరిది కూడ తప్పు కావచ్చు, కాదనను. ఈ సిమెంటు కుంభకోణములో మిగతావారికి ఎంత భాగం వుందో నాగేశ్వరరావుకు అంత భాగం వుందని మేము అన్నాం. కాని అతనిది ఏమి తప్పు లేదని, అతని స్థానములో తిరిగి పెట్టమని ట్రిబ్యునల్ చెప్పింది అంటే ఆ ట్రిబ్యునల్ నిర్ణయం శిరసావహించుమంటే, మా కంఠాన్ని తీసి అక్కడ పెట్టినా కూడ

ఆ జడ్జిమెంటు పనికిమాలిన జడ్జిమెంటు అనేది నా అభిప్రాయం. అందుచేత నీతి నిజాయితీ ఏమిటో చూడాలి తప్ప జడ్జి చెప్పాడు, మంత్రి చెప్పాడు, ప్రతిపక్షాలు చెప్పాయి అనేది కాదు. ప్రతిపక్షం వుంది ఎక్కడ తప్పు వుంటే అక్కడ చూపించడానికి. మేము తప్పు చేస్తే మీరు ఎత్తి చూపించండి. నిర్ణయించవలసింది ప్రజలు. అంతేగాని ట్రిబ్యునల్‌ను అడ్డం చేసుకొని తప్పు చేసిన వుద్యోగస్తులందరిని రీయిన్‌స్టేటు చేసే పద్ధతి మొదలు పెడితే ఏదో టెక్నికల్ కారణాలతో, ఎట్లాగ రాజకీయంగా ఎన్నుకోబడినటువంటి మీరు పరిపాలన చేసే హక్కు వుండి, పరిపాలన చేసేవ్యక్తు నీతినిజాయితీ లేకపోతే ఒకరి మీద ఒకరు ఆరోపణ చేసుకుంటూ మీరు నాశనం చేసుకుంటున్నారు - మేము చెప్పేది కాదు - మీ మంత్రిపర్గములో ఒకరిమీద ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడం, ఒకరి గుట్టు ఒకరు బయటపెడుతున్నప్పుడు నిజనిజాలు తెల్సేది మేము ఎక్కడ? అందుచేత నేను పత్రికా విలేఖరులకు, పత్రికలకు యీ సందర్భంలో చెప్పాలి. మా పార్టీకి మాకు పత్రికలు అంటే చాలా గౌరవం వుంది. ప్రజాభిప్రాయాన్ని సమీకరించే దాంట్లో వాటికి పాత్ర వుంది, ప్రజలను ఎడ్యుకేట్ చేసి నూతన సమాజాన్ని తయారు చేయడంలో వాటి పాత్ర వుంది. స్వాతంత్ర్య పోరాటము నుండి యిప్పటివరకు కూడ అనేక విధాల అన్యాయాలను బట్టబయలు చేయడం అనేది మన దేశానికి కావలసి వుంది. అదే రీతిగా శాసనసభ చర్చలను బయటకు పంపించేటప్పుడు మంత్రులు గాని ప్రతిపక్ష సభ్యులుగాని తప్పు చేస్తే విమర్శించి చెప్పడానికి పుంది. పూర్తి అధికారం వుంది. పూటుగా కూడ విమర్శించవచ్చు. కాని నేను వారిని అడిగేది, శాసనసభలో జరిగినటువంటి ముఖ్యమైనటువంటి విషయాలు అన్ని-దేనికి ఎంత ప్రాముఖ్యం వుంటుందో అయా పత్రికల వారికి వుంటుంది.

ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తారు, అయితే పొరపాటు మార్గాన చూపిస్తారా అనేది, వారికి సంపూర్ణమైనటువంటి హక్కు వుంది. వాటు ఏ రకంగా చేస్తున్నా రనుకునేదానికి మాకు హక్కు పుంది. పత్రికలకు బేసే విజ్ఞప్తి ఏమంటే, దేశములో ప్రజాతంత్రాన్ని రక్షించడములో మీకు భాగం వుంది అందుచేత శాసనసభ చర్చలను రిపోర్టు చేసేవ్యక్తు కేవలం ఒక అందోళన కోసం, పబ్లిసిటి కోసం, పీపుల్‌ను ఎట్రాక్టు చేస్తుందనుకునే రకంగా వెళ్ళకండి, ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి మాడాలి. ఇక్కడ ఎవరు తప్పు చేసినా, ప్రతిపక్షాలు తప్పు చేసినా గవర్నమెంటు తప్పు చేసినా మీరు వ్రాయండి, విమర్శించండి. అంతేగాని, వాకౌట్సుకు యిచ్చిన ప్రాముఖ్యత మా వుపన్యాసాలకు యివ్వడం లేదు. అల్లరి చేసినదానికి, అల్లరి కాకపోతే మేము వారు కుస్తి వడితే వాటి గురించి వత్రికల్లో వచ్చేంత, చర్చలు రావు. స్నీకరుతో గాని మంత్రితో గాని యుద్ధం చేస్తే మరింత ఎక్కువగా వస్తుంది, ఇదేనా చేయవలసిన పద్ధతి అని అడుగుతున్నాను. మా పార్టీ పొరపాటు గాని

మంత్రివర్గం పొరపాటుగాని వుంటే వ్రాయండి, మాకు అభ్యంతరంలేదు. మేము కూడ జాగ్రత్తగా వుంటాము ప్రజలు ఏమి అనుకుంటారోనని. కాని మేము అంతా ఎప్పుడు దెబ్బలాట మనుష్యులము కాదుగదా, ఎప్పుడూ అల్లరి చేసే మనుష్యులం కాదుగదా ప్రతిపక్షం అనేక విషయాల్లో ప్రభుత్వాన్ని బట్టబయలు చేస్తుంది, అనేక కనస్ట్రక్టివ్ సజెషన్సు యిస్తున్నది. వాటిని హైలైట్ చేసి ప్రజాభిప్రాయాన్ని మౌల్డ్ చేయాలి. ఆఖరుకు చెప్పేది, శాసనసభ వేదిక సర్వం కాదు, మంత్రివర్గం సర్వం కాదు, ప్రజలు సర్వం. పీపుల్ ఆర్ యిమ్మార్టల్. ప్రజలు అమరులు. ఎవరు తప్పు చేసినా అంతిమ నిర్ణయం యివ్వవలసింది ప్రజలు, దానికి కాలం వడితే పట్ట వచ్చు, అందుచేత మేము చాలా ఓపిగ్గా వని చేస్తున్నాము. ప్రజల్లో చైతన్యం తెచ్చి సంఘటితం చేసి యీ కుళ్లు సమాజాన్ని త్రోసిపారవేసి నిజమైనటువంటి ప్రజాతంత్ర సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తాము. మీరు కూడ ఆలోచించండి. మీరు స్వాతంత్ర్యం కొరకు పోరాడినారు, మీరు కూడ ఆ కృషి చేయాలని కోరుతూ యీ బడ్జెటులో యింతకంటే ఎక్కువగా పోవలసిన అవసరం లేదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు : అధ్యక్షా, ఉన్నటువంటి సమయములో ఇండస్ట్రీస్‌కు పరిమితమై చెప్పాలనుకుంటున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్నో వనరులున్నప్పటికీ వాటిని వినియోగించుకొని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు విషయంలో దేశవటాన్ని చూసినప్పుడు యిప్పుడున్నటువంటి యింబాలెన్స్‌ను తగ్గించడానికి, తగినటువంటి యిన్సెంటివ్స్ కేంద్రము ఎంతవరకు యిస్తున్నదనేది చెప్పదలచుకున్నాను. నిజానికి ఆంధ్ర రాష్ట్రం ఎంతో వెనుకబడి వుందని, వ్యవసాయ రాష్ట్రంగా మిగిలిపోయిందని ఇతర రాష్ట్రాలకు ముడి సరుకులు ఎగుమతి చేసే స్థితిలో ఎల్లకాలం వుండిపోవడం న్యాయం కాదని, ఎంత కాలంనుండి చెప్పినప్పటికి యింబాలన్సెస్ తగ్గడం లేదు. నిజమే, ఒక స్టీలు ప్లాంటు వచ్చినమాట, అది కూడ ప్రజల ఆందోళనవల్ల వచ్చింది, దాని గురించి తరువాత చెబుతాను. ఒక యిండస్ట్రియల్ క్లయిమేట్ ఏర్పాటుచేసి ఆంధ్ర దేశాన్ని వ్యవసాయ రాష్ట్రంగా వుంచడమేగాకుండా పారిశ్రామిక సంపదను అభివృద్ధి చేయడానికి యింబాలెన్సెస్‌ను తొలగించడానికి సెంటరు చెసిందేమిటి అనేది చూడాలి. విశాఖపట్నం చుట్టుప్రక్కల 50, 60 కిలో మీటర్లవరకు ఏ పరిశ్రమ పెట్టినా యిండస్ట్రీస్‌కు కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చరు, యిన్సెంటివ్స్ యివ్వడానికి వీలు లేదని ఆర్డరు వేస్తే అది దేనికి దారి తీస్తుంది ? అలాగే కాకినాడ చుట్టు ప్రక్కల కొన్ని కిలో మీటర్లపాటు మీరు ఎక్కడ పరిశ్రమలు పెట్టుకున్నా మీకు రావలసిన సబ్సిడీ, కన్సెషన్సు యివ్వమంటే నిజంగా ఆంధ్ర దేశాన్ని అభివృద్ధి చేయాలనే వుద్దేశముతో సెంటరు వుందా అనే అనుమానం సహజంగా కలుగుతుంది. కనుక నిర్ద్వందంగా రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని పారిశ్రామి

కంగా అభివృద్ధి చేయడానికి తీవ్రమైన పట్టుదలతో కృషి చేయవలసిన అవసరం వుంది. ప్రజలు కృషి చేయాలి, వారితోపాటు ప్రభుత్వం నిలబడాలి. ఆంధ్ర రాష్ట్రములో ప్రధానమైనటువంటి పరిశ్రమ, మూడు వేల కోట్లతో రాబోతున్న స్టీలు ప్లాంటు గురించి ఒక మాట చెప్పాలి. ఈ నోటులో స్టీలు ప్లాంటు గురించి కొంతవరకు చెప్పారు. అందులో ప్రధానంగా వుందేమంటే, దానికి కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చరు ప్రొవైడ్ చేస్తున్నాము, చేయబోతున్నాము, దాని కావలసిన ఫండ్సు గురించి ప్రయత్నం చేస్తున్నామని, ఏ రకంగాను డిలే కాదని, ఒక విధంగా హామీ యిస్తూ వచ్చారు, కాని ఆ ప్రాంతంనుంచి వచ్చిన మేము ఒక మాట చెప్పవలసి వుంది. ఒక వైపు నుండి చాలా తొందరగా షెడ్యూల్ ప్రకారం ఆక్కడ పున్నటువంటి ఉక్కు ఫ్యాక్టరీకి సంబంధించినంతవరకు ప్రాజక్టు సైటులో వర్కు బాగా జరుగుతున్నది. అనుకున్న ప్రకారం 1986 జనవరి, షిబ్రవరినాటికి మొదటి స్టేజ్ కమీషను కావలసి వుంది, ఆ నాటికి కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చరు గురించి ఏమి చేస్తున్నామో ఆలోచించండి. ఏలేరు ప్రాజక్టు కడుతున్నాము. యీ లోపల కావలసిన నీరు రైవాడ ప్రాజక్టు నుండి లింకు కెనాల్ తయారు చేశాము, తీసుకోవచ్చు, నీటికి లోటు లేదని ఇంజనీర్లు చెబుతున్నారు, చీఫ్ సెక్రటరీ రెవ్యూ చేస్తున్నారని వ్రాశారు. ఆచరణలో మాత్రం స్టీలు ప్లాంటుకు కావలసిన నీరు సప్లయి చేయడం విషయములో అటు రైవాడ నుండి లింక్ కెనాల్ ద్వారా గాని ఇటు ఏలేరు కాలవగాని అనుకున్న ప్రైములో పూర్తిచేసే అవకాశం లేదనే అనుమానం కలుగుతున్నది. ఎందుకంటే తగినటువంటి ఫండ్సు లేక వీవో కొద్ది యూనిట్సు పెట్టి పనిచేయడం జరుగుతుంది. మొదటి రెండు సంవత్సరాలు ఏ పని లేకుండా వేస్టు చేశారు. తరువాత యిప్పుడు ప్రారంభించారు, మేమంతా కాంపెన్సేషను యిచ్చినా యివ్వకపోయినా భూములకు ఎడ్వాన్స్ పొసెషను యిచ్చి కాలవ త్రవ్వమని చెబితే మొదలు పెట్టారు. కాని ముఖ్యమైన స్ట్రక్చర్సు వున్నవి. పెద్ద టన్నెలు కట్టవలసి వుంది, దానికి యివ్వటికి డిజైను పూర్తి కాలేదు. అలాగే శారదా, వరహా, తాండవ, సర్వలకు కావలసిన స్ట్రక్చర్సు కట్టవలసి వుంది. ఇవి అన్ని చెయ్యాలంటే కావలసిన ఫండ్సు తెచ్చుకోవాలి. ఎవ్వటికవ్వడు చెబుతున్నారు, ప్లానింగు కమీషను నుండి ఎంతో కొంత వస్తుంది, మరొక చోటునుండి వస్తుంది, తెచ్చి పూర్తి చేస్తామనే మాట తప్ప ఆచరణలో ఫండ్సు తీసుకురావడం అనేది యింతవరకు జరుగలేదు. ప్రతిబింబగళ్లు పనిచేసే పద్ధతిలో చేస్తే తప్ప 86 జనవరి నాటికి నీరు అందించలేరని హెచ్చరిక చేస్తున్నాను. రైల్వే లైన్సు విషయములో ప్రాజక్టు పూర్తి అయిన తరువాత డి బి కె లైను రెండవ లైను పెట్టకపోతే యివ్వటినుండి ప్రారంభం చేయకపోతే 86 లో వస్తు స్టేజి కమీషనులోకి వచ్చేనాటికి రెండవ లైను లేకపోతే కావలసిన ముడి సరుకు తెచ్చుకోడానికి సాధ్యం కాదు. ఇప్పటినుండే చేయాలి. జగ్గయ్యపేటనుండి లైమ్ స్టోను తీసుకురావడానికి లైను

వేస్తామని చెప్పారు, సంతోషం, ఎప్పుడు ప్రారంభం చేస్తారు, ఎప్పుడు పూర్తి చేస్తారు ? ఎంతవరకు అవుతుందో చెప్పలేము. ఇన్‌ఫ్రాస్ట్రక్చరు గురించి రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని అవసరమైన ఫండ్సు గురించి రాత్రింబగళ్లు పని చేస్తే తప్ప పూర్తి కాదని విషయం గ్రహించాలి. దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ప్రొవయిడ్ చేయడానికి చర్య తీసుకోకపోతే 86 నాటికి వారు ఫ్లాన్ వర్నస్ తయారు చెసిన తరువాత మనం నీరు ఇవ్వలేమంటే అంతర్జాతీయంగా మన ప్రతిష్ట ఏ విధంగా వుంటుందో ఒకసారి వూహించాలని కోరుతున్నాను. రెండవది, నాగార్జున ఫర్టిలైజర్సు గురించి. ఎంతో కాలంగా కొంత డబ్బు ఖర్చు పెట్టి, ఆఫీసర్సును వేసి కొంత స్థలం ఎక్వయిర్‌చేసి కొన్ని నిర్మాణాలు చేశాము. ఆంధ్ర దేశములో అవసరమైన డిమాండు వున్నటువంటి ఫర్టిలైజర్సుకు సంబంధించిన టెక్నాలోజి, టెక్నికల్ నోహౌ వున్నప్పటికి యింతవరకు నాగార్జున ఫర్టిలైజర్సు కార్యరూపం దాల్చకపోవడం విచారకరము. మొదట ఎపి ఐ డి సి, అనుకున్నారు, అది ఆయిపోయింది, తరువాత షావాలస్ అన్నాడు. పూర్తి ఆయింది, జువారి, అది పూర్తి అయిపోయింది, గల్ఫా రీస్ అన్నారు, ఎవరో ఒకరి దగ్గిఱకు వెళ్లి బ్రతిమిలాడుకునే పరిస్థితిలో వున్నాము ఎమిటీ యీ దుర్దశ ? ఐ డి బి ఎ నో ఎవరినో ఒకరిని తీసుకొని దానికి కావలసిన ప్లైనాన్సింగ్ చేసి టెక్నాలోజి వున్నప్పుడు ఎరువుల ఫ్యాక్టరీని పెట్టుకోడానికి చేత గాదా అని అడుగుతున్నాను. ప్లై

Why should you give it to private sector పోని చేయలేము, సోషలిస్టు కంట్రీ బల్గేరియా మనకు వున్నటువంటి ప్రోటోకల్‌లో బల్గేరియన్ గవర్నమెంటు ఒక ఫర్టిలైజరు ప్లాంటును మీ దేశములో ఎక్కడ కావాలంటే అక్కడ యివ్వడానికి సిద్ధంగా వున్నామని వ్రాసుకున్న తరువాత కాకినాడలో వున్న ప్రజలందరు మీరు డబ్బు లేనప్పుడు మీరు బల్గేరియన్ గవర్నమెంటును ఎందుకు ఎప్రోచ్ కారు, వారు టెక్నాలోజిని యివ్వడానికి సిద్ధంగా వున్నారు, ఎందుకు ఎప్రోచ్ కావడం లేదని ఆశ్చర్యపోతున్నారు. మంగళగిరి క్లైర్ల ఫ్యాక్టరీ గురించి దాదాపు 10 ఏండ్ల నుండి చరిత్ర వింటున్నాము. ఎంతో ముఖ్యమైనటువంటిది. ఎంతో కాలం నుండి చెప్పుకుంటున్నప్పటికి, ఎంతో డిమాండు వున్నప్పటికీ విజయవాడ చుట్టు ప్రక్కల 60 కిలో మీటర్లలో కొన్ని వేల క్లైర్లు అవసరం వున్న పరిస్థితులలో ఆ ఫ్యాక్టరీ పెట్టడానికి ఆలోచన చేస్తూనే వున్నాము. ఫీజిబుల్ రిపోర్టు వచ్చింది, సైటు వుంది, ఐ.డి బి.ఎ వారు డబ్బు ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారో తెలియడం లేదు. మొత్తంపైన అది మాత్రం రాలేదు. ఇప్పుడు దానికి బదులు మంగళగిరిలో స్పిన్నింగు మిల్లు ఎందుకు పెట్టకూడదని ఆలోచన చేస్తున్నారంటే మొదటికి వచ్చింది, భూమి గుండ్రంగా వుందన్నట్లు ఈ విధంగా చేస్తే ఆంధ్ర దేశములో కావలసిన పారిశ్రామికాభివృద్ధి ఏ విధంగా అవుతుంది? వ్యవసాయ రాష్ట్రమును ముందుకు తీసుకుపోవడం ఎట్లా సాధ్యం అవుతుందని అడుగుతున్నాను.

ఇక ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషను గురించి ఒక మాట చెప్పాలి. ఫిల్మ్ ఫెస్టివల్స్ ఫిల్మ్ ఎవార్డ్సు, షూటింగు పర్మిషను, సబ్సిడీస్, యివి అన్ని కూడ న్యాయంగా ఎవరు చూడాలి. దాని కొరకు ఏర్పాటు అయిన ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషను న్యాయంగా చూస్తుందని మేము అనుకున్నాము. కాని ఆచరణలో ఏమైందిఃఇన్ఫర్మేషను డిపార్టుమెంటువారు జేబులో పెట్టుకొని వారి షెల్ఫ్స్ నుండి బయటకు రాకుండా, వారే చూడడం జరుగుతున్నది. చాలా విచిత్రమైనటువంటి పరిస్థితి. ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇన్ఫర్మేషను డిపార్టుమెంటు యిన్ఫర్మేషను గురించి చూడాలి. ఫిల్మ్ డెవలప్‌మెంటు కొరకు వేరే కార్పొరేషను పెట్టినప్పుడు దానికి ఎందుకు యివ్వడం లేదు. నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషను లెవలులో దానికి యిచ్చినప్పుడు, యీ రాష్ట్రంలో ఏ కారణంవల్ల యివ్వలేదని అడుగుతున్నాను. వాట్ What is the necessity for the information department not to do it. ఫిల్మ్ డెవలప్‌మెంటుకు సంబంధించి ఎన్నో వింటున్నాము, పత్రికలలో వస్తున్నది. రెండున్నర కోట్ల రూపాయలు అన్‌స్పెంట్ బేలెన్స్ వుండిపోయింది. ఏ కారణంవల్ల వుండిపోయింది చెప్పాలని కోరుతున్నాను. రాష్ట్రములో ఏదైనా చేయదలచుకుంటే సీరియస్‌గా చేయండి, లేకపోతే ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు ఏదీ యివ్వమని చెప్పండి, అని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

श्री शिवलाल : मान्यय अध्यक्ष महोदया सदन में जो प्रस्ताव उद्योग के सम्बन्ध में रखा गया है मै उसका समर्थन करता हुं इन्डस्ट्री-यल उद्योग का रियासत की नेशनल एकानमी बढाने में सब से बडा स्थान होता है। उसके उत्पादन के लिए और उसकी प्रगती के लिए गवर्नमेंट का चाहिए कि जियादा से जियादा सहूलत दे और उसको एन्करेज करे। लेकिन देखा जाता है कि प्रोसिजर या ऑफिस के रूल्स और रेगूलेशन के कारण इन्डस्ट्रीज को डेवलप करने में सेट बयाक हो जाता है। और इस प्रोसिजर और रूल्स कि वजह से जो लोग इन्डस्ट्रीज लगाना चाहते है फिरते फिरते उनके चप्पल घस जाते है और वह लोग बेजार होकर इन्डस्ट्रीज लगाने का खियाल ही छोड देते है। और यही वजह है कि आन्ध्रप्रदेश में काफी हेवी इन्डस्ट्रीज कि स्थापना नहीं होसकी। इसके ओर बहूत से कारण हो सकते है। हलानके हम यहाँ बहूत सि सविधाए मसलन जमी कि सहूलत दे सकते हैं। ओल्ड सिटी में काफी जमीन हम दे सकते हैं। यहाँ पर दूसरे इस्टेट कि तरह लेबर का प्राबलम नहीं है इस लिए मै बागा रेड्डी साहब से कहुंगा कि वह आन्ध्रप्रदेश में बडे पैमाने पर हेवी इन्डस्ट्रीज काएम करे जिस तरह कि बेंगलूर या कलकत्ता में बडे बडे इन्डस्ट्रीज काएम कि गई है। जैसा कि मैं कह रहा था यहाँ पर प्रोसिजर कि वजह से इन्डस्ट्रीज को एन्क-रेज मेंट हीं मिल रहा है। रेजिस्ट्रेशन का जहाँ तक सवाल है वह एक एसे प्रोसिजों में फसा हुआ है कि किसी आदमी के लिए जो हेवी इन्डस्ट्री लगाना चाहता है उसको सरटिफिकेट नहीं मिल सकता। एसे सरटिफि-केटस चालूका लेवल पर या डिस्ट्रीक्ट लेवल पर दिलाजाना चाहिए ताकि वहाँ के मूखामी इन्स्पेक्ट्स आफ फेक्ट्रीज जलद ही इस प्रोसिजों कि तकमिल करसके। इस बारे में मेरा सूझाव यह है कि इस प्रोसिजर का कट शाट करने के लिए मखामी सरपंच या डिस्ट्रीक्ट इन्डस्ट्रीज के जनरल मेनेजरस का यह पावरस दिए जाए। इस से जलद रेजिस्ट्रेशन हो सकेगा और स्मॉल स्केल इन्डस्ट्रीज को बढावा मिलेगा। इस के साथ

साथ यह भी देखा गया है कि फैनानिशियल कार्पोरेशनल का इन्डस्ट्रीज को लेनदेन में बडी दुश्वारीयों का सामना करना पडता है। सब से पेहले इन्डस्ट्रीज डिपार्टमेंट को फारम्यालिटिज का तकामल करना पडता है फिर मुन्सिपालीटीज कि फारमालिटिज कि तकमील करनी पडती है। जब मिशिन्स वगैरा सवाल आता है तो या लोन देने का सवाल आता है तो कई कोईरिज होते है कई दिख्खते पेश आती है लोन देने के लिए काफी वक्त लगता है। अगर खूद फैनानशियल कारपो रेशनस को खूद ही एगजामिनेशन करने और कारवाई को कम्प्लीट करने का मोखा दिया जाए तो काफी वक्त बच सकता है। अब में सबसिडीज के बारे मै यह कहुंगा कि इन्डस्ट्रीज को एन्करेज करने के लिए सबसिडीज दि जाती है उसका सिस्टम यह है कि सैन्ट्रल गवर्नमेंट से १५ प्रति शद और इस्टेट से १० प्रतीशत सबसिडी दि जाती है। यह सबसिडी इस एरिया को दिजाती है जो फथाकवर्ड डिक्लेर किया गया हो। इस में सब से बडा सेट बयाकह है कि जिस इन्डस्ट्री को जियादा सबसिडी मिलती है लोग उसी की तरफ जाते है। जिस इन्डस्ट्री को इस्टेट कि जानिब से १० प्रतीशत सबसिडी मिलती है कोई भी इस कि तरफ ध्यान नही देता। इस मे मेरा सूझाव यह है कि जिस तरह सेन्ट्रल गवर्नमेंट १५ प्रतीशत सबसिडी देति है उसी तरह इस्टेट गवर्नमेंट कि जानीब से भी १५ प्रतीशत सबसिडी दिजानी चाहिए। जिस एरीया को बयाकवर्ड डीक्लेर किया जाता है वहां इस को इन्ट्रडक्स किया जाए तो में समझता हूं कि अच्छा होगा। एक बात और यह है कि इन्ड-स्ट्रोज चलाने के लिए हैद्राबाद में बहुत सी एसी एरीया है जो अभी तक डिक्लेर नहीं किया गया आप अच्छी तरह जानते है कि एक ओल्ड सिटी डेवलपमेंट अथारिटी की स्थापना कि गई है। उसका एरिया फथाकवर्ड है यहाँ पर अगर इन्डस्ट्रीज कायम कि जाए तो बहुत से प्राबलमस हल होसकते है। बहुत सी इन्डस्ट्रीज इस वक्त ओल्ड सिटी मे है जैसे कि चन्दूलाल बारा दरी में है शिवरामपल्ली में है काटेदन मे है। यहाँ

भी सबसिडी सिसटम लागू किया जा सकता है और हेवी इम्पलीमेंटस भी यहाँ आ सकते हैं। दूसरी बात यह है कि हम इन्डस्ट्रीज को एन्करेज तो करते हैं लेकिन उन के जो प्राडक्टस होते है उनको हमारे डिपार्टमेंटस नहीं खरीदते। साधरण के तोर पर मैं यह कहुंगा कि यहाँ ए. पी. इ. कारपोरेशन है जो एलिक्ट्रीक मिट्स बनाती है लेकिन इस को दो साल से कोर्ट आर्डर नहीं मिला। एक जी ओ जारी किया गया था कि यहाँ के प्रोडक्टस इस्टेट में ही यूटिलाईज किया जाए लेकिन एसा नहीं हो रहा है। इस में एक सजेशन यह देना चाहता हुं कि हम उस जी. ओ. के तालूख से एक स्ट्रिक्ड आरडर पास करें कि आन्ध्रप्रदेश के प्राडक्टस कि यहाँ पर ही खपत हो यहाँ कि कारपोरेशनस को यह आरडर देना चाहिए कि यहाँ का माल ही खरीदा जाए। अलबत्ता माल अच्छा बनाने के लिए क्वालिटी कन्ट्रोल कायम किया जाए तो अच्छा होगा।

जहाँ तक कि जनरल सेलस टेक्स का तालूख है मैं यह कहुंगा कि दूसरे इस्टेट में इस्टेट के प्राडक्टस पर जनरल सेल टेक्स का एगजम्पशन हैं लेकिन यहाँ सेलस टेक्स के साथ साथ एक्साईज डयुटी भी देना पडता है। इसकी वझ से में समझता हुं कि हमारे टेन्डरस का रेट सब से जियादा रहता है। इस वझ से मैं यह कहुंगा कि इस्टेट के प्राडक्टस पर जनरल टेक्स को हद तक एगजम्पशन देना चाहिए और एक्साईज डियुटी भी इता ही रखना चाहिए कि हमारे रेडस मार्केट का मुखाबला करसके।

जहाँ तक हेडीक्राफटस का तालूख है यहाँ पर २५ ता ३० हजार आरठीजनस है। यहाँ निरमल आर्टस पेम्बरती कून्डापल्ली और एटीकोप्पाका के हैडिक्राफटस बडे अच्छे होते हैं। लेकिन यहाँ के आर-टिस्ट का एकनामिक कंडिशन खराब होनी कि वजसे हमारे क्लचर हमारी हस्तकला में सेट बयाक हो रहा है उनकी हालत को दुरस्त करने के लिए इस्किमस बनाने चाहिए। दूसरे इस्टेट मे यानी तामस

नाडु महाराष्ट्र वगैरा में हेन्डीक्राफ्टस पर सेलस टेक्स का माफ कर दिया गया है। अगर आन्ध्रप्रदेश में भी यह एगजम्पशन दिया जाए तो आरटीजानस को फायदा होगा जिसतरह एस. टी. एस. सी को इस्कालरशीप वगैरा कि सहूलते दि गई हैं उसी तरह आरटीजानस को भी सहूलते मिलना चाहिए इसके अलावा उनके प्राडक्टस कि खपत के लिए यहाँ एक प्रमिनन्ट एगजीबिशन कायम करना जाहिए। उनके लिए हाउज कम वर्कशापस बनाना चाहिए। उसके अलावा फैनानशियल मदद भी करनी चाहिए। अभी से जमीनात हासिल करना चाहिए ताकि वहाँ इन्डस्ट्रीज कायम कि जा सके।

आप ने मुझे बात करने का जो अवसर दिया उसके लिए मैं आपको धन्यवाद देता हुं।

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అధ్యక్షా, నేను జనరల్ ఎడ్మినిస్ట్రేషను మీద మాత్రము మాట్లాడతాను. ముఖ్యమంత్రిగారు మామూలుగా ఇవ్వుడు కూడా సభలో లేరు. ఇందాక పెద్దలు శ్రీసుందరయ్యగారు చెప్పినట్లు ఈ నాలుగు సంవత్సరాల అనుభవము దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు ఈ ప్రవేశపెట్టబడిన పద్దులు ఒకసారి చూస్తే, ఈ మధ్యకాలంలో జరిగిన చర్చల దృష్ట్యా ఒకసారి పరిశీలించి చూస్తే మనం ప్రజలయొక్క మనోభావాలని ప్రతిబింబించే విధంగా ప్రయత్నం చేయడం ఆ ప్రయత్నం సఫలం కావడం కోసం మనం ఆంచరము కలిసికట్టుగా ప్రయత్నము చేస్తున్నామా అని నాకు నిజంగా అనుమానం వస్తూ ఉన్నది. ఇది ఏదో ఒక వ్యక్తో ఒక మంత్రో సమర్థవంతంగా పని చేస్తే అయ్యే పని కాదు. ఇటు ప్రతిపక్షాలు అటు పాలక పక్షము సమగ్రవంతంగా తమ తమ కర్తవ్యాలు నిర్వర్తించవలసిన అవశ్యకత ఎంతో ఉంది. ప్రజలచేత ఎన్నుకోబడినవారు సాధ్యమైనంతవరకు ప్రజాధనమును తక్కువ ఖర్చు పెట్టి ఆదర్శప్రాయంగా ఉన్నప్పుడు మాత్రమే మిగతా ఉద్యోగస్తులకు వారు ఆదర్శప్రాయులు అవుతారు. లేకపోతే అది ఆదర్శం కానే కాదు. ఉద్యోగస్తులది తప్పు అంటున్నాము, వారిని సస్పెండు చేస్తున్నాము వారి మీద ఎంక్వయిరీలు వేస్తున్నాము కాని మంత్రుల దగ్గరికి వచ్చేసరికి మనం ఏ విధమైన చర్యకు ఏవిధమైన విచారణకు సిద్ధము కావడంలేదు. ఇది మన యొక్క ప్రవర్తన. దీనిని బయట ప్రజలు ఏ విధంగా అనుకుంటారో అధికారంలో ఉన్న వ్యక్తులు మంత్రులు తెలునుకోవాలి.

శ్రీ బి. నిరంజనరావు : లోకాయుక్త బిల్లు దీనికోసమేగా వచ్చేది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అవును కనబడింది. ఈ మధ్య బెంగుళూరు పోయినప్పుడు చూశాను. అంజయ్యగారి టైమునుంచి వస్తూనే ఉంది. సరే. నిజంగా ఈ రోజు మన లెజిస్లేచరు ఎఫెక్టివ్‌గా పని చేయాలి అంటే మన లెజిస్లేచరు ఒక ఇండిపెండెంటు బాడీగా ఈ ప్రభుత్వానికి సంబంధం లేకుండా ఎగ్జిక్యూటివ్‌కు సంబంధం లేకుండా ప్రభుత్వం యొక్క దయా దాక్షిణ్యాలమీద పనిచేసేట్లు కాకుండా ఉండాలి. అట్లా ఉండే పరిస్థితులను ఈ ప్రభుత్వం కల్పించిందా దాదాపు ఒక సంవత్సరం నుంచి స్పీకరు పోస్టు ఖాళీగా ఉంది. డిప్యూటీ స్పీకరుతో నడుపుకుంటున్నాము. అంటే మీ ప్రభుత్వము మీ పార్టీ ఎంత దౌర్భాగ్య స్థితిలో ఉన్నదను కోవాలని అడుగుతున్నాను. మనం చూస్తూనే ఉన్నాము ప్రశ్న ఎడ్మిట్ చేస్తే జవాబు రాదు. ఒక వేళ రివ్వయి వస్తే ఆవేళ సవ్వయి ఉండదు. రివ్వయి చెప్పేందుకు కరెంటు ఉండదు. సమావేశము జరగదు. మనం చూస్తూనే ఉన్నాము, నేను మన ముఖ్యమంత్రిగారికి ఒక నాలుగు కానుకలు తెచ్చి ఉన్నాను. వారికి సమర్పించడం కోసం. నా ప్రసంగం పూర్తి అయ్యేలోపల అయినా వారిని ఒకసారి ఇక్కడకు

పిలిపించండి. ఇకపోతే ముఖ్యమంత్రి మారిన తరువాత ఈ ప్రభుత్వము కొత్త కొత్త నినాదాలు వాగ్దానాలు అలవాటు అయిపోయింది. ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి. కనీసం మీరు శాసనసభలో చేసిన వాగ్దానాలను అయినా మీరు పాటిస్తున్నారా? ఇకపోతే ఈ జి.ఎ.డి. విషయం. అయ్యా రెండవ తారీకున జి.ఎ.డి. మీద డిస్కషను వస్తుంది, నా డ్యూటీ నేను నిర్వర్తించడానికి నాకు కొన్ని వివరాలుకావాలి, మంత్రులు, ముఖ్యమంత్రి, చీఫ్ విప్‌లు పార్లమెంటరీ సెక్రటరీలు వీరందరూ డ్రా చేసిన టి.ఎ.లు డి.ఎ.లు ఎంత, ఖర్చు ఎంత అయింది నాకు ఇవ్వండి అని చీఫ్ సెక్రటరీగారిని అడిగితే ఆయన ఇప్పటివరకు ఇవ్వలేదు. మహంజ్ కరణ్ అనే డిప్యూటి సెక్రటరీ గారు ఒక ఉత్తరం వ్రాశారు. మీ జాబు చీఫ్ సెక్రటరీకి పంపుతున్నాను అని. ఒక వేళ ఇటువంటి వివరాలు ఇవ్వవద్దని జి.ఎ.డి.ని ఆదేశించిందేమో తెలియదు. ఈ శాసనసభ జరుగుతున్నప్పుడు వేల కొలది టి.ఎ.లు డ్రా చేసిన వారు ఉన్నారు. మీ గవర్నమెంటులో. అది మాకు ఇవ్వండి, ఆది ఇచ్చినప్పుడు మీ పరిస్థితి ఏమిటో మీకు అర్థమవుతుంది ఏ విధంగా ఈ ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నదో మీకు స్పష్టంగా తెలుస్తుంది అని మనవిచేస్తున్నాను. మొత్తం పైనుంచి క్రిందివరకు లంచగొండి తనం. పైన ఓవర్ హెడ్ టాంకు బాగుంటే క్రింద కుళాయిలు బాగుంటాయి. పైన బాగా లేకుండా క్రింద స్థాయిలో సక్రమంగా వరిపాలన జరగాలని ఎందుకు అనుకుంటున్నారో ఎందుకు మీరు ఆ విధంగా చర్య తీసుకోవడంలేదో నాకు అర్థము కావడం లేదు. మూడు టీజీల్ కమిటలు ఉన్నాయి, కార్పొరేషనులు ఉన్నాయి : పార్లమెంటరీ సెక్రటరీలు, విప్‌లు ఉన్నారు.

శ్రీ సి ఎస్.రెడ్డి : సభ జరుగుతున్నప్పుడు కొంత మంది బయటికి వెళ్లారు అన్నారు, పేర్లు చెప్పమనండి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : పార్లమెంటరీ సెక్రిటరీల టి.ఎ.ల గురించి, మంత్రుల టి.ఎ.ల గురించి అడిగినపుడల్లా, టేబిల్ మీద పెట్టిస్తామని అంటున్నారు

This is the reply given by one of the hon. members.

అసెంబ్లీ జరుగుతూ వుంటే విప్స్ ప్రజా కార్యక్రమాల మీద బయటకు వెళ్లుతున్నారు. పేర్లు కావాలంటే నాకు యింకనూ రాలేదు. రాగానే ఇస్తాను.

I am not going back on my charge. I am ready to prove it. Not now. But within a few days, I try to get the information and stand by the information. Then I am not making any personal accusations against X.Y.Z or any other person.

మినిమం రిక్వైర్‌మెంట్ కంటే ఎక్కువగా మీ ప్రభుత్వములో పార్లమెంటరీ సెక్రిటరీలు, చీఫ్ విప్ నుండి క్రింది వరకు వివరితంగా ఖర్చు చేస్తున్నారు. నేను

రుజువు చేస్తాను. చేయకపోతే, మీరు ఏ శిక్ష వేసినా అనుభవించే దానికి సిద్ధంగా వున్నాను. ఇంజినీరింగ్ కళాశాలలో సీట్లు దోచుకొంటున్నారు. ఇంటర్నేషనల్స్‌కు రెసిప్రోకల్ బేసిస్‌మీద, ఒకరొకరికి సీట్లు ఇచ్చుకునే అవకాశముంది. అయితే ఈ సీట్లు ఎవరికిచ్చారు? (1) మిస్టర్. హమీద్ కుమార్ సన్ ఆఫ్ క్రావమ్మీరుమార్ ఐ.ఏ.ఎస్ ; (2) మిస్టర్. నెదురుమల్లి రమాకుమార్ సన్ ఆఫ్ ఎస్. జనార్థనరెడ్డి, రెవిన్యూ మినిష్టరు, (3) మిస్టర్ సి. జె. శ్రీనివాస్ సన్ ఆఫ్ ఎ జగన్నాధరావు, డిప్యూటీ చీఫ్ మినిష్టరు, ఆంధ్రప్రదేశ్, వీరికిచ్చారు. 75 పర్సెంటు మినిమం మార్క్స్ వుండాలని వుంది. అది వీరికి లేదు.

Let the Government challenge my contention.

Mr. Deputy Speaker : I have to announce something' We are hour sitting upto 8 0' Clock. We are not having 'Question honr' tomorrow. Tomorrow we are taking discussion on drought in the morning.

Sri M. Venkaiah Naidu : My charge is simple. I want to ask the Chief Minister for straight question. Under what basis you have sent these people under reciprocal basis ? Under what basis you have given to the son of the Deputy Chief Minister ? Under what basis you have given to the son of the Revenue Minister ? Under what basis you have given to the son of the Revenue Secretary ? This is my charge. Let the Chief Minister reply to it.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) : ప్రభుత్వ చట్టము ప్రకారం, మినిమం క్వాలిఫికేషన్ మినిమం మార్క్స్ 50 పర్సెంటునో, 60 పర్సెంటునో వుండాలని చెప్పి, కొన్ని గైడ్‌లైన్స్ వున్నాయి. వాటి ప్రకారం పొతారుకాని, ప్రభుత్వము ఇష్టము వచ్చినట్లు చేసేదానికి వీలు లేదు. వెంకయ్యనాయుడు గారు 'లా' చదువుకొన్నారు. ఈ విధంగా క్రిటిసైజ్ చేస్తే అర్థమేమైనా వుందా సర్?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఏ ప్రభుత్వమతోనైనా ఒక చట్టమో, ఒక వద్దతో, ఒక మెరిటో, ఏదో ఒక సిస్టం వుంటుంది.

Because simply you are the Chief Minister and because you are in the Government you cannot distribute seats as you like. More particularly you are the Minister answerable to this House and you cannot distribute them among themselves. When a charge is made, let the Chief Minister refute my charge and say that they were denied or not given seats.

Mr. A. V. Ramana Reddy son of Bhaktavatsala Reddy :

Mr. T. Kishore Kumar son of Smt. T. Satyavati, M.L.A., and Parliamentary Secretary.

Mr. Y. Satyanarayana, A P.S.R T.C. Hyderabad. They were given seats

మిరు అదర్శవంతులుగా వుండవలసిన వ్యక్తులు. కొన్ని కాలేజీలలో మాత్రము మిరు మీ వాళ్లకు సీట్లు కేటాయించుకుంటె, మిగతా జనం 50 వేలు, 40 వేలు యిచ్చి సీట్లు కొనాలా? మిరు గవర్నమెంటులో వున్నారు కాబట్టి మంచి మంచి కాలేజీలలో మిరు సీట్లు మిస్‌యూజ్ చేస్తారా? ఇది సబబా? నాకు లా తెలుసు లా ప్రకారం, మెజారిటీ మాకు ఉంది కాబట్టి, ప్రభుత్వము ఏమి చేస్తే అది చట్టబద్ధము అవుతుందని అనుకుంటే

That is the first presentation to make to the Chief Minister. I can only pity him. The second presentation is Singareni

స్కాండల్ ఆఫ్టర్ స్కాండల్ వస్తున్నది. ల్యాండ్ గ్రాబింగ్, సిమెంట్ స్కాండల్, డ్రిల్‌బిట్ స్కాండల్, తరువాత ఫెయిల్ అయినవారిని పాస్ చేయడం, పాస్ అయినవారిని ఫయిల్ చేయడం జరుగుచున్నది. హైదరాబాదు జిల్లాలో 7వ తరగతికి కామన్ ఎగ్జామినేషన్ పెట్టారు. జి. విజయకుమార్ అనే కుర్రాడు 7వ క్లాస్ 1571 నెంబరు మిద జూలైలో పరీక్షకు హాజరయ్యారు. ఒక సబ్జెక్టులో హాజరు కానందున, ఫేయిల్ అయినట్లు డి.ఇ.ఓ. సర్టిఫికెట్ ఇన్యూ చేశారు. డి.ఇ.ఓ. డి. సుబ్బారావు అనుకుంటాను. అయితే అదే విద్యార్థి ఆ పరీక్షకే హాజరయినట్లు, సర్టిఫికెట్ ఇన్యూ చేశారు.

This is my second presentation to the Chief Minister.

మూడవ ప్రెజెంటేషన్ తీసుకొని వచ్చాను. అది ఇక్కడ కనబడలేదు. తరువాత సి.ఎం. గారికి పాసాన్ చేస్తాను. నా కాన్‌స్టిట్యూషన్సీకి చెందిన అహమ్మద్ అనే వ్యక్తి ఉదయగిరి తాలూకా, ఒరికుంటపాడులో వెటరినరీ కాంపౌండరుగా పని చేస్తున్నాడు. ఆయన భార్య టీచరుగా కనిగిరి పంచాయితీ సమితిలో పని నేస్తున్నది. ఆమె భర్త "మా భార్యా పిల్లలను ఒకచోట కలవండని" అనేక రెప్రజెంటేషన్స్ చేశారు. చివరకు మేము కూడా ఏమి చేయలేకపోతే, అతను సి.ఎం.గారి కంప్లయింట్ సెల్‌కు ఒక లెటరు వ్రాశారు. అందుకు అక్కడ నుండి వచ్చిన రిప్లయి చూడండి :

"Your letter dated .. complaint has been referred to the Director of Medical Services for further action."

How fine and beautiful the Cell is working ?

ఇది పత్రికలలో కూడా వచ్చింది. ఆ రిలిమెంట్ కాపీని కూడా సి ఎం.గారికి పంపిస్తాను. కాని ఆ క్లార్క్‌ను సస్పెండ్‌చేసి, అంతా బాగుందని అనుకోవద్దు. నాలుగున ప్రజెంటేషన్

Here is a bundle of promises made by our Chief Minister. I just want to pass it on to him for his perusal and for action, if any, of he continues in office for some more time.

నమ్మకాలు చదవమని అంటున్నారు. చాలా వుంది మ్యాటర్ తమరు, చిన్న విషయాల దగ్గర నుండి పెద్ద విషయాల వరకు, తమరి విధాన ప్రకటనలు, ఆ ప్రకటనలను ఏ విధంగా తప్పింది దయచేసి వీటిల్లోచూచి, తిరిగి ఆ బండిల్‌ను ఇవ్వాలని కోరుతున్నాను. ఇక సెక్రిటేరియట్‌లో చుస్తే, అక్కడకు వెళ్లే లెజిస్లేటర్స్‌కు అది మయసభ, అక్కడకు వెళ్లే పిటిషన్స్‌కు అది మయసభ. మయసభకు వెళ్ళిన పిటిషన్స్ తిరిగిరావు.ఎంత కన్‌ఫ్యూజన్‌గా వుందో సెక్రిటేరియట్‌లో చూడండి. ఒక నోటు క్లార్క్ పుటప్ చేయాలంటే 30 రోజులలో పెట్టాలి.

There are instances where your officers have kept the files for six months. There are instances where the files are kept up for years together without taking and decision.

క్లార్క్స్ తప్పుచేస్తే, వాళ్ళమీద చర్య తీసుకొంటాము. అది సెక్రిటేరియట్ పద్ధతి. మంత్రి తప్పుచెస్తే, సెక్రిటరీ తప్పుచేస్తే చర్య తీసుకొనే పరిస్థితి లేదు. సెక్రిటేరియట్‌లో వుండేసే విధానము ఇదేనా? మిరు వచ్చిన తరువాత మార్పులు తెస్తామని అన్నారు. ఏమి తెచ్చారు? అడ్మినిస్ట్రేటివ్ రీఫార్మ్స్ కమిటి చేసిన రెకమెండేషన్స్‌ని ఫుల్‌ఫిల్ చేశారా? కమిటీలిచ్చిన రిపోర్టు ఏమి అవుతున్నవి? చైర్మన్ శ్రీరాములుగారు ఏ బుల్ మ్యాన్ వారు చేసిన రికమెండేషన్స్ బుట్టదాకలు అవుతున్నవి. కార్పొరేషన్స్‌ని తగ్గించారా? లేదు. పార్లమెంటరీ సెక్రిటరీస్ చేస్తున్న పని ఏమి?

You convince yourself. You convince your conscience. What is the special duty and the work that is being done by the Parliamentary Secretaries? Are they getting files? Are they given any opportunity to go through the affairs of the Department? They were never taken into confidence. Still you are maintaining them.

నిరుద్యోగులను తగించలేదు. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి పేర్లు ఏండ్లతరబడి మురిగిపోతున్నాయి. విప్స్ వారుచేసే పని ఏమి?

Chief Whip is ready to quarrel with me everyday in the House. What is the special duty?

ఈరోజున గవర్నమెంటుకు ఉన్న బాధ్యత ఏమిటో మరచిపోతున్నారు. 6-30 P
ముఖ్యమంత్రిగారు యీ శాసనసభకు హాజరు విషయంలో ఆదర్శప్రాయంగా ఉండాలి. ముఖ్యమంత్రిగారు అంటే నాకు హయ్యస్టు రిగార్డు ఉంది. ఆయన సంస్కారం గల వ్యక్తి కాబట్టి ఆయనను నేను గౌరవిస్తున్నాను. కాని ముఖ్యమంత్రి

గారు యీ శాసనసభకు ఎక్కువ టైము కేటాయించి, ప్రతిపక్షాలవారితో సంప్రదించడానికి ఎక్కువ టైము కేటాయించలేకపోతున్నారు. ఆయన శాసనసభలో కనపడకుండా ఉండే పరిస్థితి ఉన్నది కాబట్టి నాకు చాలా బాధాకరంగా ఉంది

శ్రీ భవనం వెంకట్రామ్ : వెంకయ్య నాయుడుగారికి యీ మధ్య కంటి జబ్బు వచ్చింది అనుకుంటాను. నేను ఎన్నోసార్లు యీ శాసనసభలో కనపడుతున్నాను నేను ఎప్పుడు యీ శాసనసభలో ఉన్నదీ డైరీలో వ్రాసుకుంటాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : వారు శాసనసభలో కనపడవలసిన టైములో కనపడాలి. ఇపుడు ఎన్నో ప్రశ్నలు శాసనసభలో మంత్రులు రాకపోవడంవల్ల పోస్టుపోను అవుతున్నాయి. మంత్రులు టూర్సుకు వెళ్ళిన సందర్భంలో ఫలానా రోజున ఫలానా ఊరికి పోతున్నామని అని స్పీకరుగారికి తెలియజేస్తే కొంపలుమునిగి పోయేది ఏమీలేదు. మంత్రులు విగ్రహ ఆవిష్కరణకు కూడా వెళ్లవలసిన అవసరం ఎమిటి? అట్లా చేస్తే వారికి ఏమి గౌరవం ఉంటుంది? ఇటువంటి విషయాలలో ముఖ్యమంత్రిగారిని, మంత్రులను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. తరువాత సెక్రటేరియట్‌లో ఎపుడూ మంత్రులు వారితో సంప్రదించడానికి ఉండరు. కొంతమంది మంత్రులు బాగారెడ్డిగారు, అయ్యపురెడ్డిగారు లాంటివారు ఉంటున్నారు. కాని ఎంతోమంది మంత్రులు సెక్రటేరియట్‌లో దొరకరు. ఇంటిలో దొరకరు. వారు ఎక్కడ ఉన్నారో తెలియదు శాసన సభ జరుగుతున్నపుడు యిక్కడ ఉండాలి కదా? అట్లాగ ఉండరు. మొన్నటిరోజున రాంభూపాలరెడ్డిగారు. నిన్నటిరోజున శ్రీమతి సరోజినివుల్లారెడ్డిగారు యీ సభలో లేరు. సీనియర్ మంత్రులు అయినవారు యితర మంత్రులకు ఆదర్శప్రాయంగా ఉండాలి. కాని ముఖ్యమంత్రి గారే యీ విషయంలో ఫైల్ అయినారు. ఒక ఐ ఏ ఎస్ అధికారులను మంత్రులు మందలించలేకపోతున్నారు. సెక్రటేరియట్‌లో కులాల పేరిట వారు సమావేశములు జరుపుకుంటూ ఉంటే ఏమీ చేయలేకపోతున్నారు. అట్లా వారు సమావేశములు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరమా? ప్రజలకు ఆదర్శంగా ఉండవలసిన ఆఫీసర్లు కులాల ప్రాతిపదికమీద సంఘటితం అవుతూ ఉంటే ఆ దురదృష్ట కరమైన విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి, ప్రభాకరరావుగారి దృష్టికి రాలేదా? కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న ప్రయత్నాలవల్ల యివన్నీ జరుగుతున్నాయి. దానిలో ఒక భాగమే మొన్న సెక్రటేరియట్ ప్రెమిసెస్‌లో జరిగిన లారీ చార్జీ. కొంతమంది దెబ్బలు తిన్నారు కాబట్టి అట్లాగు చేసారు.

Some people want to seek through caste and other considerations. They want to exploit the situation.

Some lobby that so and so is good and so and so is honest.

ఇటువంటి పరిస్థితులలో యిక్కడ అందరూ కలిసికట్టుగా ఉటువంటి వాటికి కండెమ్న్ చేయాలి. తరువాత లాబీయింగ్ చాలా ఇంపార్టెంటుగా తీసుకుంటున్నారు.

There are I.A.S. officers about whom we feel proud. I don't want to reveal their names. I. don't want to hurt others.

ఇలా కాస్‌వాన్ చేసే పరిస్థితి మంచిది కాదు. తరువాత జిల్లాలలో కలెక్టర్లు ఒకే చోట కనీసం రెండుమూడు సంవత్సరాలు లేకపోతే సక్రమంగా పరిపాలన జరుగదు.

How many times the District Collector of Nellore was transferred ? In my 41/2 years legislature period I have seen five Collectors. Mr. Arjun Rao, the other day was posted to Visakhapatnam. If you want to trhnsfer a person think twice before you do so.

పైరిపీలు చేసిన వారిని ఒక చోట ఉంచి మంత్రులకు యిబ్బందులు కలుగ జేసిన వారిని ట్రాన్సఫర్ చేస్తూ ఉంచే అది మంచి సాంప్రదాయం కాదు. ముఖ్య మంత్రిగారు కరప్షన్ మీద పైట్ చేస్తామన్నారు. కాని ఆయన పైట్ చేయలేదు. ఎందుకంటే ముఖ్యమంత్రిగారి చేతులు కట్టివేయబడినాయి. ఆయన ఢిల్లీలో వారు ఎట్లా చెబితే అట్లాగ ఆడుతున్నారు. తరువాత ఆయన పేపర్లలో చేసిన వాగ్దానాల కిట్ట ఆయనవద్దనే ఉంచాను. ఆయన మచ్చలేని వేలెత్తి చూపలేని పరిపాలన చేస్తానని వాగ్దానం చేసారు. కాని ఒక మంత్రి తప్పు చేస్తే వారిని ఏమీ చేయలేక పోతున్నారు. ఒక మంత్రి తప్పు చెస్తే దాన్ని సరిఅయినది కాదా అవునా అనేది ప్రభుత్వంలోని వారే జడ్జిమెంటు యిచ్చుకొవడం మంచిదికాదు. లంచగొండిగా ఉన్న మంత్రులను తీసివేయడంపొయి వారికి సర్టిఫికేట్లు యిస్తున్నారు. ఆవి చూసి వారి కుటుంబసభ్యులకు చూపించి వారు తప్పట్లు కొడుతూ ఉంచే మంత్రులు సంతోషిస్తున్నారు.

You have failed miserably. When we made charges against C.N. Sastay, Managing Director of Singareni Collieries, what happened to him ? He was transferred to Medical and Health.

ఆ ఐ.ఏ.ఎస్. ఆఫీసరు తన్నితే బూరెల బుట్టలో పడినట్లు వేరొక మంచి డిపార్టుమెంటుకు పొయినారు.

From Medical and Health to Industiies. From Industries to Commissioner of Land Revenue. He is the boss of all the Collectors now. Such an important post is given to him. There are 61 charges made by some of the members of this House from both sides, I believe. Are they ruling the State or are we ruling the State ? Is it the administration of Mr. Venkatram or somebody else ? I cannot understand.

ఇట్లా ఎందుకు యిటువంటి దౌర్భాగ్యం ఆయన పరిస్థితులలో పడుతున్నామో అర్థం కావడంలేదు. ఇకపోతే ఎక్సయిజు కమిషనర్‌గా సూర్యనారాయణగారు సమర్థవంతంగా పనిచేస్తున్నపుడు ఆయనను ఎందుకు ట్రాన్స్‌ఫరు చేసారో కారణం నాకు తెలియడంలేదు. ఇపుడు కార్పొరేషన్స్‌లో ఎం.డి.లుగా వేస్తున్నపుడు అనుభవం ఉన్నవాణి రొటేషన్‌మీద వారు ఏ సబ్జక్టు డీల్ చేయగలుగుతారో చూసుకొని దానికి సంబంధించిన కార్పొరేషన్స్‌లో వేస్తే బాగుంటుంది. ఫారిన్ కంట్రిస్‌కు వెళ్లి ఏ సబ్జక్టు మీద స్పెషల్‌గా స్టడీచేసారో కూడా చూడకుండా ఎం.డి.ల అప్పాయింటుమెంటు కార్పొరేషన్స్‌లో జరుగుతోంది.

His visit to foreign country and the knowledge he acquired in the department is going waste, because he is not allowed to continue in any post for more than two years.

ఆవేమీ చూడకుండా ప్రభుత్వం ట్రెష్ అయిడియాస్ అని చెప్పిఇవ్వం వచ్చిన వారిని ఎం.డి.లుగా వేస్తున్నారు. తరువాత నేను భవనం వెంకట్రాంగారు ముఖ్య మంత్రి అయిన తరువాత అనేక ఉత్తరాలు వ్రాస్తే కేవలం ఆ ఉత్తరాలు అందినట్లు ఎక్‌నాలెడ్జిమెంట్సు వచ్చాయి కాని అందులోని విషయాలు మీద ఏమీ చర్య తీసుకోబడలేదు. వాటికి రివ్లయిలేదు. ముగ్గురు ముఖ్య మంత్రులకు ఉత్తరాలు వ్రాస్తే 4 1/2 సంవత్సరాలలో డాక్టర్ చెన్నారెడ్డిగారి వద్దనుండి గాని, అంజయ్య వద్దనుండిగాని కేవలం అందినట్లు సమాధానాలు ఇస్తే సరిపోతుందా ? మేము శాసన సభలో చేసిన విమర్శలు కేవలం రాజకీయ విమర్శలుగా తీసుకుంటున్నారు. దానివల్ల

You are giving scope to the officers to misuse their position.

ఏదో వెంకయ్యనాయుడుగారు ఒక ప్రశ్న అడిగారు కాబట్టి ఒక గవర్నమెంటు ఆఫీసరును నమ్మిస్తూ యాక్షన్ తీసుకుంటే ఎట్లాగు ? ఒక రోజు అదే పరిస్థితి మీకు కూడా రావచ్చును. ఒక రోజున గోవర్ధనరెడ్డిగారు నల్లగొండ జిల్లా ఎస్. పి. పై చేసిన ఆరోపణలు ఇక్కడ ప్రతీ ఒక్కరికీ తెలుసు. అందువల్ల ఒక ఇన్యూమీద మోటివ్సు అట్రిబ్యూట్ చేయడం అంత మంచిది కాదు. మాకు కష్టము వచ్చినపుడు సంతోషపడి, అదే పరిస్థితి మీకు కూడా వచ్చినపుడు విచారపడడం మంచిది కాదు. ఈ శాసన సభలో మేము చేసిన ఆరోపణలు తప్పు వుంటే అవి ఆర్థరహితంగా ఉంటే

You expose us, we are finished, the moment we are found fault

ఆ తరువాత మా పని అయిపోతుంది. తరువాత ఏ. పి. పి. ఎస్. సి ఎగ్జామినేషన్స్ కండక్టు చేయడంలో సుదన్ మోహన్‌గారు ఏదో చెప్పారు. నాకు ఆయనకు జైపాల్ రెడ్డిగారికి వచ్చినంత ఇంగ్లీషు రాకపోయినా ఇంగ్లీషును ఆర్థం చేసుకోగలను.

ఈ డాక్టర్ల సెలక్షన్ల విషయంలో సర్వీసు కమిషన్‌వారు ఏదో పై నుంచి దిగి వచ్చిన దేవతలుగా ప్రవర్తిస్తున్నారు. వారు ఆరు నెలలు, సంవత్సరాల పాటు డాక్టర్లను సెలెక్టు చేయకుండా ఉంటే గ్రామాలలో, కార్మికులు, కర్షకులు, బీదవారు యీ వైద్య సౌకర్యాలు లేక బాధపడుతున్నారు. గ్రామాలలో డాక్టరు లేక 6 నెలల నుంచి పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అధ్యక్షా, ఒక విషయం చెప్పి ముగిస్తాను. అరుగురు ముఖ్య మంత్రులు మారినా, మంత్రి వర్గాలు మారినా వారి పద్ధతులు మాత్రం మార లేదు, ఇంద్రవల్లి పైరింగ్ పై ఎంక్వయిరీ కమిషన్; తెలుగు మహా సభలు, ఏలూరులో పైరింగ్, ఎ.పి. కార్పయిడ్ పై కాంప్రెహెన్సివ్ రిపోర్టు యిస్తామన్నారు, పవిత్రన్‌పై ఎంక్వయిరీ, నాగేశ్వరరావుగారిపై ఎంక్వయిరీ, కౌంటర్ ఎందుకు దాఖలు చెయ్యలేదో ఆ విషయం గురించి. శ్రవణకుమార్ కమిషన్ రిపోర్టు గురించి, నెల్లూరు పి. డబ్ల్యు. డి. స్కాంసల్ గురించి. ఏలేశ్వరం పి. డబ్ల్యూ. డి., ఎ. సి. బి. ఎంక్వయిరీ గురించి, శ్రీశైలం స్కాచెస్ గురించి, సోమశిల పై మొదటిసారి జరిగిన ఎంక్వయిరీ గురించి. ఇలా అనేక విషయాలు మేము యీ సభలో ప్రస్తావించడం, వాటిపై 'త్వరలోనే తెలియజేస్తామని వాగడం, ఆ త్వర ఎప్పుడు వస్తుందో మాత్రం మాకు అర్థంకావడం లేదు. మీరు ఇలా చేస్తూ, కాకమ్మ కథలు చెబుతూ వుంటే ప్రజలు వూరుకుంటారను కోవడం పొరపాటని మనవిజేస్తున్నాను.

ఇంక, జనరల్ ఎడ్మినిస్ట్రేషన్‌లో - లా అండ్ ఆర్డర్ గురించి ఒక విషయం చెప్పాలి. ఈ సభలో కాంగ్రెస్-ఐ కి చెంది ఒక సీనియర్ సభ్యుడు, మాజీ మంత్రి - మా నల్గొండ పట్టణంలో శాంతి భద్రతలు లేవు, మేము సభ్యులమై వుండి కూడా, తిరగడానికి కూడా వీల్లేని పరిస్థితి వుందని ప్రభుత్వాన్ని సెన్సర్ చేస్తే దానిని కూడా మీరు పరిగణనలోకి తీసుకోరా? అని నేను అడుగుతున్నాను. రికార్డ్సు టాంపర్ అవుతున్నాయని మా మిత్రుడు, గౌ. శాసన సభ్యుడు శ్రీనివాసుల్ రెడ్డిగారు ఆరోపణ చేస్తే దానిని కూడా పట్టించుకోవలసిన అవసరం లేదా? ఇది టాంపరింగ్ ప్రభుత్వమా? దీనిని గురించి ఎందుకు ఆలోచించరు అని నేను అడుగుతున్నాను. తరువాత, మాజీ మంత్రి సుధాకరరావుగారు పత్రికల వాకిలి స్పష్టంగా చెప్పారు -'

The Congress has become a grabbing society-whether it is land grabbing or job grabbing or whatever..."

అని చెప్పారు, మేము ఏమి చెప్పినా - సంస్కృత భాష మాట్లాడవద్దని మా ప్రభాకరరావుగారు చెబుతున్నారు. పొరపాటుగానైనా నేను తేవ భాష వాడితే, పొరపాటుగా మాట్లాడితే సరిదిద్దుకోవడానికి నేను సిద్ధంగా వున్నాను. ప్రతి రోజూ సభ సమావేశం తరువాత ఆ నాడు నేనేమైనా పొరబాటు చేశానేమో, మాట్లాడేనేమోనని

ఆత్మ పరిశీలన చేసుకుంటాను. ఆ విధంగా నన్ను నేను సరిచేసుకోవడానికి సిద్ధంగా వున్నాను. కాని, ఎంత నేపూ మా వైపు చూడడం కాదు, మాజీ ముఖ్య మంత్రి అంజయ్యగారు వాడిన పదాలు, ఇతర మిత్రులు వాడిన పదాలు బహుళా వారికి వినిపించవనుకుంటాను.

తన ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్సును రివర్స్ చేస్తున్నారని మాజీ ముఖ్య మంత్రి అంజయ్యగారు ఆరోపించారు. ఎంతో ఆవేదనతో చెప్పారు. మాజీ ముఖ్య మంత్రికి, కార్మిక నాయకునికి మీరు ఇచ్చే గౌరవం ఇదేనా ? అని నేను అడుగుతున్నాను, అది అబద్ధమా ? నిజమైతే, వెంటనే చర్య తీసుకోండి, అబద్ధమైతే అబద్ధమని చెప్పండి. అట్లాగాకుండా, మీ వ్యవహారాలన్నీ ఇట్లా ఎగదుడు బయటపెట్టుకుంటారు ? అందరి రోజులూ దగ్గరవడ్డాయి, ప్రజల ముందుకు వెళ్లాలి, కనీసం ఇప్పటికైనా జాగ్రత్త తీసుకుంటారా ? అని నేను అడుగుతున్నాను. ప్రజల తీర్పు కొరకు వెళ్లే సమయం వస్తున్నది,

ఇంక, చివరిగా ఒక విషయం చెప్పాలి, నిన్న ముఖ్య మంత్రిగారు చెప్పారు. 'నేను అంతా చూశాను, పరిశీలన చేశాను, నా తీర్పు ప్రకారం మా మంత్రి నిర్దోషి' అన్నారు. మీకు శాసన సభలో మెజారిటీ వుంది కాబట్టి మీరు ఆయనను నిర్దోషి అన వచ్చు. బ్రాహ్మణుడు, మేక కరలాగా నల్లగురూ, కుక్క కుక్క అంటే మేకను కుక్కగా మార్చడానికి ప్రయత్నించవచ్చు కాని, అది నిజం అనిపించుకోదు. ఈ విషయం ఇంతటితో పోతుందని మాత్రం మీరు అనుకోవద్దు. నేను హెచ్చరిస్తున్నాను - యీ ఇన్యూ మేం ప్రజలము దుకు తీసుకెళతాం, ప్రజలముందు ఎన్నికలలో, ఇన్యూగా చేసి, వారి తీర్పుకు పెడతాం, ప్రజలు తీర్పు చెబుతారు. మీరు చేసిన అవకతవకలు, అవినీతి పరులను దోషులను రక్షించడం కొరకు చేసిన ప్రయత్నాలు ఎంతకాలం రక్షించడానికి ప్రయత్నించినా, అవి ఎల్లకాలం సాగబడలేవు. ప్రజలు వీటిపై తీర్పు యిస్తారు.

We will take up this issue with the People's Court, People's Assembly and take their verdict. If I come to the power, I will take action against them.

శ్రీ సి హెచ్. వరహరామనాయుడు (పార్వతీపురం) : అధ్యక్షా, ముందుగా ఒక విషయం మనవిజేస్తాను. మిత్రులు సుందరయ్యగారు పెద్దవారు, గౌరవనీయులు, వారు ఈ సభలో మాట్లాడుతూ - ఎక్కడో ఎన్. టి. రామారావుగారు మాట్లాడిన మాటలు ఇక్కడ అనడం యీ సభకు గౌరవనీయమా, ధర్మమా ? అని అడుగుతున్నాను. ఎన్, టి. రామారావుగారు కొత్తగా పార్టీ పెట్టారు. రాజకీయానుభవం లేదు ఏ విధంగా తన పార్టీని బలపరచుకోవాలా అని ఇటువంటి కుంటి

ఎత్తులు ఎత్తుతూ మాట్లాడుతున్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవానికి దెబ్బ వచ్చిందని అంటున్నారు. ఆంధ్రులు ఇమోషనల్ ఫీపుల్ కాబట్టి, యీ మాట చెబితే ఆంధ్రులను ముట్టలో వేసుకోవచ్చునని దురాశతో వారు అటువంటి వలుకులు పలకవచ్చు, కాని, సుందరయ్యగారి లాంటివారు - ఒక కేంద్ర పార్టీకి చెందినవారు, కేంద్ర పార్టీలో అధిక భాగము శిక్షణ ఉంటుంది. సెంట్రల్ పొలిట్ బ్యూరో ఏమి చెబితే అది ఇక్కడ పాటించే పెద్ద మనుషులు - వారిని నేను అగౌరవంగా మాట్లాడడం కాదు, విమర్శించడం కాదు, ఇది ప్రజా స్వామ్య విధానం, ఈ ప్రజా స్వామ్య విధానంలో ఇక్కడ వుండే శాసన సభ్యులు ఢిల్లీ నాయకత్వాన్ని గౌరవించాడూ అంటే, ఆంధ్రుల ఆత్మ గౌరవానికి దెబ్బ వచ్చిందని చెప్పడమనేది బేసబబు. చెన్నారెడ్డిగారిని ఉదాహరణగా చూపారు. చెన్నారెడ్డిగారి లాంటి గట్టి మనిషిని మేము తొలగిపొమ్మంటే మాట్లాడకుండా వుండే పరిస్థితిని ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య పటిష్టత మాలో వున్నదని మనవిజేస్తున్నాను, చెన్నారెడ్డిగారిని, ఇందిరాగాంధీగారు తీసివేశారా ? 183 మంది సభ్యులము మేము సంతకాలు పెట్టాము. చెన్నారెడ్డిగారి పరిపాలన మాకు నచ్చలేదని చెప్పాము, ఇంతమంది మాకు ఆక్షర్లేదంటే, వారు దిగిపోయారు. ఇది ప్రజాస్వామ్యమా, కాదా ? అని నేను అడుగుతున్నాను, మా మాటను తీసుకుని, మా సలహా తీసుకుని ఆ యమ్మ ఆయనను దిగిపొమ్మనడం జరిగింది అంజయ్యగారు ఎలాగ వచ్చారు ? మేమందరం అంజయ్యగారు కావాలి, ఆయన లేబర్ మనిషి, పేద వారికి సహాయం చెయ్యడానికి పనికివస్తాడని అందరం చెప్పాం. మా మాటను ఆమె ఆమోదించారు. ఇది ఆంధ్రులకు అగౌరవమా ? ఆయననూ చూశాము, ఒక ఒక సంవత్సరం చూశాము, ఆయనలో ఆమాయికత్వం ఎక్కువై పోయింది, చాతగానితనం ఎక్కువయిపోయింది. పరిపాలన పటిష్టత దెబ్బతిన్నది. అందుకని ఆయనను మార్చమని చెప్పాము. పార్టీ ప్రజాస్వామ్యాన్ని పాటించి, పార్టీ గౌరవాన్ని నిలబెట్టి మేము చెప్పింది ఆమె ఆమోదించారు, ఇది ఆంధ్రులను అగౌరవపరచడమా ? ఏ విధంగానైతే కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా, కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీలున్నాయో అలాగే ఇందిరా కాంగ్రెస్‌పార్టీ కూడా వుంది. పార్టీ క్రమ శిక్షణకు లోబడి, మా సలహాలు హైకమాండ్ తీసుకుని చేస్తే అది ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ఏ విధంగా లోపం చేసినట్లు ? వెంకట్రామ్‌గారు ఎలా వచ్చారు, మా అభిప్రాయాలు తీసుకున్నారు, మమ్మల్ని ఎన్నుకోమన్నారు, అప్పుడు మీరే ఎన్నికచేసి పంపమంటే, దానిని అంగీకరించి, మా అభిప్రాయాలను మన్నించి వారు చేశారు. లచ్చన గారేదో అటోనమీ అన్నప్పటికి ఇక్కడ ఉన్నవారందరూ ఆలిండియా పార్టీలలో భాగస్తులు.

ఎన్.టి.రామారావు గారు మాత్రం ఆంధ్రుల ఆత్మ గౌరవం పోయిందంటే ప్రజలు నమ్మి ఏదో చేస్తారని కాదు. ఆంధ్రులు తెలివి తక్కువ వారు కాదు, కార్యశూరులు. పరిశ్రమల గురించి కొంచెం చెబుతాను. పరిశ్రమ అంటే మెటల్-బేస్డ్

పరిశ్రమే కానక్కర లేదు. లక్షల మంది ఆధారపడే సిమెంటు ఫ్యాక్టరీనే కానక్కర లేదు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ, వ్యవసాయక రాష్ట్రం. అందువల్ల వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలు ఎక్కువ చేయాలి. వ్యవసాయాన్ని విడిచి పెట్టి మనం పరిశ్రమల గురించి ఆలోచిస్తే భూమిని విడిచి పెట్టిసాము చేసినట్లే. ఇవ్వటికి స్వతంత్రం వచ్చి ముప్పయి సంవత్సరాలైనది వ్యవసాయానికి అవసరమైన ట్రాక్టర్లు కాని పవర్ టిల్లర్స్ కాని ఎక్కడనుంచో తెప్పించుకుంటున్నాము. తెప్పించుకున్న వాటికి రిపేర్సు వస్తే స్కిల్డ్ వర్కర్సు లేని పరిస్థితి. మనం ఇండస్ట్రియలైజ్ కావాలి. ఇప్పుడే లేబరు దొరకని పరిస్థితి చూస్తున్నాం. రిక్షా లాగడానికి పోతాడు, బంట్రోతుగా పోతాడు, వ్యవసాయానికి రావడానికి ఇష్టపడే స్థితి లేదు. వ్యవసాయానికి అవసరమైన ఇండస్ట్రియల్ మెషినరీ, ఇంప్లిమెంట్సు తయారు చేయడానికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. నాకు పవర్‌సెట్ ఉంది. దానిని నడిపించడానికి కావలసిన మెకానిక్ దొరక్క ఒక సంవత్సరంగా మూలపడి ఉంది. ఈ విధంగా వెనుకబడి ఉన్నాం. ఇండస్ట్రియలైజ్ అగ్రికల్చర్. విశాఖ పట్టణంలో స్టీలు ఫ్యాక్టరీ అన్నారు, అల్యూమినియా ఫ్యాక్టరీ అన్నారు. 8500 కోట్లు 6000 కోట్లు ఖర్చు చేస్తాం అంటున్నారు. మనకు జ్యూట్ వండుతోంది. దానికి పరిశ్రమలు ఇంకా పెట్టుకోవచ్చును. ప్రస్తుతం నాలుగు ఫ్యాక్టరీలే ఉన్నాయి. పొగాకును రష్యాకు పంపడం ఎందుకు? వేరుశెనగను ఇటలీ పంపడం ఎందుకు? మనమే సిగరెట్లు తయారు చేయకూడదా? బిస్కట్లు తయారు చేయరాదా? వేరు శెనగ కేక్‌తో రకరకాలైనవి తయారు చేయలేమా? వీటిని ఆలవాటు చేసుకుని వ్యవసాయ పరిశ్రమలను ప్రోత్సహించి వ్యవసాయదారులకు ఎంప్లాయిమెంట్ వచ్చేట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. కె. నమరసింహారెడ్డి : అధ్యక్షా,

I am sorry to state that the allocation in the Budget for Tourism Department is very less.

తమరు చూడండి టూరిజం డిపార్టుమెంటు విషయంలో రు. 41.39 లక్షలు పెట్టారు. ఇందులో రు. 25 లక్షలు ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చు క్రింద పోతుంది. మిగిలింది. రు. 16.39 లక్షలు.

What is that the Tourism Department will do in this State with this budget ?

వాస్తవానికి మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే,

Hariyana State have developed very well in the Tourism.

రాజస్థాను బడ్జెటులో టూరిజంకు మూడు కోట్లు ఇచ్చారు.

They have given a pivotal place in the entire country. Out of the budget, Rs. 10,00,000 were allocated only for advertisements.

మన టూరిజం విషయంలో మన రాష్ట్రం ప్రముఖ పాత్ర వహించవలసి ఉంది. ఫారిన్ టూరిస్టులను ఎంతమందిని పిలుస్తున్నాం? వారి ద్వారా ఫారిన్ ఎక్స్ చేంజి ఎరన్ చేయడానికి అవకాశాలున్నాయి. ఒక బుక్కును కవర్‌లో పెట్టి మాకు ఇచ్చారు. బడ్జెటును ఈ కాగితాలను చూస్తే ప్రింటింగుకు ఎక్కువ ఖర్చు అయేట్లు కనిపిస్తుంది. పని చేయనివ్వండి. కాగితాల ఖర్చు ఎందుకు? మిగతా రాష్ట్రాలకు పోతే, ముఖ్యంగా తమిళనాడు టూరిజం డిపార్టుమెంటు. రాజాస్థాను టూరిజం డిపార్టుమెంటు, జమ్ము-కాశ్మీరు టూరిజం డిపార్టుమెంటు మనకు ప్రముఖంగా కనిపిస్తాయి. ఇంత పెద్ద రాష్ట్రమైనా మన టూరిజం వారు ఒక బోర్డు కాని పోస్టరు కాని ఏ రైల్వే స్టేషనులోను ఎరోడ్రంలోను పెట్టినట్లు కనిపించదు. ఏమి చేసినప్పటికి ప్రవేటు టూర్సు ఈ రోజులలో రాష్ట్ర ప్రభుత్వం గురించి కాని రాష్ట్రాలకు సంబంధించిన విషయాల గురించి కాని నలుగురికి బాగా తెలియవచ్చేట్లు, ఆర్థమయేట్లు చేయాలంటే టూరిజం యాస్పెక్టుకు ఎంత ప్రాముఖ్యత ఉందో మనం గుర్తించడం లేదని మనవిచేస్తున్నాను, టూరిజం డిపార్టుమెంటుకు ఇంకా ఎక్కువ బడ్జెటు కేటాయించాలి. కేటాయించిన బడ్జెటులో కూడా ఏదైనా కొందామంటే ఎన్నోసార్లు మన సభ్యులు ఆటంకాలు కల్పించారని బాధతో చెబుతున్నాను. శ్రీశైలం నుంచి నాగార్జునసాగరు లాంచి సర్వీసు విషయంలో మన ప్రభుత్వం చక్కటి ఆలోచనతో టూరిజం ఎంకరేజి చేయాలనే ఉద్దేశంతో సోవియటు రష్యానుంచి హైడ్రోలిక్ ఫాయిల్ సిస్టం మీద ఒక బోటు కొనడానికి నిర్ణయం చేసామని అన్నారు.

మన సభ్యులు ఇది ఎందుకు అని విమర్శించారు. ఇంతవరకు ఆ బోటు రాలేదు. టూరిజం కార్యక్రమం చేపట్టింది లేదు. ఇటువంటి ఇబ్బందులకు గురి కాకుండా సక్రమమైన ఎలాట్‌మెంటు బడ్జెటులో కల్పిస్తే మన రాష్ట్రానికి సరైన ప్రాధాన్యత మన దేశ టూరిజం మాప్‌లో కల్పించవచ్చునని ఆ విధంగా కల్పించాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ మధ్య శ్రీశైలం నుంచి సాగరు పోవాలంటే ఎంతో టైం తీసుకుంటున్నది, హైడ్రాలిక్ ఫాయిల్ బోటు 100 కి.మీ. రెండు గంటలలో కవర్ చేస్తుంది. దాదాపు 100 మెంబర్లను తీసుకువెడుతుంది. దానిలో వెడుతుంటే నదీ ప్రవాహంలో వెళ్లే ప్రత్యేకమైన అనుభూతి కలుగుతుందని అన్నారు. ప్రస్తుతం అయిలు ఇంజన్లతో నడిచే రెండు బోట్లు 12 గంటలు తీసుకుంటున్నాయి. ఇటువంటి వాటిపై ఏ టూరిస్టు వస్తాడు? ఈ బోట్సు విషయంలో తొందరగా నిర్ణయం వేసి టూరిజం అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. ఇన్వర్మేషను విషయం మన రాష్ట్రంలో చిన్న చిన్న పత్రికలు, మ్యాప్ సర్వీసెస్ చాలా బాగా పని చేస్తున్నాయి. వాటికి తగిన ఎంకరేజిమెంటు లభించడం లేదు. ఈ

మధ్యనే స్మాల్ న్యూస్ పేపర్సు ఎసోసియేషను వారు కొన్ని రిప్రెజెంటేషన్స్ ఇచ్చారు. వాటి విషయం పరిశీలించి వారిని ఎంకరేజి చేసేట్లు సత్వర చర్యలు తీసుకోవాలి. ఎస్ ఎస్ ఎస్ పేరుతో కొన్ని న్యూస్ సర్వీసెస్ వచ్చాయి. వారు మంచి సర్వీస్ చేస్తున్నారు. అవి స్థిరపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

P.M. గ్రామీణ ప్రాంతాలలో టి.వి. సెట్స్ పెట్టి ఉపగ్రహ ప్రయోగము ద్వారా ఆగస్టు 15 నుంచి టి.వి. ప్రసారాలు చేస్తామని గొప్పగా పత్రికలద్వారా ప్రచారము చేశారు. ఇ.సి.ఐ.ఎల్ కి 250 సెట్స్‌కి ఆర్డరు యిస్తే వారు 20 సెట్స్ మాత్రమే సప్లయి చేశారు. దీనివల్ల చాల చోట్ల ప్రజల వద్దకు ఈ ప్రసారాలను తీసుకుపోవడం జరగలేదని తెలుస్తున్నది. ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు ఇ.సి.ఐ.ఎల్ లో కాకపోతే ప్రైవేటు ఎంటర్‌ప్రిన్యూర్స్ నుంచి తీసుకొని వెంటనే టి.వి. సెట్స్‌ని ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.

శ్రీ గౌతు లచ్చన్న : అధ్యక్ష, శాసనసభమీద పాలకపక్షానికి వున్న గౌరవము, అభిమానముగురించి చాలమంది పెద్దలు చాల విషయాలు చెప్పారు. నాకు కొద్ది టైము యిచ్చారు కాబట్టి వివరాలలోకి వెళ్లను. మెజారిటీతో ఎన్ను కోబడినా ఆ మెజారిటీ చాలదని మా ప్రతిపక్షమునుంచి ఏదోవిధంగా కబళించారు. 294 మంది సభ్యులలో గట్టిగా చెప్పుకొంటే 80 మంది అయినా ప్రతిపక్షములో లేకుండా అధికార పార్టీ అన్ని హంగులతో నిండి వుంది. స్పీకర్ ఎలక్షన్ సంవత్సరం నుంచి ఎందుకు జరపలేదో అర్థము కాదు. ఈ విషయములో ముఖ్యమంత్రిగారు ఈ సభకు యిచ్చిన వాగ్దానమును ఉల్లంఘించారని చెప్పడానికి సందేహపడవలసిన అవసరం లేదు. ఆగస్టు 31 లోపల స్పీకరు ఎలక్షన్ ప్రోగ్రామ్ యిస్తాను అని ముఖ్యమంత్రి యిక్కడ చేసిన ప్రకటన పొరపాటుగా అది 1982 ఆగస్టు 31 అనుకోవాలా? బ్రతికివుంటే ఎన్నికలయిన తరువాత తిరిగి వారే ముఖ్యమంత్రి అయితే 1983 ఆగస్టు 31 అనుకోవాలో అర్థము కాలేదు. ఈ శాసనసభలో యిచ్చిన వాగ్దానమును ఉల్లంఘించడము కదా? ప్రజాస్వామ్యము గురించి మిత్రులు పరసురామ నాయుడు గారు చక్కని ఆర్గ్యుమెంటు చెప్పారు. ప్రజాస్వామ్యము అంతా నూటికి నూరు పాళ్లు కాంగ్రెసు (ఐ)లో వుందని చెప్పారు. అందుచేతనే జనతాపార్టీలో లాభము లేదని కాంగ్రెసు (ఐ)లోకి వెళ్లారు.

శ్రీ సి హెచ్. పరసురామనాయుడు : లచ్చన్నగారు జనతా పార్టీ నుంచి లోక్‌దళ్‌కి వెళ్లారు.

శ్రీ గౌతు లచ్చన్న : పరసురామనాయుడుగారికి ఆటు వెళ్లే హక్కు వుంది. టి.ఎల్.డి. జనతా పార్టీలో ఒక భాగము అని మరచిపోతున్నారు. జనతాపార్టీ జాయింట్ స్టాక్ కంపెనీ అని వారు మరచిపోయారు. ప్రజాస్వామ్యము ఎంత

చక్కగా నడుస్తున్నదంటే ముగ్గురు ముఖ్యమంత్రులయినారు. ఒకరు కావలసి వుంటే ఎందుకు కాకుండా చేస్తున్నారో అర్థము కాదు. వారి అధికారమంతా మేడమ్ గారికి అప్పగించారు. ఆ విషయాలు మాకు ఎందుకు అంటే దానిలోకి వెళ్లను. స్టేటు లెజిస్లేచర్ వంక్షనింగ్. ఇది ఇండిపెండెంట్ ఇన్‌స్టిట్యూషన్‌గా డెవలప్ చేయటానికి మేము ఒక కట్ మోషన్ యిచ్చాము. మామీద కట్‌మోషన్ పెట్టవద్దని సెక్రటరీగారు గోల పెట్టారు. విత్‌డ్రా చేసుకొన్నాము. ఉదయము జరిగిన విషయము చూడండి. ముఖ్యమంత్రిగారికి శాసనసభా కార్యక్రమాలమీద సలహా చెప్పవలసివచ్చినపుడు జాయింటు సెక్రటరీగారు వెళ్ళి రూలు 151 పుంది ముఖ్యమంత్రిగారితో చెప్పడానికి అధికారము కల్గినది. కాని వారికి ప్రతిపక్షమువారితో చెప్పడానికి అధికారము లేదా నబార్డినేట్ బాడీ అయినది. అధికార పక్షానికి అండదండలుగా ఆణిగిమణిగి ఈ సెక్రటేరియట్ బ్రతకాలా ఇది ఎక్కడి ప్రజాస్వామ్యము సాలూరులో జూట్ మిల్లు పెడతాము. గిరిజనులకు స్వర్గలోకము చూపిస్తామని చెప్పి ఎంతో కాలము అయింది. ఆ మిల్లుకు ఒక ఆఫీసు వుంది. ఎం.డి. వున్నారు. జీతాలు. టి.ఎ.ల క్రింద అప్పుడే రు. 25 లక్షలు తినేశారు. నామరూపాలు లేవు. ఇది గవర్నమెంటా మంగళగిరి సైర్ల ఫ్యాక్టరీ ఆరిగి, ఆరిగి రీబిల్ట్‌కి వెళ్ళిపోయాయి. ప్లానింగ్, ష్ టాంగ్ అని గుండె బద్దలు కొట్టుకొని ఘోష్టాడుతున్నారు. కోకోనట్ కాంప్లెక్స్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ క్రింద వస్తుంది. ఇండియా గవర్నమెంటు చెయడంలేదు. రాష్ట్రప్రభుత్వం ముందుకు రండి అని జనతా గవర్నమెంటు వున్నపుడు రాష్ట్రప్రభుత్వాన్ని ఆడిగారు. ఎవరైనా ప్రైవేటు సెక్టారులో వస్తారేమో అని మేము వెడితే చెబుతున్నారు. గవర్నమెంటు ఏమీ చెయడంలేదు. ఇండస్ట్రీస్ విషయంలో బ్రహ్మాండమైన ప్రణాళిక వుంది అంటున్నారు వెనుకపడిన ఏరియాలను స్వర్గలోకానికి పంపుతున్నామన్నారు. ఎ.పి.ఎస్.ఐ.డి.సి వర్క్‌షాప్స్ కొన్ని వున్నాయి. ఇవి ఏమి పని చేస్తున్నాయి ఈ కార్పొరేషనులో 6 గురు జనరల్ మేనేజర్స్ వున్నారు. ఒక్కొక్కరు ఏమి పని చేస్తున్నారో చూద్దాము. జనరల్ మేనేజరు, మార్కెటింగ్. మార్కెటింగ్ లేని మార్కెటింగ్ జనరల్ మేనేజర్. ఉత్పత్తే లేదు. దానికి ఒక జనరల్ మేనేజర్. జనరల్ మేనేజర్ టెక్నికల్. స్టీలు అథారిటీ వారు విశాఖపట్టణంలోని స్టీలు ఫ్యాక్టరీకి సంబంధించి వీరికి ఒక కంట్రాక్టు యిచ్చారు. 45 లక్షల కంట్రాక్టు వీరికిస్తే వీరి ఇంజనీరింగ్ వర్క్‌షాపులలో పని చేయకుండా వీరు బయటివారికి యిచ్చారు. టెండర్స్ పిలవకుండా పై వారికి యిచ్చారు. ఎంక్వయిరీ చేసి సమాధానము చెబుతారా ఇటువంటి స్కీములన్నీ సొంతానికి ఉపయోగించుకొనేవిధంగా నడిపించడం జరుగుతున్నది. సిమెంటు కుంభకోణముగురించి చాల విషయాలు వచ్చాయి. ఎవరి ప్రభుత్వము వారిది. నిజముగా తప్ప లేనపుడు విచారణకు ఎందుకు సందేహించాలి సందేహించడము తప్ప అనుకొంటారా ఆగస్టులో వచ్చిన దరఖాస్తుకు నవంబరులో డిస్ట్రిబ్యూట్ చేసిన

సిమెంటుకు ఏమి సంబంధము అంటున్నారు? ఆగస్టు దరఖాస్తుకు సిమెంటు డిస్ట్రిబ్యూట్ చేశారా? ఫాలో ఆప్ యాక్షన్ నిల్వలు వంచడము. ఈ సిమెంటు వంచకము కాలేదని గుండె మీద చేయివేసుకొని చెప్పగలరా? ఆసలు ఈ తగాదా పెట్టినది ఎవరు? ముఖ్యమంత్రి కాదా? ఆ సంగతి బాగారెడ్డిగారికి తెలియదా? గ్రూప్ పాలిటిక్స్. మాటలు కాదు ఆచరణలో కావాలి. 1952 పరిస్థితి 1982లో రాదు అనుకోండి. ప్రజలంచే భయము వుండాలి ఏమి చెబుతున్నాము, ఏమి చేస్తున్నాము అనేది ఆలోచించాలి. అధికారము వుంది. మాకు ఏమి లక్ష్యము అనుకొంచే ఏమి లాభము. బి.సి. కమిటీ గురించి ఒక మాట చెబుతాను. బి.సి. కమిటీని మరల కొత్తగా కాన్స్టిట్యూట్ చేస్తూ ప్రకటించబోతున్నారు. హరిజన వెల్ఫేర్ కమిటీ గాని, బి.సి. కమిటీగాని, ఎస్.టి. కమిటీగాని వారికి విద్యా విషయంలో ఉద్యోగాలలో అన్యాయం జరుగుతున్నది అని యిచ్చిన రిపోర్టుమీద చర్య ఏమైనా ఈ ప్రభుత్వాలు తీసుకొన్నవా అని అడుగుతున్నాను. వారిచ్చిన రికమెండేషన్సును ఒక్కటైనా తీసుకున్నారా?

వెంకటేశ్వరరావుగారు రిపోర్టులో కొంచం ఘాటుగా పెట్టారు. ఆయనను తీసివేస్తున్నారని తెలుస్తున్నది, ఎందుకంటే నిజం చెప్పినవారు ఎవరు పనికి రారు యీ ఆధునిక ప్రపంచములో వారిని తీసివేయడానికి తయారు అవుతున్నారు. ఆయన చేసిన తప్పు ఎమిటి? ఒక రిపోర్టు ఇచ్చారు. శాసన సభ వేసినటువంటి స్టాట్యూటరీ బాడీ రిపోర్టును చర్చించడానికి ఎంతో దెబ్బలాడగా టైము యిచ్చారు. ఆది పోస్ట్ పోను అయింది. రేపు న్యాయంగా అది డిస్కషనుకు రావాలి. రేపు డిస్కషనుకు వచ్చే యోగ్యత దానికి వున్నట్లు నాకు కన్పించడం లేదు. డ్రాట్‌లో పడిపోతున్నాము. ఏ డ్రాట్ క్రింద పడిపోతామో తెలియదు. దాని చర్చకు దిక్కుమొక్కు వుండదు. నిన్నగాక మొన్న ఆర్థిక మంత్రిగారు యీ శాసన సభ వేదికపైన ఉపాధి కల్పనకై ఇచ్చినటువంటి టార్గెటు 80-81 గాని 81-82 లో గాని అప్పుడు 50 పర్సంటు మేము ఫుల్‌ఫిల్ చేయలేకపోయాము, యిప్పుడు 60, 70 పర్సంటు ఫుల్‌ఫిల్ చేయలేకపోయాం అని ఒప్పుకున్నారు. బీదవారిని బాగు చేయడానికే పుట్టామని మాటలు చెప్పుకుంచే ఏమిటి లాభం? ఈ నాగరికత ప్రపంచములో బీదలు బీదలు అయిపోతున్నారు. బీదలు అని కేకలువేసినవారు బలిసిపోతున్నారు. ఆ బీదలు మట్టి తింటున్నారు. ఇక పరిపాలన విషయము. మీకు ఏదైనా కంప్లేంటు యిస్తే యీ ప్రభుత్వములో ఆధారం ఏమిటి? ఎవరైతే కంప్లేంటు యిచ్చారో వారికి అవకాశం యిచ్చి నీ నేరాన్ని ఆరోపణను రుజువు చేయుమని అవకాశం యివ్వరు. వాడికి ఎవరు చేశారో తెలియదు, మేము ఎంక్వయిరీ చేశాము హౌండు బేస్‌లెస్ అని ఒక సమాధానం వస్తుంది. సీగ్గు లేని మాట గదా. కంప్లేంటు యిచ్చినవారికి అవకాశం యివ్వకుండా తన నేరారోపణను రుజువు చేసుకోడానికి అవకాశం యివ్వకుండా

మీరు మాటలు చెప్పి నేరారోపణ రుజువు కాలేదని చెప్పడం యిది గూడుపుఠాణి అవుతుందా కాదా అని అడుగుతున్నాను. ఈ కంప్లేంటు సెల్ పెద్ద హైసా, దీనిలో ఎంతో ఆరాచకం జరుగుతున్నది. ఇకముందు అయినా నిజంగా మీకు చిత్తశుద్ధి వుంటే ఎవరైతే కంప్లేంటు యిస్తారో వారికి అవకాశం యిచ్చి ఎంక్వయిరీ చేసే పద్ధతిని అనుసరిస్తారా అని అడుగుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎల్. ఆంజనేయులు (మహబూబ్‌నగర్) : అధ్యక్షా, ఈ రోజు ప్రవేశ పెట్టిన వద్దులను బలపరుస్తూ ప్రత్యేకంగా జౌళి చేనేత శాఖ గురించి మాట్లాడదలచుకున్నాను. ఇండస్ట్రీస్ విషయములో మన రాష్ట్రము యితర రాష్ట్రాలతో పోల్చి చూచుకుంటే ఎంతో గణనీయమైనటువంటి అభివృద్ధి చెందిందనే విషయం సభ్యులకు తెలుసు. కొన్ని యిండస్ట్రీస్ రాకపోలేదు. దానివల్ల జరిగిన నష్టం ఏమీలేదు. వెనుక బడిన జిల్లాల్లో వున్న పేద ప్రజానీకాన్ని బాగుపర్చాలనే వుద్దేశముతో ప్రత్యేకంగా యిండస్ట్రీస్‌ను తీసుకుంటున్నప్పుడు మహబూబ్‌నగరు జిల్లాలో కోఆపరేటివు వూల్ స్పిన్నింగు మిల్లు అనేదానిని ఒకటి తీసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక కోటి కే.జి.ల వూల్ గొర్రెల పెంపకం ద్వారా తీస్తుంటే 4 వర్సంటు మాత్రం మన ఆంధ్రప్రదేశ్‌లో వాడడం జరుగుతున్నది. మిగతాది యితర రాష్ట్రాలకు పోతుందనే వుద్దేశముతో మహబూబ్‌నగరు జిల్లాలో దీనిని పెట్టారు. ఇది దారం మాత్రం తయారు చెయాలి. డిపెన్సుకు సవ్లయి చేసే కంబళ్లు గాని హాస్పిటల్స్‌కు సవ్లయి చేసే కంబళ్లు గాని తయారు చేయడానికి ఎలాంటి సౌకర్యం మాత్రం దీనికి యివ్వ లేదు. నాగేశ్వరరావుగారు జౌళి శాఖ మినిస్టరుగా వున్నప్పుడు, మహబూబునగరు జిల్లాలో వున్న వూల్ యిండస్ట్రీని వుల్‌ప్లెడెక్‌గా చేస్తే డిపెన్సుకు సవ్లయి చేసే బ్లాంకెట్సులో 85 పర్సంటు సవ్లయి చేయవచ్చుననే వుద్దేశముతో ఫినిషింగు ప్లాంటును, ప్రొసెసింగు ప్లాంటును వరంగల్‌లో వున్నవాటిని మహబూబ్‌నగరుకు బదలీ చేస్తే అక్కడ వున్నవారికి కొంత మేలు కూడా జరుగుతుందనే చేయాలనుకుంటే అది యింతవరకు జరుగలేదు, ఎందుకు జరుగలేదో తెలియదు. పోతే వూల్ ఎక్స్ సొసైటీ అనేది మన ఆంధ్రప్రదేశ్‌లో వుంది. ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేస్తున్నటువంటి వూల్ వుత్పత్తులను బ్లాంకెట్సు మొదలైన వాటిని సవ్లయి చేయడానికి యీ సంస్థను పెట్టారు. ఈ సంస్థ ప్రైమరీ సొసైటీలకు దారాన్ని యిచ్చి కంబళ్లు తయారు చేయించి తిరిగి తీసుకొని డిపెన్సుకు సవ్లయి చేయాలి. కాని యిన్ని సంవత్సరాలుగా తయారు చేస్తున్నటువంటి కంబళ్లను తీసుకోకుండా యితర రాష్ట్రాల నుండి తెప్పించి యిక్కడి ముద్రలు వేసి వేరే రాష్ట్రాలకు పంపుతున్నారు. మూడు సంవత్సరాల నుండి వూలువైన యిచ్చే రిబేటు ఎవరికి యిస్తున్నారో మంత్రి గారు చర్య తీసుకోవాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్య వాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.వి. సిద్ధయ్య (వుత్తూరు) : అధ్యక్షా, చిన్నతరహా పరిశ్రమల, గ్రామీణ పరిశ్రమల వద్దులను బలపరుస్తున్నాను. ఇందులోవున్న అనేక పద్దులను గురించి చాలా మంది మిత్రులు మాట్లాడారు. నేను వట్టు పరిశ్రమకు సంబంధించి ఒకటి రెండు విషయాలు మనవి చేస్తాను. ఇంతవరకు వట్టు పరిశ్రమ అనేది హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ డిపార్టుమెంటు క్రింద వున్నది. దానిని ప్రభుత్వం విడదీసి దాని కొరకు ప్రత్యేకమైనటువంటి డిపార్టుమెంటును ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ నోటులో తెలియజేసినట్లుగా భారత దేశములోనే మల్బరి పెంపకములో ఆంధ్ర ప్రదేశ్ రెండవ స్థానమును ఆక్రమించుకున్నది. దాదాపు 50 వేల ఎకరాల పైగా మల్బరి పెంపకం మన రాష్ట్రములో జరుగుతున్నది. 20 వేల టన్నుల పైగా పట్టుగూళ్లు మన రాష్ట్రములో ఉత్పత్తి జరుగుతున్నది. వట్టుపరిశ్రమను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి తీసుకోవలసినవి అనేక చర్యలు వున్నవి. వాటికి సంబంధించి క్లుప్తంగా సూచనలు చేస్తాను. మొట్టమొదటి సూచన ఏమంటే, డిపార్టుమెంటు ప్రత్యేకంగా చేయబడింది గాబట్టి మల్బరి పెంపకందార్లు, రీలెర్స్, పట్టు మగ్గాల చేనేత సహకార సంఘాలను రిజిష్టరు చేసే అధికారం ప్రస్తుతం డైరక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ చేతిలో వున్న దానిని తీసివేసి డైరక్టరు ఆఫ్ సేరీ కల్చరుకు యివ్వాలి. ఈనాడు వట్టు చేనేత మగ్గాలు ఆన్లైన్ ఆగ్మెంట్‌తో వున్నవి. డైరక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్ క్రిందవున్నవి. అవి అన్ని డైరక్టరు ఆఫ్ సేరికల్చరు ఆడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు క్రిందతెచ్చి డెవలపమెంటు ఆఫ్ సేరీకల్చరు యొక్క అనుబంధ శాఖలుగా చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రములో 50 వేల ఎకరాలలో 80 వేల టన్నులు వుత్పత్తి అవుతూ వుంటే దాదాపు 5 పర్సంటు మాత్రం మన రాష్ట్రములో వాడుకుంటున్నాము. మిగతా 95 పర్సంటు కర్నాటక రాష్ట్రములో అమ్ముకుంటున్నాము. రేపు కర్నాటకలో వానికి కావలసిన పట్టుగూళ్లు వుత్పత్తి అయినప్పుడు మా రాష్ట్రానికి ఇతర రాష్ట్రాలనుండి రావలసిన అవసరం లేదని చెప్పినప్పుడు మన రాష్ట్రములో యీ పరిశ్రమ ఏమి అవుతుందనేది ఆలోచించాలి. దాదాపు 50 వేల ఎకరాలలో 20 వేల నుండి 30 వేల వరకు నన్న కారు ప్రజలు తయారు చేస్తున్నారు, దాని ఆధారంగా జీవిస్తున్నారు కనుక మన రాష్ట్రములో ఎక్కువ రీలింగ్సు ఏర్పాటు చేయడానికి చూడాలి. పోయిన సంవత్సరము బడ్జెటులో 5 లక్షలు వున్నదానిని ఈ సంవత్సరం రెండు లక్షలకు తగ్గించారు. ఈ విధంగా బడ్జెటులో కో-ఆపరేటివు సొసైటీస్‌కు ఏర్పాటు చేయడానికి వాటికి పటిష్టం చేయడానికి అవసరమైన కేటాయింపులు లేవు. దయచేసి అవసరమైన కేటాయింపులు చేసి రాష్ట్రములో యీ పరిశ్రమను సమగ్రంగా అభివృద్ధి చేసేదానికి అవసరమైన రీలింగ్సు చేయడం కొరకు దానితోపాటు చేనేత మగ్గాలవారికి నూలు సరఫరా చేయడానికి సహాయం చేయవలసిన అవసరం వుంది. యీ రాష్ట్రములో 15 వేల మంది వట్టు చేనేత మగ్గాల వారువున్నారు. వారు కావలసిన నూలును కర్నా

టక నుండి తెచ్చుకుంటున్నారు. మన రాష్ట్రములో యిచ్చే సౌకర్యం వారికి లేదు. కర్నాటకలో 1980 లో యీ పట్టు నూలు కొరకు ఒక సంస్థను ఏర్పాటు చేసి రెండు కోట్లు సహాయం చేస్తే యీనాడు 20 కోట్లతో వారి రాష్ట్రములో మన రాష్ట్ర ములోనే గాకుండా మొత్తం భారతదేశములో వారు అనేక శాఖలను ఏర్పాటు చేసు కొని పట్టునూలు వ్యాపారములో ముందంజ వేస్తున్నారు. దయచేసి ఈ పరిశ్రమ బీద లకు సంబంధించింది గాబట్టి సమగ్రంగా అన్ని రంగాల్లో దీని అభివృద్ధి చేయ డానికి ముందుకు తీసుకుపోవడానికి అన్ని చర్యలు తీసుకోవలసిందిగా ప్రార్థన చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చిన మల్లయ్య అధ్యక్షా, నేను అన్ని సమస్యల మీద మాట్లాడం లేదు. ముఖ్యంగా పెదయిం స్ గురించి యీప్రభుత్వం ఎట్లా ఫేల్ అవుతుందనే దానికి ఒక వుదాహరణ. చిన్న పరిశ్రమల గురించి ఎట్లా చిన్నచూపు చూస్తున్నదనే దాని గురించి ఒకటి రెండు వుదాహరణలు ఇస్తాను. ముఖ్యంగా అల్యూమినా ప్రాజక్టు విశాఖజిల్లా కృష్ణదేవిపేటలో నిర్మించడానికి భారతప్రభుత్వం సోవియట్ప్రభుత్వంతో సంప్రదించుకొని వారు చెక్కోస్లోజి సప్లయి చేయడానికి ఆంగీకరించిన తరువాత ఫీజి బుల్ రిపోర్టు వచ్చిన తరువాత కూడ యీనాటి వరకు దానిని అమలుచేసే విధానం ఈప్రభుత్వం చేయలేదు. కారణం ఏమంటే, వారు కోరింది, రూపి కాంపొనెంటు. రూపి కాంపొనెంటు చెల్లించమన్నారు కోరితే దానిని చెల్లించడానికి నిరాకరించినందువల్ల వేల మందికి వుద్యోగం కల్పించే యీ ప్రాజక్టు మూలపడింది. దానికి సంబంధించి మనకు ఇచ్చినటువంటి నోటులో ఎలాంటి వివరణ లేదు. ఈ వివరణ చూపించ కున్నా ఏదో విధంగా దానికి సరిపడే డబ్బును సమకూర్చడానికి తయారై ఈ ప్రభు త్వము ఆ ప్రభుత్వముతో చెసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఇండస్ట్రీని తీసుకురావ డానికి ప్రయత్నం చేయడములో ఫేలు అయిందనే విషయము మీ దృష్టికి తెస్తు న్నాను. దానిని తప్పకుండా సాధించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. దానివల్ల ఎంతో మందికి వుద్యోగ అవకాశాలు దొరికే పరిస్థితి వుంది అంతేకాకుండా యితర దేశాలతో మన దేశముయొక్క లావాదేవీలు అధనంగా పెరిగే అవకాశాలు వున్నవి. ఇక చిన్నతరహా, కుటీర పరిశ్రమల గురించి చెప్పాలి. వాటికి సంబంధించిన సమస్యలను ఎన్నింటినో మంత్రివర్గం దృష్టికి తెచ్చాము. గ్రామాల్లో నిరుద్యోగులైనవారు ఏదో ఒక చిన్న యిండస్ట్రీని - రైస్ మిల్లు లేక ఆయిలు మిల్లు-పెట్టుకుందామనుకుంటే కనీసం పది వర్నంటు సబ్సిడీ కూడ వారికి యివ్వడంలేదు. శాశ్వత కరువు ప్రాంతంగా వున్న కనీసం 15, 20 వంతులు యిచ్చి ప్రోత్సహిస్తే ఆటువంటివి డెవలప్ చేయడానికి అవకాశం వుంటుంది. దాని గురించి శిమాండులో ఏదైనా చూపించారా అంటే చూపించలేదు. ప్రతి ఎంఎల్ఎ వు రెండు గ్రామాలు దత్తత యివ్వమని కోరారు, యిచ్చాము. ఆ దత్తత యిచ్చిన

గ్రామాలు ఏమి ఆయినవి? ఖాదీ బోర్డు వారు ఏమి చేశారు? వారు ఇచ్చినటువంటి సౌకర్యాలు ఏమిటీ? బ్యాంకు లోన్సు దొరకనందున మూలపడిపోయి దత్తత గ్రామాలు దత్తతగానే వుండిపోయినవి. వాటికి అవకాశాలు కలిగాయా అంటే లేదు. క్లస్టరు ప్రోగ్రామ్స్ అనే వుద్దేశముతో తీసుకున్నారు. కరంటు క్లస్టరు స్కీము ఎట్లా యితే యిచ్చారో అట్లాగే కొన్ని గ్రామాలను మాత్రము తీసుకోవడం జరిగింది. మూడు వేల ఆదాయం లోపల వున్నవారికి చేస్తామన్నారు. సమితి అధ్యక్షులు ఎవరికి యిచ్చారో తెలియదు. ఒక ప్రాంతంలో ఐఆర్‌డిఏ, డిఆర్‌డిఏ లెక్కలు కట్టి చూస్తే 80 వేల రూపాయలు, 5 గ్రామాల్లో 20 మందికి మాత్రం సవ్వయి చేయగలిగారు. మిగిలింది ఏమి అయిపోయింది, మిగిలినవారు ఏమి అయిపోయారు? దీనివల్ల కుటీర పరిశ్రమలు అభివృద్ధి అవుతాయనుకోడానికి వీలు లేదు. ఉదాహరణకు తాటి, యీత గీతపైన వచ్చే ముడి సరుకులు వున్నవి. వాటితో కుటీర పరిశ్రమలు డెవలప్ చేసే అవకాశాలు వున్నవి. అంటే బోదె, వొట్టె, యీనే, గుజ్జు, గేగు, పండు, యివి అన్ని ముడి సరుకులు. ఇంట్లలో కూర్చుండి వస్తువులు తయారు చేసి ఎగుమతి చేసి బ్రతికే అవకాశాలు వున్నవి. వాటిపైన 40, 50 కోట్ల ఆదాయం వస్తున్నది. దానిలోనుండి పది పర్సంటు లేక 15 పర్సంటు కేటాయించి యీ కుటీర పరిశ్రమలను డెవలప్ చేయుమని నాలుగున్నర సంవత్సరాల నుండి మొత్తుకుంటుంటే ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా యీ కుటీర పరిశ్రమల డెవలప్‌మెంటు కొరకు ఆలోచించకపోతే కష్టం. చిన్నవారిని అధోగతి పాలుచేసి యీ డిమాండును పెట్టి ఆమోదించుమని కోరడం న్యాయంకాదు, చిన్నచూపు తగ్గించుకొని అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ. డి. వెంకటరెడ్డి (తాడిపత్రి) : అధ్యక్షా, నేను కేవలం పట్టు పరిశ్రమ గురించి మాట్లాడాలను కుంటున్నాను. మిత్రులు సిద్ధయ్యగారు మాత్రం కొన్ని వివరాలు సభా దృష్టికి తెచ్చారు. చిన్న పరిశ్రమల గురించి పెద్ద పరిశ్రమల గురించి చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. కాని పట్టుపరిశ్రమ గురించి నేను కొంత సమాచారం సేకరించడం జరిగింది. కాబట్టి మాట్లాడుతున్నాను. పట్టుపరిశ్రమ అనేది ముఖ్యంగా గ్రామాల్లో బీదలకు సంబంధించింది. నిరుద్యోగులకు సంబంధించింది. సన్నకారు రైతులకు సంబంధించింది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి యీ పట్టుపరిశ్రమ ఎంతగానో తోడ్పడుతుంది. పోతే గ్రామీణ ఆర్థిక పరిస్థితిని బాగుపరచడానికి వ్యవసాయానికి సంబంధించిన వువవృత్తులు, ప్రధానంగా పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ఆర్థిక పరిస్థితిని మార్చడానికి ఎన్నో పథకాలు వేయడం జరిగింది.

కాని నా అభిప్రాయంలో, నా అనుభవం లోపల ఎక్కువ మందికి పని కల్పించేటటువంటి అవకాశం గ్రామాలలో కనబడడం లేదు. కోళ్ల పెంపకం పెట్టినా కూడా దానిలో చాల చిక్కులు ఉన్నాయి. ఆ చిక్కుల గురించి వివరించే సావకాశం ఇప్పుడు లేదు. పాడి పరిశ్రమ కూడ అట్లనే ఉంది. దానికి ఎక్కువ మందికి పని కలిగే అవకాశం కూడా లేదు. కాని పట్టు పరిశ్రమ మాత్రం ఒక ఎకరం లోపల ఏ ఇతర వంటలు పెట్టినా 5 వేల రూపాయలు వచ్చే అవకాశం ఉండగా దీనికి దానాపు ఎకరానికి 10, 15 వేల వరకు వంట వచ్చే అవకాశం వస్తుంది. రెండవది నిరుద్యోగ సమస్య, కుటీర పరిశ్రమలుగా స్త్రీలకు పురుషులకు చేతినిండా పని కలిగించే అవకాశం ఉంది. ఈ మధ్య రెండు మూడు మాసాల క్రిందట నేను బెంగుళూరు వెళ్లడం జరిగింది. మైసూరు వెళ్లడం జరిగింది. కొంత మంది రైతు యువకులను తీసుకుని వెళ్లి అక్కడ అంతా చూశాము. సన్నకారు రైతులు ఎవరైతే నిరుద్యోగులు చదువుకున్న యువకులు వారందరు కూడా ఈ పని చేయడం జరుగుతూ ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే ఇంతవరకు ఏ రైతే మన రాష్ట్రములో అభివృద్ధి అయిందో పట్టు పరిశ్రమ అది ప్రభుత్వ ప్రోత్సాహముతో అభివృద్ధి కాలేదు. అక్కడ కర్నాటకలో జరిగిన దానిని బట్టి రాయలసీమలో అభివృద్ధి అవుతూ ఉంది. దానిని చూసుకుంటూ ఇప్పుడు తెలంగాణలో కూడా కొన్ని జిల్లాలలో అవుతూ ఉంది. దీనికి ప్రభుత్వం నుంచి ఎంతైతే ప్రోత్సాహం ఉండాలో అంత ప్రోత్సాహం లేదు కాని ఈ మధ్య మాత్రం ప్రత్యేకంగా ఒక డైరెక్టరేటు వేరు చేయడం మాత్రం జరిగింది. కాని ఈ స్కీము గురించి గ్రామ ప్రాంతంలోపల నిరుద్యోగ సమస్య పరిష్కారం గురించి సన్నకారు రైతులు ఆర్థికాభివృద్ధి గురించి ఎంత ప్రాముఖ్యత ప్రభుత్వం ఇవ్వాలో అంత ఇవ్వడం జరగడం లేదు. ఇంకొక విషయం ఏమిటంటే, మిత్రులు సిద్దయ్యగారు చెప్పినారు. పాడి పరిశ్రమ డైరెక్టరేటు వేసి చెసిన తరువాత దానికి సంబంధించిన అన్ని అధికారాలు కూడా దానికి ఉండాలి, పట్టు పరిశ్రమలకు సంబంధించిన కోపరేటివ్ సొసైటివ్ రిజిస్ట్రేషన్ చేసే అధికారం ఆ డైరెక్టరుకే ఉండాలి. ఇప్పుడు హేండ్లూమ్ డైరెక్టరుగారికి ఉంది. ఈ పట్టు పరిశ్రమ గ్రామ ఆర్థిక పరిస్థితిని చక్కబరచడానికి నిరుద్యోగులకు భృతి కలిగించేదానికి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచేదానికి ఉపయోగపడుతుంది కాబట్టి ఆ అధికారాలను సెరికల్చర్ డైరెక్టరుకి ఇవ్వాలని మరొకసారి కోరుతూ శలవు తీసుకుంటున్నాను. 7-30 P

Sri C.N. Reddy (Manthani) : I would like to say a few words about the privileges and working of the Members of Legislature. I am not trying to sling mud on anybody. Good words and appreciative words have been said by the other side which deserve to be seriously considered. Very valuable suggestions have been given by

the revered leaders from that side Along with that an attempt also has been made to blow hot and cold-which ultimately becomes cold Yesterday we have decided the issue-it was after going into the pros and cons we have decided the issue and again an attempt has been made for character assassination Our Chief Minister has been taking the right steps in the right direction ; he has especially consulted the Chief Secretary in the cement episode and there is real admiration and appreciation by all the members because it is from that end it is admitted also He has really streamlined all the departments and he has given a good policy ; accordingly he is making all efforts. It was clear yesterday Mr. Baga Reddy made an attempt to get some extra quota when our State was starving After consulting some officers he has passed certain orders that 500 tonnes may be given-which will not probably be sufficient for construction of a 3-room tenement. All that is forgotten and we are still going on attacking and indulging in character assassination When our revered leaders from that end gave some appreciative words we should equally compliment him for making efforts.

With regard to the Legislature we are happy that with all the power that lies within you, you, are protecting our rights and privileges. At time we are made to feel that probably you are munificent in the wrong place and we seek your indulgence.

The watch and ward needs to be headed by an officer not below the rank of additional S P here. What we see in the lobbies of the House is indiscipline As far as the conduct of business in the House is concerned nobody would say anything and you are very jealous of our rights. Only with regard to watch and ward some special staff must be there: otherwise these poor attends will not be able to enforce discipline. I thank you for giving me this opportunity.

శ్రీ వడ్డె రంగారావు(బందరు): అధ్యక్షా, చాల మంది పెద్దలు అనేక విషయాల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ప్రజాస్వామ్యంలో ఎవరు ఏమి చెబుతున్నారో అనేది కూడా ప్రభుత్వం గమనించడం చాల అవసరం ఈ ప్రభుత్వానికి అది ఒకటి తరుగుగా ఉందని కనబడుతోంది. ఎందువల్ల అంటే అంత మెజారిటీ గల ప్రభుత్వం ఉండి నత్తులేని ప్రభుత్వంగా నడుస్తూ ఉంది. ఎప్పుడూ కూడా ప్రభుత్వము ప్రజల మీద అధికారుల మీద రాజ్యంలో పరిపాలన చేయడానికి మంచి పటిష్టంగా బలము కలిగి ఉండాలి. జన సంఖ్య బలము ఉంది గాని మరి పరిపాలన బలము చాల తరుగుగా ఉంది. అందుకు నేను చాల విచార పడుతున్నాను. ఎందువలనంటే కాంగ్రెస్ ప్రభుత్వము అని పేరు చెప్పుకుని కాంగ్రెస్ జండా క్రింద నడవబడే ఈ ప్రభుత్వం ఎన్ని అవకతవకలు, ఎన్ని తప్పులు ఎన్ని అవినీతి

పనులు చేస్తున్నారు. ఈ అప్రదిష్ట అంతా ఎవరికి? కాంగ్రెస్‌కే కాదా? ఈ దేశానికి ఎవరైతే స్వరాజ్యం తెచ్చారో ఏ జండా క్రింద అయితే పోరాటం జరిగిందో ఆ జండా క్రింద పటిపాలన చేస్తు అప్రదిష్ట పాలు చేశారు రాష్ట్రాన్ని. ఇదాండి వారు చేయవలసింది. ఇంత మెజారిటి ఉన్నవారు పరిపాలన చెత కాకుండా పరిపాలన ప్రారంభిస్తే ఏమి అవుతుందో ఉదాహరణకు నేను ఒకటి రెండు మనవి చేస్తాను. పోలీసు శాఖ ఉంది. ఈ పోలీసు శాఖమీద ఈ ప్రభుత్వానికి ఏమైనా అదుపు ఉందా లేదా అనేది మనం ఇక్కడ గమనించవలసిన విషయం. ఎక్కడైనా గాని పోర బాటు జరుగుతుంది. జరగదని నేను చెప్పను. జరుగుతుంది. ఒరిగిన తరువాత, కూసిలు, డెకాయిటీలు, దొంగతనాలు, అనేకమైనటువంటి రేపు కేసులు జరిగిన తరువాత పోలీసు శాఖ చేసినటువంటి పని ఏమిటి? ఎంతమందిని పట్టుకున్నారు? ఎంత మంది మీద కేసులు పెట్టారు? ఎంతమందిని శిక్షించారు? ఎంతమందిని పట్టు కుని సరి అయిన లెక్కలు చూపించాడు అనేది మనకు ఇక్కడ కావలసినటువంటి విషయం. ఎప్పుడైతే ప్రభుత్వానికి సరి అయిన పట్టు లేదో అప్పుడు వారి యొక్క ఆర్డరును గాని వారి యొక్క రాజ్యాన్ని గాని ఈ పోలీసుశాఖ గుర్తించలేదు. అని నేను చెబుతున్నాను. అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే ఇప్పటికైనా మీరందరు కూడా ఐకమత్యంగా ఉండి ఒకరి మీద ఒకరు నీరు చల్లుకోకుండా మీరు పటుత్వంగా పరిపాలన చేయండి. మీ క్రింద ఉన్న ఆదికారులందరిని ఒక అదుపులో పెట్టి మీరు పరిపాలన చేయకపోతే మీరు విడిచిపెట్టి వెళ్లడం మంచిదని మనవిచేస్తున్నాను. ఈ దేశంలో ఇప్పుడున్నటువంటి వద్దతి ప్రకారంగా పరిపాలన చేస్తే చాల అప్రదిష్ట పాలు అవుతాము తప్ప ఇంకొక మార్గం లేదు. ఈ పోలీసు శాఖలో మీరు ఎంతో మార్పు తీసుకురావాలి. వారికి కావలసిన సౌకర్యాలు ఇవ్వాలి, వారితో కావలసిన పరిపాలన మీరు చేయించుకోవాలి లేకపోతే మనం చాల అప్రదిష్ట పాలు అవుతామని హెచ్చరిస్తున్నాను.

ఇకపోతే విద్యా విధానం ఉంది. మొన్న పుస్తకాల విషయంలో నేను చెప్పిన ప్పుడు నేను అబద్దం ఆడాను అన్నారు. అప్పుడు చాల వేడిగా ఉంది. అందుకని నేను కూర్చున్నాను. కాని అది అబద్దము కాదని సిలబడి చెప్పగలిగే సమాచారం నా దగ్గర ఉంది. ముఖ్యమంత్రిగారుగాని లేదా తమరు గాని మచిలీపట్టణం పోను చేసి హిందూ కాలేజి హెడ్ మాస్టరుని అడిగితే తెలుస్తుంది. ఎవరిది అబద్ధమో. ఒక బాధ్యత గల ఎం.ఎల్.ఎ అక్కడ స్థానికంగా ఉంటే పరిస్థితులు తెలుసుకుని ఈ సభ ముందు పెట్టినపుడు అబద్దాలు ఆడేశారు అని ఇక్కడ చెబితే ఈ సభ మర్యాద, ఈ సభలో గౌరవించే విధానం ఇదీ కాదని తమరికి నేను మనవిచేస్తున్నాను. విద్యా విధానం పూర్తిగా మారిపోయింది. ఏ విధమైన అదుపులేకుండా అది ఒక బ్రేడు అయిపోయింది. తిరిగి ఆ మంత్రిగారికి సమాధానం చెప్పే అవకాశం నాకు రాలేదు

కనుక ఇప్పుడు చెప్పాను. పరిశ్రమల గురించి చాల మంది మాట్లాడారు. మన శోభనాద్రీశ్వరరావుగారు ఏదో లెక్కలు తీసుకువచ్చి మీముందు అన్ని వివరాలు పెట్టారు. నేను కొన్ని విషయములు చెబుతాను. ఎంతో గొప్ప పట్టణంగా పేరు పొందిన మా మచిలీపట్టణం ఇప్పుడు పల్లెటూరుగా మారిపోయింది. అక్కడ సోడా ఏష్ ఫ్యాక్టరీ కావాలని నేను ప్రయత్నం చేస్తున్నాను. దానికి ఒక స్వరూపము వచ్చింది. రాలేదు అని అనడం లేదు. కాని నేను కోరేది ఏమిటంటే ఇండస్ట్రీస్ మినిష్టరు గారిని దానిని ముందుకు తీసుకువెళ్లి అది ఒక రూపం దాల్చేందుకు సహకరించమని మాత్రం కోరుతున్నాను. సహకారం పూర్తిగా చేస్తామని ఇదివరకే వాగ్దానం చేశారు. అది సక్రమమైన మార్గంలో చేయాలని కోరుతున్నాను. నేను ఒక కంప్లయింటు చేస్తున్నాను. ఏమిటంటే అక్కడ కలుషితమైన వాటరుని అదుపులో పెట్టడం లేదు. చెడు వాయువు వచ్చి చాలమంది ప్రజానీకానికి ఆరోగ్యం చెడిపోవడానికి కారణమవుతూ ఉంది. దానికి ముఖ్యంగా జాగ్రత్తలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. చిన్న చిన్న పరిశ్రమలు పెట్టేవారిని గురించి ఈ ఎసంబ్లీలో రెండు మూడుసార్లు చెప్పాను. వారికి పవరు ఫిక్సెడు హార్సు పవరు మీరు ఫిక్సు చేయాలి. చిన్న చిన్న పరిశ్రమలు పెట్టేవారికి ఇప్పుడు ఉన్న విధానం చాల ఆడ్డంకులు పెడుతున్నదిగా ఉంది. ఆ విధానాన్ని మీరు మార్చాలి.

ప్రతి వారు ఒక కుటీర పరిశ్రమ పెట్టుకుని బ్రతకడానికి అనుకూలంగా ఉండేటట్లుగా మీరు ఒక కార్యాచరణ రూపొందించాలి. ఇప్పుడు ఉన్న సిద్ధాంతం ప్రకారం చిన్న పరిశ్రమలు పెట్టుకుని బ్రతకడానికి వీలు లేకుండా పోతూ ఉంది. దానికి కూడా ఆవకాశాన్ని కలగచేయాలని మనవిచేస్తున్నాను. ఇక రెవిన్యూ గురించి చెప్పాలంటే అది ఒక పెద్ద రాద్ధాంతం సిద్ధాంతం. రైతులకు ఏమీ సహాయం అందడంలేదు. ఈ రైతులు చిన్న ఉద్యోగస్తులు, కరణాల చేతిలో బొమ్మలు అయిపోతున్నారు. పాసు పుస్తకాన్ని సిద్ధాంత ప్రకారం ఇస్తే బాగుంటుందని సలహా ఇస్తున్నాను. ఈ పరిపాలనా లోపాలను గురించి నా ముందు మాట్లాడిన పెద్దలు అనేకమంది చెప్పారు. పర్యటనలకు సంబంధించిన విషయం నేను చెప్పదలచుకున్నాను. మచిలీ పట్టణంలోని మంగినపూడి రేవుకి ఇంతకు పూర్వం ఉన్న మంత్రిగారు కొంత సహాయం చేసే ఏర్పాటు చేశారు. దానికి కేటాయింపు లేదు. దాని ప్రస్తావ లేకుండా ఉంది. ఆ విధంగా అనేకమైనటువంటి విధానాలను పెంపొందింప చేసుకోవాలి అనే అభిప్రాయం ఇక్కడ ఉన్నట్లు కనపడడంలేదు. ఆ టూరిజంలో నరి అయిన విధానాన్ని రూపొందించి ఎక్కడెక్కడ అవసరముందో అక్కడకక్కడ తిరగడానికి మన ప్రయోజనాలను చేయడానికి ఒక కమిటీ వేసి ఒక నరి అయిన విధానాన్ని రూపొందించాలని మనవిచేస్తున్నాను.

పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) : అధ్యక్ష, ఈ ఇండస్ట్రీస్ పద్దు పైన మాట్లాడిన గౌరవ సభ్యులు అందరు కూడా చాల మంచి సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా ఓపెనింగు కాట్సుమెన్ శోభనాద్రీశ్వరరావుగారు మా ఇబ్బందులు అన్ని కూడా పూర్తిగా తెలిసినట్లు మాట్లాడి డిపార్టుమెంటుకి ఎన్నో మంచి సలహాలు ఇచ్చారు. వారికి, మిగతా వారికందరికి కూడా నేను ధన్యవాదాలు తెల్పుతున్నాను. నాకు ఇచ్చిన 5 నిమిషాలల్లో నేను మొత్తం చెప్పలేను గాని కొన్ని విషయాలు మాత్రం మనవిచేయదలచుకున్నాను. మన ఆంధ్ర రాష్ట్రం ఇండస్ట్రియల్‌గా బ్యాక్‌వర్డు ఉన్న మాట వాస్తవం. మనం స్టార్టింగు చాలా లేటుగా చేశాము. మనకంటే ముందు మహారాష్ట్ర గాని, గుజరాతుగాని, తమిళనాడు గాని వారు చాల ముందుగా మనకంటే స్టార్టు చేశారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డ తరువాత మనకు అప్పుడు ఉన్నవి చూస్తే కేవలం మేజర్ మరియు మీడియం ఇండస్ట్రీస్ 45 మాత్రమే ఉంటివి ఈ రోజు 600, అందులో సుమారు 400 దగ్గర దగ్గర ప్రొడక్షనులోనికి వచ్చినవి మిగతావి కన్‌స్ట్రక్షన్ స్టేజిలో ఉన్నాయి. పైపు లైనులో కూడా ఉన్నవి కొన్ని ఉన్నాయి. అయితే ఈ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కావలసినటువంటి అవసరం ఎంతైనా ఉన్నది మనకు ముడిసరుకు ఉంది. రిసోర్సెస్ ఉన్నాయి. అవి అన్ని ఉన్నాయి. కాని శోభనాద్రీశ్వరరావుగారు అన్నట్లు మనకు పైనాన్సు ఇబ్బంది వల్ల కూడా కొంత మన ప్రొగ్రెస్ తగ్గిపోతుంది. తమరికి కూడా బాగా తెలిసిన విషయమే. మన బడ్జెట్‌లో సుమారు సగము భాగము ఇర్రిగేషన్ అండ్ పవరుకి పోతున్నది. ఇంత పెద్ద రాష్ట్రంలో ఇంత పెద్ద రిసోర్సెస్ పెట్టుకుని చూసినట్లయితే 25 కోట్ల రూపాయలు ఇండస్ట్రీస్‌కి ఏ మాత్రము సరిపోదని మనవిచేస్తున్నాను. ఈ మధ్య గత రెండు సంవత్సరాల లెక్క నేను తీసి చూశాను. ఐ.డి.బి.ఐ. నుంచి తీసుకున్నటువంటి పైనాన్సు గాని కేంద్రంనుంచి వచ్చినటువంటి లైసెన్సు గాని మనం ఏ రాష్ట్రం కంటే ప్రొయస్సుగా పార్వర్డు ఉన్నటువంటి గుజరాత్, తమిళనాడు మహారాష్ట్ర అటువంటి రాష్ట్రాల లెక్కలో వస్తున్నాము. కేంద్ర ప్రభుత్వము మనలను బ్యాక్‌వర్డుగా డిక్లేర్ చేసింది కూడా. ఈ మధ్యన మనం ఎంతో అభివృద్ధి సాధిస్తున్నాము అని చెప్పేందుకు సంతోషిస్తున్నాను. అయినా ఇంకా చేయవలసినవి ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. మరి శోభనాద్రీశ్వరరావుగారు మనకు ఇంటరెస్టు ఫ్రీ సేల్సు టాక్సు లోనుగాని, ఇండస్ట్రియల్ స్టేటు సబ్సిడీగాని ఇవి అవ్వి వారు చెప్పారు. ఇంటరెస్టు ఫ్రీ సేల్సుటాక్సు లోను ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఆ పైలు ఇక్కడ ఇప్పుడు పైనల్ డెసిషన్ స్టేజికి వచ్చింది. పైనాన్సు డిపార్టుమెంటు దగ్గర ఉంది. దాని మీద తప్పకుండా శ్రద్ధ తీసుకుంటాము. స్టేటు ఇండస్ట్రీ సబ్సిడీ వారు చెప్పినట్లు కొద్దిగా తక్కువ ఉంది. పైనాన్సు మినిస్టరుగారు ఈ మధ్యనే చూపిరి చారు. కొంత డబ్బు కూడా అదనంగా కేటాయించే అవసరం అందులో ఉంది.

వారు అన్నట్లు నాన్ రెసిడెన్షియల్ కార్పొరేషన్ విషయం ఉంది. మేము షికాగో పోయి, నేను నా మిత్రులు మదనమోహన్‌గారు కూడా అక్కడ ఉన్నటువంటి ఆంధ్రులకు చెప్పినప్పుడు అక్కడనుంచి కొందరు వచ్చి ఇక్కడ ప్రయత్నం చేస్తున్నారు.

అక్కడ ఆంధ్రులకు చెప్పిన తరువాత, అక్కడ నుండి కొందరు ఇక్కడకు వచ్చి ప్రయత్నము చేస్తున్నారు. వాళ్లలో వున్న ఇబ్బందులు భూమి విషయంలో గాని, ఎలక్ట్రిసిటి విషయంలోగాని, కొన్ని ఇబ్బందులవల్ల, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెసిలిటీస్ తొందరగా చేయలేకపోతున్నాము. ఇవన్నీ పూర్తి చేయంటకు ప్రయత్నిస్తున్నాము. అందరి సహకారముతో మన రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధి విషయంలో చాలా ముందుకు పోయే అవకాశముందని మనవి చేస్తున్నాను. కేరళలో రౌణ్‌సింగ్ బైర్ల ఫ్యాక్టరీ పెట్టారని అన్నారు. ఆయన పెట్టారు, తిరిగి మూసివేశారు. అది నడవడంలేదు. ఆక్కడ స్పిన్నింగ్ మిల్లు పెట్టాలని ప్రభుత్వానికి ఏమాత్రం ఉద్దేశములేదు. బైర్ల ఫ్యాక్టరీ కావాలని దానికొరకు ప్రయత్నిస్తున్నాము. రెండవది ఎం.కె.పి. రెడ్డిగారు డిసర్స్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ గురించి చెప్పారు. దానికొరకు శివరామన్ కమిటిని కేంద్ర ప్రభుత్వము ఎపాయింట్ చేసింది. పెద్దపెద్ద పట్టణాల చుట్టూ పరిశ్రమలు రాకూడదనే ఉద్దేశముతో ఆ కమిటి నివేదికను కేంద్ర ప్రభుత్వము పరిశీలన చెస్తున్నది. హైదరాబాదుకు 25 కి.మీ.లో వున్న పరిశ్రమలకు నల్సీడీ 'ఇవ్వమనివుంది. శోభనాద్రీశ్వరరావుగారు చెప్పిన విషయం ఏమిటంటే డిక్లేర్ చేసిన అర్బన్ ఏరియా అది విజయవాడ కాని, హైదరాబాదు కాని, గుంటూరు గాని, అక్కడ పరిశ్రమలకు సంబంధించిన ప్రాబ్లమ్స్ చాలా వస్తున్నవి. గోవింద రావు గారు స్టీల్ ప్లాంటు గురించి మాట్లాడారు. దానికి 107 కోట్లు కావలెను. ఇంకా 80 కోట్లు ప్లాన్‌లో లెకున్నాకూడా, మేము స్టీల్ ఫ్యాక్టరీ అయ్యేవరకు నీరు నవ్వయి చేస్తామని మనవి చేస్తున్నాను. కేవలము పరిశ్రమలు ఒక జాగాలోనే వస్తున్నాయంటే హైదరాబాదు సిటీలో, విశాఖపట్టణములో, తిరువతిలో ఎక్కడయినా పెద్దపెద్ద సిటీలలో అక్కడ టెక్నికల్ పీపుల్‌కు వుండేటందుకు అవకాశాలుంటాయి కాబట్టి, పరిశ్రమలు అక్కడకు వస్తున్నాయి. మెదక్ జిల్లాలో పరిశ్రమలు చాలా వచ్చాయని అన్నారు. కేవలము పటాన్‌చెరువులో వచ్చాయి, మిగతాచోట్ల ఒక పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. కారణమేమంటే, అది సెంటల్లీ బ్యాకవర్డ్ ఏరియా, హైదరాబాదు సిటీకి దగ్గరగా వుంది. యజమానులు ఇక్కడుండేటందుకు అవకాశముంది, వారి టెక్నికల్ హెల్ప్ చాలా అవసరంముంటుంది పటాన్‌చెరువుతో రీ-7 నంబర్ నుండి పరిశ్రమలు వస్తున్నాయి. తమధ్య కొద్దిగా ఎక్కువ అయినాయి. ఇవ్వడు సమయం ఎక్కువగాలేదు కాబట్టి, దీనిపైన పాల్గొన్న సభ్యులకందరకు ధన్యవాదాలు తెలుపుతూ, దీనిని ఏకగ్రీవంగా అంగీకరించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

చేనేత జౌళిశాఖల మంత్రి శ్రీ ఎ. వీరప్ప : అధ్యక్షా, సభ్యులకు సమర్పించిన నోటులో హాండ్లూం విషయంలో డిటెయిల్డుగా చెప్పడం జరిగింది. వాటిని గురించి మరల ప్రస్తావించక్కరలేదు. మెయిన్ ప్రోగ్రాముల గురించి అందులో మెన్షన్ చేశాము. రిబేటు విషయంలో బకాయిలున్నాయని అన్నారు. ఆ విషయం నేను చెప్పాను ఇదివరకే. ఇంకా 23 లక్షల వరకు బకాయి వుంటుంది. మొత్తము బడ్జెటు క్లియర్ అయిన వెంటనే, చెల్లిస్తున్నాము. ఇక్కడ నాలుగు కట్‌మోషన్స్ యిచ్చారు. వాటికి ఆన్సర్ కూడా ఇదివరకే సభలో చెప్పాను. దానిని పురస్కరించుకొని మరల వారు యిచ్చారు. ఆ కట్‌మోషన్స్ మీద కూడా నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. హాండ్లూం విషయంలో మాసివ్ ప్రోగ్రాముగా ఇన్‌సెంటివ్స్‌గాని, షేర్ ఇన్వెస్టుమెంట్ విషయంగాని, 80 లక్షలవరకు మ్యాసివ్ ప్రొగ్రాంగా ఖర్చుపెట్టి, హాండ్లూంలను తీసుకోవడం జరిగింది. మిగతా ఐటమ్స్ విషయంలో కొంత ప్రొగ్రెస్, ఎలాట్‌మెంట్ ఎక్కువ చేశాము. సభ్యులు ఎక్కువగా ఈ సబ్జెక్టు పైన మాట్లాడలేదు. ఆంజనేయులుగారు వూల్ ఎపెక్స్ సొసైటీ గురించి మాట్లాడారు. స్పిన్నింగ్ మిల్ ఎక్స్‌పాన్షన్ గురించి మాట్లాడారు. ఎక్స్‌పాన్షన్‌విషయంలో మొత్తము ఆ ప్రొగ్రామంతా కూడా పంపడం జరిగింది. 196 నుండి 596 వరకు కధుల్లను పెంచుతున్నామని చెప్పాము. అక్కడ స్పిన్నింగ్ మిల్లుకు అసిస్టెన్స్ కూడా ఇవ్వాలని ఆపెక్స్ సొసైటీ నుండి అన్ని ఆర్డర్సు వాటికే రావలెనని ఆదేశాలిచ్చాము. ఈ రకంగా, వూల్ విషయంలో చర్యతీసుకొంటున్నాము. ఈ కట్‌మోషన్స్‌కు ఇదివరకే డిప్లయి యిచ్చాము. వాటిని విత్‌డ్రా చేసుకొమ్మని కోరుతున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) : నాకు అప్పుడు మాట్లాడేదానికి అవకాశములేకుండా పొయింది. వారన్నీ చెప్పినట్లుగా చెబుతున్నారు. రెండు ప్రధానమైన విషయాలు ఇప్పటికీ తేలలేదు. ముఖ్యమంత్రి గారు గుంటూరు వచ్చిన సందర్భములో అక్కడకు రాయబారంగా వచ్చి వారికి చెప్పాము. ప్రభాకరరావు గారి దృష్టికి కూడా తెచ్చాము. వీరప్ప గారి దృష్టికి రెండు మూడు సారులు తెచ్చాము. 1980-81 రిబేటు యివ్వవలసింది వారు ఇస్తామని చెప్పింది 21 లక్షలు. 81-82కు కోటి 20 లక్షలు యివ్వాలి. 79-80, 80-81కి సంబంధించి, వారు రిజెక్టు చేసినదానిలో కోటి 80 లక్షలు యివ్వాలి. మొత్తము 3 కోట్ల, 23 లక్షలు రిబేటు సొసైటీలకు. వీవర్స్‌కు బకాయి వుంది. దీనిని తీర్చే విషయంపై స్పష్టంగా చెప్పండి. సొసైటీలకు, ఇదివరకే 3 లక్షలుండేనే వారు గొడవ చేస్తున్నారు. ఆసలు రిబేటు పర్సనే ఎగిరి పొతున్నది. ఈవాళ మిల్లుల పొటీకంటే పవర్‌లూమ్స్ పొటీ పెరిగింది. చేనేత సొసైటీలు 80 శాతము మూతబడుతున్నాయి. రిబేటు అన్ని సొసైటీలకు యివ్వాలని చెబుతూ వచ్చాము. ఇదివరకున్న 3 లక్షల టర్నోవర్‌ను, ఇపుడు ధానిని 10 లక్షలకు పెంచారు. వచ్చే సంవత్సరము రిబేటు ఆసలే లేదని

జి.ఓ. ఇస్యూ అయింది. ఆ జి.ఓ. విషయం ప్రభుత్వము ఆలోచనచేసి, ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తారా ?

శ్రీ కె. ప్రభాకరరావు : దాని విషయంలో చాలా కూలంకషంగా చర్చచేసి, సరియైన నిర్ణయం తీసుకొన్నాము. అది అమలు జరుగుచున్నది. బాధపడవలసిన అవసరము లేదు. కారణమేమంటే, ఇపుడు 3 లక్షలకు బిలో వాళ్ల సంగతి వచ్చినవుడు, మెయిన్‌గా బోగస్ సొసైటీలను ఎవాయిడ్ చేయాలి జెన్యూన్ సొసైటీలకు వర్మిషన్ లేకుండా ఇవ్వాలని ఒక ప్రిన్సిపుల్‌మీద నిర్ణయం తీసుకొన్నాము.

We are now identifying genuine societies As soon as that is over, next step will be taken.

రెండవది, లోగడ ఆయిపోయిన రిబేట్లు ఎలియర్స్ గురించి, సెంట్రల్ ఎసిస్టెన్స్ రావలసి వుంది. మేము వ్రాశాము. అది రాగానే అది, ఇది కలిపి ఇస్తాము. క్రిందటి సంవత్సరము ఇచ్చాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ : ఒక విషయం వారి దృష్టికి రాలేదేమో. లేటెస్ట్ పొజిషన్ ఏమంటే రు. 3 లక్షల టర్నోవర్ వరకే సొసైటీలకు రిబేటుంది. ఇపుడది రు. 10 లక్షలుంటేనే రిబేటు ఇస్తున్నారు. వచ్చే సంవత్సరము రిబేటు వర్తకము లేదని అన్నారు. ఒక ఎపెక్స్ సొసైటీలకేనా అన్నారు. అసలు ఆ జి.ఓ. ను స్క్రాప్ చేయవలసిన అవసరముంది. రిబేటు విషయంలో, కేంద్ర ప్రభుత్వము ఇస్తున్నదానికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వము వ్యవహరిస్తున్నది. బోగస్ సొసైటీలను రద్దు చేయండి. జెన్యూన్ సొసైటీలకు రిబేటు వర్తకాన్ని అమలు చేయండి.

శ్రీ ఎ. వీరవ్వ : ఇదివరకే ఆన్సర్ చేశాను. అనుమానం మీద తిరిగి తిరిగి అడుగుతున్నారు ఏదో ఒక ఎన్యూమరేస్ వస్తుందని. 1979-80, 1980-81 రిబేటు అడ్మిషన్స్ విషయంలో అవకతవకలున్నాయని వారు చాలా సార్లు చెప్పారు. అది వాస్తవమని నేను కూడా ఒప్పుకున్నాను. 80-81 కి సంబంధించి మా చేతిలో ఉంది కాబట్టి సెంట్రల్‌కు కూడా మా రిపోర్టు పోలేదు కాబట్టి, వాటి విషయంలో తప్పకుండా పరిశీలన చేస్తాము. 79 80 రిబేటు విషయంలో సెంట్రల్‌కు వ్రాశాము. వారు ఒప్పుకుంటారు. ఒప్పుకోకపోతే దానిపై ఏమి చేయాలనేది ఆలోచన చేస్తాము. ఆ విషయం ఇదివరకే చెప్పడం జరిగింది. జి. ఓ. విషయం వారు అడిగారు. అది నేను, ఎఫ్. ఎం. గారు డిస్కస్ చేయకముందు వున్నటువంటి జి. ఓ. ఇపుడున్న జి. ఓ.లో వున్నది వాస్తవమే 82-83 మటుకు, 10 లక్షలుంటే తప్ప టర్నోవర్, రిబేటు లేదని వుంది. ఆ జి.ఓ. ను రివైజ్ చేసి మార్చడలచుకొన్నాము. లక్షవరకు టర్నోవరున్న సొసైటీలకు కూడా ఈ సౌకర్యము అవ్వాలని ఒక నిర్ణయం తీసుకొని జి ఓ. ఇస్యూ చేస్తున్నాము.

శ్రీ పి. అమ్మిరెడ్డి : నర్సాపూర్‌లో ఈ ఆయిల్ అండ్ గాస్ లభిస్తున్నప్పుడు 8-00 P.M
దానికి సంబంధించిన ఆఫీసును ఎక్కడో బొంబాయిలోనో, మద్రాసులోనో పెట్టాలను కుంటున్నారు. ఆ బ్రాంచి ఆఫీసును మన రాష్ట్రంలోనే కాకినాడలోనో మరెక్కడనో ఎందుకు పెట్టకూడదు ?

శ్రీ ఐ. రామకృష్ణంరాజు : ప్రాంతీయ ఆఫీసును ఆయిల్ అండ్ గాస్ కమిషన్‌వారు మన రాష్ట్రంలోనే పెడతామని చెప్పారు. దాన్ని బొంబాయిలో పెట్టే ఉద్దేశ్యం లేదు.

చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎ. వెంకటేశ్వరరావు): అధ్యక్షా, యీ చిన్న తరహా ఇలక్ట్రిక్ డిమాండు విషయంలో చాలా మంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఇపుడు వాటన్నింటికీ సమాధానం ఇవ్వడానికి సమయం లేక పోయినా కొన్ని ముఖ్యమైన వాటిని సమాధానం చెబుతాను. మొదట్లో మిత్రులు శోభనాద్రిశ్వరరావుగారు మాట్లాడుతూ యీ ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌వారు చేస్తున్న ఎలాటుమెంట్సుమీద వారి ఉపన్యాసం కేంద్రీకరించారు. అందులో ఉన్న లోపాలు సంతోషకరంగా లేవని వారు అన్నారు. ముఖ్యంగా వారు చెప్పినది ఏమిటంటే ఆ కార్పొరేషన్‌వారు ఇండస్ట్రియల్ లిస్టుకు ప్లాటులు ఎలాటు చేస్తున్నపుడు ఎక్కువ ధరకు వారు కొన్న రేటుకంటే ఎక్కువవేసి అమ్ముతున్నారని చెప్పారు. దాదాపు కొన్న రేటుకంటే 20 రెట్లు ఎక్కువ వేసి వసూలు చేస్తున్నారని చెప్పారు. ఈ ప్లాటులు ఎలాటు చేయడం అనేది ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు స్కీము ద్వారా ఎస్టేటులు నెలకొలపబడుతున్నాయి. వాటిలో లాండులార్డ్సునుంచి ముందు కార్పొరేషన్‌వారు ఏ ధర చొప్పున తీసుకోవడిందో ఆ ధర కాకుండా లాండులార్డ్ కోర్టుకువెళ్లి మరల ఎక్కువ ధర తీసుకుంటున్నారు. అందువల్ల చాలా సందర్భాలలో మొదలు చూపించిన రేటు కన్నా ఆ తరువాత రేటు అధికంగా ఉంటున్నది. కొన్ని సందర్భాలలో 19 కంటే యింకా ఎక్కువ కేసులలో కోర్టుకువెళ్లి అవార్డులు పొందిన సందర్భాలు ఉన్నాయి. ఆ తరువాత కార్పొరేషన్ ప్లాట్స్ ఎలాటు చేయడం జరుగుతోంది. అందువల్లనే యీ కాస్ట్ ఎక్కువ అవుతున్నట్లు కనపడుతున్నది. కాని వాస్తవాలు చూస్తే ఈ భూముల రేటు పటాంచెరువులో ఎంటర్‌ప్రెనూర్సుకు 25 రూపాయలకు స్క్వేర్ యార్డు చొప్పున ఎలాటు చేస్తూ ఉంటే అక్కడ ఉన్న బయట రేటు స్క్వేర్ యార్డు 85 రూపాయలు. బెర్లపల్లిలో 20 రూపాయలు స్క్వేర్ యార్డుకు ఎలాటుమెంటు చేస్తూ ఉంటే బయట ఉన్న రేటు 60 రూపాయలు. జీడిమెట్లలో ఎలాటుమెంటు చేసినదానికి వసూలు చేసిన రేటు 30 రూపాయలు స్క్వేర్ యార్డు అయితే బయట అక్కడ 60 రూపాయలు స్క్వేర్ యార్డు మించి ఉంది. ఈ విధంగా చూస్తే యీ యింద

స్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ తక్కువ ధరకే లాండు సేకరించినట్లు కన వడుతోంది. పోతే సేల్ అగ్రిమెంటుకు యాక్యువల్ ఎగ్రిమెంటుకు రేటులో వ్యత్యా సం కనవడుతున్నట్లు శోభనాద్రీశ్వరరావుగారు చెప్పారు. ఇపుడు అగ్రిమెంటు డీడ్ ప్రకారం అందులో ఒక క్లాజులో యీ ప్లాటులు సంబంధించిన మొత్తం కనుక చెల్లిస్తే టైటిల్ ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుందనేది ఉంది. వేరొక క్లాజులో 10 సంవత్సరాలు తరువాత కాని ఆ ప్లాటును వేరొకరికి ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలు లేదని యీ విధంగా ఒక క్లాజు మరొక క్లాజుకు పరస్పర విరుద్ధంగా ఉందని అన్నారు. అది వాస్తవం కాదు. ఈ టైటిల్ డీడ్ వాస్తవమైన పద్ధతిలోనే నరైన లాండు కాస్టు వేసే ఎగ్జిక్యూట్ చేయడం జరుగుతోంది. ఎవరైనా యితరులకు టైటిల్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడానికి నిషేధం ఉంది.

శ్రీ జి. లచ్చన్న : ఇపుడు మంత్రిగారు మేము అడిగిన వాటికి అన్నింటికీ యిక్కడ సమాధానం చెప్పడానికి టైము లేదు కాబట్టి సభ్యులు అడిగిన విషయాలకు తరువాత అయినా వారు జవాబు అందిస్తే బాగుంటుంది.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : అట్లాగే నేను సమాధానం చెప్పని వాటికి సభ్యు లకు జవాబులు అందించే ఏర్పాటు చేస్తాను. ఇపుడు ముఖ్యంగా చిన్న తరహా వరి శ్రమలు పెట్టుకొనేవారికి సబ్సిడీ రూపంలో ఇన్‌సెంటివ్ కలుగజేయాలని ముఖ్య మంత్రిగారి అధ్యక్షతన సమావేశము జరుపబడి అందులో కొన్ని సూచనలు చేయ బడ్డాయి. వాటిని త్వరలోనే అమలుచేస్తాము. అవి కొన్ని సబ్ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. ఇకపోతే కాయల్ ఇండస్ట్రీ సంబంధించి ఇంటగ్రేటెడ్ డెవలప్‌మెంటు ఆఫ్ కోయల్ ఇండస్ట్రీ క్రింద కొత్త పథకము యీ సంవత్సరం తీసుకున్నాము. దాని ప్రకారం అనంతపూర్ వెస్టు గోదావరి, ఈస్ట్ గోదావరి ప్రాంతాలలో యీ కాయల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు చేసే కార్యక్రమం తీసుకున్నాము.

శ్రీ జి. లచ్చన్న : ఈ కాయల్ ఇండస్ట్రీని పెట్టగానికి శ్రీకాకుళంలో కన్‌సిడరేషన్‌లో ఉందా మంత్రిగారు చెప్పిన జిల్లాలలో శ్రీకాకుళం లేదు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : శ్రీకాకుళం, వెస్టు గోదావరి, ఈస్టు గోదావరి, అనంతపూర్ జిల్లాలలో యీ పథకం క్రింద కాయల్ ఇండస్ట్రీ డెవలప్‌మెంటు జరుగుతుంది

శ్రీ ఓ. వెంకట్రావు (నిడదవోలు) : జీడిమెట్లలో కమ్మర్షి యల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రిగారు చెప్పారు. సాధారం, జీడిమెట్లలో కొంతమంది ఇండస్ట్రియల్ పీపుల్ వచ్చి ఇండస్ట్రీస్ పెట్టాలని అనుకొన్నపుడు అక్కడ భూమిని స్క్వేర్ యార్డు 50 నుంచి 60 రూపాయలవరకూ ఖరీదు మీద

యిస్తామంటున్నారు. అంతకంటే తక్కువ ధరలో మంత్రిగారు అక్కడ భూమి యిప్పిస్తే బాగుంటుంది.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : ఇపుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారు ఇండస్ట్రియలిస్టులకు జీడిమెట్లలో యిస్తున్న భూమికి ధర అంత ఎక్కువ ఏమీ లేదు.

శ్రీ జయరాములు : స్మాల్ స్కేలు ఇండస్ట్రీ మినిష్టరుగారు తమ డిమాండుకు 25 కోట్ల రూపాయలు కావాలని డిమాండు మూవ్ చేసారు. కాని ఆ డిమాండులోని వివరాలలో మాత్రం 26 కోట్ల రూపాయలకు ఖర్చులు కనిపడుతున్నాయి. కాబట్టి మంత్రిగారు ఆది సవరించుకొని డిమాండు మూవ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. మాణిక్‌రావు : అధ్యక్షా, ఎవరూ బాదీబోర్డు విషయాలు మాట్లాడలేదు, ఎవరూ ఏ సలహా ఇవ్వలేదు. అందరికి బాదిబోర్డు పై వున్న ప్రేమ, అభిమానం దీనివలన వెల్లడి అవుతున్నది. నేను సభ్యులందరికి నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఐ. రామకృష్ణంరాజు : అధ్యక్షా, టూరిజం గురించి సమరసింహారెడ్డిగారు, రంగారావుగారు చక్కని సూచనలు చేశారు మనది పెద్ద స్టేట్ అయినప్పటికి, మన ప్లాన్ బడ్జెట్ 20 లక్షలు మాత్రమే. ఐతే, రాజస్థాన్‌లో మూడు కోట్ల రు.ల బడ్జెట్‌తో అక్కడ డెవలప్ చేశారు అని చెబుతున్నారు. టూరిజంపై, ఎంత ఎక్కువ ఖర్చు పెడితే అంతకు పదిరెట్లు ఎక్కువ ఆదాయం వస్తుందని మీకు తెలుసు. అయినప్పటికి, ఇక్కడ ఉన్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 20 లక్షలతో సరిపెట్టుకోవలసి వచ్చింది. ఇతర డిపార్టుమెంట్సుతో కో ఆర్డినేట్ చేసి రాజస్థాన్ కంటే ఎక్కువ ఖర్చు పెడుతున్నాం బుద్ధ జ్యోతి ప్రాజెక్టుకు 5 కోట్లు ఖర్చు అవుతుంది. అది చేస్తున్నారు, అది టూరిజం క్రిందకు వస్తుంది. ఆలాగే ఐ.పి.సి సి, జాయింట్ ప్రాజెక్టు - త్రి స్టారి ప్రాజెక్టు రెండు కోట్ల రు ల వస్తున్నది. ఇందులో 15 లక్షల రు.లు మన వాటా ధనంగా పెట్టాము. ఈ సంవత్సరాంతంలో యీ ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ పూర్తి అవుతుంది, ఇప్పటి వరకు టూరిజంకి సంబంధించి మాస్టర్ ప్లాన్ లేదు. అది లేపము, ఆలాగే మనవద్ద టూరిస్టు స్టాటిస్టికల్ సెల్ లేదు, ఇతర దేశాలు, వారి అభిరుచుల గురించి స్టడి చెయ్యడానికి. దానికి సంబంధించి ఒక ఆఫీసర్‌కు ట్రెయినింగ్ యిచ్చి ఒక సెల్ ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. చీరాలలో, మంగినపూడిలో వున్న టూరిస్టు సెంటర్సును డెవలప్ చెయ్యమన్నాము. నిధుల అనుకూలాన్నిబట్టి డెవలప్ చేస్తాం. '83 వస్తు.క్వార్టరులో ఆది జరుగుతుంది. నాగార్జున సాగర్ టు శ్రీశైలం టూరిస్టు ఎట్రాక్షన్ చెయ్యడానికి ప్రయత్నం జరుగుతుందని మనవిజేస్తున్నాను. ఆది ఆ విధంగా తప్పక రూపొందుతుందని మనవిజేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రామ్ : అధ్యక్షా, గౌ. సభ్యులు జి. ఎ. డి. నేను మూవ్ చేసిన ఇతర పద్దులపై యిచ్చిన సలహాలకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అయితే, వారు - పరిపాలన మరింత పటిష్టంగా, సమర్థవంతంగా నడపడానికి, ప్రజలకు మరింత ప్రయోజనకరంగా వుండడానికి తీసుకోదగిన, చెయ్యదగిన మౌలికమైన మార్పులకు సంబంధించి సూచనలు చేస్తారని నేను ఆశించాను. బహుశా అనుకున్నంత సమయం లేకపోవడంవల్లనో ఏమో నేను ఆశించిన విధంగా సూచనలు రాలేదు. అయినప్పటికి, వారిచ్చిన సూచనలు పాటిస్తామని మనవిజేస్తున్నాను,

అధ్యక్షా ఒక ఉదాహరణ చెబుతాను. వెంకయ్యనాయుడుగారు చాలా మంచి వక్త. ఆయన ఏ విషయంపై అయినా చక్కగా ప్రిపేర్ అయి వస్తాడనే నమ్మకం మాఅందరికి ఉంది. మా ఇద్దరి మధ్యా ఏమీ లేదు; చెరొకవైపూ వున్నాం. అభిమానం మాత్రం వుంది. నేను చేసిన వాగ్దానాలు అని ఆయన ఒక పైలు చూపించారు, నేను పగలూ, రాత్రి కూడా వాగ్దానాలు చెయ్యడం మొదలు పెట్టానా, ఇంత పెద్ద పైలు మా వెంకయ్యనాయుడు దగ్గర ఎట్లావుంది, అని చూస్తే ఆ మొత్తంలో ఏమీ కన బడడం లేదు, నేను చాలా వెతికాను. ఆయన ఉపన్యాస, నేను ఎనలైజ్ చెయ్యడలచుకోలేదు. మైకు వున్నదనే జ్ఞానం కూడా లేకుండా ఆయన బిగ్గరగా మాట్లాడతారు. అందులో పాయింట్ ఏమిటో మాత్రం నాకు అర్థం కాలేదు. నాకు అర్థమై నంతవరకు నేను వారికి సమాధానం చెప్పదలచుకున్నాను

కంప్లెయింట్ సెల్ గురించి చెప్పారు. కంప్లెయింట్ సెల్ ఇంకా పటిష్టంగా పనిచేస్తే బాగుంటుందని అభిప్రాయంతో నేను కూడ ఏకిభవిస్తున్నాను. కంప్లెయింట్ సెల్ వలన లాభం పొందిన వారు చాలమంది వున్నారని నేను మనవిజేస్తున్నాను. అది పటిష్టంగా పనిచేసేందుకు ప్రయత్నిస్తామని మనవిజేస్తున్నాను.

మంత్రుల మధ్య విభేదాలున్నాయన్నారు సుందరయ్యగారు. మా మధ్య విభేదాలు లేవని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. ఏ విషయంలోనూ మేము బయట పడి పోట్లాడుకోవడం జరగలేదు. వారు వూహించి మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష సభ్యులు రావాలని ఆకాంక్షతో మాట్లాడుతున్నారు. మా మధ్య భేదాభిప్రాయాలు రావని మనవిజేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న : అధికార పక్షంలో తగాదాలు రావాలనే కోరిక ప్రతిపక్షానికి ఉందని అంటున్నారు. మీరు పోయిగా బ్రతికితే మాకు చూడాలనిఉంది. ఇప్పటికి ఇద్దరు అయిపోయారు. మూడవ వారు కూడా వెళ్లకుండా ఉంటే ఈ ఆరు మాసాలు సంతోషించాలని సలహా ఇచ్చాం. మేము 80 మందిమే కదా ఉన్నాం అయితే మీరు బజారులోనికి వచ్చేవరకు ఒప్పుకోరని అందరికి తెలుసు.

శ్రీ బి. వెంకట్రాం ; మాలో తగాదా లేకుండానే బజారుకు తెస్తున్నారనే బాధ మాకు ఎక్కువగా ఉంది.

శ్రీ గొతు లచ్చన్న : ఇందిరమ్మ గారు సాక్ష్యం చెప్పాలే కాని ఎవరూ చెప్పలేరు.

శ్రీ బి. వెంకట్రాం : ఎడ్మినిస్ట్రేటివ్ ఎఫిషియన్సీని ఇంప్రూవ్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని రెడ్ టేప్ పీలై నంతవరకు కట్ చేసి ప్రజలకు ఎడ్మినిస్ట్రేషనును దగ్గరకు తీసుకుపోయే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. ఎడ్మినిస్ట్రేషనులో ఏ నిర్ణయాలు చేసినప్పటికి వాటి వల్ల వచ్చే ఫలితాలు ఎవరికి సక్రమంగా అందాలో వారికి అందేట్లా, పెర్కొలేట్ అయేట్లా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనికి కావలసిన ఓరియంటేషను, మానిటరింగ్, రివ్యూ ఆన్నీ చాలా అవసరం. వాటిని తప్పకుండా ఎడ్మినిస్ట్రేషనులో ప్రవేశపెడతామని మనవిచేస్తున్నాను. క్లీన్ ఎడ్మినిస్ట్రేషనును నేను ఇస్తానన్న మాటను వెంకయ్య నాయుడుగారు ప్రస్తావించారు. నేను మరల చెబుతున్నాను. క్లీన్ ఎడ్మినిస్ట్రేషను ప్రొవైడ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పూర్తిగా ప్రయత్నం చేసిందని ఘంటా పధంగా చెబుతున్నాను. ఈ వేళ ఇంజనీరింగు డిపార్టుమెంటులో పొరపాటు చేసిన వారిని తప్పు చేసిన వారిని ఎంతమందిని సస్పెండ్ చేసి చర్యలు తీసుకున్నామో ఒక సారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఒక ఎలిగేషను చేయడం అనేది మాత్రమే ప్రధానంకాదు. అది రుజువు చేయడానికి కావలసిన ఏర్పాట్లు, ఆధారాలు ఇవ్వడం చాలా ప్రధానమైన విషయం. కేవలం ఎనంప్షన్స్‌తో పుకార్లతో రూమర్ మాంగరింగ్ వల్లనే అది ఇట్లా, ఇది అట్లా అనుకోవడం భావ్యం కాదని మనవిచేస్తున్నాను. దురదృష్టవశాత్తు సమాజంలో లంచగొండితనం ఒక లాంఛనంగా తయారైనది. అటువంటప్పుడు లంచగొండితనాన్ని నిర్మూలించడంలో కాంగ్రెసు-ఐ వారు మాత్రమే కాక అన్ని పార్టీల వారికి బాధ్యత ఉంది. ప్రభుత్వానికి ఎక్కువ బాధ్యత ఉందని నేను అంగీకరిస్తున్నాను. ఈవేళ సమాజంలో ఎట్లా తయారైనదంటే-మామూలు ఇస్తే తొందరగా పని అవుతుందేమో, పని అయిపోతే మనకు ఎందుకు వచ్చిన గొడవ అనే మన: ప్రవృత్తి కనిపిస్తున్నది. మనం ఈ పని చేస్తే దానిని బేర్‌చేస్తూ మాట్లాడడం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇక్కడా అక్కడా ఎదో ఉందని చెప్పడమే కాని నిర్ద్వంద్వంగా నిరూపిస్తున్నాను అని చెప్పిన వారు తక్కువ మంది ఉంటారు. ప్రతిపక్షంలోని వారు కొన్ని చక్కని సూచనలు చేసినందుకు కొన్ని విషయాలు బైటకు తెచ్చినందుకు వారికి అభినందనలు తెలియ చేస్తున్నాను. కొన్ని సార్లు సూచనలు చేసినవప్పటికి ఉన్న విషయం ఇది అనే మాట చెప్పినప్పటికి నిరూపణ వచ్చేసరికి బియాండ్ డౌట్ మనం ప్రూవ్ చేయవలసి ఉంటుంది కనుక మనిషిని శిక్షించేటప్పుడు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి

ఉంటుంది. వాటిని కరెక్టు చేసేటప్పుడు సరైన పద్ధతులలో ప్రొజెక్టు చేసి తగిన ప్రయత్నం చేస్తే తప్ప ఇది సాధ్యం కాదని మనవిచేస్తున్నాను. ఇప్పటున్న పరిస్థితులలో మాగ్జిమం ఎవర్ట్ ప్రభుత్వం చేస్తున్నదని చెబుతున్నాను.

శ్రీ గొతు లచ్చన్న : నిరూపణ చేయవలసిన బాధ్యత ఆరోపించిన వారిపై ఉందని ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట నిజమే, ఎప్పుడు నిరూపించగలరు; మీరు చేసిన ఆరోపణను విచారిస్తున్నాం అని తెలియచేసి అవకాశం ఇస్తే కదా. ఆ పద్ధతిని అనుసరించడం లేదని పాయంట్ ఔట్ చేస్తున్నాను. ఆ పద్ధతిని అనుసరించి ఆరోపించిన వారు నిరూపణ చేయకపోతే ప్రాసిక్యూషన్ చేసినప్పటికి సంతోషమే.

శ్రీ బి. వెంకట్రాం : లచ్చన్నగారు నేను అన్నది కేవలం ప్రతిపక్షాలవారికే వర్తిస్తుంది అనుకుంటే పొరపాటు. ప్రతిపక్షం వారే కాదు, మా పార్టీ వారైనా లంచ గొండి తనం నిర్మూలించడానికి అందరికి చిత్త శుద్ధితో ప్రయత్నం చేసే పద్ధతి ఉంది, ఆలోచన ఉంది అని మనవిచేస్తున్నాను. ఈ పరిస్థితులలో మనమందరం కలిసి ఈ విషయంలో సరైన ప్రయత్నం చేయవలసి ఉంటుందనే మాట మనవి చేస్తున్నాను. తప్ప మరొకటి కాదు. ఇందులో ఒక భాగంగా మంత్రులపై ఆరోపణలు వస్తే తప్పకుండా అందరికంటె ముందుగానే ఎక్కువగా వారు పరీక్షకు నిలబడవలసిన అవసరం ఉందనే మాట ప్రభుత్వం ఒప్పుకుంటోందని మనవిచేస్తున్నాను. చాలా సార్లు ఒక మాట మనవిచేస్తున్నాను. నాకు ఎవరి మీదనో ఏదైనా అభిప్రాయం ఉంటే ఆయన ఇట్లా చేస్తున్నాడనే మాట ప్రముఖంగా బైటకు వదిలి తరువాత ఏమి అవుతుందనే విషయంలో నాకు పట్టలేదనే పద్ధతిలో ఉంటే ప్రయోజనం ఉండదని మనవిచేస్తున్నాను. సిమెంటు వ్యవహారం వచ్చినప్పుడు - డెమ్మాక్రటిక్ హిస్టరీలో ఎవరూ ప్రతిపక్షం వారికి సైల్స్ చూపించలేదు, కాని చూపించాము. ఆ విధంగా చూపించినందుకు కొంత మంది ఉద్యోగులకు కొంచెం మనస్సులో బాధ అనిపించినప్పటికి ఒకే ధ్యేయంతో చూపించాను. ప్రతిపక్షం వారికే కాదు, గవర్నమెంటు చీఫ్ విప్‌కు కూడా చూపించాము. ఆఫీసర్లను కూర్చోబెట్టి పశ్నించడం జరిగింది. తుది నిర్ణయం తీసుకునే ముందు ఒపీనియన్ పార్ములేట్ చేసుకునే ముందు కలెక్టివ్ విజ్ఞడం ఉంటే మంచిది అని కన్‌సర్నడ్ ఆఫీసర్లను కూర్చోబెట్టి సమాధానాలు ఇచ్చేట్లు చేసానని మనవిచేస్తున్నాను. విషయాలను దాచి పెట్టే మనస్తత్వమే ఉంటే ఈ పని చేయవలసిన అగత్యం ఉండదని మనవి చేస్తున్నాను. సజనం ఎంటర్‌ప్రైజ్ విషయంలో కూడా ఇదే పద్ధతిలో వెళ్లాం. కంట్రాక్టు టెర్మినేట్ చేయడం జరిగింది. తరువాత ఇంక్వైరీ ఆఫీసర్లను వేయడం జరిగింది. ఎవరైనా పొరపాటు చేసి ఉంటే తప్పకుండా శిక్షించడం జరుగుతుంది.

వెంకయ్యనాయుడుగారు చెప్పారు ఒక ఆఫీసరు పేరు చెప్పి ఆయనపై వున్న కేసులతో లెటర్ ఇచ్చామని. ఆ లెటరులోని సంఘటనలపై విచారణ చేయడానికి సజనం ఎంటర్‌ప్రైజెస్ సింగరేణి కాలరీస్ విషయంలో దర్యాప్తు చేయడానికి వేసిన వారినే వేయడం జరిగించని మనవిచేస్తున్నాను. తప్పు చేసిన వారిని రక్షించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదని మనవిచేస్తున్నాను. ఆరోపణ ఒక ఎత్తు, రుజువు చేయడం మరొక ఎత్తు అని తమకు తెలిసిన సంగతే. ప్రతిపక్షాలు ఆరోపణలు చేసే అవకాశం ఉంది. వారు చేయవలసిందే, చేసినందుకు అభినందిస్తున్నాను. కాని వాటిలో రుజువైన ప్రకారంగానే ముందుకు పోయి చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను. రుజువు విషయం వచ్చే సరికి రికార్డులు బట్టి సాక్ష్యాధారాలు బట్టి చర్య తీసుకోవలసి ఉంటుంది కనుక వారి మనస్సులో ఉండే రకంగా కొన్ని సార్లు జరుగకపోతే కేవలం దాటవేస్తున్నామనో మరొకటి అనో అపోహలు పడడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. మరొకటి మంత్రులు ఆఫీసుకు వెళ్లడం విషయం. గౌరవ సభ్యులు వెంకయ్య నాయుడుగారు ఎన్నిసార్లు వెళ్లారో తెలియదు. నాకు తెలిసినంతవరకు, మంత్రులు సిటీలో ఉన్నంత వరకు చాలా భాగం ఆఫీసులలోనే ఉంటున్నారనే మాట చెబుతున్నాను. వారు టిఏలు డ్రా చేస్తున్నారు అంటే నిజానికి వారు టూరు చేయాలి, ప్రజలను కలుసుకోవాలి, ప్రజల వద్దకు పోవాలి, విషయాలు తెలుసుకోవాలి కనుక రెస్పాన్సిబిల్ వర్సన్స్‌గా వారు తిరుగక తప్పదు, తిరిగినప్పుడు టిఏ డ్రా చేయక తప్పదు. తిరుగకపోతే టిఏ డ్రా చేయకపోతే తిరుగకుండా ఆఫీసరుగానే ఉండదలచుకున్నారా అనే మాట కూడా వెంకయ్యనాయుడు గారే అంటారు. కాదని అనను. ఆటువైపున వున్నపుడు తప్ప 8-30 P.M.
కుండా ఏదో ఒకటి మాట్లాడాలి. మూట్లాడుతూనే వున్నారు. మేము సమాధానము చెప్పుకొనవలసిన ధర్మము వుంది. చెప్పుకొంటాము. గౌరవ సభ్యులు యిచ్చిన సూచనలన్నింటినీ తప్పక పరిశీలింప చేయిస్తాను. గెస్ట్ హౌస్ విషయం ప్రస్తావించారు. దీనిపైన రిపోర్టు వచ్చింది. ఆ రిపోర్టునుబట్టి తీసుకొనదగిన చర్యలన్నింటిని ప్రభుత్వం తీసుకొంటుంది. పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టము చేసే విషయంలో గౌరవ సభ్యులిచ్చిన సలహాలను మనస్సులో పెట్టుకొని తగు చర్య అనుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. నర్సయ్య (ఎట్చర్ల) : శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు విద్యావిషయకముగాను, ఆర్థికముగాను వెనుకపడివున్నాయనేది అందరికి తెలుసు. నరసన్నపేట, పాలకొండలో కాలేజీ వచ్చింది, విశాఖపట్నం తరువాత పాయకరావు పేటనుంచి భీమిలి వరకు కాలేజీలు లేవు. 80 మార్కులు వస్తే తప్ప మెడిసిన్, ఇంజనీరింగ్‌లలో మా శ్రీకాకుళం పిల్లలకు సీట్స్ రావు. మా శ్రీకాకుళం జిల్లా వారికి మార్కులలో కొంత మినహాయింపు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ముఖ్యమంత్రిగారికి నేను మాట్లాడినది అర్థము కాదు సహజముగా. నేను మామూలు భాషలో మాట్లాడాను. నర్సయ్యగారు మాట్లాడినది బాగా అర్థమయి వుంటుంది.

శ్రీ బి. వెంకట్రాం : భాష విషయం కాదు. చాలా ఉద్రేకముగా, తొందరగా మాట్లాడారు. పెద్దగా మైకులో మాట్లాడేటప్పటికి రిసౌండ్ యిచ్చింది. అందువల్ల అర్థమవడం కష్టమైనది అని చెప్పాను.

శ్రీ ఏం. వెంకయ్యనాయుడు : నేను యిచ్చిన దానిలో 10 వాగ్దానాలు వున్నాయన్నారు. నాకు అవకాశమిస్తే మొత్తము వాగ్దానాలన్ని లిస్ట్ ఔట్ చేసి నా సంతకముతో వారికి సబ్మిట్ చేస్తాను. దాట వేయడములో ముఖ్యమంత్రిగారు ఎక్స్‌పర్ట్. విద్యామంత్రి కేశవరావుగారికి తనకు అభిప్రాయ భేదాలు లేవు. అని ముఖ్యమంత్రి గారు అన్నారు. విద్యాశాఖ నుంచి మార్చండి అని కేశవరావుగారు అన్నట్లు వత్రికలలో వచ్చింది. ఈ పోర్టిపోలియో మార్పు ఎందుకు పదవినే వదలవచ్చును అని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వచ్చింది. అంటే వారు ఎంత మంచిగా వున్నారో తెలుస్తూనే వుంది. రెవెన్యూ మంత్రిగారు వీరికి మధ్య ఎటువంటి సంవాదము జరిగినదో, ఇక్కడ చర్చించాము.

శ్రీ బి. వెంకట్రాం: అది నిజమే అనుకొందాము కాస్సేపు మేము తరువాత విడిపోయామా ? మేము ఏమైనా పొట్లాడుకొన్నామా ? గ్రూపులు పెట్టుకొన్నామా ? వేరే పార్టీలు పెట్టుకున్నామా ? ఏమి చేశాము ? We are still continuing as Members of the same Cabinet.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : మేము సిద్ధాంతాలపైన విడిపోయి యిటు వచ్చాము.

శ్రీ బి. వెంకట్రాం : ఒకే సిద్ధాంతముతో వున్నాము కాబట్టి యునైటెడ్‌గా వున్నాం.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : అనేక ముఖ్యమయిన ఇస్యూలను రెయిజ్ చేశాము. వారికి అర్థమయినప్పటికి సమాధానము చెప్పడం యిబ్బంది కాబట్టి చెప్పరు. I want to make it very clear. Every word I spoke today, let him examine even after-wards. There is point in every word I spoke and he cannot explain to the House. ఆది ఒక ఉదాహరణ.

శ్రీ గౌతు లచ్చన్న : స్పీకర్ ఎన్నిక ఆగస్ట్ 31 లోపల పెడతామన్నారు. పెట్టలేదు. హౌస్‌ని మిస్‌లీడ్ చేసినట్లు అవుతుందా కాదా ?

శ్రీ బి. వెంకట్రాం : స్పీకర్ ఎలక్షన్ ఈ సెషనులోనే జరుగుతుందని చెప్పాను కదా.

Mr. Deputy Speaker : The question is :

To reduce the allotment of Rs. 25,93,31,000/– for Industries by Rs, 100/–

Failure to take action against Jai Hind Khandsari Unit in Vikarabad Taluk in Ranga Reddy District for non payment of Rs. 180/– per tonne fixed by Government to growers and also for not prosecuting him under E.C. Act & NASA as promised by the Minister for Sugar.

To reduce the allotment of Rs. 25.93,31,000/– for Industries by Rs. 100/–

The Kirlampudi Sugar Factory in Pithapuram in East Godavari District committed wilful default in payment cane price to growers to the tune of 96 lakhs for 1981-82 season and past seasons also. Cane Growers started Dharna and agitation since 7–7–1982 in front of the factory No action taken against the management to enforce payment.

To reduce the allotment of Rs. 25 93,31,000/– for Industries by Rs. 100/–

For not securing enough funds for the quick execution of Yeleru Project, meant to supply water for the Visakhapatnam Steel Project, as a result of which there is likelihood of the Steel Project being delayed.

To reduce the allotment of Rs. 25,93,31,000/– for Industries by Rs. 100/–

For frilure to commence Allumina Project in Andhra Pradesh inspite of all other formalities having been completed.

To reduce the allotment of Rs. 25,93,31,000/–for Industries by Rs. 100/–

Since the State Government have not taken strong steps to get major industries established in our State. So also no suitable steps are being taken to get established the factories that have already been sactioned licences such as Tyres Factory, Fertilizer Factory, Rail Coach building factory, Wagon repairs, Alluminum Factory etc.

To reduce the allotment of Rs. 25,93,31,000/– for Industries by Rs. 100/–

కృష్ణాజిల్లా విజయవాడలోని జవహర్ ఆటో నగర్‌లో ఎంటర్ ప్రినర్స్‌కు వారికిచ్చిన స్థలములకు రిజిస్ట్రేషన్ చేయకపోవడంవల్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 25,93,31,000/- for Industries by Rs. 100/-

కృష్ణాజిల్లా వుయ్యూరు తాలూకా, సమితి కేంద్రమైనప్పటికీ ఇండస్ట్రియల్ ఎస్టేటు నెలకొల్పనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 25,93,31,000/- for Industries by Rs. 100/-

రూలు 2 (బి) ఆఫ్ ఇండస్ట్రియల్ సర్వీసు ప్రకారంగా 50 పర్సంట్ ఆసెస్టింటు డైరెక్టరు పోస్టు ఇంజనీరు పట్టభద్రులకు యివ్వనందుకు నిరసనగా ఈ విషయము ముఖ్య మంత్రిగార్కి- వినతి పత్రము సి. జంగారెడ్డి, ఎమ్. ఎల్. ఎ గారు 20-3-82 న యిచ్చినా చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reeuce the allotment of Rs. 6,73,45,000/- for Village and Small Industries by Rs. 100/-

గ్రామాలల్లోని లక్షలాది యువకులను స్వయం ఉపాధి కల్పన కొరకు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించక వాటికి కావలసిన ద్రవ్యాన్ని కేటాయించనందుకు.

To reduce the allotment of Rs. 6,73,45,000/- for Village and Small Industries by Rs 100/-

For not allowing a licence for a poor applicant for setting up a candle manufacturing unit despite repeated representations.

To reduce the allotment of Rs. 6,73.45,000/- for Village and Small Industries by Rs. 100/-

No encouragement and infrastructure facilities are given to promote village and small industries. Handloom Weavers are not given their rebate and also other aid to save their industry form ruination.

To reduce the allotment of Rs. 6,73,45,000/- for Village and Small Industries by Rs. 100/-

For reducing Rs. 2 crores rebate amounts for primary weavers' co-operative in the years 1979-80, 1980, 1981 and not allowing primaries which has below Rs. 3 lakhs turnover per year for selling on Rebate of Handloom cloth in festival days.

To reduce the allotment of Rs. 6,73,45,000/- for Village and Small Industries by Rs. 100/-

For not giving state subsidy to industries in Chirala Taluk.

To reduce the allotment of Rs. 6,37,45,000/- for Village and small Industries by Rs. 100/-

For not including Tailors under beneficiaries list (of village industries).

To reduce the allotment of Rs. 6.73,45,000/- for Village and Small Industries by Rs. 100/-

1980-81 లో కేంద్ర ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ గ్రాంట్సును పూర్తిగా వినియోగించుకొనలేక ప్రోగ్రామును పూర్తిగా అమలుచేయడంలో ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,73.45,000/- for Village and and Small Industries by Rs. 100/-

మహబూబ్ నగర్ తాలూకాలో గ్రామీణ పరిశ్రమలకు సబ్సిడీ గుర్తింపు లేనందున నిరసనగా.

To reduce the allotment of Rs. 8,10,66,000/- for Mines and Minerals by Rs. 100/-

Contrary to the declared policies the barite mines in Cuddapah District are given to private landlords who are indulging in looking the mines under the control of Mining Corporation. The demands of the Coal mines workers are not conceded, The corrupt practices in respect of drill bits etc. in Singareni Coal Mines are not arrested and the delinquants are not punished.

To reduce the allotment of Rs. 8,10,66,000/- for Mines and Minerals by Rs. 100/-

గనులలో పనిచేయుచున్న వారికి ఉద్యోగ వసతులు మరియు వైద్య, విద్యా వసతులు పూర్తిగా కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,10,66,000/- for Mines and Minerals by Rs. 100/-

Corruption in Bariets lease.

To reduce the allotment of Rs. 1,31,69,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

For the indiscrimate behaviour of the Ministers and the misuse of their positions.

To reduce the allotment of Rs. 1,31,69,000/- for Governor and Council of Ministers by Rs 100/-

There is no unity and choesion and stability in the Cabinet several Ministers whom serious charges of corruptions Nepotism, partiality and inefficiency have been made are continuing in the cabinet. There is neither effective control of the Ministers over their respective administration nor any effective administration is in existance-Frequent trips of the Ministers to Delhi has degraded the very prestige of the Telugu nationality basides imposing heavy financial burden on the public exchaquer. The way in which the Chief Ministers are changed and selected new ones and the selection and appointments of the Ministers are made is undemocratic, unconstitutional and obnoxious.

To reduce the allotment of Rs. 1,31,69,000/- for Governor and Council of Ministers by Rs 100/-

మంత్రులలో అనేకమంది తాను నిర్వర్తించవలసిన ప్రాథమిక బాధ్యతలను విస్మరించి తన స్వీయ రాజకీయ ఆర్థిక ప్రయోజనములను మాత్రమే చూచుకొంటూ లక్షల రూపాయల సంపదను ప్రోగు చేసుకోవడం పట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 1,31,69,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

కానన సభ్యులు మంత్రులకు వ్రాసిన ఉత్తరాలకు బదులు పంపకపోవడం సంబంధించిన శాఖలకు సంబ్రదింపుల సలహా సంఘాల సమావేశాలు మానినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,31,69,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

మంత్రుల ఆస్తుల వివరములు సభా సమక్షములో పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,31,69,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వములో చాలా ఎక్కువ సంఖ్యలో మంత్రులను నియమించి ప్రజా ధనాన్ని దుర్వినియోగ పరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా రహిత వైఖరి పట్ల నిరసన తెలియపరుస్తూ.

To reduce the allotment of Rs. 1,31.69,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

Failure of the Ministers to be present in the House when discussions on important issues are brought to the House to be decided or decisions to be taken.

To reduce the allotment of Rs. 1,31,69,000/- for Governor and Council of Minister by Rs. 100/-

మంత్రులు ఆంధ్రప్రదేశ్‌కు అయినప్పటికీ కేవలం ప్రభుత్వ వాహనముల ద్వారా తమ నియోజకవర్గములలో తరచుగా పర్యటనలు ప్రభుత్వ డబ్బుతో ఊరెగించుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,03,16,000/- for Elections by Rs. 100/-

For using Government machinery for carrying election programme of the Congress (I) party.

To reduce the allotment of Rs. 6,03,16,000/- for Elections by Rs. 100/-

Corrupt practices and intimidation and misuse of the state power in all kinds of elections have become order of the day. Thanks to the malpractices of the ruling classes and vested interests the vote has bacome a commodity to be bought and sold.

To reduce the allotment of Rs. 6 03,16,000/- for Elections by Rs. 100/-

For misusing the Government machinery in the conduct of elections.

To reduce the allotment of Rs. 6,03,16.000/- for Elections by Rs 100/-

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాకు తరచుగా రివిజన్ చేస్తూ ఎప్పటికప్పుడు ఎన్నికలు జరుగుతవి అన్నట్లు తయారుగా ఉండుటకై ప్రభుత్వము కొన్ని కోట్ల రూపాయలు మధ్యంతర ఎన్నికలు జరుగును అన్నట్లుగా ఖర్చు చేయుచున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 15,26,41,000/- for General Administrative Services by Rs. 100/-

For showing favourtism and developing corruption in the administration.

To reduce the allotment of Rs. 15,26,41,000/-for General Administrative Services by Rs. 100/-

Coordination between different departments is lacking, Corruption is rampant in all departments. Service motive is lacking. Indiscipline is on the increase. The demands of the Legislature and Judiciary are, more and more being ushrped by the executive.

To reduce the allotment of Rs. 15,26,41,000/- for General Administrative Services by Rs. 100/-

ప్రస్తుతం అమలులో ఉన్న రూల్సును సవరించి ముఖ్యంగా పంచాయతీ రాజ్, రోడ్లు మరియు భవనముల శాఖలకు సంబంధించిన ఇంజినీరింగు పనులు, ఎస్టిమేట్లు ఆమోదమునకు సైనాస్సి డిపార్టుమెంటు అప్రూవల్‌కు పంపే ప్రస్తుత ఆవుట్ డేటెడ్ రెడ్ టేపిస్టు విధానమునే కొనసాగించడం పట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 15,26,41,000/- for General Administrative Services by Rs. 100/-

ప్రభుత్వ రంగములలోని పారిశ్రామిక సంస్థల చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్లుగా, డైరెక్టర్లుగా ఆయా సంస్థలతో విశేష కృషి చేసిన ప్రొఫెషనల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ నియమించకుండా జి.ఎ.డి. ఐ.ఎ.ఎస్ ఆఫీసర్సును నియమించడం పట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 15,26,41,000/- for General Administrative Services by Rs. 100/-

For the failure of the Government in seeing that neessary action is taken immediately over an M.L.A's representation and intimated back regarding the action taken as is being done in the Central Secretariat at New Delhi which moves fast over an M.Ps. representation.

To reduce the allotment of Rs 15,26,41,000/- for General Administrative Services by Rs. 100/-

ప్రభుత్వము వారు వ్యవహారికముగా ప్రవర్తించనందులకు గాను రెండు సెక్రటేరియట్ ఉద్యోగస్థులు రెండు రోజులు సమ్మె చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించినందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 15,26,41, 000/- for General Administrative Services by Rs. 100/-

సచివాలయములోని ట్రైపిస్టు విషయము 1 : 4 రేషియోను అసిస్టెంటు కన్వర్షన్ & ప్రమోషను గూర్చి సి. జంగారెడ్డి, ఎమ్. ఎల్. ఎ నాల్గు సంవత్సరములుగా ఉత్తరములు వ్రాస్తున్నా ఒక నిర్ణయమునకు ఇంతపరకు రానందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 15,26,41,000/- for General Administrative Services by Rs. 100/-

Protest For wasteful expenditure in General Administration Department.

To reduce the allotment of Rs. 4,08,50,000/- for Information and Publicity by Rs. 100/-

. The Information and Publicity Department instead of serving the interests of all sections of people without political bias, it is working as a propaganda wing of certain Ministers and of the Ruling party.

To reduce the allotment of Rs. 4,08,50,000/- for Information and Publicity by Rs. 100/-

ప్రభుత్వ ఆదీనములోనున్న ప్రచార యంత్రాంగం మరియు వీ.ఐ.ఆర్ కేవలం కాంగ్రెసు-ఐ పార్టీ అంతకన్నా శ్రీమతి ఇందిరాగాంధీ గారి బాకాగా తయారవడం వట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 4.08,50,000/- for Information and Publicity by Rs. 100/-

Misappropriation of funds in Information and Publicity Relations Department.

To reduce the allotment of Rs. 41,39,000/- for Tourism by Rs. 100/-

For not developing Chirala and Vadarevu as Tourist Centres.

To reduce the allotment of Rs. 10,00,49,000/- for other general Economic services by Rs. 100/-

For not taking early action on the judgment of the Supreme Court given in April 1973 regarding Land Ceiling Act of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 10,00,49,000/- for other general Economic services by Rs. 100/-

1) For not helping Sree Pellakuri Gopikrishna of Nellore who has donated his blood voluntarily 60 times.

2) For not granting exgratia for the parents of Shaik Khasim of Chirala who was confined illegally in a ill ventilated room resulted in the death of that boy.

(Pause)

The cut motions were negatived.

Mr Deputy Speaker : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 25,93,31,000/- under Demand No. XLI—Industries".

"That the Government be granted a sum not exceeding Rs 8,10 66,000/- under Demand No. XLIII—Mines and Minerals".

"That the Government be granted a sum not exceeding Rs. 6,73,45,000/- under Demand No. XLII—Village and Small Industries".

"That the Government be granted a sum not exceeding Rupees one crore, thirty one lakhs and sixty nine thousands under Demand No. 2—Governor and Council of Ministers".

"That the Government be granted a sum not exceeding Rupees six crores, three lakhs, and sixteen thousands under Demand No 4—Elections."

"That the Government be granted a sum not exceeding Rupees fifteen crores, twenty six lakhs, and forty one thousands under Demand No, 5—General Administrative Services".

"That the Government be granted a sum not exceeding Rupees ten crores, and forty nine thousands under Demand No. 51—other General Economic Services."

"That the Government be granted a sum not exceeding Rupees four crores, eight lakhs and fifty thousands under Demand No. 24—Information and Publicity."

"That the Government be granted a sum not exceeding Rupees one crore, sixty four lakhs and ninety two thousands under Demand No, 1—State Legislature."

"That the Government be granted a sum not exceeding Rupees forty one lakhs, thirty nine thousands under Demand No. 49—Tourism."

(Pause)

The motion was adopted and the demands were granted.

ANNOUNCEMENT

re : Agenda for 3.9.1982 (Morning Session)

Mr. Deputy Speaker : I am to announce to the House that in the Morning Session to morrow the following business will be transacted instead of the items listed in the Agenda already circulated :

1. All papers included in the Agenda will be deemed to have been laid on the Table of the House.
2. The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1982 will be taken up as the first item.
3. There will be discussion on the Drought Situation in the State.
4. There will be no change in the items included for the Evening Session.

The House now stands adjourned to meet at 8-30 a. m. to-morrow, the 3rd September, 1982 842- P.A

(The House then adjourned at 8-42 p. m. till 8-30 a. m. on Friday, the 3rd September, 1982).